

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM,VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-11-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 296, పేజీలు : 16 వెల : 8.00


ఎంపి మహువా కేసులో సిబిఐ విచారణ 5లో

75 డ్రోన్లతో ఉక్రయిన్‌పై రష్యా అతిపెద్ద దాడి



## లోయలో పడిన టిప్పర్

### ఆరుగురు మృతి, ఏడుగురికి తీవ్ర గాయాలు

### ఎఒబి సరిహద్దు హాంతల్‌గూడా వద్ద దుర్ఘటన

### తక్షణ సాయం అందించిన ఒడిశా పోలీసులు

**ముంచంగిపుట్టు, నవంబర్ 25, ప్రభాతవార్త:** ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతమైన మల్కన్‌గిరి జిల్లా చిత్రకొండ సమితి జొడంటో పంచాయితీ హాంతల్ గూడా ఘాట్లో శనివారం మధ్యాహ్నం 2.30 గం. సమయంలో టిప్పర్ లారీబోల్తా పడిన ఘటనలో ఐదుగురు మృతి చెందగా ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అందుకు సంబంధించి విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శనివారం చిత్రకొండ నుంచి హాంతల్ గూడ ఘాట్ మీదుగా ఒడిస్సా వైపు సిమెంటు ఐరన్ లోడుతో వెళుతున్న టిప్పర్ లారీ ఘాట్ వద్ద అదుపుతప్పి లోయలో పడిన ఘటనలో లారీలో ఉన్న ఆరుగురు కూలీలు సిమెంట్ ఐరన్ బస్తాల మధ్య ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందగా మరో ఏడుగురు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఒడిస్సా పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించేందుకు సహాయక చర్యలు చేపట్టి తీవ్ర గాయాలపాలైన ఏడుగురు కూలీలను చిత్రకొండ ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రథమ చికిత్స అనంతరం సీలేరు ఆసుపత్రికి తరలించారు. ఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే నవరంగపూర్ ≫2

# భారీగా గ్రీన్‌ఎనర్జీ ప్లాంట్లు

### వేలకోట్ల పెట్టుబడులతో ఏర్పాటు

### పవన విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యం

### వ్యవసాయానికి 9గంటలు కరెంటు సరఫరా: సిఎం జగన్



విజయవాడ.నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో భారీగా గ్రీన్ ఎనర్జ్ పా ంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం జగన్ స్పష్టం చేసారు.ఇందుకోసం జాతీయ,అంతర్జాతీయ రంగాల నుంచి రూ.వేల కోట్లులో పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు.కొన్ని ప్రాజెక్టులతో ఎంవోయిలు కుదిరినట్లు వివరించారు.పవన్ విద్యుత్తు ఉత ్పత్తికి కీలక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.గృహ వినియోగ విద్యుత ్తకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున ్నట్లు తెలిపారు.వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే క్రమంలో పలు చర్యలు చేపట్టింది.తొమ్మిదిగంటల పాటు వ్యవసాయ అవసరాల కోసం విద్యుత్తు సరఫరాను అందిస్తోంది.దీంతో పాటుగా బోరు బావులకు ఉచిట మోటార్లు ఏర్పాటు చేస్తోంది.ఈ అంశాలన్నింటిపై సీఎం జగన్ ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు,రైతులకు భారీగా విద్యుత్తు రాయితీలు ఆం ధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనుబంధసేద్యపు పథకాలను ప్రోత్స హి స్తుందన్నారు.ఈ క్రమంలో వ్యవసాయానికి సాగునీటి అవసరాలకు అనుగుణంగా బోరు బావుల ఏర్పాటుకు పూర్తి సహకారాన్ని అంది స్తోందన్నారు.వ్యవసాయబావులకు ఉచిత విద్యుత్తును అందించే విష యంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి పనిచేస్తోందని సీఎం వైఎస్ జగన్ వెల్లడించారు. ఖరీఫ్ సీజనులో వ్యవసాయ అవసరాలకు సంబంధించి విద్యుత్తుసరఫరాకు ఎటువంటి ఆటంకం ఉండకూడ దన్నారు. వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్తు.బోరుబావుల ఏర్పాటు ఇతర ప్రయోజిత అంశాలపై సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసినట్లు ఏపీ ప్రభుత్వ సమాచార,ప్రసార మాధ్యమాల శాఖ. తొమ్మిదిగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దా నాన్ని కచ్చితంగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహనరెడ్డి అన్నారు.ఇప్పటికే అమలులోకి వచ్చిన ఈ వాగ్దానాన్ని నిరాటంకంగా ముందుకు తీసుకునిపోతామన్నారు.ఈ దశలోనే నాణమైన విద్యుత్తును అందించడానికి కీలక చర్యలు చేపట్టామ న్నారు. ఉచిత విద్యుత్తు,మోటార్లుబిగింపు,రైతులకు అవగాహన తదితరం శాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు అనుగుణంగా వ్యవహ రించాలని అధికారులకు సీఎం జగన్ కీలక ఆదేశాలను జారీ చేసారు. ట్రాన్స్‌ఫార్మర్లు,మీటర్లు ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. మీటర్లు,ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటులో నాణ్యత విష యంలో రాజీపడకూడదన్నారు.అవసరమైతే కేంద్రప్రభుత్వ ఎజె న్సీ(ఈ ఈఎస్‌ఎల్)తో మాట్లాడాలన్నారు.రైతులు ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన మోటార్లు వినియోగించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. కెపాసిటర్లు కూడా ఐఎస్ఐ ప్రమాణాలతో ఉండాలన్నారు. నూటికినూరుశాతం ఫీడర్ల ద్వారా ఉచిత విద్యుత్తును వ్యవసా ≫2

# సమస్యల సాధనకు మలివిడత ఉద్యమం

## డిసెంబర్ 1నుంచి సర్పంచ్‌ల డెడ్‌లైన్



శనివారం మీడియాసమావేశంలో మాట్లాడుతున్న వైవిబి రాజేంద్రప్రసాద్

**తిరుపతి,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అన్ని గ్రామాల్లో అభి వృద్ధి ఎక్కడకక్కడ స్తంభించిపోయి,తీవ్రమైన ఇబ్బందులుకు గ్రామీణ ప్రజలు గురవుతున్నారని, వైసిపి ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంపై మలివిడత ఉద్యమాలకు సిద్ధమతున్నట్లు రాష్ట్రపంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రభుత్వం వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌లు డిసెంబర్ 1 నుండి మలివిడత ఉద్యమాలు చేపడుతున్నట్లు ప్రక టించారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ పరిధిలో సర్పంచ్‌ల నిధులు లేమితో ఇబ్బందులు పడుతున్నామని, ఈ దుస్థితికి కారణంగా రాష్ట్రప్రభుత్వమని దుయ్య బట్టారు. శనివారం ఉదయం తిరుపతిలోని ఓ హోటల్‌లో రాష్ట్రపంచాయతీరాజ్ ఛాంబర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం రాష్ట్రకమిటీ సమావేశాలు ప్రారంభమయాయయి. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ చాంభర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 12,918 గ్రామాల్లో ఉన్న 3.50కోట్ల మంది గ్రామీణ ప్రజలు ప్రస్తుతం తాగునీరు ,రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు,పారిశుధ్యం తదితర సమస్యలు తీవ్రమయ్యాయన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులుకు గురవుతున్నారని, గ్రామాలు దుస్థితికి చేరుకుంటున్నాయన్నారు. రాష్ట్రప్రభుత్వం రాజ్యాంగబద్దంగా గ్రామపంచాయతీలకు,సర్పంచ్‌లకు ఇవ్వాల్సి న తనవంతు వాటా నిదులు ఇవ్వకపోగా కేంద్రప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సంఘం నిధులు సుమారు 8,629కోట్ల రూపాయలు తన సొంత పథకాలకు వాడుకుం దని, దీంతో నిధులు లేక సర్పంచ్‌లు గ్రామాలలో అభివృద్ధి పనులు చేయల ేకపోతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం సర్పంచులను ఉత్స వ విగ్రహాలుగా మార్చివేశారని తీవ్రంగావిమర్శించారు. నిధులు, అధికారాల సాధనకు రాజకీయా లకతీతంగా రాష్ట్రంలోని 12,918మంది సర్పంచ్‌లు ఐక్యంగా డిమాండ్ల సాధ నకు ఉద్యమించాలని నిర్ణయించారు. డిసెంబర్ 1వతేదీ నుండి సర్పంచు లందరూ రెండవ దశ ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని అన్ని పార్టీల సర్పంచ్‌లకు పిలుపునిస్తున్నామని రాజేంద్రప్రసాద్ తెలిపారు. రెండు రోజులు జరిగే ఈ సమావేశంలో తొలిరోజు సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు, ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల సర్పంచులు, సంఘాలకు చెందిన రాష్ట్ర,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## నేటి సాయంత్రం ప్రధాని మోడీ తిరుమల రాక

**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రధాని నరేంద్రమోదీ నేటి సాయంత్రం తిరు మలకు వస్తున్నారు. రెండురోజుల పర్య



టనలో భాగంగా తిరుమల,తిరుపతి వ్యాప్తం గా పోలీసు ఉన్నతాధికారులు కఠిన ఆంక్షలు విధించారు. తిరుమలలో పూర్తిగా ఆలయం పరిసరాలు, పద్మావతి అతిధిగృహాల ప్రాంతం భద్రత సిబ్బంది ఆధీనంలోకి తీసుకున్నారు. శనివారం ఉదయం నుండి తిరుమల ఘాట్ రోడ్లు, తిరుమల ఆలయం పరిసరాలు, పద్మా వతి అతిధిగృహాల ప్రాంతం జల్లెడపడు తున్నారు. నిఘాను తీవ్రతరం చేశారు. తెలం గాణ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన ప్రధాని మోడీ ≫2



శనివారం మీడియా సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న పోలీస్ కమిషనర్ రవిశంకర్

## బోట్లు దగ్ధం ఓ సిగరెట్ వల్లనే..

### వీడిన ఫిషింగ్ హార్బర్ అగ్నిప్రమాదం మిస్టరీ, నిప్పు రవ్వలు వలను తాకి ఆపై ఇంజన్‌కు వ్యాప్తి

### సిసి ఫుటేజీను బయటపెట్టిన పోలీసులు, వాసుపల్లి నాని అలియాస్ దొంగకోళ్లు అరెస్టు

### మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించిన పోలీస్ కమిషనర్ రవిశంకర్

**విశాఖ క్రైం - ప్రభాతవార్త:** గంటకో కోణం..రోజుకో మలుపు తిరిగిన విశాఖ ఫిషింగ్ హార్బర్ బోట్ల అగ్నిప్రమాదం కేసు మిస్టరీ ఎట్టకేలకు వీడింది. కారణం చిన్నదైనా జరిగిన నష్టం కోట్లలో తేలింది. సిగరెట్ తాగి నిర్లక్ష్యంగా పక్క బోటులో పడేయడమే అగ్నిప్రమాదానికి కారణమని పోలీసులు తేల్చారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శనివారం మధ్యాహ్నం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ డీసీపీ-2 ఆనందరెడ్డి ఇతర అధికారులతో కలిసి వివరాలను తెలిపారు. **చిన్నపాటి నిర్లక్ష్యమే కొంప ముంచింది:** చెంగలరావుపేట బజార్, ఉప్పాడ గ్రామానికి చెందిన వాసుపల్లి నాని అలియాస్ దొంగకోళ్లు అలియాస్ బంటి ఆరేళ్లుగా బోటులో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. ఈ మేరకు ఈ నెల19న సాయంత్రం 6.30గం. అతడి ≫2

## 5 వర్సిటీలకు ఇన్‌ఛార్జ్ విసిలు

### ప్రభుత్వం నిర్ణయం

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అయిదు విశ్వవిద్యాలయాలకు ఇన్‌చార్జీ ప్రతిపాదికన ఐదు వైస్ చాన్సలర్లను ప్రభుత్వం నియమించింది.ప్రస్తుతం ఆయా విశ్వవిద్యాల యాల్లో పనిచేస్తున్న వైస్ చాన్సలర్లు పదవి కాలం ముగియడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.రెగ్యూలర్ విసిలను నియమిం చేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటన ఇచ్చింది. ఆ మేరకు వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ పరిశీలిస్తుంది. రాష్ట్ర విద్యామంత్రి హృదయ సంబంధ వైద్యచికిత్స చేయించుకోవడం కుడా వీసీల ఎంపికకు అనుకొని అవాంతరంగా చెబు తున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం ఉన్న విసిల పదవి కాలం ముగుస్తుండటంతో ఇన్‌చార్జీలను నియమించింది.పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం వీసీగా భారతీని, ద్రవిడ్ విశ్వ విద్యా లయానికి ఇన్‌చార్జిగా నియమించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రెక్టార్ సమత, శ్రీవెం కటేశ్వర విశ్వవిద్యాలయానికి విక్రమసింహాపురి విశ్వవిద్యాలయం వీసీ సుందరవల్లిని, శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయానికి యోగి వేమన విశ్వవిద్యాలయం వీపీ చింతా సుధాకర్‌ను, రాయలసీమకు డాక్టర్ అబ్దుల్ హక్ ఉరూ ద వర్శిటీ వీసీ ఫజుల్ రహ్మన్‌ను ఇన్‌చార్జీలుగా నియమించారు.త్వరలోనే ఈ విశ్వవిద్యా లయాన్నింటికి పూర్తి స్థాయి వైస్ చాన్సలర్లను నియ మించే దిశలో ఏపీ ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ చర్యలు చేపట్టింది.



శనివారం సబ్బవరం జంక్షన్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం. సభకు హాజరైన అశేష జనవాహిని

# రాష్ట్రంలో 5% తగ్గిన పేదరికం

### యేటా 36 బటన్‌లను నాలుగున్నరేళ్లుగా నొక్కుతున్న జగన్: స్పీకర్ తమ్మినేని

### మహిళలను వెన్నుపోటు పొడిచిన బాబు: డిప్యూటీ సిఎం బూడి

### పెందుర్తిలో సాగిన సామాజిక సాధికార బస్సుయాత్ర

**విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త:** ఉత్తరాంధ్రలో అత్యంత ఉత్సాహంతో సాగుతున్న సామాజిక సాధికార బస్సుయాత్రకు శని వారం పెందుర్తి నియోజకవర్గంలో అశేష జనవాహిని మధ్య అపూర్వ స్వాగతం లభించింది. నియోజకవర్గం పరిధిలోని పెందుర్తిలో నూత నంగా నిర్మించిన పాలిటెక్నిక్ కాలేజీ నూతన బ్లాక్‌ను డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి ఎంపీ సత్యవతి, ఎమ్మెల్యే అదీప్ రాజు కలిసి ప్రారంభించారు. అనంతరం బైక్ ర్యాలీతో స్వాగ తంతో సబ్బవరం జంక్షన్‌లో జరిగిన బహిరంగ సభకు చేరుకుంది. స్పీకర్ తమ్మినేని సీతారాం, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఎంపీలు నందిగాం సురేష్, భీశెట్టి సత్యవతి, ఎమె ్మల్యే అదీప్‌రాజు, కరణం ధర్మశ్రీ గొల్ల బాబూరావు పెట్ల ఉమాశంకర్ గణేష్‌భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. పార్లమెంట్ సభ్యులు నందిగాం సురేష్ మాట్లాడుతూ రాష్ట్రానికి దిక్సూచిగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీలు నిలవాలన్నది సీఎం జగన్ సంకల్పమని, బడుగుల రాజ్యంగా రాష్ట్రాన్ని నిలుపుతున్నారని పేర్కొన్నారు. దళిత మహిళలను హోం మంత్రి చేయడంతో పాటుగా ఐదుమంత్రి పదవులు ఇచ్చి గౌర వం ఇచ్చారన్నారు. మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కేంద్రం ఇటీ వల అమలకు నిర్ణయం తీసుకుంటే, సీఎం జగన్ అధికారంలోకి రాగా నే మహిళలకు ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. జగన్ చేస్తున్న పాలనను చంద్రబాబు జీర్ణించుకోలేకపోతున్నాడని, వెనుకబడిన వర్గాలపై ఆయన పెత్తన చేస్తే, జగన్ మాత్రం చేయూతనిచ్చి అండగా నిలుస్తున్నా రన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తు గల మరో పార్టీ కూడా పోటీ చేస్తుండటంతో చంద్రబాబు కు సైకిల్ గుర్తు ఉంటుందో లేదో తెలియని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. జగన్ సంక్షేమ పథకాలు అమలు చేస్తే రాష్ట్రం అప్పులు పాలవుతోందని ఆరోపించారని, మరి ఇప్పుడు గ్యారం టీలంటూ ఎలా హామీలు ఇస్తున్నారని ప్రశ్నించారు. ఐక్యరాజ్యస మితిలో దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్ర దళిత పిల్లలకు మాట్లాడే అవకాశం వచ్చిందంటే అది జగన్ చలువేనని కొనియాడారు. రాష్ట్రంలో పేదరికం 12 శాతం ఉండగా, ఇవాళ 5 శాతానికి తగ్గిం దంటే దానికి కారణం జగన్ పాలన మాత్రమే కారణమని, 15 ఏళ్ల సీఎం గా చేసిన చంద్రబాబు హాయాంలో కనీసం ఒక్క శాతమైనా తగ్గిందా అని ప్రశ్నించారు. పేదల ఆకలి, కష్టం తెలిసిన నేత జగన్ అని, ఒక తరం కాదు ఒక చరిత్ర సాగాలంటే మళ్లీ సీఎం జగన్ కావా ల్సి అవసరం ఉందని ఉద్ఘాటించారు. అనకాపల్లి ఎంపీ సత్యవతి మాట్లాడుతూ 17 కొత్త మెడికల్ కాలేజీలు రాష్ట్రంలో ఏర్పాటు చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా వైద్య విద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని వివరించారు. వైఏపీ నీడ్స్ జగన్, వై నాట్ 155 వంటి నినాదాలపై ప్రజలు ఆలోచన చేసి ప్రజల చల్లని దీవెనలు జగన్‌కి ఇచ్చి మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూనాలుగున్నరేళ్లుగా సీఎం జగన్ స్థిరంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధి చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో ప్రజలంతా సుఖంగా, సంతోషంగా ≫2

## 9 పాలిటెక్నిక్‌లకు ఎన్‌బిఎ గుర్తింపు

### రెండునెలల్లో మరో 11 కాలేజీలకూ అవకాశం

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో తొమ్మిది ప్రభుత్వపాలిటెక్నిక్ లకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్(ఎన్‌బిఎ) గుర్తింపు లభించిందని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శాఖ కార్యదర్శి సురేష్‌కుమార్ తెలిపారు. రాష్ట్రం లోని ప్రభుత్వ పాలిటెక్నికలన్నింటికి ఎన్‌బిఎ గుర్తింపు కోసం సాంకేతిక విద్యాశాఖ చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు.శనివారం ఇందుకు సంబంధించిన



సురేష్‌కుమార్,నాగరాణి

వివరాలను ఆయన రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణితో కలిసి మీడి యాకు విడుదల చేసారు.అన్ని ప్రభుత్వ పాలి టెక్నికల్ కళాశాలలకు ఎన్‌బిఎ గుర్తింపు లభిం చిందన్నారు.గుర్తింపు లభించిన వాటిలో 17 ప్రోగామ్స్‌కు ఎన్‌బిఎ ప్రాధాన్యతను ఇచ్చిం దన్నారు. అన్ని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల లకు ఎన్‌బిఎ గుర్తింపు ఒక కార్యచరణ ప్రణా ళికను అమలు చేస్తామన్నారు.పాలిటెక్నిక్ విద్యను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాల మేరకు నిర్వ హించాలన్న సీఎం జగన్ ఆదేశాలను క్రియా త్మకంగా అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ లక్ష్యసాధనలో దిశలో ముంద ≫2



గన్నవరం ఎయిర్‌పోర్టులో ప్రియాంక గాంధీకి స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నేతలు

# ప్రియాంక గాంధీకి ఘన స్వాగతం

**విజయవాడ, నవంబరు25, ప్రభాతవార్త :** తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొని తిరిగి ఢిల్లీకి తిరిగి వెళుతున్న క్రమంలో అక్కడినుండి గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధికి కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. శనివారం ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రముఖ నేతలు మాజీ కేంద్రమంత్రి జెడి శీలం,కార్యనిర్వహాక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, జంగాగౌతం, విజయవాడ పార్టీ అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్ శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాయంత్రం ప్రధాని మోడీ తిరుమల రాక

శ్రీ ≫ తిరుమలేశుని దర్శనానికి విచ్చేయడం, ప్రస్తుత పరిస్థితుల్లో భద్రత కూడా మరింత బలోపే తం చేసి పూర్తిగా భద్రత వలయంలోనే పర్యటన సాగనుంది. ఇప్పటికే ఎన్ఎస్‌జి ఐజి, రాష్ట్ర అదనపు డిజి శరత్‌బాబ్జి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అనంతపురంరేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, తిరుపతిజిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, టిటిడి విజిలెన్స్ బలగాలు పూర్తిగా భద్రతలో నిమగ్నమయ్యాయి. ప్రధాని రెండు రోజుల పర్యటన పూర్తిగా కేంద్ర ఇంటిలెజెన్స్ వర్గాలు, ఎన్ఎస్‌జి కమాండోల పహారాలోనే సాగనుంది. తిరుమల ఆలయం పరిసరాల్లో కూడా పరిమితంగానే అనుమతినిస్తున్నారు. మీడియాకు కూడా ఆంక్షలు ఉంటున్నాయి.

# ఆర్టీసీ ఉద్యోగుల పెన్షన్ ఆప్షన్ ఎంపికకు డిసెంబరు 4దాకా గడువు

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఆర్టీసీ ఉద్యోగులకు పెన్షన్ ఆప్షన్ ఎంపికకు సంబంధించి ఆ సంస్థ యాజమాన్యం గడువును పెంచింది. వాస్తవానికి ఈ గడువు ఈ నెల 27వ తేదితో ముగియవలసి ఉంది,అయితే సంస్థ యాజమాన్యం ఇందుకు మరో వారం రోజుల గడువు ఇవ్వాలని నిర్ణయించింది.ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వం ఉద్యోగుల్లో రాష్ట్ర ప్రభుత్వం విలీనం చేసింది.ఈ క్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు ఈపీఎఫ్-95లో కొనసాగుతారా ?, కాంట్రిబ్యూటరి పెన్షన్(సీపీఎస్) పరిధిలో చేరతారా నిర్ణయించుకోవాలని యాజమాన్యం కోరింది.ఇందుకు సంబంధించి ఆప్షన్ ఎంపిక చేసుకోవడానికి ఈ నెల 27వ తేది వరకు గడువు ఇచ్చింది.

ఫించను ఎంపిక నిర్ణయంపై ఉద్యోగులకు అనేక సందేహాలు ఉన్నాయి.అందువలన ప్రస్తుతం ఆప్షన్ ఎంపిక ప్రక్రియను వాయిదా వేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు కోరుతున్నాయి.ఈ క్రమంలో ఆప్షన్ ఎంపికకు ఆర్టీసీ యాజమాన్యం డిసెంబర్4 వరకు వాయిదా వేసింది.

# భారీగా గ్రీన్‌ఎనర్జీ ప్లాంట్లు

≫ యానికి అందిస్తామని రైతులకు మనం చెప్పిన పరిస్థితులకు అనుగుణంగా చర్యలు ఉండాలన్నారు. ఉచిత విద్యుత్తు,మీటర్లు ఏర్పాటుకు సంబంధించి అన్ని స్థాయిల విద్యుత్తు శాఖాధికారుల్లో స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు.10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ పనులు వేగవంత కావాలన్నారు.పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నా మన్నారు.తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు,రైతులకు గత ప్రభుత వ్యం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు.తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు.పగటి పూట నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు,నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు.దీని వలన క్షేత్ర స్థాయిలో లోపాలు చోటుచేసుకుంటే గుర్తించవచ్చునన్నారు.ఉచిత సరఫరా,మీటర్లు అమరిక తదితరంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. 10వేల మెగా వాట్ల సౌర్యవిద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబందించిన ప్రణాళిక,ఏర్పాట్లు చురుగ్గా ముందుకు సాగాలన్నారు.మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడదన్నారు. గత ప్రభుత్వం రైతులకు రాత్రి సమయాల్లోవ్యవసాయ అవసరాలకు విద్యుత్తును సరఫరా చేస్తామ్తని ప్రకటించి అందుకు విరుద్ధంగా వ్యవహారించిందన్నారు.చిన్న,మధ్య తరహా రైతులకు 1.5లక్షల పంప్‌సెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.దీని వలన మూడు లక్షల రైతులు ప్రయోజనం పొందుతారని అంచనా అన్నారు.5లక్షల ఎకరాలకుసాగునీరు అందుతుందన్నారు.బోర్ వేయాలని ఏ రైతు దరఖాస్తు చేసినా,ఎప్పుడు ఆ బోర్ వేస్తామన్నది స్పష్టంగా చెప్పాలన్నారు.అందుకోసం ఎస్ఓపీ ఖరారు చేయాలన్నారు.ఇచ్చిన తేదిని ఖచ్చితంగా బోరు వేయాలన్నారు.ఆ తేదీ మాత్రం ఎట్టి పరిస్దితుల్లోను తప్పిపోకూడదన్నారు.

# బోట్లు దగ్ధం ఓ సిగరెట్ వల్లనే..

≫ మామ అల్లిపల్లి సత్యంతో కలిసి మద్యం తాగడానికి హార్బర్‌కు వచ్చారు. అల్లిపల్లి వెంకటేష్ అనే వ్యక్తికి చెందిన 887 నంబర్ బోటులో మద్యం తాగి చేపల ఫ్రై చేసుకుని పార్టీ చేసుకున్నారు. ఆ తర్వాత సిగరెట్ తాగి పక్కన ఉన్న 815 బోట్లపై పడేశారు. దీంతో సిగరెట్ నిప్పు రవ్వలు నైలాన్ తాడుతో చేసిన వలకు అంటుకుని, ఆ తర్వాత ఆ బోటు ఇంజన్‌కు విస్తరించాయి. దీంతో అగ్ని కీలలు మిగిలిన బోట్లకు వ్యాపించాయి. అది గమనించిన మామ అల్లుడు మెల్లగా షిపింగ్ హార్బర్ నుంచి జారుకున్నారు.ఈ అగ్నిప్రమాదంలో 30బోట్లు పూర్తిగా కాలిపోగా, 19 బోట్లు పాక్షికంగా కలిపోయాయి.

**సిసి పుటేజ్ ద్వారా నిందితుల గుర్తింపు..ఒకరు అరెస్ట్:** విశాఖ ఫిషింగ్ హార్బర్ బోట్ల అగ్నిప్రమాదం కేసులో సీసీ ఫుటేజ్ ద్వారా పోలీసులు నిందితులను గుర్తించారు.సుమారు 50కు పైగా సీసీ కెమేరాలు పరిశీలించారు. ఈ మేరకు సీసీ ఫుటేజ్‌లో ఇద్దరు హార్బర్ నుంచి బయటకు వచ్చినట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఆరా తీస్తే నాని పాత్ర బయటపడింది. నిందుతుడు సిగరెట్ విసిరివెయ్యడంతో వలలకు నిప్పు అంటుకున్న తర్వాత మొదట పొగలు మాత్రమే వచ్చాయి. ఆ సమయంలో గాలులు బలంగా వీయడంతో మంటలు త్వరగా వ్యాపించాయి. నిందితులు ఉదయం నుంచి మద్యం తాగులూ ఉండడంతో నిర్లక్ష్యంగా వ్యవహరించి అగ్నిప్రమాదానికి కారకులయ్యారని, విచారణలో నిందితులు నేరం అంగీకరించారని సీపీ రవిశంకర్ చెప్పారు. ఈ మేరకు నిందితులు వాసుపల్లి నాని అలియాస్ దొంగ కోళ్ల అలియాస్ బంటిపై ఐపీసీ సెక్షన్ 437, 438, 285 ప్రకారం కేసు నమోదు చేశారు.

**పలువురు అనుమానితులను విచారించిన పోలీసులు:** విశాఖ ఫిషింగ్ హార్బర్ అగ్నిప్రమాద కేసులో పలువురు అనుమానితులను పోలీసులు విచారించినట్లు సీపీ రవిశంకర్ అన్నారు. ముందుగా విమర్శలు ఎదుర్కొన్న యూట్యూబర్ నానితో పాటు మరికొంత మందిని అదుపులోకి తీసుకుని విచారించామని సీపీ రవిశంకర్ చెప్పారు. అయితే ప్రాథమిక సమాచారం మేరకు కేవలం విచారణలో భాగంగానే యూట్యూబర్ నానిని తీసుకువచ్చామని, విచారణలో అతడి ప్రమేయం లేదని తేలడంతో జరగకుండా అన్ని శాఖ సహకారంతో చర్యలు చేపడుతున్నామని, కమాండ్ కంట్రోల్ ద్వారా హార్బర్‌ను మానిటర్ చేస్తామని సీపీ తెలిపారు.

# 9 పాలిటెక్నిక్‌లకు ఎన్‌బిఎ గుర్తింపు

≫డుగు వేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు మన ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలల్లో అత్యున్నత ప్రమాణాలు అమలు చేయడం జరుగుతుందన్నారు.దీని వలన మన విద్యార్థులకు విద్యను పూర్తి చేసిన వెంటనే ఉపాధి లభిస్తోం దన్నారు.రాష్టంలో తొలిదశలో 41ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలకు ఎన్‌బిఎ కోసం ప్రయ త్నించగా 18కి ఎన్‌బిఎ గుర్తింపు లభించిం దన్నారు.మిగిలిర 46 ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలల్లో 43 సంస్థలకు 2024-25 విద్యా సంవత్సరంలో ఎన్‌బిఏ గుర్తింపు లబిస్తోందన్న ఆశాభావం వ్యక్తంచేసారు.చదలవాడ నాగరాణి తెలిపిన వివరాలను అనుసరించి రాష్టంలో11 ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలకు మరో రెం డునెలల్లో ఎన్‌బిఏ గుర్తింపు లభిస్తుందన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:25/11/23

DAY - SINGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 348795
2nd Prize Rs.7000/- 84274
3rd Prize Rs.3500/-
06855 15460 23152 23676 39803
59643 61661 67905 75762 93451
4th Prize Rs.200/-
1983 1990 5764 5869 7150 7202 7659
7827 8845 9952
5th Prize Rs.100/-
0311 0329 1187 1898 2786 2844 6287
8127 8730 9854
6th Prize Rs.50/-
0121 1550 3131 4969 6317 7431 9010
0172 1895 3317 5070 6322 7986 9066
0243 1994 3380 5075 6522 8065 9134
0462 2033 3429 5093 6547 8182 9165
0604 2084 3569 5270 6647 8254 9248
0803 2151 3601 5336 6663 8346 9369
0809 2164 3754 5703 6717 8380 9438
0890 2165 3775 5711 6765 8493 9532
0930 2268 3806 5734 6901 8587 9534
0951 2415 4025 5770 6989 8651 9556
1100 2427 4061 5967 7024 8681
1118 2501 4504 6017 7154 8697
1395 2588 4625 6057 7253 8751
1498 2596 4760 6082 7321 8917
1510 2988 4841 6173 7393 8965

DAY - KUIL SERIES Dr No:214
1st Prize Rs.100000/- 939416
2nd Prize Rs.7000/- 39210
3rd Prize Rs.3500/-
06986 21766 25580 28794 42454
48881 58630 67979 76762 91933
4th Prize Rs.200/-
1317 1859 2122 2888 3281 3723 4159
4874 5619 7202
5th Prize Rs.100/-
0363 1099 1155 1315 1882 3375 6630
7999 9034 9494
6th Prize Rs.50/-
0269 1962 3555 4541 6107 7316 9003
0448 2082 3620 4610 6312 7549 9058
0603 2182 3652 4651 6326 7831 9083
0736 2504 3720 5149 6351 7850 9189
0858 2516 3784 5223 6365 7899 9341
0908 2556 3787 5298 6421 8119 9634
1044 2810 3843 5420 6715 8551 9639
1069 2934 3887 5430 6754 8582 9778
1142 2969 4021 5559 6909 8624 9813
1179 3012 4041 5725 7029 8717 9843
1213 3104 4042 5784 7038 8787
1335 3150 4349 5915 7117 8837
1477 3491 4354 5939 7127 8856
1819 3534 4452 5970 7177 8919
1892 3541 4457 5991 7306 8946

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:25/11/23

DAY - ROSA SERIES Dr No:214
1st Prize Rs.100000/- 755632
2nd Prize Rs.7000/- 38645
3rd Prize Rs.3500/-
00496 11459 26163 42221 45145
46082 51257 56458 66048 66567
4th Prize Rs.200/-
0703 1062 1343 1368 1851 2975 3890
4274 4500 8532
5th Prize Rs.100/-
0293 1450 3971 4214 5155 5196 5364
5518 6784 8222
6th Prize Rs.50/-
0069 1961 3476 4763 6316 7586 9418
0176 2098 3579 4924 6355 7765 9450
0209 2131 3594 5081 6568 8146 9472
0367 2425 3603 5130 6643 8236 9508
0595 2591 3644 5302 6660 8319 9538
0757 2602 3695 5316 6810 8399 9576
0856 2680 3768 5456 6842 8575 9621
0978 2900 3879 5684 7124 8603 9654
1126 2998 3978 5772 7157 8749 9832
1305 3126 4029 5809 7199 8836 9900
1484 3187 4073 5897 7259 9086
1513 3290 4175 6118 7274 9087
1664 3398 4257 6237 7468 9112
1744 3408 4288 6274 7503 9170
1882 3430 4737 6311 7580 9220

DAY - DEAR SERIES Dr No:214
1st Prize Rs.100000/- 172873
2nd Prize Rs.7000/- 96830
3rd Prize Rs.3500/-
01797 18763 22437 23127 40177
40858 48466 57104 70249 91325
4th Prize Rs.200/-
0141 2173 3580 4382 4530 6025 7098
8468 8959 9215
5th Prize Rs.100/-
2517 2548 2797 3734 4264 5242 7404
7910 9274 9439
6th Prize Rs.50/-
0004 1192 3066 4225 5176 6986 8844
0063 1253 3128 4458 5183 7144 8867
0111 1489 3187 4518 5568 7186 9003
0187 1679 3239 4520 5598 7518 9023
0274 1943 3370 4670 5723 7631 9170
0367 2005 3576 4688 5742 7710 9559
0401 2103 3581 4707 5828 7712 9769
0468 2270 3714 4758 5891 7793 9805
0514 2282 3765 4816 6019 7950 9809
0529 2297 3772 4858 6330 7978 9991
0640 2317 3894 4962 6336 8059
0674 2490 3907 5009 6469 8477
0697 2551 3993 5021 6672 8578
0925 2779 4036 5091 6709 8618
1002 2818 4154 5122 6749 8730

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:25/11/23

DAY - THANGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 681114
2nd Prize Rs.7000/- 59203
3rd Prize Rs.3500/-
06478 13034 14491 17869 46441
73408 74293 75482 82896 97549
4th Prize Rs.200/-
0009 0292 0428 0449 1728 3205 4805
7047 8189 8777
5th Prize Rs.100/-
2858 3192 3250 5991 6294 6585 6749
7242 8149 8239
6th Prize Rs.50/-
0146 1833 3544 5265 7249 8399 9502
0202 1896 3720 5346 7407 8473 9545
0210 2002 3794 5384 7422 8499 9575
0340 2025 3813 5396 7431 8578 9576
0560 2258 4085 5466 7484 8584 9663
0646 2281 4146 5652 7505 8590 9776
0726 2499 4218 5722 7596 8603 9816
0748 2730 4657 5738 7637 8604 9839
0808 3007 4895 6139 7833 8843 9848
0932 3037 4905 6161 8090 8912 9960
1175 3139 4917 6190 8113 9033
1274 3281 5022 6296 8163 9264
1410 3347 5160 6443 8168 9434
1791 3362 5212 7224 8176 9472
1806 3504 5248 7237 8276 9498

DAY - VAIRAM SERIES Dr No:73
1st Prize Rs.50000/- 527850
2nd Prize Rs.7000/- 42629
3rd Prize Rs.3500/-
04730 05223 17366 27462 34875
35066 50142 70948 87889 92460
4th Prize Rs.200/-
0049 0315 3076 3867 5639 5995 6352
9130 9698 9883
5th Prize Rs.100/-
0506 0978 1125 1807 2942 3394 4197
7505 7824 8521
6th Prize Rs.50/-
0186 2721 4329 5039 6027 7837 9311
0324 2765 4355 5230 6373 7881 9408
0391 2781 4375 5333 6584 7893 9421
0646 2805 4386 5359 6642 8039 9434
0701 3088 4397 5401 6648 8106 9637
0771 3158 4446 5437 7112 8136 9691
0791 3516 4457 5462 7299 8143 9721
1134 3767 4482 5489 7421 8332 9801
1267 3806 4551 5580 7469 8426 9910
1353 3985 4560 5643 7528 8444 9941
1372 3999 4575 5749 7587 8475
1374 4059 4602 5767 7693 8570
1395 4229 4719 5805 7711 9071
2188 4235 4955 5971 7729 9159
2216 4268 4979 6005 7755 9270

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:25/11/23

DAY - NALLANERAM SERIES Dr No:214
1st Prize Rs.50000/- 463259
2nd Prize Rs.7000/- 15943
3rd Prize Rs.3500/-
02452 07680 13666 19331 37649
45557 53159 76583 78118 78810
4th Prize Rs.200/-
0238 1304 1502 2274 4521 7030 8185
8516 9145 9349
5th Prize Rs.100/-
0312 2023 2080 2846 3534 4091 5994
7205 7347 9074
6th Prize Rs.50/-
0105 1578 2705 4035 5530 7582 9056
0478 1603 2729 4173 5663 7739 9097
0547 1650 2836 4276 5710 7771 9107
0604 1788 2982 4318 5777 8147 9130
0678 1814 2992 4535 6037 8535 9194
0711 1837 3296 4717 6263 8560 9315
0807 1839 3370 4812 6294 8682 9324
0871 1880 3443 4813 6316 8690 9384
0920 1900 3479 4871 6642 8739 9386
1024 1932 3483 4938 6807 8754 9655
1103 1980 3605 5012 7100 8767
1114 2447 3678 5078 7271 8785
1246 2519 3714 5100 7315 8805
1434 2530 3932 5194 7346 8993
1577 2687 3936 5281 7576 8997

DAY - MANI SERIES Dr No:73
1st Prize Rs.50000/- 262794
2nd Prize Rs.7000/- 70443
3rd Prize Rs.3500/-
01839 12141 17354 22106 47107
50783 55186 70897 90408 94536
4th Prize Rs.200/-
0460 1177 1504 2197 3727 3786 5773
5850 8120 8622
5th Prize Rs.100/-
1028 2636 3653 8266 8648 8804 8938
9129 9781 9912
6th Prize Rs.50/-
0007 1569 3122 4119 5678 7358 8863
0201 1611 3173 4201 5704 7442 8865
0436 1613 3269 4212 5742 7530 8876
0447 1864 3314 4257 5854 7563 8893
0577 2161 3370 4501 5864 7710 9071
0649 2215 3384 4583 5992 7714 9108
0688 2338 3434 4625 6301 7828 9244
0742 2508 3440 4678 6341 7842 9271
0803 2535 3455 5051 6393 7851 9465
0866 2567 3458 5054 6522 7857 9768
1007 2583 3463 5093 6587 7859
1068 2593 3612 5123 6886 8149
1313 2746 3714 5359 6887 8199
1467 2972 3718 5539 7082 8295
1478 3100 3993 5634 7313 8439

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:25/11/23

DAY - KUMARAN SERIES Dr No:214
1st Prize Rs.50000/- 726303
2nd Prize Rs.7000/- 67412
3rd Prize Rs.3500/-
00214 23037 27876 40286 41414
50268 67242 74704 88373 95833
4th Prize Rs.200/-
0554 1634 1686 1747 2608 7824 7974
8364 8644 9848
5th Prize Rs.100/-
0631 0755 1676 1687 2308 3575 4002
7352 7658 9335
6th Prize Rs.50/-
0040 2046 3738 4749 6263 7898 9050
0209 2399 3830 4762 6403 7950 9165
0348 2550 3890 4805 6618 7970 9405
0381 2588 4067 4896 6622 8132 9468
0385 2694 4074 4916 7052 8139 9485
0415 2703 4083 5013 7096 8355 9600
0669 2705 4260 5062 7203 8394 9616
0821 2710 4276 5599 7463 8418 9748
0876 3123 4280 5671 7476 8452 9778
1031 3146 4358 5694 7580 8574 9790
1388 3156 4368 5716 7628 8615
1568 3296 4523 5794 7778 8658
1684 3622 4612 5953 7805 8667
1950 3623 4689 6080 7851 8752
1956 3627 4690 6145 7861 8968

DAY - VISHNU SERIES Dr No:214
1st Prize Rs.50000/- 235538
2nd Prize Rs.7000/- 83991
3rd Prize Rs.3500/-
07092 19506 23552 33405 39398
48216 71128 85637 90729 94084
4th Prize Rs.200/-
0435 0501 1363 1472 5128 6004 6520
6935 7686 8611
5th Prize Rs.100/-
0128 3218 3707 3920 6021 6113 6499
6961 7148 7344
6th Prize Rs.50/-
0040 1309 2504 4273 6195 7381 8377
0082 1479 2787 4507 6323 7392 8546
0105 1589 2812 4698 6445 7509 8570
0199 1659 2887 4729 6635 7524 8962
0302 1700 2896 4766 6766 7574 9419
0337 1716 2907 4822 6767 7611 9475
0584 1851 3069 4832 6897 7656 9550
0866 1859 3450 4872 6978 7733 9685
1077 1872 3549 5082 7169 7801 9889
1166 1935 3628 5470 7212 7983 9900
1170 1968 3690 5675 7230 8077
1244 2008 3840 5729 7280 8086
1252 2182 4019 5869 7307 8229
1281 2322 4030 5905 7309 8331
1289 2412 4067 6051 7366 8367

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:25/11/23

SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 241428
2nd Prize Rs.7000/- 96134
3rd Prize Rs.3500/-
17378 17872 28570 39453 39640
52223 63283 74850 85158 96804
4th Prize Rs.200/-
0670 0705 0715 1389 1904 3626 5819
6502 8879 9186
5th Prize Rs.100/-
0777 0816 2383 3154 6768 7574 8006
8301 8366 8931
6th Prize Rs.50/-
0044 1446 2824 4366 5352 7034 9125
0064 1469 2909 4479 5907 7134 9149
0175 1639 3015 4603 6007 7178 9181
0306 1703 3213 4614 6077 7213 9299
0307 1745 3275 4637 6098 7270 9354
0349 1890 3358 4772 6256 7783 9477
0421 1910 3393 4786 6340 8043 9505
0501 2039 3414 4854 6348 8365 9687
0743 2164 3584 5049 6561 8389 9885
0832 2277 3896 5057 6591 8518 9943
0896 2288 3902 5114 6724 8650
1042 2338 3994 5136 6758 8665
1044 2352 4117 5153 6769 8819
1072 2782 4200 5203 6811 8933
1372 2802 4209 5316 6894 9123

DAY - LION SERIES Dr No:73
1st Prize Rs.50000/- 638459
2nd Prize Rs.7000/- 73497
3rd Prize Rs.3500/-
16797 27645 38713 49512 51257
62825 84180 84787 95347 95897
4th Prize Rs.200/-
2913 3294 3898 3927 4320 4818 5854
5986 7598 7892
5th Prize Rs.100/-
2685 3468 5062 5885 6564 6760 9290
9453 9718 9798
6th Prize Rs.50/-
0017 1667 3212 4931 6357 8146 9163
0370 1717 3273 4944 6493 8180 9241
0585 1788 3302 4996 6693 8209 9452
0614 1902 3353 5187 6750 8268 9494
0617 1906 3427 5273 6756 8488 9547
0674 1985 3440 5391 6763 8492 9697
0721 2089 3701 5414 6980 8560 9783
0810 2528 3855 5585 7033 8726 9828
0835 2684 4144 5638 7317 8847 9864
1021 2686 4328 5780 7322 8864 9885
1037 2690 4440 5926 7368 8919
1131 2847 4483 6136 7602 8953
1271 2874 4718 6168 7990 9048
1431 3071 4798 6200 8033 9071
1661 3096 4928 6353 8108 9154

# బంగాళా ఖాతంలో అల్పపీడనం

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళా ఖాతంలో దక్షణ అండమాన్ పరిసర ప్రాంతాల్లో శనివారం ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయని విజయవాడ(అమరావతి) వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.ఇది ఆదివారం నాటికి అల్పపీడనంగా మారే అవకాశం ఉంది.ఇది క్రమంగా పశ్చిమ- వాయవ్యదిశగా కదులుతూ బుధవారం నాటికి ఆగ్నేయ బంగాళా ఖాతంలో వాయుగుం డంగా బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ క్రమంలో రాష్టంలో దిగువ ట్రోపో ఆవరణలో తూర్పు గాలులు వీస్తున్నాయని తెలిపారు.ఈ గాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుందంటున్నారు.వీటి ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా రాబోయే రెండు రోజులుల్లో వానలు పడే అవకాశాలు ఉన్నాయి. తేలికపాటి నుంచి ఓ మోస్తరుగా ఈ వర్షాలు కురిసే అవకాశం ఉంది,

# లోయలో పడిన టిప్పర్

≫ఎంపీ రమేష్ చంద్ర మజ్జి చిత్రకొండ ఆసుపత్రికి వెళ్లి తీవ్ర గాయాలపాలైన క్షతగాత్రులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని అక్కడి ఆసుపత్రి వైద్యులను సూచించారు. ఈ ఘటనపై ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. క్షతగాత్రలుకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు మృతుల కుటుంబాలకు పరిహారం అందించి ఆదుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం ఒక్కో మృతుల కుటుంబానికి మూడు లక్షల రూపాయల పరిహారాన్ని ఒడిస్సా ప్రభుత్వం ప్రకటించింది. మృతులు అంతా నవంగపూర్ జిల్లా కొనసాగుమాడా గ్రామ వాసులుగా తెలిసింది.

# రాష్ట్రంలో 5 శాతానికి తగ్గిన పేదరికం

≫ ఉన్నారంటే దానికి కారణం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సామాజిక సాధికారత అని పేర్కొన్నారు. మామను వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చినట్లే, రైతులను, మహిళలను చంద్రబాబు మోసం చేశాడని, సీఎం జగన్ మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి రుణాల మాఫీలు చేపట్టారని, అవ్వా తాతలకు పెన్షన్ దఫదఫాలుగా పెంచుతూ వస్తుండగా, వచ్చే జనవరి నుంచి రూ.3 వేల పింఛన్ సగర్వంగా అందుకోబోతున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు ఆదరిస్తున్న జనమే వచ్చే ఎన్నికలకు జగన్ సైన్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సబ్బవరం జంక్షన్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు హాజరైన జన ప్రభంజనాన్ని ఉద్దేశించి స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ, సామాజిక సాధికార యాత్ర ప్రతిపక్షాలకు కలవరం కలిగిస్తూ గుండెల్లో రైళ్లు పుట్టిస్తోందన్నారు. పేదరికం విద్య, వైద్యం, వ్యవసాయానికి, సంక్షేమానికి అనర్హత కారాదని జగన్ ఆనాడు సంకల్పించారని తెలిపారు. ప్రతీ సంవత్సరం 36 బటన్‌లు నొక్కి అవినీతి లేకుండా ప్రజలకు లబ్ధి చేకూరుస్తున్నారని, అందుకు ప్రతిగా వచ్చే ఎన్నికల్లో ఒక్కసారి ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి జగన్ రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. విశాఖ పాలనా రాజధానిగా సీఎం జగన్ ప్రకటించిన తర్వాత ప్రపంచ దిగ్గజ సంస్థలు ఉత్తరాంధ్ర ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలని, ఈ ప్రాంతంలో నాగరికతతోపాటుగా వివిధ రంగాల్లో విశేషవృద్ధిని భవిష్యత్తులో సాధించగలుగుతామన్నారు. ప్రభుత్వవిప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ, పెందుర్తిలో జరుగుతున్న సామాజిక సాధికార యాత్ర వచ్చే ఎన్నికల్లో సాగించే జైత్ర యాత్ర అని అభివర్ణించారు.



# తేజస్ యుద్ధ విమానంలో ప్రధాని

**బెంగళూరు,నవంబరు 25 :** బెంగుళూరులో ప్రధాని నరేంద్ర మోడీ ఇవాళ తేజస్ యుద్ధ విమానంలో విహరించారు. బెంగుళూరులో హెచ్ఏఎల్ సెంటర్‌కు ఇవాళ ప్రధాని వెళ్లారు. అక్కడ తయారీ అవుతున్న యుద్ధ విమానాలు, హెలీకాప్టర్ల గురించి తెలుసుకున్నారు. తేజస్‌తయారీకేంద్రాన్ని కూడా అయన విజిట్ చేశారు.పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో డెవలప్ చేసిన తేజస్‌లో ఆయన ట్రిప్ వేశారు. బెంగళూరులో ఉన్న హెచ్ఏఎల్ కంపెనీని ఆయన విజిట్ చేశారు.

రకరకాల ఫైటర్ జెట్ల తయారీ గురించి తెలుసుకున్నారు.యుద్ధ విమానాల ఉత్పత్తి కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. తేజస్ తయారీ గురించి కూడా తెలుసుకున్నారు. హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ .. తేజస్ యుద్ధ విమానాలను తయారు చేస్తున్నది. లైట్ కుంబాట్ వాటికి గుర్తింపు ఉన్నది. అమెరికాకు చెందిన జీఈ ఏరోస్పేస్ సంస్థతో హిందూసాన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నది తేజస్ విమానాలకు చెందిన మాక్3 ఇంజిన్లను హెచ్ఏఎల్ ఉత్పత్తి ఒప్పందం కుదుర్చుకున్నది తేజస్ వినాలకు చెందిన మాక్-3 ఇంజిన్లను హెచ్ఏఎల్ ఉత్పత్తి చేస్తోంది. తేజస్ యుద్ధ విమానంలో సక్సెస్ ఫుల్‌గా ఎగిరినట్లు ప్రధాని మోడీ తెలిపారు. ఆయన తన ఎక్స్ అంకౌంట్‌లో విషయాన్ని పోస్టు చేసారు. స్వదేశీ సామర్థ్యాన్ని పెంచాలన్న తన నమ్మకానికి బలం చేకూరిందన్నారు. భారత్ సత్తాపట్ల గర్వంగా ఉందన్నారు.

# బిసిల రాజ్యాధికారం బిజెపితోనే సాధ్యం

## అవినీతి రహిత తెలంగాణ కోరుకుందాం

## నిరంకుశ పాలనను తరిమి కొట్టాలి

## తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు చేయాలి

## జనసేన అధినేత పవన్ కల్యాణ్

**తాండూరు, నవంబరు 25, ప్రభాతవార్త :** బీసీల రాజ్యాధికారం బీజేపీతోనే సాధ్యమని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. శనివారం తాండూరులో జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి నేమూరి శంకర్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్టంలో అవినీతి రహిత పాలన కోరుకుందామని తెలిపారు. తెలంగాణ రాష్టంలో బీజేపీతో పాటు జనసేన పార్టీ సేవలు ఎంతో అవసరమని అన్నారు. తనకు జన్మనిచ్చిన రాష్టం ఆంధ్ర అయితే, పునర్జన్మనిచ్చింది తెలంగాణ అని అన్నారు. తెలంగాణ ప్రజల రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణలో బీసీ బిడ్డను సీఎంగా చూడాలని బీజేపీ కోరుకుంటుందని.. బీజేపీ ఎజెండాలో తాను ఒకడినని చెప్పుకొచ్చారు. బీసీలకు రాజ్యాధికారం దక్కాలన్నది నా చిరకాల కోరిక అన్నారు. బీసీల రాజ్యాధికారం బీజేపీతోనే సాధ్యమన్నారు. తెలంగాణలో బీజేపితో పాటు జనసేన అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కార్తఓనే తెలంగాన రాష్టం అభివృద్ధి చెందుతుందని, బీసీలకు సరైన గౌరవం దక్కుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడి తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రి చేస్తానని హామీ ఇచ్చారని, ఇప్పటికే 31 రాష్టాలలో బీసీలనే ముఖ్యమంత్రుగా, కేంద్ర మంత్రులుగా నియమించారని గుర్తుచేశారు. గద్దర్‌తో కలిసి సామాజిక తెలంగాన సాధించాలనుకున్నానని, గద్దర్ తన ఆశయాలు నెరవేరే క్షణం ఇపుడు సాకారం అవ్వబోతుందని అన్నారు. తెలంగాణ తన గుండెచప్పుడు అని.. అందుకే జనసేన పార్టీని తెలంగాణ కేంద్రంగా ప్రారంభించానని తెలిపారు. రౌడీలను, ఫ్యాక్షనిజాలను ఎదుర్కొంటున్న తాను తెలంగాణ ప్రజల కోసం ఎంతకైనా సిద్దమేనని అన్నారు. అభిమాన నాయకుడు మోడీ దేశాన్ని ఆర్థిక శక్తిగా తీర్చి దిద్దుతున్నాడని అన్నారు. తెలంగాణ రాష్టంలో నిరంకుశ పాలన తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాండూరులో బీజేపీ జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకొని అభివృద్ది సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్, రాష్ట్ర నాయకురాలు జయశ్రీ, ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అబిమానులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 26-11-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
చతుర్దశి మ.3.53, భరణి మ.2.05,
వ.రా.1.50-3.24,
దు.సా.4.01-4.46
శుభసమయం ఉ.7.00-7.40 అనురాధ కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** విజయానికి ఐకమత్యమే పునాదని బలంగా నమ్ముతారు. ఖర్చులు అదుపులో ఉంటాయి.

**వృషభం :** టాక్స్ చెల్లింపు అధికారులతో జాగ్రత్తలు అవసరం. నూతన వస్తువుల కొనుగోలు.

**మిధునం :** స్వల్పకాలిక ప్రయోజనాలు సాధించడానికి మంచిరోజు. ఇంటిలోని పోరు విసుగుపుట్టిస్తుంది.

**కర్కాటకం :** సెంటిమెంట్ వస్తుభద్రతపట్ల జాగ్రత్త వహించండి. ఏకపక్షనిర్ణయాలు లాభించవు.

**సింహం :** ఆలోచనలు మెరుగైనవే అయినప్పటికీ పనులలో జాప్యం ఏర్పడుతుంది. ధనలాభ సూచన.

**కన్య :** నిష్కారణమైన అసూయా,ద్వేషాలకు కారణం అంతుపట్టదు. ధనలాభ సూచన.

**తుల :** రహస్య సమాచారం వెలుగుచూస్తుంది. పక్షపాత ధోరణి అవలంబించే వారికి దూరంగా ఉంటారు.

**వృశ్చికం :** కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అందుకుంటారు. మెరుగైన పనితీరును కనబరుస్తారు.

**ధనుస్సు :** మీకన్నా తక్కువ శ్రమతో అధికంగా లాభపడుతున్న వారిని గమనిస్తారు. కారణాలు అన్వేషిస్తారు.

**మకరం :** రాజకీయ నాయకులతో సఖ్యత ఏర్పడుతుంది. అలౌకిక విషయాల పట్ల ఆసక్తిని చూపుతారు.

**కుంభం :** గతంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకునే ప్రయత్నాలు చేస్తారు.

**మీనం :** ఆత్మీయ వర్గం యొక్క సూచనలను పరిగణలోనికి తీసుకుంటారు. ధనలాభ సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

26-11Pg3exHMNWJQECG:Layout 1 1/2/02 6:24 AM Page 1



# అన్నప్రసాదాలకు ఇంకా నాణ్యతలేని బియ్యమేనా?

## రైస్‌మిల్లర్ల నుండి నేరుగా కొనుగోలు ఎప్పుడు?



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యం లక్షమంది వరకు భక్తులు ఎంతో పవిత్రంగా స్వీకరిస్తున్న నిత్యాన్నప్రసాదానికి మరింత నాణ్యమైన బియ్యం వినియోగం ఎప్పుడనేది శ్రీవారి భక్తుల్లోప్రశ్నార్థకంగా మారింది. అన్నప్రసాదం తయారీకి వినియోగిస్తున్న బియ్యం నాణ్యతలేదనే ప్రశ్నలు గత ఏప్రిల్‌నెలలోనే వ్యక్తమయ్యాయి. అన్నం ముద్దగా ఉంటుందని, నాణ్యత లేదని భక్తుల నుండి విమర్శలు వినిపించాయి. అంతేగాకో డయల్ యువర్ ఇఒ"లోనూ పలువురు భక్తులు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో వితరణ చేస్తున్న అన్నప్రసాదం కోసం నాణ్యమైన బియ్యంను రైస్‌మిల్లర్ల నుంచే నేరుగా కొనుగోలుచేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు అవసరమైన సహకారం అందించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆంధ్రప్రదేశ్, తెలంగాణారాష్ట్రాలకు చెందిన రైస్‌మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో ఏప్రిల్‌నెలలోనే సమావేశమయ్యారు.అయితే ఇప్పటి వరకు ఆ దిశగా కార్యాచరణకు నోచుకోలేదు. అన్నప్రసాదం భవనంలో రోజువారీ అవసరాలకు అనుగుణంగా 12 టన్నులపైగా బియ్యం, 8టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఒకేసారి 4వేలమంది భక్తులకు భోజనం స్వీకరించేలా ఏర్పాట్లు ఉన్నాయి. సాధారణ రోజుల్లో లక్షమంది వరకు భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్నారు. పర్వదినాలు, ప్రత్యేక రద్దీ రోజుల్లో లక్షన్నరమంది వరకు కూడా అన్నప్రసాదం నిరంతరాయంగా అందిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటల ఆహారపదార్థాలను దాతలైన రైతులనుంచి కొనుగోలుచేయడానికి సిద్ధమయ్యారు. తిరుమలకు వచ్చిన భక్తులు ఆకలితో బాధపడకుండా నిరంతరాయంగా ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు అన్నప్రసాదాలను టిటిడి అందిస్తోంది. ఇందుకు 2013వ సంవత్సరం నుండి 2019 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలోని రైస్‌మిల్లర్ల అసోసియేషన్ నుంచి నాణ్యమైన సోనామసూర బియ్యం టిటిడి కొనుగోలుచేసింది. 2019లో ధర్మకర్తలమండలి మార్పుతో అప్పటి పాలకమండలి ఆదేశాలతో టెండర్‌ద్వారా బియ్యం కొనుగోలుచేస్తున్నారు. టెండర్ ప్రక్రియద్వారా కొనుగోలుచేయడం ద్వారా వ్యాపారులు మిల్లర్ల నుంచి కొనుగోలుచేసి టిటిడికి సరఫరా చేస్తున్నారు. అయితే ఇకపై నేరుగా రైస్‌మిల్లర్ల నుంచి టిటిడి బియ్యం కొనుగోలుచేయాలని నిర్ణయించడం వల్ల మరింత నాణ్యమైన బియ్యం సరఫరా అవుతుందని భావించారు. గతకొంతకాలంగాటెండర్‌ద్వారా కిలో 38రూపాయలకు వ్యాపారస్థులు బియ్యం సరఫరా చేస్తున్నారు.నేరుగా రైస్‌మిల్లర్లనుండే కొనుగోలు చేస్తే మరింత ధర తగ్గవచ్చని, నాణ్యతలో రాజీఉండదని భావిస్తున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతిరోజూ దేశవిదేశాల నుంచి తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు ఆకలి అనేది తెలియకుండా ఎప్పటికప్పుడు రుచికరంగా నాణ్యమైన అన్నప్రసాదాలను టిటిడి అందిస్తోంది.

# చంద్రబాబు చేతిలో పవన్ కీలు బొమ్మ: పేర్నినాని

**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ చంద్రబాబు చేతిలో పూర్తిగా కీలుబొమ్మ మాదిరిగా మారిపోయాడని ఏపీ మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆరోపించారు.ఆయనకు దేని గురించి అవగాహన ఉండదు,గతం గురించి తెలియదు,ఇప్పుడు ఏమీ జరుగుతుందో తెలియదన్నారు.పవన్‌కు తెలిసిందల్లా చంద్రబాబు రాయించిన స్క్రిప్ట్‌ను నాదెండ్ల మనోహర్ తెపి ్వంచుకుని డైలాగ్‌లు చెప్పినట్లు మాట్లాడటమన్నారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుతో కలిసి దాదాపు అయిదేళ్ళు ప్రభుత్వం నడిపావు, అతను చాలా చిన్న అవసరాలకు ఎన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాడో తెలుసా అని నాని ప్రశ్నించారు.ఆయనకు కొన్ని నిజాలు చెబుతానన్నారు.చంద్రబాబు 2014లో సీఎం అవ్వగానే హైదారాబాద్‌లో సచివాలయంలోని హెచ్ బ్లాక్‌కు రూ.ఏడు కోట్లు, వాస్తు బాగోలేదని ఎల్‌బ్లాక్ కోసం రూ.15కోట్లు,లేక్‌వ్యూల క్యాంప్ ఆఫీసు



పెడతానని రూ.19కోట్లు, చంద్రబాబు ఆఫీసులో కూర్చీలకు రూ.10కోట్లు,మదీనా గూడలోని చం ద్రబాబు ఫామ్ హౌస్‌కు రూ.5కోట్లు, రోడ నెంబర్ 65లో చం ద్రబాబు సొంతింటికి రూ.60కోట్లు, రోడ్డు నెంబర 42కి ఇళ్ళు మారి అద్దె ఇల్లుకు మారి రూ.50కోట్లు,ఓటు నోటు కేసులో దొరికిపోయి చం ద్రబాబు అర్ధరాత్రి బెజవాడ పారిపోయి వచ్చాడన్నారు. ప్రత్యేక బసు ్స కోసం రూ.6కోట్లు,ఇరిగేషన్ ఆఫీస్‌ను క్యాంపు ఆఫీస్‌గా మార్చడానికి మరో రూ.75 కోట్లు,లంచానికి తీసుకున్న ఉండవలింల ఇళ్ళు మార ్చడానికి రూ,150 కోట్లు తీసుకున్నారన్నారు.రాష్ట్రంలో సీఎం జగన్ నాలుగేళ ్ళ కాలంలో మత్స్యకారులకు 10ఫిషింగ్ బోర్డుల తెచ్చారన్నారు.చంద్రబాబు మాటలు విని పిట్టదొర మాదిరిగా పవన్ మారకూరన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఘనంగా శనిత్రయోదశి వేడుకలు - శనీశ్వరునికి విశేషాభిషేకాలు



**శ్రీకాళహస్తి, నవంబర్ 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. కార్తీక మాసం కావటంతో స్థానిక భక్తులతో పాటు తమిళనాడు,కర్నాటకల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిట కిట లాడింది. శనివారం శని త్రయోదశి కావడంతో ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. శనివారం శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. కాగా ఆలయంలో అభయ వెంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహం వెలసింది. ఇక్కడ స్వామికి ప్రత్యేక ఆలంకారాలు భక్తుల్ని ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. సాధారణంగా వెంకటేశ్వర స్వామి హస్తం కిందకు చూపుతుంటుంది. కానీ శ్రీకాళహస్తీశ్వరాయంలో వెలసిన వెంకటేశ్వరస్వామి విగ్రహం అభయమిస్తున్నట్లు ఉంటుంది. దీని ప్రాశస్త్యంను బాగా ప్రచారం చేస్తున్నారు. వేదపండితులు, అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిధులతో కళ కళ లాడింది. రాహుకేతుదోష నివారణ పూజలుసుమారు 4వేలకు పైగా జరిగాయి. ఇక అభిషేకాలు విశేష సంఖ్యలో జరిగాయి.వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇఒ కెఎస్.రామారావు, ఆలయ ఛైర్మన్ అంజూరుతారక శ్రీనివాసులు ఆలయ సిబ్బంది ఆలయంలోనే తిష్టవేసి పర్యవేక్షించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయుటింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిధుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ రామారావు ఆదేశాలతో వారి సిబ్బంది పరుగులు తీసారు.

మరో వైపు ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను పర్యవేక్షించారు. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వ రాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎఇఓ ఏకే ధనపాల్, సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి, టెంపుల్ ఇన్సెపెక్టర్లు సుదర్శనం, సుబ్రమణ్యం, హరియాదవ్, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ వారి సహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి శనిత్రయోదశి సందర్భంగా ఆలయంలో వెలసిన శనీశ్వరస్వామికి విశేషంగా షోఢషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహా రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు.ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది.

అయితే దళారుల ఆట కట్టించుటకు అధికారులు సిసి కెమెరాలను పరిగణలోకి తీసుకున్నారు.

# అదుపుతప్పి బస్సు బోల్తా, ఒకరు మృతి

## - వివాహావేడుకలకు హాజరై వస్తుండగా ప్రమాదం - పది మందికి తీవ్ర గాయాలు

**చింతపల్లి ప్రభాతవార్త:**చింతపల్లి మండలంలో లగ్జరీ బస్సు అదుపుతప్పి బోల్తా పడి ఒకరు మృతి చెందిన సంఘటన చింతపల్లి మండలంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్ఐ సతీష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ కుంట్లూరు, హయత్ నగర్‌కు చెందిన వారు గుంటూరు జిల్లా వినుకొండ పెళ్లికి హాజరై తిరుగు ప్రయాణంలో హైదరాబాద్‌కి వెళుతున్న తరుణంలో ప్రైవేట్ లగ్జరీ బస్సు అదుపు తప్పి చింతపల్లి మండల కేంద్రం నాగార్జున సాగర్ - హైదరాబాద్ హైవే లారీ అసోసియేషన్ ఆఫీస్ వద్ద రోడ్డుపై బోల్తా పడింది. బస్సులో సుమారుగా 40 మంది ప్రయాణికులు ప్రయాణిస్తుండా, ప్రమాదంలో సప్పిడ భారతమ్మ(65)అక్కడికక్కడే తీవ్ర గాయాలతో మృతి చెందారు. పది



మందికి తీవ్ర గాయాలైన్నాయి. క్షతగ్రాతులను మెరుగైన వైద్యం కోసం కొందరిని చింతపల్లిలోని ప్రభుత్వం ఆసుపత్రికి, మరికొందరిని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. డ్రైవర్ అయినా మొగల్ గఫర్ బేగ్ అనునతడు బస్సును అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి, అదుపు చేయలేక బస్సు రోడ్డుపైన బోల్తా పడవేసినట్టు, దాంతో ఈ ప్రమాదం జరిగినట్లుగా తెలిపారు. మృతురాలు యొక్క పెద్ద కుమారుడైన సప్పిడి వెంకటరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# నేడు వెంకన్నఆలయంలో కార్తీకదీపం

## - రేపు గరుడసేవ

**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీక మాసం ...పౌర్ణమి ఘడియల్లో కలియుగ వైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో నేటి సాయంత్రం కార్తీక దీపో త్సవాలు వెలిగిస్తారు. ప్రతి ఏటా కార్తీకదీపాలను శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా వేడుకగా జరిపిస్తారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయంలో నేతిదీపాల వత్తులతో ఆలయ అర్చకులు,అధికారులు శాస్త్రోక్తంగా ఛత్రచామర ,మంగళవాయిద్యాల నడుమ ఈ నేతిదీపాలు వెలిగిస్తారు. తొలుత ఆలయంలోపల సన్నిధి నుండి బంగారువాకిలిలోపల కులశేఖరపడి, రాములవారి మేడ, ద్వారపాలకులు, బంగారు వాకిలి, వెండి వాకిలి, యోగనరసింహస్వామి ఆలయం, వరదరాజస్వామి సన్నిధి, ధ్వజస్తంభం, మహ ద్వారం, రంగనాయకుల మండపం, అఃలాండం, బేడి ఆంజనేయ స్వామి ఆలయం, పుష్కరిణి పరిసరాల్లో నేతి దీపాలు వెలిగిస్తారు. అనంతరం ఆల యంలోపల స్వామివారికి విశేష పూజలు, హారతి ఇస్తారు. ఈ సందర్భంగా ఆదివారం (నేడు) సాయంత్రం సహస్రదీపాలంకార సేవ రద్దయ్యింది. సోమవారం సాయంత్రం తిరుమలలో కార్తీక పౌర్ణమి గరుడసేవ జరగనుంది. రాత్రి 7గంటలకు మలయప్పస్వామి గరుడునిపై అధిరోహించి ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నారు.

# పాలకొల్లు మున్సిపాలిటీలో అవినీతిపై రామానాయుడు ధ్వజం

## కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం

## విజిలెన్స్ ఎ.సి.బి అధికారులకు ఫిర్యాదు

**ప్రభాతవార్త - ఏలూరు, పశ్చిమ** : గత కొన్నేళ్ళుగా పాలకొల్లు పురపాలక సంఘానికి పాలకవర్గం లేదు దాంతో అడిగే నాదుడు కరువయ్యాడు. ఎమ్మెల్యే ప్రతిపక్షంలో కీలక వ్యక్తి పగ్గాలు ఆయన చేతుల్లో లేవు. ఫలితంగా మున్సిపాలిటీల్లో అవినీతి జరుగుతొందని పనులకు ఆటంకం కలుగుతోందని విమర్శలు వున్నాయి. అవే చివరకు పెరిగి ఎమ్మెల్యే కుండబద్దలుకొట్టినట్లు మీడియా ముందుకు రావల్సివచ్చింది. బదిలీ అయిన కమీషనర్‌ను అనతి కాలంలోనే మళ్ళీ అదే కుర్చీలోకి తేవటం విమర్శలకు జీవం పోసినట్లు అయ్యింది. పాలకొల్లు మున్సిపాలిటీలో ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందని , బాధ్యులైన అధికారులకు చట్టపరమైన చర్యలు తప్పవని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు హెచ్చరించారు. ఆయన శనివారం పాలకొల్లు పురపాలక సంఘ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ కమిషనర్ శేషాద్రిని కలిసి పలు పనులకు సంబంధించిన వివరాలను ఆరా తీశారు. మీరు నీతి నిజాయితీగా పని చేయండి.అధికార పార్టీ నాయకులు మాటలు విని తప్పులు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ పురపాలక సంఘంలో అవినీతి రాజ్యమేలుతుందంటూ ధ్వజమెత్తారు. క్వారంటెన్ పనులకు సంబంధించి కోట్లాది రూపాయల ప్రజాధనం లూటీ అయిందని దీనిపై సాక్ష్యధారాలతో ఉన్నతాధికారులతో పాటు విజిలెన్స్, ఏసీబీ, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశానన్నారు. ప్రధానంగా బారికేడ్లు, టెంట్లు,ముగ్గు, బ్లీచింగ్ వంటి వాటిల్లో లక్షలాది రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపించారు. క్వారెంటైన్ కేంద్రంలో వాడకం నీరుకు పది లక్షలతో రెండు బోర్లు వేసి ట్యాంకర్లు ద్వారా నీటిని సరఫరా చేశారన్నారు. దీనికి ఒక ట్రిప్పుకు రూ. 1600/- లు చొప్పున రాశారని , వాస్తవంగా రూ. 300/- లు కూడా దాని పని విలువ కూడా ఉండదన్నారు. నీటీలోనే నెలకు ముప్పై నలబై



మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు

లక్షల వరకు అవినీతి జరిగిందన్నారు. లక్షలాది రూపాయలతో ఫ్యాన్లు, మంచాలు, పరుపులు, బకెట్లు సామాగ్రి కొనుగోలు చేసినట్లు రికార్డుల్లో చూపారని అవి ఎక్కడ ఉన్నాయి అని అడిగితే అధికారులు సమాధానం కూడా చెప్పడం లేదన్నారు. అప్పట్లో రూపాయి ఖరీదు చేసే వస్తువు పది రూపాయలకు బిల్లు చేస్తే కాంట్రాక్టర్లు సగం ఇవ్వాలనే ఒప్పందం జరిగినా గత కమిషనర్‌కు ఇవ్వడపోవడం వలన వర్క్ ఆర్డర్ లేదంటూ సంతకం చేయకపోవడంతోకొన్ని బిల్లులు ఆగిపోయాయన్నారు. గత కమిషనర్ లక్షల రూపాయలు అవినీతికి పాల్పడినందున సమగ్ర విచారణ జరిపిస్తే కచ్చితంగా జైలుకు వెళ్ళడం ఖాయమని ఎమ్మెల్యే రామానాయుడు స్పష్టం చేశారు. ఆగిన బిల్లుల మంజూరుకు ప్రస్తుత కమిషనర్ సంతకాలు చేయకపోవడంతో ఆయనను బదిలీ చేసి పంపించేసారని, మళ్ళీ పాత కమిషనర్‌కు, అధికార పార్టీలోని కొందరు నాయకులకు ఏ ఒప్పందం జరిగిందో తెలియదు గానీ మళ్ళీ ఆయననే తీసుకువచ్చారని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు.

## ప్రధాని మోడీ రాకకు ముందే భద్రతలో విషాదం !

# నడకమార్గంలో ఇంటెలిజెన్స్ డిఎస్పీ కృపాకర్ గుండెపోటుతో మృతి

**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** భారతప్రధానమంత్రి నరేంద్రమోదీ రెండురోజుల తిరుమలపర్యటనలో బందోబస్తు విధులకు వచ్చిన ఇంటెలిజెన్స్ (ఐఎస్‌డబ్ల్యు)డిఎస్పీ కృపాకర్(59) గుండెపోటుతో మృతి చెందాడు. భద్రతా విధుల్లో భాగంగా శనివారం ఉదయం చంద్రగిరి సమీపంలోని శ్రీవారిమెట్లమార్గంలో ఆయన భద్రత పర్యవేక్షణలో భాగంగా తోటి ఐఎస్‌డబ్ల్యు పోలీసు సిబ్బందితో కలసి కాలినడకన తిరుమలకు వస్తుండగా 1,805వ మెట్ల వద్ద తీవ్ర గుండెపోటుకు గురయ్యాడు. అక్కడే ఉన్న భద్రత సిబ్బంది,తోటి సిబ్బంది అతనిని తిరుమల ఆశ్వనీఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ప్రాణాలుకోల్పోయాడు. ప్రధాని మోదీ భద్రత విధులకు తిరుపతి-తిరుమలకు వచ్చాడు. తన విధి నిర్వహణలో ఆయన ఉన్నపుడే గుండెపోటుకు గురై ప్రాణాలు కోల్పోయాడు. ఆయన స్వస్థలం విజయవాడ సమీపంలోని పోరంకి. ఈ విషాదసంఘటనతో తిరుపతి జిల్లా పోలీసులు దిగ్భ్రాంతికి గురయ్యారు. సమాచారాన్ని డిఎస్పీ కుటుంబసభ్యులకు తెలిపారు. మృతదేహాన్ని తిరుపతి ఎస్వీ వైద్యకళాశాలకు తరలించారు. డిఎస్పీ మృతితో రాయలసీమ అనంతపురం రేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

# శివయ్య భక్తులకు మెరుగైన సదుపాయాలు

## నేడు చొక్కాణి ఉత్సవం - పర్యవేక్షణలో ఛైర్మన్, ఇఒలు



ఆలయంలో ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్న ఇఓ రామరావు తదితరులు

**శ్రీకాళహస్తి, నవంబర్ 25 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేసే భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించాలని ఆలయ ఇఓ కెఎస్.రామారావు సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈసందర్భంగా శనివారం ఆయన ఆలయంలోని స్వామిఅమ్మర్లను దర్శించుకున్నారు. భక్తులతో చర్చించి దేవస్థానం సదుపాయాల గురించి తెలుసుకున్నారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు మంచినీటి సదుపాయంతోపాటు స్టీల్‌గ్లాసులను ఏర్పాటు చేయాలని, అష్టోత్తరలింగం వద్ద ఎలాంట ఇబ్బందులు లేకుండా ఒకటే క్యూలైన్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తులందరు ఒకేసారి బయటకు వచ్చేందుకు ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఇక రెండోగేటు వద్ద ఉన్న లగేజి కౌంటర్ పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో భక్తులు కార్తీకదీపాలు వెలిగించేందుకు ప్రత్యేక షెడ్లను ఏర్పాటు చేశామని ఇక్కడి ఏర్పాట్లును పర్యవేక్షించారు. ఎంతో భక్తి శ్రద్దలతో మహిళలు దీపాలు వెలిగించుకోవడం కోసం ప్రత్యేకంగా కార్తీక దీపాల షెడ్డును పరిశీలించి దీపాలు వెలిగించేటపుడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేలా సెక్యూరిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయంలోపారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ద వహించాలని ఆలయానికి వచ్చే సామాన్య భక్తునికి సులభంగా దర్శనం అయ్యేలా చూడాలన్నారు. ప్రతి శని, ఆది, సోమ వారాలతో పాటు ప్రస్తుత కార్తీకమాసంలో భక్తుల సంఖ్య అధికంగా ఉంటుందని ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పర్యవేక్షించాలని ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఆలయంలోను, వెలుపల ఉన్న శివలింగాల వద్ద దీపాలు వెలిగించకుండా గేట్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆలయంలో వెలసిన పరివారదేవతలకు పూలమాలలు ఉన్నాయా?లేవా.. ఎవరైనా దీపాలు వెలిగిస్తున్నారా? అని పరిశీలిస్తున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుకుని ఉన్న జీవనదిగా ఉన్న స్వర్ణముఃనదీ హారతులు వచ్చేనెల 12వతేదీన ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఇందుకు సంబంధించి ఏర్పాట్లును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తులకు సర్వదర్శనంతో పాటు సుదర్శనం సత్వరం అయ్యేలా చర్యలుతీసుకుంటామన్నారు. అంతేకాకుండా నేడు జరిగే చొక్కాణి ఉత్సవానికి సంబంధించి ఏర్పాట్లును చర్చించారు. అనంతరం కార్తీకపౌర్ణమి సందర్భంగా ఆలయంలో దీపాలు వెలిగించేందుకు, స్వామిఅమ్మవార్ల దర్శనానికి వేలసంఖ్యలో భక్తులు వస్తారని అందరికి సత్వర దర్శనం అయ్యేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు ఆయనతో పాటు ఈఈ నూకరత్నం, సూపరింటెండెంట్ నాగభూషణంయాదవ్, సిసి హరి సిబ్బంది పాల్గొన్నారు. 30వేల మంది స్వామిఅమ్మవార్ల దర్శనం.. శనివారం స్వామిఅమ్మవార్ల దర్శనానికి సుమారు 30వేల మంది వరకు శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి తరలి వచ్చారు. శనివారం వేకువ జాము నుంచి పట్టణంలో జనం సందోహం కనిపించింది. ఓ వైపు బస్సులు, మరో వైపు రైళ్ళు, ఇంకో వైపు తమ సొంత కార్లలో జనం తండోపతండాలుగా తరలి వచ్చారు.దీనికి తోడు శబరిమలకు వెళ్ళు భక్తులు తిరిగి వచ్చే భక్తులతో ఆలయం కిట కిట లాడింది. కార్తీకమాసం కావడంతో అటు కర్నాటక, ఇటు తమిళనాడుల నుంచే కాకుండా ఉత్తర భారత దేశం నుంచి కూడా జనం పోలోమని తరలి వచ్చారు.దాంతో ఆలయంలో భక్తుల సందడి చోటు చేసుకుంది. ఓ వైపు రాహుకేతుదోష నివారణ పూజల భక్తులు, మరో వైపు స్వామి అమ్మవార్ల దర్శనాలకు వచ్చే భక్తులతో ఆలయం కిట కిట లాడింది. శ్రీకాళహస్తీశ్వరుడు అభిషేక ప్రియుడంటారు. శనిత్రయోదశి సందర్భంగా శనివారం వచ్చిన భక్తులు అభిషేకాలు చేయించుకోవటానికి చొరవ చూపారు.దాంతో అధికారులు వచ్చిన భక్తులను నిరాశ పరచకుండా అనుమతించారు. మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 55, సుప్రభాతసేవ 17, చండీహోమం 12, స్వామిఅమ్మవార్ల అభిషేకాలు 108, శనీశ్వరస్వామిఅభిషేకాలు 235, మృత్యుంజయ స్వామి అభిషేకాలు 5, రుద్రహోమం 1, గోపూజ 7, నిత్యకళ్యాణోత్సవం 12, అర్చనలు 114 మంది భక్తులు పూజలు నిర్వహించుకున్నారు. ఇక శీఘ్రదర్శనం 1145మంది, ప్రత్యేకదర్శనం 2681మంది నిర్వహించుకోగా, ప్రసాదాలు జిలేబి 396, లడ్డు 12914, వడ 2767, పులిహోర 6467, పెద్దలడ్డులు 231 విక్రయించారు. ఇక కేశఖండనలు 25 జరిపించుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తుంది.ఈ నేపథ్యంలో శనివారం సుమారు 4553 రాహుకేతుదోష నివారణ పూజలు జరిగాయి. వీటిలో రూ.500 పూజలు 2753, రూ.750 పూజలు 1068, రూ.1500పూజలు 342, రూ.2,500పూజలు 292, రూ.5వేల పూజలు 93 జరిగినట్లు ఆలయాధికారులు తెలిపారు.

ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రలలో మద్యం ఏరులై పారుతున్నది. మంచినీళ్ల దొరకని గ్రామం ఏదైనా ఉందేమోకానీ, మద్యం దొరకని గ్రామం లేదంటే అతిశయోక్తి కాదు. పాలకుల అసమర్థత, అవినీతి ఆశ్రితపక్షపాతంతో మద్యం రక్కసి అదుపు తప్పిపోతున్నది. దీంతో విపరీతంగా మద్యం సేవించి ఆ మత్తులో సొంత కుటుంబ సభ్యులనే విచక్షణారహితంగా హత్య చేస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. మరి కొందరు మద్యంమత్తులో ఏమీ తెలియని స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతుండటం, మద్యానికి డబ్బులు ఇవ్వడంలేదన్న ఆగ్రహంతో కన్నవారిని కడతేరుసున్న సంఘటనలూ వెలుగు చూస్తున్నాయి. ఏకంగా కొందరు రాజకీయ నాయకులే మద్యంవ్యాపారంలో భాగస్వాములు కావడంతో చాలా ప్రాంతాలలో అధికారులు చేతులెత్తేసే పరిస్థితి నెలకొన్నది. ఆంధ్రప్రదేశ్‌లో దశలవారీ మద్య నిషేధాన్ని అమలు చేస్తామని ప్రకటించిన ఆ రాష్ట్రప్రభుత్వం ఈ విషయాన్నే పూర్తిగా మరచిపోయింది. అక్కడి ప్రభుత్వం మద్యం ఆదాయాన్ని పెంచుకునేందుకు అన్ని రకాల ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్నది. ఆ రాష్ట్రంలో చీప్‌లిక్కర్ విక్రయాలు సైతం విచ్చలవిడిగా సాగుతున్నాయనీ, దీనికి పరోక్షంలో అక్కడి రాజకీయనాయకులు సహకరిస్తున్నారనే ప్రచారమూ లేకపోలేదు. ఇక తెలంగాణలో మద్యం విక్రయాలే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరుగా మారాయి. చీప్ లిక్కర్ కూడా బహిరంగ మార్కెట్‌లో విచ్చలవిడిగా లభిస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇవేకాకుండా బెల్టుషాపులు కూడా మద్యం ప్రియులకు అధికారిక అడ్డాలుగా మారాయి. ఒకనాడు మద్యం వ్యాపారులంటేనే ఎంతో చులకన భావం ఉన్న సమాజంలో ప్రస్తుతం వారిని రాజకీయ నాయకులు పక్కన కూర్చోబెట్టుకునేంతగా పరిస్థితులు మారాయి. ప్రస్తుతం ఏ ఎన్నికవచ్చినా ఏ పార్టీ కూడా ఎన్నికల మేనిఫెస్టోలో మద్య నిషేధం అంశాన్ని కనీసం ప్రస్తావన తేవడానికి కూడా జంకేంతగా మద్యం, రాజకీయ బంధం పెనవేసుకుపోయాయనడంలో ఆశ్చర్యం లేదు.

# మరుగున పడిన మద్య నిషేధం నినాదం

**వేదాంతాచారి**

ఏ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగినా ప్రధాన రాజకీయ పార్టీలన్నీ మేనిఫెస్టోను ప్రకటిస్తాయి. మేనిఫెస్టో రూపకల్పనకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలను అందులో చేరుస్తాయి. సీనియర్ రాజకీయ నాయకులు, నిపుణులు, మేధావులతో ప్రత్యేకంగాకమిటీలు ఏర్పాటుచేసి వారిచ్చిన సూచనలు, సలహాలతో మేనిఫెస్టోకు తుది రూపం ఇస్తాయి. ఎన్నికలలో గెలిచి తమ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఈ మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రజలకు తెలియజేస్తాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు జరిగే ప్రతీసమయంలోనూ మద్యనిషేధం అంశంప్రధాన అంశంగా మారేది. అయితే, తెలంగాణ అసెంబ్లీకి ఈనెల 30న జరుగనున్న ఎన్నికలకు సంబంధించి అసలు ఈఅంశం ప్రస్తావనే లేకపోవడం గమనార్హం. గతంలో కేవలం మద్యపాన నిషేధం అంశం ప్రాతిపదికగానే పలురాజకీయ పార్టీలురాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సందర్భాలు సైతం ఉన్నాయి. ముఖ్యంగా మహిళా ఓటర్లు మద్యపానం నిషేధం అంశాన్ని ఏ పార్టీ ఎన్నికల అజెండాగా మారిస్తే ఆ పార్టీకి ఓట్లు వేస్తారని రాజకీయ నాయకులు బలంగా నమ్ముతారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు ముహూర్తం సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ, బీజేపీలు మేనిఫెస్టోలను ఇప్పటికే ప్రకటించాయి. అయితే, ఈ పార్టీలన్నీ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు మేనిఫెస్టోలో అధిక ప్రాధాన్యత ఇచ్చి మద్యపాన నిషేధం అంశాన్ని విస్మరించడంపై సర్వత్రా చర్చజరుగుతోంది. ఈ మూడుపార్టీలు కూడా ఇప్పటికే మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. ఎన్నికలు వచ్చాయంటే అన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోల రూపకల్పనపై దృష్టి సారిస్తాయి. ఎందుకంటే మేనిఫెస్టోలే ఆయా రాజకీయ పార్టీలకు విజయ సోపానాలు. ఏ పార్టీ ఏఎన్నికల్లో ఏ హామీ ఇచ్చింది? వాటితో తమకు కలిగే ప్రయోజనం ఏంటి ? వాటిని ఎలా అమలు చేస్తుంది? అనే అంశాలను ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకునే ముందు లోతుగా ఆలోచిస్తారు. అందుకే ఆయా రాజకీయ పార్టీలు తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటనకు ముందు సుదీర్ఘ కసరత్తు చేస్తాయి. విశేష రాజకీయ అనుభవం కలిగిన రాజకీయ నేత లేదా మేధావితో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తాయి. అధికారంలో ఉన్న పార్టీ గత ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలను ఏ విధంగా అమలు చేసిందీ ప్రజలకు వివరించడంతోపాటు కొత్తగా అమలుచేయబోయే అంశాలను ప్రకటిస్తుంది. అలాగే, ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీ గత మ్యానిఫెస్టోలో ప్రజలకు ఎలాంటి హామీలు ఇచ్చింది ? వాటిని ఎంత మేర



అమలు చేసింది? అమలు చేయని హామీలు ఎంటి? వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తాయి. తెలంగాణ ప్రభుత్వానికి మద్యం అమ్మకాలు ప్రధాన ఆదాయ వనరుగా మారాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేళ్లలో మద్యం అమ్మకాల ద్వారా ఏకంగా రూ.2 లక్షల కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు సమకూరినట్లు లెక్కలు చెబుతున్నాయి. అందులోనూ గత ఆగస్టులోనే రికార్డుస్థాయిలో తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయం సమకూరినట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ 2021 సంవత్సరం నుంచి మద్యం అమ్మకాల ద్వారా వస్తున్న ఆదాయం ప్రతీయేటా రూ.30వేల కోట్ల మార్కు దాటుతోంది. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్నవైన్సులు, బార్లతో పాటు కొత్తవి ఏర్పాటు చేయడం, గ్రామాల్లో బెల్టు షాపులను చూసీ చూడనట్లు వదిలేయడం, అధికారులకు టార్గెట్లు పెట్టి మరీ అమ్మించడం, మద్యం ధరలు పెంచడంతోసర్కారుకు ఆదాయం వెల్లువలా వస్తోంది. గత ఏడు సంవత్సరాల్లో మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయంతో పోలిస్తే ఈ రెండేళ్లలో ఆ ఆదాయం సుమారు రెండింతలు పెరిగింది. అదిమూడొంతులకు చేరినా ఆశ్చర్యపోనవసరం లేదు. తెలంగాణవ్యాప్తంగా 2620మద్యం షాపులతోపాటు వెయ్యికిపైగా బార్లు, క్లబ్బులు, టూరిజం హోటళ్లు ఉన్నాయి. వాటిలో మద్యం అమ్మకాలు రెట్టింపయ్యాయి. ఆదాయం మూడింతలైందని లెక్కలు చెప్తున్నాయి. 2016-17 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలో రూ.14,184 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. సర్కారుకు కూడా అదే స్థాయిలో ఆదాయం సమకూరింది. 2.72 కోట్ల ఐఎంఎల్ లిక్కర్ కేస్‌లు, 3.36 కోట్ల బీర్‌కేస్‌లు అమ్ముడుకాగా గత ఏడాది 3.51కోట్ల లిక్కర్ కేస్‌లు, 4.78 కోట్ల బీర్‌కేస్‌లు అమ్ముడయ్యాయి. దీంతో ప్రభుత్వ ఖజానాకు రూ.35 వేలకోట్ల ఆదాయం వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలోరోజుకు సుమారుగా రూ.110కోట్ల మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు అధికారులు చెప్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేవలం ఐదు నెలల్లోనే రూ.15,346 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరగడం విశేషం. మరోవైపు, రాష్ట్రంలో కొత్త వైన్స్, బార్లకు తెలంగాణ ప్రభుత్వం భారీగా అనుమతులు ఇస్తోంది. గత ఏడాదిన్నర కాలంలో మరో 604వైన్స్ షాపులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అంతకుముందే కొత్తగా 159 బార్లను నడిపేందుకు అనుమతులు జారీచేసింది. దీంతోపాటు మద్యం దుకాణాల వేళలను సైతంపెంచిన కారణంగా ప్రభుత్వ ఖజానాకు ప్రతీయేటా భారీగా ఆదాయం సమకూరుతోంది. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత 1947అక్టోబర్ ఒకటో తేదీనుంచి అప్పటి మదరాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో అనాడే దీనినివిజయవంతంగా అమలు చేశారు. మద్యపానం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించి చెప్పడంలోనూ మరోపక్క అక్రమంగా మద్యం తయారు చేసేవారిపై ఉక్కుపాదం మోపడంలోనూ ఆనాటిప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించింది. కానీ, 1960 ప్రాంతంలో రాజకీయ జోక్యం పెరగడంతో మద్య నిషేధాన్ని అమలు చేయడం కష్టతరంగా మారింది. సారా తయారీదారులు కొందరు రాజకీయ నాయకుల అండదండలతో నిషేధానికి తూట్లు పొడవటం ప్రారంభించారు. మద్యనిషేధం వల్ల రాష్ట్ర ప్రభు త్వం ఎంతో ఆదాయాన్ని కోల్పోతుందనీ, దానిని ఎత్తివేయాలనే వాదనను లేవదీశారు. అయితే, అప్పటికే తెలంగాణ ప్రాంతంలో నిషేధం అమలులో లేకపోవడం అక్కడ ఆదాయం ఆనాటికే రూ.59 కోట్ల వరకు ఉండటం ఒకే రాష్ట్రంలో ఒకదగ్గర నిషేధం మరొక చోట నిషేధం లేకపోవడం వంటి కారణాలతో తర్జనభర్జనల అనంతరం 1969లో మద్యనిషేధానికి మంగళం పాడారు. దీంతో ఆదాయం ఆనాడే రూ.100 కోట్లకు చేరుకున్నది. దీంతో ప్రభుత్వానికి అతిసులభమైన ఆదాయ మార్గంగా మద్యం పరిణమించింది. ఎన్నికల్లో కూడా ఇది కీలకమైంది. నియోజకవర్గాల్లో ఎన్ని మంచి పనులు చేసినా ఎంత డబ్బు వెదజల్లినా సారాపంచకపోతే గెలుపు అసాధ్యమనే పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి మద్యం ఎదిగిపోయింది. 1990లో ఆనాటి గవర్నర్ మరి కొందరు ప్రజాస్వామ్య వాదులు ముఖ్యంగా మహిళలు మద్యానికి వ్యతిరేకంగా ఉద్యమించారు. ఉద్యమ తీవ్రతను గ్రహించిన ఆనాటి ముఖ్యమంత్రి కీ.శే. విజయ భాస్కరరెడ్డి 1994 ఏప్రిల్ 1నుంచి సారాను నిషేధించి పాక్షికంగా మద్యనిషేధాన్ని విధించారు. కానీ అప్పటికే రూ.600 కోట్ల ఆదాయం మద్యనిషేధం కారణంగా రాష్ట్ర ప్రభుత్వం కోల్పోతుందని కొందరు అధికారులు గగ్గోలుపెట్టారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉంటూ అధికార పీఠం అధిష్టించేందుకు ఆరాటపడుతున్న తెలుగుదేశం నేత స్వర్గీయ ఎన్టీ రామారావు పాక్షిక మద్య నిషేధంతో ఆశించిన ఫలితాలు రావనీ, సంపూర్ణ మద్యనిషేధమే సరైన పరిష్కారమని పిలుపునిచ్చారు. ఆ ఎన్నికల్లో సంపూర్ణ మద్యనిషేధం నినాదం తెలుగు దేశం పార్టీకి ఎంతగానో ఉపయోగపడింది. తెలంగాణలో మద్యపానానికి అలవాటు పడుతున్న వారిసంఖ్య రోజు రోజుకూ పెరుగుతుండటం ఆందోళన కలిగించే అంశం. అందులోనూ ఎన్నికల సీజన్ వచ్చిందంటే మందు బాబులకు పండుగే. గత ఏడాది జరిగిన మునుగోడు ఉపఎన్నిక ఇందుకు ఉదాహరణ. గత ఏడాది సెప్టెంబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖకు మద్యం విక్రయాల ద్వారా రూ.2700 కోట్లు సమకూరగా, ఒక్క అక్టోబర్ నెలలోనే ఈ అమ్మకాలు ఏకంగా రూ.3037 కోట్లకు చేరుకున్నాయి. ఇందులో ఒక్క మునుగోడులోనే ఏకంగా రూ.300 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయన్నది వాస్తవం. దీన్నిబట్టి చూస్తే ఇక ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీకి జరుగనున్న ఎన్నికల్లో ఎన్ని వేల కోట్ల మద్యం విక్రయాలు జరుగుతాయో ఊహించుకోవచ్చు. ●

# సొరంగ విషాదం!

**ఉత్తరాఖండ్**

**ఎ.వి.వి ప్రసాద్**

వారు నిజంగానే మృత్యుంజయులు. ఊహించని విధంగా ప్రమాదంలో చిక్కుకొన్నారు. రెండువారాల పాటు ఏక్షణంలో ఏం జరుగుతుందో తెలియని ప్రాణభయంతో అల్లాడారు. చివరికి తమను బయటకు తెచ్చేందుకు అధికారులు అనుక్షణం ప్రయత్నిస్తున్నారని తెలుసుకొని తెప్పరిల్లారు. సొరంగం నుంచి బయటకు వెళ్లేందుకు మార్గం ఏర్పడిందన్న విషయం తెలియగానే మళ్లీ ఊపిరి పీల్చుకొన్నారు. కొన ఊపిరితో రోజులు నెట్టుకొస్తున్న ఆ 41మంది కార్మికులకు ప్రతిక్షణం యమగండంలా గడిచింది. మొన్న శుక్రవారం ఉదయానికే వారు బయటకు రావలసి ఉంది. కానీ చివరిక్షణంలో తలెత్తిన అవాంతరాలవల్ల మళ్లీ కొంచెం ఆలస్యమైంది కానీ చివరికి మంచి ఫలితమే లభించే అవకాశం ఉంది. ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో దీపావళిరోజు ఆదివారం తెల్లవారుజామున నిర్మాణంలో ఉన్న ఓ సొరంగం హఠాత్తుగా కూలిపోవడంతో దానిలో పని చేస్తున్న 41మంది కూలీలు అందులో చిక్కుకుపోయారు. వారిలో వివిధ రాష్ట్రాలకు చెందిన వారున్నారు. ఆ టన్నెల్‌లో 270మీటర్ల లోపల, 30మీటర్ల పరిధిలో వారంతా చిక్కుకుపోయారని అధికారులకు తెలిసింది కానీ, వారిని ఎలా బయటకు రప్పించాలో 48గంటల తర్వాత కానీ అర్థం కాలేదు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందామని అనుకొంటున్న దశలో కూడా, సొరంగంలో ఉన్న కార్మికులు ఏ పరిస్థితిలో ఉన్నారో, అసలు ఉన్నారో లేదో కూడా కనుగొనలేని దుస్థితి. లోపల చిక్కుకొన్న కూలీలకు ఆహారం, ఆక్సిజన్ అందించడానికి కూడా చాలా సమయమేపట్టింది. అదృష్టంకొద్దీ వారందరు కొనఊపిరితో ఉన్నా ఆక్సి జన్‌ను అందుకోగలిగారు. అదొక భయంకరమైన పరి స్థితి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డిఆర్‌ఎఫ్), అగ్నిమాపక దళం, 108ఎమర్జెన్సీ, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్, ఇండో- టిబెటన్ బోర్డర్ పోలీసులు, ఇంకా వివిధ విభాగాల అధికారులు ఇతర సిబ్బంది హుటాహుటిన రక్షణ కార్యక్రమాలు ప్రారంభించారుగానీ, ఆ సంస్థలు వాటి సిబ్బంది మధ్య తగిన సమన్వయం లోపించడంతో సొరంగంలోని కార్మికుల పరిస్థితి తెలియడానికే మూడురోజులు పైగా పట్టింది. ఉత్తర కాశీలోని యమునోత్రి జాతీయరహదారి కింద ఈ సొరంగం తవ్వుతున్నారు. సిల్క్యారాలో నాలుగున్నర కిలోమీటర్ల పొడవున నిర్మిస్తున్న ఈ సొరంగం హఠాత్తుగా కుప్పకూలడంతో దాదాపు 150 మీటర్ల భాగంలో పనిచేస్తున్న కార్మికులు ఆ శిథిలాల కింద చిక్కుపడిపోయారు. కుప్పకూలిన శిథిలాల కింద ఎక్కడ ఎంతమంది కార్మికులు చిక్కుపడ్డారో కూడా తొలుత తెలియరాలేదు. వెడల్పయిన స్టీలుపైప్‌లను లోపలికి పంపి నెమ్మదిగా ఆ కార్మికులందరిని బయటకు తేవాలని తొలుత భావించిన అధికారులకు ఆ తర్వాత మరో 48 గంటలకు గాని అదిఎంత కష్టమైనదో అర్థంకాలేదు.



పైప్‌లైన్ వేసిన సొరంగం

శిథిలాలను తొలగించి కార్మికులను బయటకు రప్పించాలని అధికారులు తొలుత అనుకొన్న ప్రణాళిక వల్ల తగిన ప్రయోజనం చేకూరకపోవచ్చని అర్థమవడంతో పైపులను పంపాలనే నిర్ణయానికి వచ్చారు. డ్రిల్లింగ్‌పనులు జరుగుతుండగా టన్నెల్‌లో మరికొంత భాగం విరిగిపడడంతో కార్మికులు పూర్తిగా కదలలేని పరిస్థితి ఏర్పడింది. మట్టి పెళ్లలు పడడంతో కొందరు గాయపడినట్లు కూడా తెలిసింది. బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన వలస కార్మికులు వారిలో ఉండడంతో ఆయా రాష్ట్రాల నుంచి సొరంగ ప్రాంతానికి వచ్చేవారి సంఖ్య కూడా పెరిగింది. దానితో సహాయ కార్యక్రమాలకు కొంతమేర అంతరాయం వాటిల్లింది. సొరంగంలో చిక్కుకుపోయిన వారిలో గబ్బర్ సింగ్‌నేగి అనేసూపర్ వైజర్ కూడా ఉండడం తో అతడు కొంచెం తెలివిగా ప్రవర్తించి పైన ఉన్నఅధికారులతో కాంటాక్టు కావడానికి ప్రయత్నించడంతో వారంతా సజీవంగా ఉన్నారనే విషయం తెలిసింది. ఆ విషయం తెలియడానికి కూడా ఐదురోజులు సమయం పట్టింది. కేంద్రమంత్రివికెసింగ్ సొరంగం వద్దనే కూర్చొని నిరంతరం సహాయ చర్యలను పర్యవేక్షించడం ప్రారంభించాక పనులుస్పీడందుకొన్నాయి. సొరంగ శిథిలాల్లో 57 మీటర్ల పొడవునా పైప్‌లు వేయాలనే ప్రయత్నంలో గతశుక్రవారం (24, నవంబరు) సాయంత్రానికి అంతా సజావుగానే సాగుతున్నదని భావించారు గాని చివరలో మళ్లీఆటంకాలు ఎదురయ్యాయి. పైప్‌ను వేసే మార్గంలో ఏవో కొన్ని ఇనుప పట్టీలు అడ్డుతగలడంతో పనులు నిలిచిపోయాయి. కొన్నిగంటల పాటు శ్రమించి ఆ ఇనుప పట్టీలను తొలగించిన తర్వాత మళ్లీ డ్రిల్లింగ్ ప్రారంభించారు కానీ అటువంటి అవాంతరాలే మళ్లీ ఎదురయ్యాయి. మరో 12మీటర్లు పైప్‌లు ముందుకు వెళ్తే కార్మికులు వాటి ద్వారా బయటకు రావొచ్చని అంతాభవించారు. కానీ అదే చివరికి చాలా ఆలస్యమైంది. కొండపై నుంచి కిందకు తవ్వకం చేపట్టడం ద్వారా కార్మికులను బయటకు తేవొచ్చని ఒక దశలో భావించారుగానీ, శిథిలాలు వారిపై పడితే ముప్పుశాతం పెరగవచ్చని భావించి పైప్‌లైన్ మార్గాన్నే అనుసరించారు. 25టన్నుల బరువైన భారీడ్రిల్లింగ్ యంత్రం వేదికకు పగుళ్లఏర్పడడం కూడా అధికారులను కొంత భయపెట్టింది. ఆలస్యమైనా, అన్ని అవాంతరాలను దాటుకొని ముందుకు రావడం అందరిలో సంతోషం కలిగించింది. ఇంతటి భారీ నిర్మాణాలు జరిపినప్పుడు ఎన్నోజాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. అయితే ఈ సొరంగ నిర్మాణంలో కొన్ని నిబంధనలు పక్కనపెట్టారనీ, అందుకే మధ్యలోనే కూలిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కార్మికులు సజీవంగా ఉన్నారు గనుక, సహాయ కార్యక్రమాలు సఫలమవుతున్నాయి గనుక పరవాలేదు కానీ, లేకుంటే ఎందరి ఆర్తనాదాలు మిన్నంటి ఉండేవో మరి! ప్రభుత్వాలు అధికారులు నిబంధనలు ఉల్లంఘించకుండా నిర్మాణాలు చేపట్టాలి. ప్రాజెక్టు కంటె ప్రజల ప్రాణాలు ముఖ్యమనే విషయం గ్రహించాలి. ●

# కాల్పులు.. విరమణ!

**పాలస్తీనా**

**గన్ని మోహన్**

నిర్విరామంగా సాగుతున్న బాంబుల మోతకు తాత్కాలికంగానైనా తెరపడింది. గాజాలో ఇజ్రాయెల్ సృష్టిస్తున్న బీభత్సం సామాన్యమైనది కాదు. 43 రోజులుగా కొనసాగుతున్న విధ్వంసంలో గాజాపట్టణం దాదాపు నేలమట్టమైంది. ఆస్పత్రులు, విద్యాసంస్థలు, వాణిజ్యసంస్థలు, కార్యాలయాలు చాలా వరకు పేకమేడల్లా కూలిపోయాయి. చిన్నపిల్లలు, మహిళలుసహా మూడువేల మందిపైనే మరణించారు. ఇంత జరిగిన తర్వాత ఇజ్రాయెల్ కనికరించి ఓ'నాలుగు రోజులు కాల్పుల విరమణ' ప్రకటించింది. గాజాలో జరిగిన భారీ నష్టానికి సానుభూతిగా కాదు. హమాస్ వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ పౌరులను విడిపించుకొనడానికే. తమవద్ద ఉన్న బందీలను విడతలవారీగా విడుదల చేయడానికి హమాస్ ఎట్టకేలకు అంగీకరించింది. అలాగే ఇజ్రాయెల్ కూడా తమవద్ద ఉన్న పాలస్తీనా ఖైదీలను విడుదల చేయడానికి అంగీకరించింది. అయితే ఈ ఒప్పందం కుదరడానికి అంతర్జాతీయంగా చాలా ప్రయత్నాలు జరిగాయి. ఎంత విధ్వంసం జరిగినా సరే, కాల్పుల విరమణకు అంగీకరించబోమని ప్రకటించిన ఇజ్రాయెల్ చివరకు మనసు మార్చుకొని గత శుక్రవారం (24, నవంబరు)నుంచి నాలుగు రోజుల కాల్పుల విరమణకు అంగీకరించింది. మొదటిరోజున ఇజ్రాయెల్ ప్రభుత్వం 24 మంది మహిళా ఖైదీలు, 15 మంది బాలఖైదీలు మొత్తం 39 మందిని వెస్ట్‌బ్యాంక్ సరిహద్దులోని రమల్లాలో ఉన్న ఓజైలుకు తరలించింది. తరువాత వారిని రెడ్‌క్రాఫ్ సొసైటీకి అప్పగించారు. అటు హమాస్‌కూడా తమ చెరలో బందీలుగా ఉన్న 13 మంది ఇజ్రాయెలీ మహిళలు, చిన్నారులు, థాయ్‌లాండ్‌కు చెందిన 10 మంది, ఒక ఫిలిప్పైన్స్ జాతీయురాలిని సరిహద్దు మీదుగా ఇజ్రాయెల్ అధికారులకు అప్పగించింది. కాల్పుల విరమణ అమల్లోకి రావడంతో దక్షిణ గాజాలో ఉన్న వేలాది నిర్వాసితులు ఉత్తర ప్రాంతానికి పరుగులు తీశారు. అయితే వారిపై మళ్లీ కాల్పులు జరగడంతో ఇద్దరు మరణించగా పలువురు గాయపడ్డారు. ఇదొక అపశ్రుతి. గాజాకు చెందిన పౌరులు ఏ ప్రాంతం నుంచి ఎక్కడకు వెళ్తున్నా ఎటువంటి పరిస్థితిలోను కాల్పులు జరగరాదని ఒప్పందంలో స్పష్టంగా ఉంది కానీ ఇది మొదటి ఉల్లంఘన. ఆ కాల్పులు తాముజరపలేదని ఇజ్రాయెల్ అంటుండడంతో అ దుశ్చర్య ఎవరిదనేది తేలవలసిఉంది. రెండో రోజుకూడా అదేవిధంగా కొందరి విడుదల పరస్పరం జరిగింది. ఒప్పందం ప్రకారం ఇది నాలుగు రోజులు మాత్రమే. ఇజ్రాయెల్-హమాస్‌మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం 150మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేయవలసి ఉంది. అలాగే హమాస్ తమవద్ద బందీలుగా ఉన్న 240మందిలోని 50 మంది మహిళలను, చిన్నారలను విడుదల చేయవలసి ఉంది. అయితే ఇజ్రాయెల్ జైళ్లలో కొన్నిసంవత్సరాలుగా మగ్గుతున్న పాలస్తీనా ఖైదీలు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. వారి భవితవ్యమే మిటో తెలియదు. వారిని కూడా



విధ్వంసకాండ


విడుదల చేయాలని హమాస్ కోరింది కాని ఇజ్రాయెల్ ఎలాంటి స్పష్టమైన హామీని ఇవ్వలేదనే తెలుస్తోంది. అలాగే హమాస్ కూడా తనవద్ద ఉన్న 240 మంది బందీలను పూర్తిగా విడుదల చేయాలని ఇజ్రాయెల్ కోరింది. దానిపై హమాస్ కూడా ఎలాంటి స్పష్టమైన హామీని ఇవ్వలేదనే తెలుస్తోంది. ఇలాంటి అస్పష్ట విధానంతో కాల్పుల విరమణ మొదలయినట్లుగా కనిపిస్తుంది. అదనంగా బందీలను విడుదల చేస్తే, ప్రతి పది మందికి ఒకరోజు చొప్పున కాల్పుల విరమణ పొడిగిస్తామంటూ ఇజ్రాయెల్ చెప్పిందని కొందరు అధికారులు చెబుతున్నారు గానీ, దానిపై కూడా స్పష్టత లేదు. కాల్పుల విరమణ సమయంలోనే గాజాలోకి ఇంధనం, మానవతాసాయాన్ని అందించడానికి కూడా ఇజ్రాయెల్ అనుమతించింది. అయితే ఏ స్థాయిలో అనే అంశంపై కూడా స్పష్టతరాలేదు. మొదటి రోజున దాదాపు 200ట్రక్కుల సాయం గాజాకు అందిందని అధికారులు చెబుతున్నారు కానీ అటువైపు నుంచి సమాచారం లభించలేదు. కాల్పుల విరమణ సమయంలో ఉభయ ప్రాంతాలనుంచి ఎలాంటి రాకెట్ దాడులుజరగరాదనీ, దక్షిణ గాజాగగనతలంలో ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఎగురకూడదనీ ఒప్పందంలో పేర్కొన్నారు కానీ ఉల్లంఘనలు జరిగినట్లే తెలుస్తోంది. ఉత్తర గాజాలోనూ రోజుకు ఆరుగంటలపాటు యుద్ధవిమానాలు సంచరించకూడదని ఒప్పందంచేసుకున్నట్లు హమాస్ వెల్లడించింది కానీ ఇజ్రాయెల్ అధికారులు చేసిన ప్రకటనలో ఆ ప్రస్తావన లేకపోవడం గమనించవలసిన అంశం. ఒప్పందంలో చాలావిషయాలపై స్పష్టత లేదనే పలువురు విశ్లేషకులు కూడా భావిస్తున్నారు. ఇలాంటిఅస్పష్ట షరతులతో కాల్పుల విరమణ పాటిస్తే అది సజావుగా సాగుతుందా? అన్నదీ సందేహమే. ఈ కాల్పుల విరమణ వల్ల ఉభయవర్గాలు కొత్త వ్యూహాలు రూపొందించుకోవడానికి సమయం దొరుకుతుందనీ, కొందరు బందీలను, ఖైదీలను విడుదల చేసినంతమాత్రాన అసలు సమస్య పరిష్కారం కాదనీ వారు పేర్కొంటున్నారు. ఇక్కడ గమనించవలసిన మరోవిషయం సంధికాలంలో ఇజ్రాయెల్ దళాలు గాజాలో ఎక్కడివిఅక్కడేఉన్నాయి. అంటే ఏ నిముషంలోనైనా మళ్లీకాల్పులు ప్రారంభించవచ్చని దానితో స్పష్టమవుతోంది. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అదేవిషయాన్ని పరోక్షంగాచెప్పారుకూడా. కొందరు బందీలు విడుదలకాగానే మిగిలిన వారిని కూడా రప్పించాలనే డిమాండ్ ఇజ్రాయెల్‌లో వినిపించింది. ప్రభుత్వం ఆవిధంగా కోరితే పదిమందిబందీలకు ఒకరోజు చొప్పునకాల్పుల విరమణను పొడిగించవలసి ఉంటుంది గనుక అందుకు ప్రభుత్వం సిద్ధపడుతుందా! అన్నది చూడాలి. మొత్తం బందీలను అందరిని తొలుత విడిపించుకోవడం చాలా అవసరం. ఖతార్, అమెరికా, ఈజిప్ట్ చొరవతో కుదిరిన ఈ ఒప్పందం మరింత పకడ్బందీగా, రెండు ప్రాంతాలకు సమాన ప్రయోజనాలు కలిగే విధంగా జరిగి ఉంటే మరింత మంచి ఫలితాలు కనిపించేవి. ●

# పటిష్టమైన రాజ్యాంగంతోనే ప్రజాస్వామ్య మనుగడ సాధ్యం!



**సుంకవల్లి సత్తిరాజు**

భారతదేశం జనాభా విషయంలో స్వల్ప స్థాయిలో చైనానుఅధిగమించి, ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశంగా అవతరించింది. ఐదవ ఆర్థికవ్యవస్థగా రూపాంతరం చెందింది. భారతదేశంలో 22 గుర్తించబడిన భాషలున్నాయి. 1600లకుపైగా గుర్తించని లిపి లేని భాషలున్నాయని తెలుస్తున్నది. 'పీపుల్స్ లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా' నివేదిక భారతదేశంలో 780 భాషలున్నాయని అంచనా. సుమారు 8మతాలు తమ అస్థిత్వం కొనసాగిస్తున్నాయి. 28 రాష్ట్రాలు, 8కేంద్రపాలిత ప్రాంతాలున్నాయి. భారతదేశం విభిన్న నాగరికతలకు ప్రతిరూపం. అనేకమైన భాషలతో సంస్కృతులతో, మతాలతో విరాజిల్లుతున్న భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. ఈ కారణంగానే భారత్‌ను ఒక ఉపఖండంగా పిలుస్తారు. అనేకమైన వైరుధ్యాల కలయికగా శాంతి, సహనం, సౌభ్రాతృత్వంతో మనుగడ సాగిస్తున్న భారతదేశం పరాయి పాలకుల ఏలుబడిలో శతాబ్దాల తరబడి మగ్గిపోయింది. ముఖ్యంగా తెల్లదొరల వలస పాలనలో దేశంలోని ప్రజల మధ్య అనేక విభేదాలు వచ్చి ఈనాటికీ ఆ విభేదాలకు చెందిన అవశేష జాఢ్యాల అవలక్షణాలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయి. రాజకీయాల అవలక్షణాలను పెంపి పోషిస్తున్నాయి. ఇలాంటి పరిణామాలకు అడ్డుకట్ట వేయవలసిన తరుణం ఆసన్నమైనది. బ్రిటిషువారుదేశం వదలిపోయే నాటికి దేశ ప్రజలు కులాలవారీగా, మతాల వారీగా చీలిపోయారు. పాకిస్థాన్ మత ప్రాతిపదికన విడిపోయింది. దేశ విభజన అనేక పరిణామాలకు దారితీసింది. ఎన్నో రకాల వైరుధ్యాలతో కూడిన భారతదేశాన్ని ఒక్కటిగా చేసి, దేశ సమైక్యత సమగ్రత, సార్వభౌమత్వ పరిరక్షణకు, పటిష్టమైన యంత్రాంగం అవసరమైనది. అందుకోసం విశేషమైన కృషి జరిగింది. ఎన్నో రకాల వైరుధ్యాలు అగుపించే దేశాన్ని కాపాడేందుకు ఒక పటిష్టమైన రాజ్యాంగం అవసరం. అలాంటి రాజ్యాంగ రచన కోసం రాజ్యాంగ పరిషత్ ఏర్పడింది. రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ స్వాతంత్ర్యానికి పూర్వమే పురుడుపోసుకుంది. దేశ ప్రజల మధ్య ఎలాంటి విభేధాలు లేకుండా ఏకతాటిపై నడపడానికి రాజ్యాంగం అవసరమని ఎంతో మంది మేధావులు సూచించిన ఫలితంగానే 1946 డిసెంబరు 6వ తేదీన రాజ్యాంగ సభ ఏర్పడింది. రాజ్యాంగ రచనకోసం ఎంతోమంది ప్రముఖులు అవిశ్రాంతంగా కృషి చేశారు. వీరిలో అంబేద్కర్ పాత్ర అత్యంత కీలమైనది. బ్రిటన్, అమెరికా, రష్యా, కెనడా, ఐర్లాండ్, జర్మనీ లాంటి సుమారు 60 దేశాలకుపైగా రాజ్యాంగాలను పరిశీలించి, తీవ్ర కసరత్తు జరిపిన రాజ్యాంగసభ ఆయా దేశాల రాజ్యాంగాలలోని కొన్ని ముఖ్యమైన అంశాలను మన రాజ్యాంగంలో చేర్చడం జరిగింది. భారత ప్రజల విశాల ప్రయోజనాల కోసం జరిగిన సుదీర్ఘ కసరత్తు ఫలితమే భారత రాజ్యాంగ ఆవిర్భావం. స్వాతంత్ర్యానంతరం ఎన్నో కుల, మత, ప్రాంత, భాషా, సంస్కృతులతో నిండిన భారత దేశాన్ని పటిష్టంగా నడపడానికి శక్తివంతమైన రాజ్యాంగం తయారు చేయబడింది. పలువురు భారతీయ మేధావులు సభ్యులుగా గల రాజ్యాంగ రచనలో కీలకపాత్ర వహించిన అంబేద్కర్ చరిత్రలో సువర్ణాధ్యాయం లిఖించుకున్నారు. ఆయన ఆలోచనలకు ప్రతిరూపమే భారతరాజ్యాంగం 165రోజుల సమావేశాల్లో విస్తృత మేథోమధనం జరిపి రెండు సంవత్సరాల 11 నెలల 18రోజుల నిర్విరామకృషి తర్వాత 114రోజులు శ్రమించి, చేతి రాతతో 22 అంగుళాల పొడవు, 11 అంగుళాల వెడల్పు కలిగిన అతిపెద్ద భారత లిఖిత రాజ్యాంగం 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదం పొందింది. రాజ్యాంగం ఆమోదించిన నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా పరిగణిస్తున్నాం. 1950 జనవరి 26 నుండి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారతదేశం ఆవిష్కరించబడింది. హిందీ, ఆంగ్ల భాషల్లోరాయబడ్డ భారత రాజ్యాంగ లిఖిత ప్రతులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్యసురక్షితంగా ఉంచబడ్డాయి. భారత రాజ్యాంగంలో కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, న్యాయవ్యవస్థ భారతదేశాన్ని ముందుకు నడిపించడానికి ఏర్పాటుచేయబడ్డ పటిష్టమైన యంత్రాంగాలు. ఇందులో ఏ వ్యవస్థ పనిచేయకపోయినా ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుంది. ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకమవుతుంది.





భారత ప్రజాస్వామ్య మనుగడకు ఈ మూడు వ్యవస్థలు మూడు స్థంభాల వంటివి. భారత పౌరులకు రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు ఇవ్వబడ్డాయి. దేశంపట్ల ప్రజలకున్న బాధ్యతలను గుర్తుచేసి, కార్యోన్ముఖులను చేయడానికి 1976 సంవత్సరంలో పౌరులకు ప్రాథమిక బాధ్యతలు కూడా అప్పగించడం జరిగింది. ఈ యేడాది నవంబర్ 26వ తేదీన 74వ రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటాం. ఇతర దేశాల రాజ్యాంగాలకంటే భారత దేశ రాజ్యాంగం అతివిశిష్టమైనది. మనదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశం. అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనది. రాజ్యాంగంలో పొందుపరచబడ్డ నియమ నిబంధనలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్రాలు పరిపాలన సాగించాలి. దేశ భద్రత దృష్ట్యా కేంద్రానికి ఎక్కువ అధికార బాధ్యతలు అప్పగించబడ్డాయి. కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార పంపిణీ సజావుగా జరగడానికి విస్తృతంగా ఏర్పాట్లు జరిగాయి. దేశంలో పరిపాలన సజావుగా సాగడానికి విభిన్నమైన వ్యవస్థలున్నాయి. న్యాయవ్యవస్థ, పరిపాలనా యంత్రాంగం, కార్యనిర్వాహక వ్యవస్థలు పారదర్శకంగా పనిచేయడానికి తగిన యంత్రాంగం రాజ్యాంగంలోనే పొందుపరచబడింది. స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన వ్యవస్థలు కూడా ప్రభుత్వ తప్పిదాలను, పాలనాపరమైన లోపాలను ఎత్తిచూపడానికి, పర్యవేక్షించడానికి మందలించడానికి కూడా విస్తృతమైన ఏర్పాట్లు మన రాజ్యాంగం కల్పించింది. స్థానికసంస్థలకు కూడా రాజ్యాంగం ద్వారా ఎన్నో అధికారాలు కట్టబెట్టడం జరిగింది. భారతదేశం గ్రామాలతో కూడిన విశాలమైన దేశం. గ్రామాలు బాగుంటేనే దేశం సర్వతోముకాభివృద్ధి చెందుతుందనే గాంధీ ఆశించిన గ్రామస్వరాజ్యం నెరవేరలేదు. ఎవరికి వారు అధికారాలను తమ గుప్పిట్లో పెట్టుకుని అధికార వికేంద్రీకరణకు మొగ్గుచూపకపోవడం వలన గ్రామాలు ఇంకా కనీస మౌలిక సదుపాయాలు వెనుకబడి ఉన్నాయి. గ్రామపరిపాలన పార్టీలకతీతంగా జరగాలి. దురదృష్టవశాత్తు గ్రామీణ వాతావరణం కూడా రాజకీయాల పుణ్యమా అని కలుషితమైపోయింది. కొన్ని స్థానికసంస్థల ఎన్నికలు పార్టీలకతీతంగా జరిగినా గ్రామాల్లో రాజకీయ రణరంగంమాత్రం తప్పడం లేదు. పంచాయతీలతో పాటు, మండల, జిల్లాపరిషత్, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు కూడా పార్టీలకతీతంగా ఎన్నికలు జరగాలి. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు మినహా మిగిలిన అన్ని వ్యవస్థలు రాజకీయాలకతీతమైన పాలనా యంత్రాంగం కలిగి ఉండాలి. ప్రభుత్వాల జోక్యం పనికిరాదు. స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థల్లో ప్రభుత్వాల ప్రమేయం ఉండకూడదు. ప్రభుత్వరంగంలోని వివిధ కార్పొరేషన్లను రాజకీయాలకతీతంగా దూరంగా ఉంచాలి. కేవలం వీటిపై ప్రభుత్వాలకు పర్యవేక్షణ ఉండాలే తప్ప అజమాయిషీ మాత్రం ఉండకూడదు. వీటిలో జరిగే అవకతవకలను ఎత్తిచూపడానికి చట్టబద్ధమైన అధికారాలతో కూడిన స్వతంత్ర పర్యవేక్షణా సంస్థ ఉండాలి. ఇక మనదేశంలో ఎన్నికలు అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారిపోయాయి. ఈ పరిస్థితులు మారాలి. మితిమీరిన ఎన్నికల వ్యయం తగ్గించాలి. సాంకేతిక పరిజ్ఞానం వెల్లివిరిసిన ఈ ఆధునిక యుగంలో కూడా రాజకీయ పార్టీల ప్రచారానికి మైకులహోరు, ప్రచారజోరు అవసరమా? దీనివలన ప్రజలకు అసౌకర్యం కలగడం లేదా? ప్రచార పటోటపాలకు అయ్యే ఖర్చంతా అంతిమంగా ప్రజల నెత్తిపై పడకతప్పదు. ఈ నేపథ్యంలో ఎవరు గెలిచినా, ఓడినా అంతిమ బాధితులు ప్రజలేనన్న సత్యంఅవగతం కావాలి. ప్రజలకు రాజ్యాంగం అనేక ప్రాథమిక హక్కులు, ప్రాథమిక బాధ్యతలు ఇవ్వడంజరిగింది. కాలానుగుణంగా మన రాజ్యాంగంలో మార్పులు, చేర్పులు చేసుకుంటూ ముందుకుసాగుతున్నాం. ఎన్ని రాజ్యాంగ సవరణలు జరిగినా అవి పాలకుల సౌలభ్యానికే తప్పపాలితుల సౌకర్యానికి కాదన్నభావన ప్రజల్లో గూడుకట్టుకుపోయింది. ప్రజా సమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోతున్నాయి. దశాబ్దాలతరబడి చట్టబద్ధమైన వ్యవస్థలు నిర్వీర్యమవుతూనే ఉన్నాయి. స్వయం ప్రతిపత్తిగల సంస్థలన్నీ కుప్పకూలిపోతూనే ఉన్నాయి. స్వతంత్ర ప్రతిపత్తి గల వ్యవస్థలను పటిష్టం చేయాలి. వాటికి నిష్పాక్షికంగా పనిచేసే పరిస్థితులుకల్పించాలి. భారతదేశం స్వాతంత్ర్యం తర్వాత అనేకరంగాల్లో అభివృద్ధిచెందింది. అయినా ఇంకా ఎన్నోసమస్యలు దేశంలో అలాగే ఉన్నాయి. పేదరికం పోవాలంటే ఆర్థికఅంతరాలను అరికట్టాలి. ఉపాధి అవకాశాలపెంపువలన మాత్రమే అభివృద్ధి సాధ్యపడుతుంది. ప్రజల అవసరాలు తీరుతాయి. నిరంతరం రాజకీయ వ్యవహారాల్లోనే తల మునకలు కావడం అభివృద్ధికి విఘాతం. అలాగే రాజకీయ పార్టీలఎన్నికల వాగ్దానాలపై ఎన్నికల సంఘందృష్టి సారించాలి. ఎన్నికలవరకే రాజకీయాలుండాలి. ఎన్నికల అనంతరం రాజకీయభావజాలం వదిలేసి ప్రజాశ్రేయస్సే పరమావధిగా పనిచేయాలి. వ్యవస్థలమధ్య ఏర్పడే వివాదాలను రాజ్యాంగపరిధిలో పరిష్కరించుకోవాలి. రాజ్యాంగం పటిష్టంగా అమలు జరిగినప్పుడే ప్రజాస్వామ్య మనుగడ సాధ్యం. ●

26-11Pg5exH:Layout 1 1/2/02 5:32 AM Page 1



# 75 డ్రోన్లతో ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద దాడి!



**కీవ్, నవంబరు 25:** ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడింది. ఆ దేశంపై ఏకంగా 75 డ్రోన్లను ప్రయోగించింది. 2022 ఫిబ్రవరిలో సైనిక చర్య మొదలు మాస్కో జరిపిన అతిపెద్ద డ్రోన్ దాడి ఇదేనని ఉక్రెయిన్ బలగాలు వెల్లడించాయి. దేశ రాజధాని 'కీవ్' ప్రధాన లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు ఉక్రెయిన్ వాయుసేన కమాండర్ మైకోలా ఒలేష్‌చుక్ తెలిపారు. మొత్తం 75 ఇరానియన్ ఆత్మాహుతి డ్రోన్లలో 71 డ్రోన్లను తమ గగనతల రక్షణ వ్యవస్థ ధ్వంసం చేసినట్లు చెప్పారు. కీవ్ తోపాటు సుమీ, ద్నిప్రోపెట్రోవ్స్క్, జపోరియా, మైకోలైవ్ తదితర ప్రాంతాలపైనా రష్యా సేనలు డ్రోన్ దాడులు జరిపాయన్నారు.

కీవ్‌పైకి ప్రయోగించిన 60కిపైగా డ్రోన్లను తమ గగనతల రక్షణ వ్యవస్థ కూల్చేసినట్లు నగర పాలనాయంత్రాంగం తెలిపింది. స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 4 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు ఈ డ్రోన్లు వెల్లువెత్తినట్లు అధికారులు చెప్పారు. ఫలితంగా 77 నివాస భవనాలు, 120 కార్యాలయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినట్లు వెల్లడించారు. డ్రోన్ల ద్వారా కీవ్‌పై రష్యా జరిపిన అతిపెద్ద దాడి ఇదేనని పేర్కొన్నారు. ఈ దాడుల్లో దాదాపు ఐదుగురు పౌరులు గాయపడినట్లు కీవ్ మేయర్ విటాలి క్లిట్ష్కో చెప్పారు. బాధితుల్లో 11 యేళ్ల బాలిక కూడా ఉన్నట్లు ఆయన తెలిపారు.

1932-33లో ఉక్రెయిన్‌లో లక్షలాది మంది మరణానికి కారణమైన కరవు విషాదాన్ని గుర్తు చేసుకునే 'హోలోదోమోర్ సంస్మరణ దినం' రోజునే ఈ దాడి జరిగింది. 'మన సైనికులు చాలా వరకు డ్రోన్లను కూల్చివేశారు. కానీ, కొన్ని ప్రయత్నాలు విఫలయ్యాయి' అని అధ్యక్షుడు జెలెన్‌స్కీ తెలిపారు. గగతలం రక్షణను మరింత పటిష్టంచేసి, మరిన్ని లక్ష్యాలను నేలకూల్చుతామని చెప్పారు. అంతకుముందు రష్యా ఆక్రమిత క్రిమియా ద్వీపకల్పంపై ఉక్రెయిన్ సైతండ్రోన్లతో దాడి చేసింది. గత 21నెలల్లో ఉక్రెయిన్ చేపట్టిన అతిపెద్ద డ్రోన్ దాడుల్లో ఇదొకటని మాస్కో పేర్కొంది.

# యుద్ధ లక్ష్యాల్లో ఇదీ ఒకటి: నెతన్యాహు



**జెరూసలెం,నవంబరు 25 :** హమాస్ చెరనుంచి బందీల విడుదలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నూతన్యాహు స్పందించారు. ఇజ్రాయెల్ కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం హమాస్ మొదటి విడతలో 24మంది బందీలకు విముక్తి కల్పించింది. బందీల విడులపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఎక్స్ వేదికగా స్పందించారు. హమాస్ వద్ద బందీలుగా ఉన్న పౌరులను తిరిగి తీసుకురావడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. యుద్ధ లక్ష్యాల్లో ఇది కూడా ఒకటన్నారు. ఇక మొదటి దశలో విడుదలైన బందీల వెంట ఐడీఎఫ్ దళాలు ఉన్నాయి. ప్రస్తుతం విడుదలైన వారు చికిత్స పొందుతున్నట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. ఆస్పత్రుల వద్ద వారిని కుటుంబాలకు అప్పగిస్తామని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. మరోవైపు తమ పౌరుల విడుదలపై చర్చలు జరిపిన ఇజ్రాయెల్‌కు థాయ్‌లాండ్ ప్రభుత్వం ధన్యవాదాలు తెలిపింది. హమాష్ మెరుపు దాడిలో మరణించాడని భావించిన తన ప్రియుడు బతికే ఉన్నాడని తెలిసి థాయ్‌లాండ్‌కు చెందిన ఓ యువతి ఆనందం వ్యక్తం చేసింది. థాయ్‌లాండ్‌కు చెందిన విచాయ్ అనే యువకుడు పనిపై ఇజ్రాయెల్‌కు వచ్చాడు. అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్ పౌరులపై దాడి చేయడంతోపాటు 240 మందిని బందీలుగా మార్చుకున్నారు. వీరిలో విచాయ్ కూడా ఉన్నారు. థాయ్‌లాండ్‌లో ఉంటున్న అతడి ప్రేయసి కిట్టియా తుయెంగ్సాంగ్‌కు హమాస్ దాడిలో విచాయ్ చనిపోయాడని సమాచారం అందింది. అయితే ఇటీవల హమాస్ విడుదల చేసిన బందీల్లో అతనూ ఉండడంతో ఆమె ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇజ్రాయెల్ -హమాస్ మధ్య ఒప్పందం ప్రకారం నాలుగు రోజుల్లో హమాస్ 50 మంది బందీలను, అందుకు బదులుగా ఇజ్రాయెల్ 150మంది పాలస్తీనా ఖైదీలను విడిచిపెట్టాల్సి ఉంది. ఒప్పందంలో లేకపోయినప్పటికీ 10మంది థాయ్‌లాండ్ పౌరులకు, ఓ ఫిలిప్పీన్ దేశస్థుడికి హమాస్ విముక్తి ప్రసాదించింది. ఇజ్రాయెల్ కూడా 39 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. ఇప్పటికే మానవతా సాయం కూడా గాజాలోకి ప్రవేశించడం ప్రారంభమైంది.

## కాంగ్రెస్ విక్టరీ ఖాయం ఓటు వేసిన సిఎం

**జైపూర్, నవంబర్ 25:** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మళ్లీ గెలిచి అధికారంలోకి రావడం ఖాయమని ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ అన్నారు. రాష్ట్రంలోని 199 అసెంబ్లీ స్థానాలకు శనివారం ఉదయం 7 గంటలకు పోలింగ్ మొదలుకావడంతో సర్దార్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సిఎం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇది మోడీజీ ఎన్నికలు కాదని తాము ఇక్కడి వాళ్లమని, ఇక్కడే ఉంటామని, అభివృద్ధి గురించే మాట్లాడతామని చెప్పారు. మోడీ ప్రసంగంలో ఏ మాత్రం పసలేదని కొట్టి పారేశారు. రాజస్థాన్‌లో కాంగ్రెస్ మరోసారి గెలుస్తుందని, బిజెపి నేతలు ఈరోజు తర్వాత మళ్లీ కనిపించరని, ఫలితాల అనంతరం మళ్లీ అయిదేళ్ల తర్వాత వాళ్లు కనిపిస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏడు ఎన్నికల వాగ్దానాలు ప్రజల్లోకి దూసుకెళ్లాయని చెప్పారు. బిజెపి చాలా నెర్వస్‌తో ఉందని, కాంగ్రెస్ మెజారిటీ సాధిస్తుందని అశోక్ గెహ్లాట్ తనయుడు వైభవ్ గెహ్లాట్ తెలిపారు. సర్దార్‌పూర్‌లో ఓటు వేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత అయిదేళ్లు ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావంతో పని చేసిందని, రెడ్ డైరీ ఆరోపణలపై మాట్లాడుతూ అవన్నీ కట్టుకథలని, అది ఫ్యాబ్రికేటెడ్ డైరీ అని అభివర్ణించారు. దీని గురించి ఆ దేవుడికే తెలుసునన్నారు. రాజస్థాన్‌లోని మొత్తం 200 స్థానాలకుగాను 199 స్థానాల్లో శనివారం పోలింగ్ జరుగుతోంది. సాయంత్రం 6గంటలతో పోలింగ్ ముగుస్తోంది. కాంగ్రెస్‌అభ్యర్థి గుర్మీత్‌సింగ్ కూనర్ ఇటీవల మరణించడంతో కరణ్‌పూర్ నియోజకవర్గం ఎన్నికలు వాయిదా పడ్డాయి. డిసెంబర్ 3నరాజస్థాన్ అసెంబ్లీ ఫలితాలు వెలువడతాయి.



## ప్రధాని మోడీ పర్యటనలో భద్రతా వైఫల్యం
# బటిండా ఎస్‌పిపై సస్పెన్షన్ వేటు

**ఛండీగఢ్, నవంబరు 25:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2022 జనవరి 5న పంజాబ్‌లో జరిపిన పర్యటన భద్రతా లోపంపై బటిండా ఎస్‌పి గుర్విందర్‌సింగ్ సంఘాను సస్పెండ్ చేశారు. పంజాబ్ హోంమంత్రిత్వశాఖ శనివారం ఈ విషయం తెలిపింది. ఫెరోజ్‌పూర్‌లో ఎస్పీ ఆపరేషన్స్ కోసం నియమించిన గుర్విందర్‌సింగ్ విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆరోపణలపై ఈ చర్య తీసుకున్నట్టు పేర్కొంది.

**భద్రతా వైఫల్యం ఇలా..** ప్రధానమంత్రి 2022 జనవరి 5న ఫెరోజ్‌పూర్ నుంచి హుస్సైనివాలా వెళ్తుండగా భద్రతా లోపం తలెత్తింది. ఉదయం 5 గంటలకు బటిండా చేరిన ప్రధాని అక్కడి నుంచి హుస్సైనివాలలోని జాతీయ అమరవీరుల స్మారకం వద్దకు హెలికాప్టర్‌లో వెళ్లాల్సి ఉంది. వాతావరణం అనుకూలించకపోవడంతో రోడ్డు మార్గంలో మోడీ ప్రయాణించారు. అమరవీరుల స్మారకానికి 30 కి.మీ. దూరంలో ఒక ఫ్లైఓవర్ దగ్గరకు ఆయన కాన్వాయ్ వచ్చేసరికి కొందరు ఆందోళనకారులు రోడ్డును దిగ్బంధం చేశారు. దీంతో ఫ్లై ఓవర్‌పైని ప్రధాని 15 నుంచి 20 నిమిషాలపాటు ఉండిపోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఆయన ముందుగా అనుకున్న కార్యక్రమానికి, ర్యాలీకి హాజరుకాకుండానే పంజాబ్ నుంచి వెనక్కి తిరిగి వచ్చేశారు. 2022 జనవరిలో కాంగ్రెస్ నేత చరణ్‌సింగ్‌సింగ్ చన్ని పంజాబ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ప్రధాని పర్యటనలో జరిగిన భద్రతా వైఫల్యంపై పలువురు రాష్ట్ర అధికారులను సుప్రీంకోర్టు నియామక కమిటీ తప్పుపట్టింది. 22 నెలల తర్వాత దీనిపై పంజాబ్ సర్కార్ చర్య తీసుకుంటూ బటిండా ఎస్‌పిని సస్పెండ్ చేసింది.

## దర్యాప్తు చేయకుండానే నిందలా?: నిజ్జర్ కేసులో కెనడాపై భారత్ ఆగ్రహం



**న్యూఢిల్లీ,నవంబరు 25:** నిజ్జర్ హత్యకేసు దర్యాప్తునకు సహకరించాలని భారత్‌ను కెనడా అడుగుతోంది. దీనిపై భారత దౌత్యవేత్త మీడియాతో మాట్లాడారు. ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యవెనుక భారత్ ఏజెంట్ల హస్తం ఉండొచ్చని కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో చేసిన వ్యాఖ్యలు రెండు దేశాల సంబంధాలపై ప్రభావం చూపుతున్నాయి. ఈ కేసు విషయంలో కెనడా తీరుపై భారత దౌత్యవేత్త సంజయ్ కుమార్ వర్మ ఫైర్ అయ్యారు. దర్యాప్తు కొలిక్కిరాకముందే భారత్‌ను దోషిని చేశారంటూ మండిపడ్డారు. ఈ మేరకు ఓ మీడియా ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రూడో చేసి ఆరోపణల గురించి ప్రశ్నించగా.. ఇక్కడ కొన్ని విషయాలను గమనించాలి హత్యకేసులో దర్యాప్తు ఒక కొలిక్కిరాకముందే భారత్‌ను దోషిగా నిర్ధారణ చేశారు. ఇదేనా చట్ట పాలనా..? అని సంజయ్ కుమార్ వర్మ అన్నారు. 'భారత్‌ను విచారణకు సహకరించమని అడుగుతున్నారు. క్రిమినల్ టర్మినాలజీ గమనిస్తే.. ఎవరినైనా విచారణకు సహకరించమని అడిగితే, వారు అప్పటికే దోషి అని అర్థం అని వ్యాఖ్యానించారు. అలాగే ఈ ఆరోపణలను సమర్థించే ఆధారాలు ఇవ్వాలని ఇప్పటికే తాము పలుమార్లు కెనడాను అడిగామని గుర్తు చేశారు. వాటిని పరిశీలించడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇదివరకు కూడా సంజయ్ వర్మ కెనడా ఉన్నతాధికారులను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జూన్‌లో నిజ్జర్ హత్యతర్వాత కెనడా పోలీసులు చేపట్టిన దర్యాప్తును ప్రభావితం చేసేలా ఆ దేశ అత్యున్నత స్థాయిలో అధికారులు బహిరంగ ప్రకటనలు చేశారని ఆరోపించారు. 'కేసు దర్యాప్తు మొత్తాన్ని తారు మారు చేశారు. ఈ హత్యలో భారత్ ఏజెంట్ల హస్తం ఉన్నట్లు చెప్పాలని కెనడాలోని అత్యున్నత స్థాయి అధికారులు నుంచి సూచనలు జారీ అయ్యాయి' అని ఘాటుగా స్పందించారు.

## దేశం వీడుతున్న శరణార్థులను సైతం వదలని పాకిస్థాన్
# ఎగ్జిట్ ఛార్జీల విధింపు



**ఇస్లామాబాద్, నవంబరు 25:** ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్ కొత్త ఆదాయ మార్గాన్ని ఎంచుకున్నట్టు కనిపిస్తోంది. పాక్‌ను వీడుతున్న అఫ్గానిస్థాన్ శరణార్థుల నుంచి ఎగ్జిట్ ఛార్జీలను వసూలు చేయాలని నిర్ణయం తీసుకుందని మీడియా కథనాలు వెల్లడించాయి. దీనిపై ప్రపంచ వ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతోంది. పాశ్చాత్య దేశాలు, ఐరాస పాక్ చర్యలను ఖండించాయి. 2021లో అఫ్గానిస్థాన్‌లో పౌర ప్రభుత్వాన్ని కూలదోసి, తాలిబన్లు అధికారం చేపట్టిన సంగతి విదితమే. వారి మునుపటి అచారక పాలనలో అనుభవిస్తున్న కష్టాలతో బెంబేలెత్తిన అఫ్గాన్ వాసులు పొట్ట చేతపట్టుకొని పలు దేశాలకు శరణార్థులుగా వలస వెళ్లారు. 2023 వరకు 64.3 లక్షల మంది శరణార్థులుండగా.. వారిలో 34.3 లక్షల మంది ఇరాన్‌ను ఆశ్రయం కోరారు. 21.3 లక్షల మంది పాకిస్థాన్‌కు వెళ్లారు.

అయితే పాక్ ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతోన్న నేపథ్యంలో సరైన అనుమతులు లేకుండా పాకిస్థాన్‌లో నివసిస్తోన్న అఫ్గానీ యులను వారి స్వదేశానికి పంపించేస్తున్న విషయం తెలిసిందే. ఈ నెల 1వ తేదీ నాటికే దేశం విడిచిపోవాలని ఆదేశించిన పాక్ అధికారులు ఇంకా ఇక్కడే ఉన్నవారిపై ప్రస్తుతం చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం గడువు ముగిసిన నేపథ్యంలో స్థానిక పోలీసులు ఇంటింటి తనిఖీలు చేపడుతున్నారు. ఇంకా ఇక్కడే అక్రమంగా నివసిస్తోన్న వారికి ప్రత్యేక కేంద్రాలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో పాక్ అనూహ్య చర్యలు ప్రారంభించింది. పునరావాస పథకాల ద్వారా పాశ్చాత్య దేశాలకు వెళ్లేందుకు ఎదురుచూస్తున్న వారు పాక్‌ను వీడేందుకు 830 డాలర్లు (సుమారుగా రూ. 69వేలు) చెల్లించేలా విధానాన్ని తీసుకువచ్చింది. ఒక్కో వ్యక్తి ఈ మొత్తాన్ని కట్టాల్సి ఉంటుంది. మొదట అసలు ఆ మొత్తాన్ని 10 వేల డాలర్లు అనుకున్నారట. అయితే తర్వాత దాన్ని 830 డాలర్లకు తగ్గించారట. అయితే ఈ చర్యను పలు దేశాలు ఖండిస్తున్నాయి. పాక్ ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ శరణార్థుల నుంచి డబ్బు వసూలు చేయడం ఎబ్బెట్టుగా ఉందని వ్యాఖ్యానించాయి. అయితే ఈ విధానాన్ని మార్చుకునే ఉద్దేశం ఏదీ లేదని పాక్ విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించడం గమనార్హం.



## కరాచీ షాపింగ్ మాల్‌లో అగ్ని ప్రమాదం: 11 మంది మృతి

**కరాచీ,నవంబరు 25 :** పాకిస్థాన్‌లోని కరాచీలో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. నగరంలోని ఓ షాపింగ్ మాల్ రెండవ అంతస్తులో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో11 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడానదరు. ఈ దుర్ఘటన శనివారం ఉదయం చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 7గంటల సమయంలో స్థానికంగా ఉన్న షాపింగ్ మాల్‌లోని రెండో అంతస్తులో మంటలు చెలరేగాయి. పైన ఉన్న మరో మూడు అంతస్తులకు మంటలు వేగంగా వ్యాపించాయి. సమాచారమందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో 11మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. మరో ఆరుగురికి తీవ్ర గాయాలైనాయి. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. వీరి పరిస్థితి మిషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ రిస్క్యూ ఆపరేషన్‌ల్లో మొత్తం 42 మందిన ప్రాణాలతో రక్షించారు. భవనంలో మరి కొందరు చిక్కుకొని ఉండొచ్చని భావిస్తున్న అధికారులు చర్యలు కొనసాగిస్తున్నారు. అయితే , ఈ ప్రమాదం జరగడానికి గలకారణాలు మాత్రం తెలియాల్సి ఉంది. షాపింగ్ సెంటర్లు, కాల్‌సెంటర్లు, కాల్ సెంటర్లు, సాఫ్ట్‌వేర్ హౌస్‌లతో ఉన్న ఈ భవనం ఆ ప్రాంతంలో ఎత్తైనది. గతంలో ఇదే షాపింగ్ మాల్‌లో విద్యుత్‌ఘాతంతో చిన్న ప్రమాదం చోటు చేసుకుంది.



## మళ్లీ ఆగిపోయిన ఉత్తరాఖండ్ టన్నెల్ ఆపరేషన్

**డెహ్రాడూన్, నవంబర్ 25:** ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలోని సొరంగంలో చిక్కుకున్న 41 మంది కార్మికులు ఇప్పట్లో బయటికి వచ్చే ఛాన్స్ కనిపించడంలేదు. దీంతో కేవలం లోపల చిక్కుకున్న వారికి పైప్‌లైన్ ద్వారా అధికారులు ఆహారం, ఆక్సిజన్ పంపిణీ చేస్తున్నారు. నిన్న సొరంగం నుంచి 41మందిని బయటకు తీసుకువస్తున్నామని హడావుడి చేసిన ప్రభుత్వం చివరికి సైలెంట్ అయ్యారు. తాజాగా సీనియర్ అధికారులు మీడియాతో మాట్లాడుతూ సొరంగంలో చిక్కుకున్న నిర్మాణ కార్మికుల దగ్గరకు వెళ్లేందుకు కేవలం 10 నుంచి 12 మీటర్ల డ్రిల్లింగ్ మాత్రమే మిగిలి ఉందన్నారు. కానీ గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ తదుపరి అయిదు మీటర్లలో ఎలాంటి ముఖ్యమైన లోహ అడ్డంకులను గుర్తించలేదని వారు పేర్కొన్నారు. కూలిపోయిన సొరంగం కింద చిక్కుకున్న 41 మంది కార్మికులను చేరుకోవడానికి సొరంగం పై భాగంలో నేడు బోర్ చేయడానికి మరొక డ్రిల్లింగ్ యంత్రాన్ని సైట్‌కు తీసుకొచ్చారు. ఇక, సొరంగంలోకి డ్రిల్లింగ్ మెషిన్ వెళ్లినప్పుడు ఉక్కు పైపు ఆరు మీటర్ల విభాగాలు కలిసి వెల్డింగ్ చేయనున్నారు. అలాగే, ఇరుకైన సొరంగ మార్గంలోకి వీటిని పంపించనున్నారు. స్టీల్ చ్యూట్ ఏర్పాటు తర్వాత కొత్తగా తవ్విన సొరంగం ద్వారా కార్మికులను సేఫ్‌గా తీసుకువచ్చేందుకు చక్రాల స్ట్రెచర్‌లను వాడాలని చూస్తున్నారు. డ్రిల్లింగ్ మెషిన్ చెక్కిన మార్గం ద్వారా డ్రిల్ బిట్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు నిన్నసాయంత్రం రెస్క్యూ ఆపరేషన్ సిబ్బంది తెలిపింది. రెండు రోజుల్లో ఎదురైన రెండు ఎదురు దెబ్బలు చాలా రోజులుగా సొరంగం వెలుపల వేచి చూస్తున్న కార్మికుల బంధువుల్లో మరింత ఆందోళన పెంచుతున్నది.



## ఎంపి మహువా కేసులో సిబిఐ విచారణ!

**న్యూఢిల్లీ, నవంబర్ 25:** తృణమూల్ ఎంపి మహువా మొయిత్రా డబ్బుకు ప్రశ్నల స్కామ్ కేసు కొత్త మలుపు తిరిగింది. లోక్‌పాల్ మార్గదర్శకాల మేరకు ఈ స్కామ్‌లో సిబిఐ ప్రాథమిక విచారణ ప్రారంభించినట్లు సమాచారం. మొయిత్రాపై కేసు నమోదు చేయాలా లేదా అనే అంశాన్ని తేల్చడానికి ప్రాథమిక విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో సుప్రీంకోర్టు అడ్వకేట్ జై అనంత్ దేహాదారి ఫిర్యాదు మేరకు సిబిఐ ప్రాథమిక విచారణ ప్రారంభించిందని సమాచారం. పార్లమెంట్‌లో ప్రశ్నలు అడగడానికిగాను ప్రముఖ వ్యాపారవేత్త దర్శన్ హీరానందాని వద్ద నుంచి మహువా డబ్బులు తీసుకున్నారని ఫిర్యాదులో దేహాదారి ఆరోపించారు. దేహాదారి ఇదే విషయమై బిజెపి ఎంపి నిషికాంత్ దూబేకు లేఖ రాశారు. దీంతో ఆయన స్పీకర్ ఓంబిర్లాకు ఫిర్యాదు చేశాడు. ఓంబిర్లా ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి రిఫర్‌చేసిన విషయం తెలిసిందే. దూబే ఇంతటితో ఆగకుండా మహువాపై లోక్‌పాల్‌కు కూడా మరో ఫిర్యాదు చేశారు. అయితే సిబిఐ ప్రాథమిక విచారణలో నిందితులను అరెస్టు చేసే వీలుండదు. కానీ నిందితులను ప్రశ్నించే వెలుసుబాటుతో పాటుకేసుకు సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలించే వీలుంటుంది. సిబిఐ మహువా కేసులో ప్రారంభించిన ప్రాథమిక విచారణ నివేదికను లోక్‌పాల్‌కు అందచేయాల్సి ఉంటుంది. డబ్బుకుప్రశ్నల కేసులో ఇప్పటికే పార్లమెంట్ ఎథిక్స్ కమిటీ ముందు విచారణకు హాజరైన మహువాను పార్లమెంట్ నుంచి సస్పెండ్ చేయాలని కమిటీ స్పీకర్‌కు నివేదించింది. అయితే ఈ విషయమై తుది నిర్ణయం స్పీకర్ తీసుకోవాల్సి ఉంది. తనకు ఎంపి మహువా తన ఈ మెయిల్ ఐడి పంపించారని, తద్వారా ఆమెకు ప్రశ్నలు పంపితే వాటిని ఆమె పార్లమెం టులో లేవనెత్తారని వ్యాపారవేత్త దర్శన్ హీరా నందాని పార్లమెంటుకు ఇచ్చిన అఫిడవిట్‌లో తెలిపారు.

## అతిపెద్ద ఐస్‌బర్గ్ 40యేళ్ల తర్వాత కదిలింది



**అంటార్కిటికా, నవంబర్ 25:** ప్రపంచంలోనే అతి పెద్ద ఐస్‌బర్గ్, పేరు ఎ 23ఎ. విస్తీర్ణం ఏకంగా 4వేల చదరపు కిలోమీటర్లు. మరోలా చెప్పాలంటే పరిమాణంలో గ్రేటర్ లండన్‌తో పోలిస్తే రెండింతలకు పై చిలుకే. అంతరి విస్తీర్ణంతో, ఏకంగా 400 మీటర్ల మందంతో భారీ సైజులో అలరారుతూ చూసేందుకు ఓ మంచు ద్వీపకల్పంలా కనిపించేది. అలాంటి ఐస్‌బర్గ్ దాదాపు 40 యేళ్ల తర్వాత కదలడం మొదలుపెట్టింది. ఈ పరిణామం పర్యావరణ నిపుణులను ఆందోళన పరుస్తోంది. గ్లోబల్ వార్మింగ్ తాలూకు దుష్పరిణామాలకు దీన్ని తాజా సంకేతంగా వారు భావిస్తున్నారు. ఎ23ఎ ఐస్‌బర్గ్ అప్పుడెప్పుడో 1985 చివరలో అంటార్కిటికా తీరం నుంచి విడిపోయింది. అంటార్కిటికా తాలూకు అతి పెద్దదైన ఫిల్‌నర్ మంచు ఫలకం నుంచి విడిపోయిన భారీ ఐస్‌బర్గ్‌ల్లోకెల్లా పెద్దదిగా ఇది రికార్డులకెక్కింది. అప్పటికే ఎ23ఎపై సోవియట్ యూనియన్ ఒక పరిశోధన కేంద్రం కూడా ఏర్పాటు చేసుకుంది. అందులోని సామగ్రినంతటినీ అది హుటాహుటిన తరలించడం మొదలుపెట్టింది. కానీ కొద్దిపాటి ప్రయాణం అనంతరం 1986కల్లా అంటార్కిటికా పరిధిలోని వెడెల్ సముద్రంలో ఐస్‌బర్గ్ నిశ్చలంగా నిలిచిపోయింది. ఒకరకంగా సముద్రం తాలూకు అడుగుభాగంతో కలిసిపోయి అలా నిలబడిపోయింది. ఇంతకాలం నిశ్చలంగా ఉన్నది కాస్త ఎ23ఎ ఇప్పుడు మరోసారి కదులుతోంది. దీనికి కారణాలపై సైంటిస్టులంతా దృష్టి సారించగా, ఇది అంటార్కిటికా సముద్రజలాల ఉష్ణో గ్రత క్రమంగా పెరుతున్న ఫలితమేననితేలింది. దాదాపు 40 యేళ్ల కాలగమనంలో ఐస్‌బర్గ్ పరిమాణంలో కుంచించుకుపోయింది. దానికి గ్లోబల్ వార్మింగ్ తోడైంది బ్రిటిష్ అంటార్కిటిక్ సర్వే రిమోట్ సెన్సింగ్ నిపుణులు డాక్టర్ ఆండ్రూ ఫ్లెమింగ్ తెలిపారు. వాస్తవానికి ఎ23ఎలో 2020లోనే అతి తక్కువ స్థాయిలోకదలికలు మొదలయ్యాయని చెప్పుకొచ్చారు. సముద్రపవనాల హోరు, ప్రవాహాల జోరుకు ఇప్పుడు వేగం పుంజుకుందున్నారు. ఇప్పుడది క్రమంగా అంటార్కిటికా ద్వీపకల్పపు ఉత్తరారగంకేసి కదులుతోంది. చివరికది ఐస్‌బర్గ్‌ల క్షేత్రంగా పిలిచే అంటార్కిటికా దక్షిణ ప్రాంతానికి చేరేలా కనిపిస్తోంది. ప్రపంచంలోకెల్లా అతి పెద్దదైన ఐస్‌బర్గ్ ఇలా శరవేగంగా కరుగుతుండటం, కదిలిపోతుం డడం ప్రమాద సూచికేనని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## జర్నలిస్ట్ సౌమ్యా విశ్వనాథన్ హత్యకేసులో దోషులకు జీవితఖైదు

**న్యూఢిల్లీ,నవంబరు 25 :** జర్నలిస్ట్ సౌమ్యావిశ్వనాథన్ హత్యకేసులో ఢిల్లీ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసు దోషులైన నలుగురికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పు ఇచ్చింది. మరో నిందితుడికి మూడేళ్ల జైలు ఖరారు చేసింది. హెడ్‌లైన్స్ టుడే న్యూస్ ఛానెల్‌లో జర్నలిస్టుగా పనిచేసిన 25 ఏళ్ల సౌమ్యావిశ్వనాథన్ 2008 సెప్టెంబర్30న హత్యకు గురైంది. ఆఫీ సుముగించుకుని కారులో ఇంటికి వెళ్తుండగా దుండగుల కాల్పులు జరిపి హత్యచేశారు. దక్షిణ ఢిల్లీలోని తొలుత రోడ్డు ప్రమాదంగా భావించారు. ఫోరెన్సిక్ నివేదిక వచ్చిన తర్వాత తలకు బుల్లెట్ గాయం వల్ల ఆమె చనిపోయినట్లు తెలిసింది. సీసీ టీవీ ఫుటేజ్ కూడా నిర్ధారించింది. ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు రవికుమార్, మిత్ శుక్లాను అరెస్టు చేశారు. వారిని ప్రశ్నించగా నేరం అంగీకరించారు. ఈ నేపథ్యంలో మిగితా నిందితులైన బల్జీత్ మల్లిక్, అక్షయ్ కుమార్‌తోపాటు సహకరించిన అజయ్ సేథీని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. 2010 జూన్‌లో ఈ కేసుపై ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో 15 ఏళ్ల పాటు విచారణ జరిపిన ఢిల్లీలోని సాకేత్ కోర్టు ఈ ఏడాది అక్టోబర్‌లో ఐదుగురు రవికపూర్, అమిత్ శుక్లా, బల్జీత్ మల్లిక్ అక్షయ్ కుమార్, అజయ్ సేథాని దోషులుగా నిర్ధారించింది.

## చివరిదశకు ఆదిత్యఎల్1
# జనవరి 7నాటికి తుది విన్యాసాలు




**తిరువనంతపురం,నవంబరు 25 :** ఆదిత్య ఎల్1 ఉపగ్రహం తన చివరి దశకు చేరుకుంటోందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ వెల్లడించారు. సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ఉద్దేశించిన 'ఆదిత్య ఎల్1' తన ప్రయాణంలో చివరి దశకు చేరుకుంటోంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చైర్మన్ ఎస్.సోమనాథ్ ఈ విషయాన్ని ఏడాది జనవరి 7వ తేదీ నాటికి పూర్తవతాయని తెలిపారు. భారత్ నుంచి తొలి రాకెట్ ప్రయో గానికి 60ఏళ్లు పూర్తయిన సందర్భంగా తిరువనం తపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో సోమనాథ్ పాల్గొని మాట్లాడారు.' ఆదిత్యఎల్1 అంతరిక్ష నౌక తన మార్గంలో దూసుకెళ్తోంది. దాదాపు తన చివరి దశకు చేరుకుందని భావిస్తున్నా. దాన్నిఎల్1 పాయింట్ కక్ష్యలోకి ప్రవేశపెట్టేందకుగానూ చివరి సన్నాహాలు ప్రస్తుతం జోరుగా సాగుతున్నాయి. దీనికి సంబంధించి బహుశా వచ్చేఏడాది జనవరి7 నాటికి తుది విన్యాసాలు పూర్తి చేస్తా అని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఓ వార్తా సంస్థకు వివరించారు. ఇదిలా ఉండగా.. చంద్రయాన్-3 విజయం తర్వాత సెప్టెంబరు 2నీ ఆదిత్య ఎల్1ను ఇస్రో ప్రయోగించింది. పీఎస్‌ఎల్‌వీ సీ-57 వాహకనౌక ద్వారా ఈ ఉపగ్రహ ప్రయోగాన్ని చేపట్టారు. సౌర వాతావరణాన్ని లోతుగా అధ్యయనం చేయడం ఆదిత్య ఎల్1 లక్ష్యం. భారత్ తరఫున సూరుయడిని పరిశోధించేంకదు ఇస్రో చేపట్టిన తొలి మిషన్ ఇదే. భూమి నంఉచి 15 లక్షల కి.మీ. దూరంలో ఉన్న లగ్రాంజ్ పాయింట్-1 చేరాక. దాని కక్ష్యలో పరిభ్రమిస్తూ అధ్యయనం మొదలు పెడుతుంది. ఈ వ్యోమనౌక మొత్తం ఏడు పేలోడ్లను మోసుకెళ్లింది. సౌరవాతావణం,సౌర జ్వాలలు, కరోనల్ మాస్ ఎజెక్షన్ తదితర విషయాలను అధ్యయనం చేసేందకు ఇవి కీలకమైన సమాచారాన్ని అందించనున్నారు.

## వైమానిక రంగంలో నూతన స్టార్టప్‌లకు బెంగళూరు టెక్ సమ్మిట్: ప్రియాంక్ ఖర్గే

**బెంగళూరు,ప్రభాతవార్త ప్రతినిధి నవంబర్ 25:** వైమానిక రంగంలో నూతన స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు కర్ణాటక ఐటీ రంగాన్ని ఉత్తేజపరచేందుకు ఈనెల 29నుంచి బెంగళూరు టెక్ సమ్మిట్ 2023 ప్రారంభం కానుందని రాష్ట్ర ఐటీ బిటిశాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గె చెప్పారు. ఆయన శనివారం బెంగళూరులో విలేకరులతో మాట్లాడారు. ఈసారి బ్రేకింగ్ బౌండరీస్ పేరిట టెక్ సమ్మిట్ ఏర్పాటవుతుందన్నారు. టెక్‌నిపుణులు, స్టార్టప్ కంపెనీలు, టెక్నాలజీ ఇన్నోవేషన్స్ నాయకులు దీంట్లో పాల్గొంటారు. సిఎం దీనిని ప్రారంభిస్తారు. చంద్రయాన్ 3 ఇస్రో పెవిలియన్ కూడా సమ్మిట్‌లో ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. టెక్నాలజీ బెంగళూరు శిఖరాగ్ర సమావేశంలో సిఎస్ఐఆర్ మాజీ డైరెక్టర్ ఆర్ఎ.మషెల్కర్ ప్రారంభిస్తారు. ఇన్ఫోసిస్ మెంటార్ నారాయణమూర్తి పాల్గొంటారు. సభలో 30దేశాల ప్రతినిధులు పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర పెవిలియన్లు ఏర్పాటు చేస్తారు.

# పథకాల వెల్లువలో టిడిపి, జనసేన పార్టీలు కొట్టుకుపోవడం ఖాయం

## - రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి



**అనంతపురం, నవంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో శనివారం వివిధ కార్యక్రమాల్లో రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సుడిగాలి పర్యటించారు. రాప్తాడు మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి రాష్ట్రంలో మళ్లీ సీఎంగా జగన్ అయ్యేందుకు ఆశీర్వదించాలని ప్రజలు కోరారు. అనంతపురంలోని రహదారులు భవనాల శాఖ అతిథి గృహంలో రాత్రి పొద్దుపోయే వరకు క్రియాశీలక కార్యకర్తలతో ప్రధాన సమస్యలు చర్చించి దిశానిర్దేశం చేశారు. రాప్తాడు నుంచి అయ్యవారి పల్లి, బుక్కచెర్ల మీదుగా తోపుదుర్తి గ్రామం వరకు 2 కోట్ల 40 లక్షల రూపాయలతో నిర్మించిన బిటి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని ప్రజల వాకిట్లోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిదేనని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. రాప్తాడు నుంచి అయ్యవారి పల్లి, బుక్కచెర్ల మీదుగా తోపుదుర్తి గ్రామం వరకు 2 కోట్ల 40 లక్షల రూపాయలతో నిర్మించిన బిటి రోడ్డును శనివారం ప్రారంభించారు. అనంతరం అయ్యవారిపల్లి, బుక్కచెర్ల గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 6 వేల ఓట్లు కలిగిన ప్రసన్నాయపల్లి పంచాయితీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా దాదాపు 75 కోట్ల రూపాయలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమా చేశారు. సచివాలయాలను ఏర్పాటు చేసి వాలెంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను నేరుగా ఇంటింటికీ అందిస్తున్నారు. పట్టాలు లేని వారికి పట్టాలు, ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలు ఇస్తున్నామన్నారు. మన ముఖ్యమంత్రి తీసుకొచ్చిన సచివాలయాలు, వాలెంటీర్ల వ్యవస్థలను దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలూ చూస్తున్నాయి. తమిళనాడు రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద 600 సచివాలయాలు ఏర్పాటు చేస్తున్నారు. మన రాష్ట్రంలో 15వేల సచివాలయాల ద్వారా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నా మన్నానరు. మధ్య వర్తులు లేకుండా నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లోకే వివిధ పథకాల సొమ్మును జమ చేస్తున్నామన్నారు. నాడునేడు కార్యక్రమం ద్వారా చిన్న చిన్న ప్రభుత్వ స్కూళ్లను సైతం కార్పోరేట్‌స్థాయి స్కూల్లుగా మార్చేశారన్నారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఏకపక్షంగా రాజన్న బిడ్డను మళ్లీ సీఎం కావాలని కోరుకుంటున్నారన్నారు. పథకాలు కావాలంటే స్థానికంగా ఉండే సర్పంచుల వద్దకుగాని, జన్మభూమి కమిటీల సభ్యుల వద్దకుగాని వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. పరిటాల సునీత, మురళీ ఇళ్ల వద్దకు వెళ్లి కాచుకోవాల్సి ఉండేది. కండువా వేసుకుంటేనే పథకాలు వచ్చేవి. ఈరోజు ఎవ్వరి వద్దకు వెళ్లాల్సిన పనిలేదు. ప్రభుత్వమే మీ ఇంటి వద్దకు వచ్చిన ఏ పథకానికి అర్హులే చెబుతూ దరఖాస్తు చేయించి అమలయ్యేలా చూస్తున్నారు. ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు ముఖ్యమంత్రి అని ఆయన పేర్కొన్నారు.

# తునిలో సామాజిక సాధికార బస్సు యాత్రకు నీరాజనం

## ప్రభుత్వం కల్పిస్తున్న సామాజిక న్యాయాన్ని వివరించిన మంత్రులు



తునిలో జరిగిన సామాజిక సాధికార సభలో మాట్లాడుతున్న మంత్రి వేణు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,నవంబరు 25,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధికార బస్ యాత్రకు తునిలో ఘనస్వాగతం లభించింది. కాకినాడ జిల్లా తునిలో నియోజకవర్గంలో మంత్రి దాడిశెట్టి రాజా ఆద్వర్యంలో శనివారం చేపట్టిన సాధికార బస్ యాత్ర ప్రజలు బ్రహ్మరథం పట్టారు. రాజా కాలేజీ గ్రౌండ్‌లో చేపట్టిన సాధికార యాత్రలో జిల్లా ఇన్‌ఛార్జిమంత్రి సిదిరి అప్పలరాజు, రెవన్యూశాకామంత్రి ధర్మాన ప్రసాదరావు, ఈసీ సంక్షేమం, సమాచార శాఖామంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ, కాకినాడ ఎంపీ వంగా గీతావిశ్వనాథ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ అన్ని రాజకీయ పదవుల్లో బీసీలకు పెద్దపీట వేసి సామాజిక న్యాయం అనే పదానికి అసలైన నిర్వచనం చెప్పి ప్రజా నాయకుడు సీఎం జగన్మోహన్‌రడ్డి అని అన్నారు. ఆష్టంలో ఈరోజు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు తలత్తుకు గౌరవంగా బ్రతుకుతున్నారంటే సీఎం జగన్, ఆయన పథకాలేనన్నారు. మాట తప్పనని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంతో పాటు, చెప్పని అభివృద్ధి కార్యక్రూలు అనేకం చేసారన్నారు. దేశంలో ఏ రా ష్ట్రంలో కూడా చేయని విదంగా అందిస్తున్నారని, మనమందించే పథకాలను గతంలో అవహేళన చేసిన చంద్రబాబు ఇప్పుడు ఇంతకన్నా క్కువ పథకాలు ఇస్తానని అంటున్నారని, ఆవి పేదలకు అందించే పథకాలను ఇప్పుడు తెలిసాయాని ప్రశ్నించారు. మంత్రి ధర్మాన మాట్లాడుతూ ఓ రోడ్డు వేస్తోనో, బిల్డింగ్ కట్టిస్తోభివృద్ధి కాదని, పేదవాడి జీవన ప్రమాణాలు పెంచి వారు ఆర్థికంగా దిగినప్పుడే అభివృద్ధి జరిగనట్లు అన్నారు. మరో మంత్రి రాజా మాట్లాడుతూ సీఎం జగన్ పేదల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేసారని, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చంద్రబాబు కనీస గుర్తింపు ఇవ్వకపోయినా ఆయన వద్ద ఆ వర్గాల నాయకులు ఎందుకు బానిసత్వం చేస్తున్నారో చెప్పాలన్నారు. బడుగు, బలహీన వర్గాలను భుజాలకెత్తుకుని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ,రాబోయే ఎన్నికల్లో జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను కోరారు. సాంఘిక సంక్షేమమంత్రి మేరుగ నాగార్జున, ఎంపి వంగా గీత, మాజీమంత్రి కురసాల కన్నబాబు, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, దవులూరి దొరబాబు, పిఠాపురం ఎమ్మెల్యేలు దొరబాబు, అనిల్ కుమార్ యాదవ్, అల్లు రాజబాబులు ప్రశంగించారు. తొలుత దివంగత నాయకుడు వైఎస్ రాజశేఖర్‌రడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మైనింగ్‌తో సంబంధంలేని కంపెనీలకు ఇసుక కాంట్రాక్టులు

## - టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు



**అమరావతి, నవంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** తెర వెనుక తన తమ్ముడిని పెట్టి సిఎం జగన్‌రెడ్డి ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని, మైనింగ్‌తో సంబంధం లేని కంపెనీలకు ఇసుక కాంట్రాక్టులు ఎలా కట్టబెడతారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు ధ్వజమెత్తారు.. శనివారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. ఇసుక టెండర్లలో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయన్నారు. దీనివెనుక సిఎంఒ ప్రమేయం ఉందన్నారు. ఎపిఎండిసిని కాదని కోల్‌కతా కంపెనీతో టెండర్లు నిర్వహించటం ఏంటి? అని ప్రశ్నించారు.. టెండర్‌లో ఏముందో తెలుసుకోవాలంటే రూ.29.5 లక్షల కట్టాలంట. బిడ్ సెక్యూర్టీ రూ.120 కోట్ల నుంచి రూ.77 కోటలకు తగ్గించారన్నారు.. టెండర్ రిజర్వు ధర రూ.15.29 కోట్లకే పరిమితం చేశారన్నారు.. దీని వెనుక సిఎంఒ కుట్ర దాగిఉందన్నారు.. జెపి వెంచర్స్‌కు మేనెలలోనే అగ్రిమెంట్ కాలపరిమతిదాటిందని, నెటికీ ఏ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారన్నారు. కొత్త టెండర్ పిలిచే వరకు జెపి వెంచర్స్‌కు అనుమతులు పొడిగిస్తున్నట్టు మంత్రి పెద్దిరెడ్డి నోటి మాటగా చెప్పారు తప్ప అందుకు ఏమైనా ఆదేశాలిచ్చారా? అని ఆనంద్‌బాబు ప్రశ్నించారు. పొడిగించినట్టు ఆధారాలు ఏవీ? అని నిలదీశారు. అడ్డగోలుగా వైకాపా నేతలు ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని దుయ్యబట్టారు. 110 రీచ్‌లలో అనుతులుంటే , 500కు పైగా రీచ్‌లలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ లేకుండా తవ్వకాలు జరుపుతున్నారని పేర్కొన్నారు. వే బిల్లులు లేకుండా ఇసుక తవ్వకాలు జరుపుతుంటే కలెక్టర్లు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు.. సెంట్రల్ సర్వీసులో ఉన్న వెంకటరెడ్డిని డిప్యూటీషన్‌పై తీసుకొచ్చి ఎపి ఎండిసి డైరెక్టర్‌గా నియమించి, అక్రమ ఇసుక దోపిడీ చేస్తున్నారని దుయ్యబట్టారు. మేం అడిగిన ప్రశ్నలకు వెంకటరెడ్డి సమాధానం చెప్పేదాకా వదలిపెట్టమని అన్నారు.. ఇపుడు ఇసుకలో దోచుకుంటున్న వారి నుంచి తిన్నదంతా టిడిపి అధికారంలోకి రాగానే కక్కిస్తామని ఆనంద్‌బాబు హెచ్చరించారు.

# ఇంద్రకీలాద్రిలో నేడు కోటి దీపోత్సవం



సహస్ర లింగార్చనలో శ్రీ స్వామివారి అలంకారం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 25, ప్రభాతువార్త' :** అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ ఆలయంలో పవిత్ర కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా ఆదివారం నాడు కోటి దీపోత్సవం నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. ఇఒ కెఎస్ రామారావు ఇప్పటికే అధికారులకు ఏర్పాట్లు పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర ్భంగా పౌర్ణమి పర్వదినాన ఆలయంలో విశేష పూజలు నిర్వహిస్తామన్నారు. అలాగే 27 సోమవారం ఉదయం 7 గంటలకు గిరి ప్రదక్షిణ వుంటుందన్నారు.

**- శనివారం మాలధారణ భక్తుల రద్దీ:** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో భవానీ మాలధారణకు వచ్చే భక్తుల సందడి పెరిగింది. 3వ రోజు శనివారం పెద్దఎత్తున తరలి వచ్చి భవానీ మాలధారణలు చేస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఇఒ కెఎస్ రామారావు పలు చర్యలు తీసుకున్నారు. ఈ సందర ్భంగా శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవణార్చన, చండీహోమం, శాంతికళ్యాణం, ఇతర ఆర్జిత సేవలలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**- వేదోక్తంగా సహస్ర లింగార్చన:** అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్జనను శనివారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో అర్చించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు.

**- నిత్యాన్నదానానికి లక్ష విరాళం** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్న దాన పథకానికి విజయవాడకు చెందిన డి దేవేంద్ర కుమార్, చాముండేశ్వరిలు రు.1,00,116లను శనివారం విరాళంగా అధికారులకు అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వేదాశీర్వచనం, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు.

# బోట్లు కోల్పోయిన బాధితులకు టిడిపి ఆర్థికసాయం: అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖలో ఫిషింగ్ హార్బర్‌లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో బోట్లు కోల్పోయిన బాధితులకు ఆర్థికసాయం చేయాలని టిడిపి నిర్ణయించింది.. ఈమేరకు పూర్తిగా బోట్లు కోల్పోయిన వారికి రూ.లక్ష చొప్పున అందించాలని పార్టీ నిర్ణయం తీసుకుంది.. అంతేకాకుండా పాక్షికంగా బోట్లు పాడైపోయిన వారికి రూ.50వేలు , బోటు కలాశీలకు రూ.5 వేల చొప్పున పార్టీ ఆర్థికసాయం అందించనుంది.. ఫిషింగ్ హార్బర్‌లో బోట్లు కోల్పోయిన బాధితులను పూర్తిగా ఆదుకోవటంలో ఈ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. చేసే సాయానికి కూడ అంతశాతం ..ఇంత శాతం అంటూ కొర్రీలు విధించిందని ఆరోపించారు.. బాధితులకు బాసటగా నిలబడేందుకే ఆర్థికసాయం అందించేందుకు టిడిపి ముందుకు వచ్చిందన్నారు. టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే బాధితులకు కొత్తబోట్లు అందించటంతోపాటు అన్నివిధాలా ఆదుకుంటామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# బిసిలపై ఊచకోత: వారికి రక్షణగా టిడిపి

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** బిసిల వెన్ను విరుస్తున్న జగన్' పుస్తకాన్ని శనివారం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. 1982లో టిడిపి పెట్టిన తర్వాత ఆంధ్ర రాష్ట్రంలోని బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఒక స్వర్ణయుగం ప్రారంభమైందన్నారు... బలహీనవర్గాల ప్రజలకు ఆర్థికంగా సామాజికంగా , రాజకీయంగా అవకాశాలను టిడిపి కల్పించిందన్నారు. అధికారంలో ఉన్నా , ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం బలహీనవర్గాలవారికి అండగా ఉన్న ఏకైక పార్టీ టిడిపి అన్నారు.. అందుకే వారంటే వైఎస్ రాజశేఖరరెడ్డినుంచి నేటి జగన్‌రెడ్డి వరకు కోపం అన్నారు..వైఎస్ కుటుంబం ఉక్కుపాదంతో బలహీనవర్గాల ప్రజలను అణచివేస్తోందన్నారు.. బలహీన వర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్యను చంపి అతనికి సంబంధించిన మైన్స్‌ను స్వాధీనం చేసుకుని ఆర్థికంగా బలపడి, వారి పునాదులపైన పుట్టిన కుటుంబమే వైఎస్ కుటుంబం అన్నారు.. భూటకపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే బలహీనవర్గాలపై ఊచకోత ప్రారంభించారన్నారు. 74 మంది బలహీనవర్గాల వారు హత్యగావించబడ్డారన్నారు.. నాతో కవించి దాదాపు 800 మంది పైనా బలహీనవర్గాలవారిపై అక్రమ కేసులు బనాయించారన్నారు.. 3వేల మందిపై దాడిచేసి ఇబ్బందులు పెడతున్నారన్నారు.. జగన్‌రెడ్డి అరాచకాలు,. అక్రమాలు, దోపిడీలను మేం ప్రశ్నిస్తుంటే మాపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు..టిడిపిలో బలంగా ఉన్న బలహీనవర్గాల వారిపై ఇబ్బడి ముబ్బడిగా తప్పుడుకేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని ప్రజలు గ్రహించాలన్నారు. బలహీనవర్గాల వారిని ఆర్థికంగా మెరుగుపర్చాలని నాడు అధునాతన పనిముట్టు కొన్నామని, అందులో కొన్ని పంపిణీ చేసామని తెలిపారు. ఎన్నికల కోడ్ వల్ల కొన్ని చేయలేకపోయామన్నారు.. మిగిలిన పనిముట్లను బలహీనవర్గాలకు పంచటానికి మనసు రాని జగన్‌రెడ్డి ఏం ముఖం పెట్టుకుని నా బిసిలు అంటున్నారని ఎద్దేవా చేశారు. బిసిలకు రిజర్వేషన్ లేని ఆంధ్ర రాష్ట్రంలో 24శాతం రిజర్వేషన్‌ను ఎన్టీఆర్ కల్పిస్తే దానికి ఇంకో 10 శాతం పెంచి 34 శాతం రిజర్వేషన్‌ను చంద్రబాబు కల్పించారన్నారు.. కానీ జగన్‌రెడ్డి బిసిలకు 10శాతం రిజర్వేషన్‌ను తగ్గించటంతో 16వేల రాజకీయ పదవులు కోల్పోవాల్సి వచ్చిందన్నారు.. 36 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్న రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 175 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఒకే జీవోతో మంజూరు చేసింది చంద్రబాబు ప్రభుత్వమే అన్నారు.. స్టడీ సర్కిల్స్ పెట్టామని, బలహీనవర్గాల విద్యార్థులను విదేశీ విద్య పంపించామన్నారు.. బిసి కార్పొరేషన్‌ను నేనే పెట్టాను అన్నట్టుగా జగన్‌రెడ్డి మాట్లాడటం జగన్‌రెడ్డికి వైకాపా బిసి నాయకులు భజనలు చేయటం చూస్తుంటే నాకు ఆవేదన కలుగుతోందని అన్నారు. బిసిలకు ఆరనఇథక పరిపుష్టికై ఫెడరేషన్లు పెట్టి నిధులు డిపాజిట్ చేస్తే వాటిని కూడ జగన్‌రెడ్డి దోపిడీ చేశారన్నారు.. టోల్‌ఫీజు కట్టకుండా ఉండటానికి కార్లకు పెద్ద బోర్డులు తగిలించుకుని కార్పొరేషన్ చైర్మన్లు తిరగటం తప్పా, ప్రజలకు న్యాయం చేసేందే లేదన్నారు.. రూ.5 కోట్లు ఖర్చు పెట్టి అన్ని జిల్లాల హెడ్ క్వార్టర్స్‌లో బిసిలకు భవనాలు మంజూరు చేశారని, కానీ వాటిలో ఒక్కటి కూడ కట్టలేదన్నారు. టిడిపి హయాంలో టిటిడి వో కానీ, చైర్మన్ కానీ, బలహీనవర్గాలకు చెందిన వారు ఉండేవారన్నారు.. ప్రతి రంగంలో బిసిలకు చంద్రబాబు పెద్దపీట వేశారన్నారు. కానీ అన్ని పదవులు నీ సొంత వర్గానికి చెందిన వారికి కట్టబెట్టారని సిఎం నుద్దేశించి పేర్కొన్నారు. కోర్టు వదన్నా కూడ సలహాదారులగా నీ సొంత వర్గాల వారినే పెట్టుకున్నార్నారు. ఐదు ముక్కలుగా చేసి నీ ఇంట్లోవారికి పంచావని, బిసిల ఓట్లను తొలగించటానికి వలంటీర్ల ద్వారా జనగణన చేస్తున్నారనాననరు. ఈ ప్రభుత్వం వెంటిలేటర్ మీద ఉందని, బిసిలకు ఎపుడూ తాముఅండగా ఉంటామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# రైళ్ల భద్రతపై కార్యాచరణ ప్రణాళిక



**గుంతకల్లు రైల్వే, నవంబర్ 25 ప్రభాతవార్త** రైళ్ల నిర్వహణ, భద్రతా అంశాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు భద్రతను పెంపొందించేందుకు ప్రతి పక్షం రో జులకొకసారి ప్రత్యేక కార్యచరణ ప్రణాళికను రూపొందించుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. శనివారం రైళ్ల నిర్వహణ భద్రతా అంశాలపై రైల్వే బోర్డు చైర్‌పర్సన్, ఆర్‌డిఎస్‌ఒ డైరెక్టర్ జనరల్, రైల్వే బో ర్డుకు చెందిన ఆయా కీలక విభాగాల ఐఆర్‌ఎంఎస్ సభ్యులు, భారతీయ రైల్వే జోన్లకు చెందిన జనరల్ మేనేజర్లు, డిఆర్‌ఎంలు, డివిజన్లకు చెందిన ఉన్నతాధికారులతో సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆటోమేటిక్ సిగ్నలింగ్, రైల్వే సిబ్బంది సుదీర్ఘ పనిగంటలు, రైల్వే స్టేషన్ యార్డుల పనితీరు, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన అంశాలపై తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

# క్రీమీలేయర్‌తో అంధకారం-27న కందుకూరులో బిసి సభ

## - ఊపిరి ఉన్నంతవరకు బిసిల సంక్షేమానికి పోరాటం
## - ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు



**అమరావతి, నవంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజంలో వెనుకబడిన తరగతుల వారు సామాజిక సమానత్వం సాధించేందుకు కృషిచేయాల్సిన కేంద్ర ప్రభుత్వమే అందుకు నడుచుకోవటం లేదని ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు ఆవేదన వ్యక్తం చేశారు..ఈనెల 27వ తేదీన నెల్లూరు జిల్లా కందుకూరులో బిసి సభను నిర్వహిస్తున్నావ న్నారు. విద్యా, ఉద్యోగాల్లో ఓబిసిలకు అమలు చేస్తున్నామంటున్న రిజర్వేషన్ గండి పడేలా కేంద్ర ప్రభుత్వం ఇధానాలను అమలు పరుస్తోందన్నారు. ఇందులో ప్రధానంగా క్రిమిలేయర్ పద్ధతిలో రూ.12 లక్షల ఆదాయం ఉన్న కుటుంబాలు రిజర్వేషన్‌ను కోల్పోతున్న విషయాన్ని వివరించారు. క్రీమిలేయర్‌ను పూర్తిగా తొలగించాలని, లేకుంటే తమకు సంవత్సరానికి రూ.30లక్షల ఆదాయం పరిమితి ఇవ్వాలని డిమాండ్ చేశారు.. అమల్లో ప్రభుత్వ వైఖరి చాలా దారుణంగా ఉందన్నారు. ఈనెల 27నుంచి జరిగే కులగణనలో ఎటువంటి అవకతవకలు జరిగిన ప్రాంతాల్లో పెద్దఎత్తున ఉద్యమిస్తామని ఆయన తెలిపారు.

# స్కూలు బస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం



జగ్గయ్యపేట, నవంబర్ 25, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని క్రిష్టియన్‌పేట వద్ద శనివారం ఉదయం శ్రీచైతన్య స్కూలు బస్సుకు తృటిలో అగ్నిప్రమాదం తప్పింది. సేకరించిన సమాచారం ప్రకారం జగ్గయ్యపేట మండలంలోని జె అన్నవరం, బలుసుపాడు గ్రామాల నుండి విద్యార్థులను జగ్గయ్యపేట స్కూలుకు తీసుకువస్తుండగా పట్టణంలోకి ప్రవేశించే క్రిష్టియన్‌పేట వద్దకు వచ్చేసరికే బస్సు గేర్ రాడ్ పక్కనుండి పొగలు రావటం గమనించి డ్రైవర్ వెంటనే విద్యార్థులందరిని బస్సునుండి కిందికి దించారు. స్థానికులు గమనించి పొగవస్తున్న చోట నీళ్ళు చల్లి మంటలు రాకుండా జాగ్రత్తపడ్డారు. ఇంజన్‌లో సార్క్‌సర్క్యూట్ కారణంగా పొగలు వచ్చివుంటాయని పట్టణ ఎస్‌ఐ రామారావు తెలిపారు. ప్రమాదంలో జరిగిన సమయంలో దాదాపు 40 మంది బాలలు బస్సులో ఉన్నట్లు సమాచారం. అయితే ఎవరికి ఎలాంటి హాని వాటిల్లకపోవటంతో పోలీసులు, స్కూలు యాజమాన్య ఊపిరి పీల్చుకుంది.

# సీమ రైల్వే డివిజన్ తనిఖీలకై రూ.4.5 కోట్లతో రూపొందించిన స్పీక్ పరక్ కార్

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 25 ప్రభాతవార్త** రాయలసీమలోని గుంతకల్లు రైల్వే డివిజన్‌లో ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీల నిర్వహణకై వినియోగించేందుకై దక్షిణ మధ్య రైల్వే స్పిక్ పరక్ పేరిట ప్రత్యేక కార్ బోగీని కేటాయించింది. గతంలో ఎప్పుడో ఆంగ్లేయుల కాలంలో రూపొం దించిన బోగీల్లో అధికారులు ప్రత్యేక తనిఖీలకు వెళ్లేవారు. ఈ బోగీకై ప్రత్యేకంగా డీజిల్ ఇంజన్‌తో నడిపేందుకు అనుభవజ్ఞులైన ఇద్దరు డ్రైవర్లు, సహాయ డ్రైవర్లు, గార్డులు కావాల్సి వచ్చేది. అయితే కాలానుగుణంగా వచ్చిన టెక్నాలజీతో చెన్నైలోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసిఎఫ్) బోగీల ఉత్పత్తి కర్మాగారం రూ.4.5 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక, యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞనంతో అత్యంత సుందరంగా రూపొందించిన ఈ స్వీయ చోదక శక్తితో నడిపేందుకు వీలుగా రూపొందించిన ఈ స్పిక్ (సెల్ఫ్-ప్రొపెల్డ్ ఇన్స్‌పెక్షన్ కార్) వాహనానికి పరక్‌గా నామకరణం చేశారు. ఈ స్పిక్ పరక్ క ఆరు గంటకు 80 కిలోమీటర్ల వేగంతో తిరిగు తుందని రైల్వే వర్గాలు తెలిపాయి. ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ జిల్లాతోపాటు కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలతో కలిపి గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో రేణిగుంట-వాడి, బళ్లారి-గుంతకల్లు, గుంతకల్లు-డోన్-నంద్యాల-ఎర్రగుంట్ల, గుత్తి-పెండేకల్లు, గూడూరు- తిరుపతి-కాప్పాడి, గుత్తి-ధర్మవరం-పాకాల, గుంతకల్లు-కల్లూరు, కడప-పెండ్లిమర్రి సెక్షన్లు కలిపి మొత్తం 12 సెక్షన్లలో 1448.91 రూట్ కిలోమీటర్లు కలిగి ఉండి, ఈ మార్గాలను సంబంధిత ఉన్నతా ధికారులు నిత్యం తనిఖీలు నిర్వహిస్తుంటారు. ఇందుకు అనువుగా రైల్వే శాఖ ఈ స్పీక్ పరక్ కార్‌ను తొలిసారిగా గుంతకల్లు రైల్వే డివిజన్‌కు కేటాయించడం విశేషం. జర్మనీ దేశపు అత్యాధునిక, యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఉండే విధంగా వెడెల్పు గల సైడ్ కిటికీలకు కూలింగ్ గ్లాసెస్‌ను అమర్చారు. రూపొందించిన ఇందులో కార్ డ్రైవర్ సౌలభ్యం నిమిత్తం ఎల్‌ఈడి డిస్‌ప్లే డిజిటల్ వేగ సూచనను, ఇంజన్ మార్చే (రివర్సల్) అవకాశం లేకుండా నడిపేందుకు, డెమో రైలుకు ఉండే విధంగా స్పిక్ పరక్ కార్‌ను నడిపేందుకు ఇరువైపులా డ్రైవర్, తనిఖీలు నిర్వహించే సంబంధిత అధికారి పరీక్షించే విధంగా ఏర్పాటు చేశారు.

# ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు పెట్టటమే అజెండాగా సిఎం పాలన

## మీడియా సమావేశంలో టిడిపి నేత బోండా ఉమామహేశ్వరరావు



**అమరావతి, నవంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల నుంచి అభివృద్ధి, సంక్షేమం గాలికొదిలేసి ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టటమే ధ్యేయంగా పనిచేస్తోందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరారవు మండిపడ్డారు. శనివారం ఆయన తెదేపా జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. టిడిపి హయాంలో జరిగిన విధాన పరమైన మద్యం పాలసీపై చంద్రబాబు , కొల్లు రవీంద్రపై అక్రమ కేసులు పెట్టటం సిగ్గుచేటన్నారు. కోర్టులు ఎన్ని సార్లు చీవాట్లు పెట్టినా సిగ్గులేకుండా అక్రమ కేసులు పెడుతూనే ఉన్నారన్నారు. ప్రివిలేజ్ ఫీజు రద్దుచేయటం వలన ప్రభుత్వానికి రూ.1300 కోట్లు నష్టం వచ్చిందని విజయసాయిరెడ్డి , సజ్జల , జె గ్యాంగ్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. 2015-16 సంవత్సరానికి సంబంధించి మద్యం పాలసీని రూపొందించేటపుడు మూడు పర్యాయాలు కేబినెట్ సమావేశాలు నిర్వహించి క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పాలసీని రూపొందించారన్నారు. 2015-16 సంవత్సరానికి మద్యం విధానం నిర్ణయం కోసం అప్పటి కమిషనర్ నరేష్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ కల్లాం కలిసి ప్రభుత్వానికి నోట్ పంపించారన్నారు. అందులో వారు చెప్పిన విషయాలు క్షుణ్ణంగా పరిశీలించి విధివిధానాలను రూపొందించినట్టు తెలిపారు. మద్యం షాపుల్లోఎక్కడా డిజిటల్ పేమెంట్స్ లేవన్నారు. నేడు జగన్‌రెడ్డి నాసిరకం మద్యం అమ్ముతూ, ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారన్నారు. మద్యం షాపుల్లో ఎక్కడా డిజిటల్ పేమెంట్స్ లేవని , ఈ డబ్బంతా తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్తోందన్నారు.. జగన్‌రెడ్డి నాలుగు న్నరేళ్లలో మద్యంలో లక్ష కోట్లు దోచేశారన్నారు.

# 1, 2 తేదీల్లో మెగా జాబ్ ఫెయిర్

**- ఏర్పాటు చేసిన పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి**

విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త

పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగులకు నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ మెగా జాబ్ ఫేర్‌ను ఏర్పాటు చేశారు. మీతో ఆనంద్ యాప్‌ను ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని ఈ జాబ్‌మేళాకు రిజిస్ట్రేషన్ అవ్వాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. డిసెంబర్ 1,2 తారీఖులల్లో ఉదయం 9 గంటల నుంచి రెండు రోజుల పాటు ఎంఏవిపి జూనియర్ కాలేజ్ (ఆండాలమ్మ కాలేజ్) అల్వార్ పొలిటెక్నిక్ జింక్ హనుమాన్ టెంపుల్ గాజువాక బస్ డిపో ప్రాంతంలో ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆటో మొబైల్ రిటైల్, టెక్స్‌టైల్స్ హెల్త్ కేర్, ఫార్మా, -మిగతా 11లో








రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్‌గా కాయల వెంకటరెడ్డి మరలా రెండోసారి నియమితులైన సందర్భంగా 55వ వార్డు కార్పొరేటర్ శశికళ దంపతులు శనివారం అతన్ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ సత్కరించారు.

- విశాఖపట్నం, ప్రభాతవార్త

# పవన్‌ను కలిసిన మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు





11లో

# అయ్యా జగన్ .. విశాఖి ఎందుకొస్తున్నారు?

**- ట్విట్టర్ వేదికగా మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త



మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే విశాఖ రాజధాని పై ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టండి నూటికి 99 శాతం మంది ప్రజలు రాజధాని వద్దనే చెబుతారు...విశాఖలో శ్రాంతతను పోగొట్టోద్దని ప్రజలంతా కోరుకుంటున్నామని టీడీపీ నాయకులు మాజీమంత్రి, ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు ట్విట్టర్ వేదికగా స్పందించారు..ఎన్నికలకు మూడు నెలల ముందు విశాఖ వచ్చి ఏమి సాదిద్దాం అనుకుంటున్నారు. ఇప్పటికే విశాఖలో మీ సామంత రాజులు, నాయకులు, దోచుకోవా లనుకున్నవన్నీ దోచేశారు. తాకట్టు పెట్టాలనుకున్నవన్నీ పెట్టేశారు. అమ్మాల కున్నవన్నీ అమ్మేశారూ... కూల్చాలనుకు న్నవన్నీ కూల్చేశారు... ఇంకా ఏమి మిగిలిందని విశాఖకు వస్తున్నారు. నేరుగా చేయకూడనిది..దొడ్డి దారిని కూడా చేయకూడదన్నది న్యాయ సూత్రం తెలియదా?రాజధాని అమరావతేనని అక్కడి నుంచి ప్రభుత్వ కార్యాలయాల్ని తరలలించవద్దని హైకోర్టు స్పష్టంగా తీర్పు చెప్పినా జగన్‌మోహన్‌రెడ్డి వక్రబుద్ధితో అడ్డదారిన ఈ తరలింపు ఎవరికోసం అని ప్రశ్నించారు. ఆదేశాలు అమల్లో ఉండగానేన దొడ్డిదారిన జీవో ఇవ్వడం - మిగతా 11లో

# పురంధేశ్వరి భ్రమలో ఉన్నారు : ఎంపి విజయసాయిరెడ్డి

జగదాంబ, నవంబర్ 25,ప్రభాతవార్త



కేంద్ర నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతోందన్న భ్రమలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఉన్నారని, మరి కేంద్రానికి నిధులు రాష్ట్రాల నుంచి కాకుండా ఆకాశం నుంచి వస్తాయా చెల్లమ్మా? అని రాజ్యసభ సభ్యుడు విజయ సాయిరెడ్డి ప్రశ్నించారు. మీ నాన్న ఎన్టీఆర్ కేంద్రం ఒక మిథ్య అనేవారు-మీరు మాత్రం అంతా రివర్స్‌లా ఉన్నారే.. అవునులే తండ్రిని వేధించిన పార్టీతోనే అంటకాగారు. సిఎం జగన్ బటన్‌లు నొక్కే కార్యక్రమాలు చేపడుతున్నారని, రాష్ట్రంలో ఎటుచూసినా ఇసుక, మద్యం మాఫియాలే కనిపిస్తున్నాయని విమర్శించడం ఆమె అవివేకమని విజయసాయిరెడ్డి ట్విట్టర్ ద్వారా తెలిపారు.

**మద్యం ముడుపుల్లో చంద్రబాబు సంతకం**

-వెలుగులోకొచ్చిన నోట్ ఫైళ్ళలో చంద్రబాబు, కొల్లు రవీంద్ర సంతకాలు

మద్యం కుంభకోనం ద్వారా అస్మదీయులకు అడ్డుగోలుగా ప్రయోజనం కల్పించిన చంద్రబాబు నిర్వాకం సంతకాలసాఓఇగా బహిర్గతమయ్యిందని, నోట్ ఫైళ్ళపై చంద్రబాబు, కొల్లు రవీంద్ర చేసిన సంతకాలు వెలుగలోకివ్చాయని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధానకార్యదర్శి విజయ సాయిరెడ్డి సోషల్ మీడియా వేదికగా శనిఆరం పలు అంశాలను ఆయన వెల్లడించారు. అడ్డుగోలుగా మద్యం దుఖానాలు, బార్లకు సంబంధించి ప్రివిలేజ్ ఫీజ్ రద్దు చేసి,ప్రభుత్వ ఖజానాకు రూ.1299.64 నష్టం వాటిల్లేలా చేసారన్నారు. ఆర్థికశాఖ అనుంతి, ఆమోదం లేకుండా పూర్తి తతంగం -మిగతా 11లో

# వైభవ్ విశేష జ్యూయలరీ కలెక్షన్ ప్రదర్శన, అమ్మకం

విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త

వైభవ్ జ్యూలయర్స్ నవంబర్ 25, 26వ (శనివారం, ఆదివారాలలో) ది గేట్‌వే (తాజ్) హోటల్, బీచ్ రోడ్డు విశాఖపట్నంలో విశేష ప్రీవ్యూ సేల్ జ్యూయలరీ ప్రదర్శన, అమ్మకం విశేష అతిధులు పైడా కృష్ణప్రసాద్ పైడా విద్యాసంస్థల అధినేత డా. శారద, న్యూట్రీషియనిస్ట్, కస్టమర్లచే శనివా రం ఉదయం 10 గంటలకు ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో ఇన్‌స్పైర్డ్ హ్యాండ్ క్రాఫ్టెడ్ ,క్యూరే టెడ్ గోల్డ్ డైమండ్, ఏంటిక్, ఫ్యూజన్, ఫైన్ జ్యూలరీ డిజైనులతో పాటు కస్టమర్ల అభిరుచికి తగ్గట్టుగా 6 సరికొత్త కలెక్షన్స్ జామ్రుద్, అరేలియా, ప్రిష్మాటికా, అవతార, బ్లూమ్‌షైన్ ఇవాల్వ్ డిజైనర్ డైమండ్ జ్యూయలరీని ఈ వివాహ, పండుగ సమయాలలో అందుబాటులో ఉంచారు. ఈ ప్రదర్శనలో లైట్ వెయిట్ ఫోరల్ 3డి, నేచ్యురల్ మ్యాన్‌మేడ్ నిజామ్స్ నాటి ఆభరణాల ప్రేరణతో తయారు చేయబడిన ప్రత్యేక ఎమరాల్డ్ కలెక్షన్స్ కస్టమర్లను ఎంతగానో ఆకర్షిస్తున్నాయి. ఈ ప్రత్యేక కలెక్షన్స్ లక్ష రూపాయల నుండే ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలియజేశారు. ఈ ప్రదర్శన అమ్మకం శనివారం ఆదివారంలో ఉదయం 10గంటల నుంచి రాత్రి 9గంటల వరకు కొనసాగుతుందని వినియోగదారులు ఈ ప్రదర్శనల వీక్షించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా వైభవ్ సంస్థ చైర్‌పర్సన్ గ్రంధి మల్లికా మనోజ్ కోరారు.







## సచివాలయ నిర్మాణానికి (అదనపు అంతస్తు)

# మేయర్, ఎంపీ శంకుస్థాపన



11లో

# 67వ రాష్ట్ర అంతర జిల్లాల ఫుట్‌బాల్ పోటీలు

విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త:



ఈనెల 21వ తారీఖు నుంచి 23 వరకు భీమి లిలో జివిఎంసీ క్రీడా మైదానంలో జరుగు చున్నవి. ఈ పోటీలలో 13జిల్లాల నుంచి బాలబాలికలు జట్లు పాల్గొంటున్నాయి. 468 మంది క్రీడాకారులు, 52 మంది కోచ్, మేనేజర్లు, 40 మంది వ్యాయామ ఉపాధ్యాయులు 20 మంది రిఫరీలు పాల్గొంటున్నారు. ఈ పోటీలు బాలురులకు భీమిలి చిట్టివలస గ్రౌండ్స్‌లలో జరుగును బాలికలకు అమయా ఇంటర్నేషనల్ స్కూల్లో జరుగునని విశాఖ జిల్లా స్కూల్ గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టి. నాగేశ్వరరావు తెలిపారు. పై పోటీలను స్థానిక ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రారంభిస్తారని తెలిపారు.

# కాల్చిపడేసిన సిగరెట్టే కారణం

- వీడిన ఫిషింగ్ హార్బర్ అగ్నిప్రమాదం మిస్టరీ- నిప్పు రవ్వలు వలను తాకి ఆపై ఇంజన్‌కు వ్యాప్తి
- సిసి ఫుటేజ్‌ను బయటపెట్టిన పోలీసులు-వాసుపల్లి నాని అలియాస్ దొంగకోళ్ళ అరెసు
-మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించిన పోలీస్ కమిషనర్ రవిశంకర్




11లో

# ఉత్తరాంధ్రపై ఏరోజైనా జగన్ సమీక్ష చేశారా?

**- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ ప్రశ్న**



విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పై ఏ రోజైనా జగన్‌రెడ్డి సమీక్ష చేశాడా అని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభిరామ్ ప్రశ్నించారు. శనివారం ఉదయం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ రోజు సచివాలయం ముఖం చూడని వాడు విశాఖలో కూర్చుని ఉత్తరాంధ్ర అభివృద్ధి మీద సమీక్ష చేస్తాడా ఈ పనికిమాలిన ముఖ్యమంత్రి ఒక్కరోజు పనిచేశాడా ఏ రోజు ఒక్క మంత్రి కనిపించడు ఆలీబాబా నలభై దొంగలు లాగ ఈ దొంగల ముఠా మంత్రులు పేషీలో కూర్చోరు.. కానీ విశాఖలో మిలినియం టవర్స్ కావలిసివచ్చాయా అని ఈ ముఖ్యమంత్రి సచివాలయంకు వచ్చాడని డేట్లు చెప్పాలి. ఈయన సమీక్షలు చేస్తారంట అని వ్యంగ్యంగా అన్నారు. మొన్ననే బైక్‌పై ఎమ్మెల్యే దౌడ్ తీసాడు ఇలాంటి ఘటనలు జరిగాయి. నీ ప్రభుత్వ పనితీరు దారుణంగా ఉంది అక్కడ దుస్థితిని చూసి రోడ్లు ప్రశ్నస్తున్నారన్నారు. రాజాంలో రోడ్లు గుంతలు పడ్డాయి. నాలుగున్నరేళ్లుగా విశాఖ సమస్యలు మీద సమీక్ష జరుపివా విశాఖ స్టీల్‌ప్లాంట్ మీద సమీక్ష జరిపావా ఏ రోజు సమీక్ష జరుపుతావా ఇక్కడ నీ మంత్రులు, నీ అనుచరులు - మిగతా 11లో

# శ్రీనివాస కళ్యాణంలో తరించిన మింది

-గుడివాడ అమర్నాథ్ కుటుంబీకుల సమక్షంలో సాగిన కల్యాణ వేడుక

-కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి అమర్నాథ్ దంపతులు



11లో

# నకిలీ లీజ్ పత్రాలతో స్థలం కబ్జా

- ఎక్సైజ్ శాఖను బురిడీ కొట్టించి బార్ అండ్ రెస్టారెంట్‌కు అనుమతులు
- దువ్వాడ పోలీసులను ఆశ్రయించిన వైజాగ్ ప్రొఫైల్ యజమాని
- 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు, అతని భార్య పద్మజపై ఫిర్యాదు
- ఐపిసి 420, 464, 468, 471 సెక్షన్ల కింద కేసులు నమోదు
- దర్యాప్తు చేస్తున్న దువ్వాడ పోలీసులు

11లో

## ఏవోబీ ఘాట్‌లో

# ఘోర రోడ్డు ప్రమాదం

- టిప్పర్ బోల్తా, ఆరుగురి మృతి, ఏడుగురికి తీవ్ర గాయాలు
- క్షతగాత్రులకు ఆసుపత్రికి తరలించిన ఒడిశా పోలీసులు
- దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఒడిశా సిఎం నవీన్ పట్నాయక్

8లో

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టిన కారు

- భార్యాభర్త మృతి - 104 ఏరియాలో ఘటన

8లో

# మాజీ సైనికుడిని పరామర్శించిన పవన్ కళ్యాణ్

విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం పద్మనాభం మండలం రేవడి పంచాయతీలో ప్రభుత్వ భూమి కబ్జాపై ప్రశ్నించినందుకు అధికార వైఎస్ఆర్సిపీ నేతలచే కత్తులతో హత్యాయత్నంలో గాయపడి కోలుకున్న మాజీ సైనికుడు మోపాడు ఆదినారాయణను జనసేన పార్టీ భీమిలి నియోజకవర్గం ఇంచార్జి డా. సందీప్ పంచకర్ల జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వద్దకు తీసుకువెళ్లారు. పవన్‌కళ్యాణ్ మాజీ సైనికుడు ఆదినారాయణ దాడి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జనసేన పార్టీ ఎల్లప్పుడూ మాజీ సైనికులకు రక్షణగా వారి హక్కులకు అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో చంద్రరావు కృష్ణయ్య, శ్రీనుబాబు, రవి, తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది

**- బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి**



11లో

## కార్మిక, రైతాంగ వ్యతిరేక విధానాలకు నిరసనగా గవర్ల అనకాపల్లిలో ప్రచారం



మునగపాక, నవంబర్ 25, ప్రభాతవార్త

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికుల కు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ తెచ్చి కార్మిక హక్కుల హరిస్తుందని,రైతాంగానికి గిట్టుబాటు ధర లేకుండా విద్యుత్ బిల్లు ప్రవేశపెట్టి విద్యుత్ రంగాన్ని ప్రైవేటీ కరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరిగే మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మునగపాక మండలం గవర్ల అనకాపల్లి, తోటాడ గ్రామాల్లో సిఐటియు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్మికులు వందేళ్లపాటు పోరాడి సాధించు కున్న కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్‌గా యజమానులకు అనుకూలంగా మార్చిందన్నారు. ప్రతి 30 నిమిషాలకు ఒక రైతు మరణిస్తున్న దేశంలో రైతులు గిట్టుబాటు ధర లేకుండా చేసిందన్నారు. రైతాంగానికి అందుతున్న విద్యుత్తును కూడా లేకుండా చేయటానికి విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చి విద్యుత్ రంగాన్ని పూర్తిగా కార్పొరేట్ శక్తులు చేతుల్లో పెడుతుందన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 27,28 తేదీల్లో విజయవాడలో మహా ధర్నా కార్యక్రమానికి సిఐటియు ఇతర ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చా, రైతులు, కూలీలు యావత్ ప్రజానీకం కలిపి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీంట్లో ప్రజల పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి వీవి శ్రీనివాసరావు, కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు ఆళ్ళ మహేశ్వరరావు, అంగన్వాడీ యూనియన్ నాయకులు రామలక్ష్మి, ఆశ యూనియన్ నాయకులు ఉమా తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ఘోర రోడ్డు ప్రమాదం

### ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన కారు -భార్యాభర్తలు మృతి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విధి బలీయమైనది అంటారు. ఏ క్షణాన మరణం సంభవిస్తుందో ఎవరూ వూహించలేరూ. ప్రమాదాల మాటున వచ్చే మృత్యువును అస్సలు గుర్తించనేలేము. ఇదే మాదిరిగా మృత్యువు భార్యాభర్తలను వెంటాడి పొట్టన పెట్టుకొంది. పుణ్యక్షేత్రాలను దర్శించుకొని తెరిగి వస్తున్న అయ్యప్ప స్వాములు ప్రయాణించే కారు రూపంలో మృత్యువు భార్యాభర్తలను వెంటాడింది. ఈ విషాద ఘటన 104 ఏరియా ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్రాంతంలో శనివారం ఉదయం జరిగింది. పోలీసుల సమాచారం మేరకు అక్కయ్యపాలెం లలితా నగర్ లో మిథిలా అపార్ట్మెంట్‌లో సర ఈశ్వరావు (50), సర దేముడమ్మ (47) అనే భార్యాభర్తలు వాచ్ మెన్ గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ మేరకు భార్యాభర్తలిద్దరూ తమ సొంతూరు దేవరాపల్లి మండలం రైవాడ కు శనివారం ఉదయం 9.15 ప్రాంతంలో స్కూటీ (ఏ పీ 31 ఈ ఈ 2135)పై వెళ్తున్నారు. అదే సమయంలో సరిగ్గా 104 ఏరియా ఇండస్ట్రియల్ ఎస్టేట్ స్కోడా షోరూం వద్దకు వచ్చేసరికి ఎదురుగా అతి వేగంగా వస్తున్న కారు (ఏ పీ 39 యు ఎస్ 9329) వీరిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో భార్యాభర్తలిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు హుటాహుటిన క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకొన్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణా లపై విచారించి వివరాలు సేకరించారు. ఇదిలా ఉండగా ప్రమాదానికి గురై ఆసుపత్రికి తరలించబడిన వారిలో భర్త ఈశ్వరావు మృతి చెందినట్టు డాక్టర్లు తెలిపారు. అనంతరం భార్య దేవుడమ్మ కూడా చికిత్స పొందుతూ మధ్యాహ్నం కేజీహెచ్‌లో మృతి చెందారు. కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడం వల్ల తల్లి దండ్రులను కోల్పోయారని వారి కుమార్తె కోరాడ ఆదిలక్ష్మి ఫిర్యాదు చేశారు. సీఐ ఎన్ సాయి నేతృత్వంలో ఎస్ఐ షేక్ సమీర్ కేసు దర్యాప్తు చేపట్టారు.ఇదిలా ఉండగా ప్రమాదానికి కారణమైన కారులో ప్రయాణించే వారు పుణ్యక్షేత్రాలను దర్శించుకొని వస్తుండగా ప్రమాదం సంభవించింది. మృతుల్లో ఒకరు ఈశ్వరావు కూడా హనుమాన్ మాలా ధారణలో ఉన్నారు.

## నేవీ డే బందోబస్తూ, భద్రతలపై సీపీ రవిశంకర్ సమీక్ష సమావేశం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖలో డిసెంబర్ 4న బీచ్ రోడ్‌లో నిర్వహించు నావికాదళ దినోత్సవం నేపథ్యంలో పలువురు నేవీ ఉన్నతాధికారులు, పోలీసు ఉన్నతాధికారులతో నగర పోలీస్ కమిషనర్ ఏ.రవి శంకర్ సమావేశం నిర్వహించారు. కాన్ఫరెన్స్ హాల్లో శనివారం నిర్వహించిన సమావేశంలో నావికాదళ దినోత్సవమున నగరానికి పలువురు వి.వి.ఐ.పిలు వచే అవకాశం ఉన్నందున, విశాఖ పర్యటన భద్రతకు అవసరమైన అధికారులు, సిబ్బంది కోసం, సభ ప్రాంగణం వద్ద భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ ప్రాంతాలు, వి.ఐ.పి కాన్వోయ్‌లు, వాటిని నిలిపే ప్రాంతాలు, అధికారులు, సిబ్బంది వసతి ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సిపి తో పాటుగా డీ.సీ.పీ-1 కే. శ్రీనివాసరావు, డి.సి.పి-2 కె.ఆనంద రెడ్డి, నగర ట్రాఫిక్ ఉన్నతాధికారులు ఇతర అధికారులూ పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి

### ఆరుగురు జూదరులు అరెస్ట్ -రూ. 88,950లు స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలోని ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం దాడి చేశారు. పోలీస్ కమిషనర్ రవి శంకర్, ఎస్బి ఎడిసిపి నాగేంద్రుడు ఆదేశాల మేరకు సీతమ్మధార, ఎన్నారై హాస్పటిల్ ఎదురు, జీవికే ఇన్, రూమ్ నెం-301లో పేకాట అడుతున్నారన్న సమాచారం మేరకు, టాస్క్ ఫోర్స్ ఏసిపి త్రినాథ్ రావు ఆధ్వర్యంలో సిబ్బంది సదరు ప్రదేశంలో రైడ్ చేసి ఆరుగురిని అదుపులోనికి తీసు కున్నారు. ఈ మేరకు వారి నుండి రూ.88,950లు, 6 సెల్‌ఫోన్స్, ప్లేయింగ్ కార్డ్స్ స్వాధీనపర చుకున్నారు. తదుపరి చర్య నిమిత్తం వారిని ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు.

## ఎస్ఎఫ్ఎస్ఐ మహాసభలకు తరలివెళ్లిన నర్సీపట్నం ప్రతినిధులు




నర్సీపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త

శని, ఆదివారాలు రెండు రోజుల పాటు అనకాపల్లిలో జరిగే ఎస్ఎఫ్ఎస్ఐ మహాసభలకు నర్సీపట్నం నుండి ఎస్ఎఫ్ఎస్ఐ ప్రతినిధులు తరలివెళ్లారు. చదువుతూ పోరాడు. చదువు కొరకు పోరాడూ అంటూ నినాదాలు చేసుకుంటూ విద్యార్థులు అనకాపల్లి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఎస్ఐ డివిజన్ కార్యదర్శి జి. గీతాకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలన్నారు. జాబ్ క్యాలెండర్, స్కాలర్షిప్ వంటి వాటిని అమలు చేయాలన్నారు. ఈ మహాసభలు సుమారు రెండు రోజులు పాటు జరుగుతాయన్నారు. ఈ మహాసభలు సుమారు 200 మందితో జరుగుతుందన్నారు. ఈ మహాసభల్లో ఎస్ఎఫ్ఎస్ఐ నూతన కమిటీలు, విద్యార్థుల సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు ప్రసాద్, గౌతమ్, జ్ఞానేష్, రాజేష్, కిరణ్, శివ, భూషణ్, అర్జున్, వెంకటేష్, శివ, ఉపేంద్ర, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబరు 20 నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

నర్సీపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త



డిసెంబరు 20 నుంచి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె చేస్తున్నట్లు సమగ్ర శిక్ష జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు ఎ. వరహాలనాయుడు తెలిపారు. శనివారం నర్సీపట్నం మండల విద్యాశాఖ అధికారి సిహెచ్.తలుపులకు మండల పరిధిలో పని చేస్తున్న సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగులు సమ్మెకు వెళ్తున్నట్లు నోటీసు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వరహాలనాయుడు మాట్లాడుతూ సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఇలా 15 డిమాండ్లతో సమ్మె చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బి. భవాని, జనరల్ సెక్రెటరీ ఎన్. రమేష్, పూడి వెంకట్రావు, పి.సతీష్, కుచెల్ కుమార్, మాధవి, శ్రీనివాసరావు, రామలక్ష్మి, సర్వలక్ష్మి, వెంకట లక్ష్మీ, రమణమ్మ, దేముళ్లు నాయుడు పాల్గొన్నారు.

## మళ్లీ జగనన్నను సీఎంగా ఆశీర్వదించండి : గ్రామ ఉపసర్పంచ్ కాండ్రేగుల జగన్

మునగపాక, నవంబర్ 25 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనన్నను సీఎంగా ఆశీర్వదించాలని గ్రామ ఉపసర్పంచ్ కాండ్రేగుల్ జగన్ కోరారు. మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, జిల్లా సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ సుకుమార్ వర్మ ఆదేశాల మేరకు ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019లో సీఎంగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఆయన హామీ ఇచ్చిన నవరత్న పథకాలను 99% మేరకు నెరవేర్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. గతంలో 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా పదవిని చేపట్టి ఆంధ్రప్రదేశ్‌ను అధోగతి పాలు చేసిన నాయకుడు చంద్రబాబు అన్నారు. అభివృద్ధి కోసం మరల జగన్నే సీఎం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ శరగడం రామభద్రరావు,శరగడం అప్పారావు, స్థానిక నాయకులు, గృహ సారధులు, వాలంటీర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కళ్యాణ మండపానికి శంఖుస్థాపన చేసిన మంత్రులు

కశింకోట, నవంబరు 25 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోటలో శ్రీనూకాంభిక అమ్మవారి ఆలయం ప్రాంగణంలో శనివారం వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఐటి శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్ దంపతులు, ఎంపి సత్యవతి చేతుల మీదుగా శంఖుస్థాపన చేసారు.ఈ పూజా కార్యక్రమాలన్నీ రాష్ట్ర అర్చక ఎగ్జామినార్, వేద పండితులు రేజేటి రామాచార్యులు పర్యవేక్షణలో జరిగాయి.ఈ సంధర్భంగా మంత్రి అమర్‌నాథ్ విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గంలో కశింకోట మండలానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక నిధులు మంజూరు చేసిందని తెలిపారు.రానున్న రోజుల్లో ఈ మండలంలో మరికొన్ని కళ్యాణ మండపాలను నిర్మిస్తామని తెలిపారు.ఎంపీ సత్యవతి మాట్లాడుతూ మండల అభివృద్ధికి రాష్ట్ర కేంద్ర నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు.జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు మాట్లాడుతూ పేద మధ్య తరగతి వర్గాల వారికి అనుకూలంగా ఉండే విధంగా ఈ కళ్యాణ మండపాలు నిర్మిస్తున్నామని తెలిపారు.అనంతరం మంత్రులు బూడి ముత్యాల నాయుడకు,అమర్‌నాథ్ దంపతలకు,ఎంపీ సత్యవతికి బుల్లిబాబు శాలువాలు కప్పి ఘనంగా సత్క రించారు. కార్యక్రమంలో జడ్పీటీసి దంతులూరి శ్రీధర్‌రాజు,మండల పార్టీ అధ్యక్షుడు మలసాల కిషోర్, మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు,సర్పంచ్ మంత్రి జయరజని,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కరక సోమునాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపంచముఖ అభయాంజేయస్వామి విగ్రహ ప్రతిష్ట

### అన్న సమారాధన ప్రారంభించిన దాడి రత్నాకర్

కశింకోట, నవంబరు 25, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోట కస్పావీధి శివాలయం వద్ద శ్రీపంచముఖ అభ యాంజనేయ స్వామి, సుబ్రమణ్య స్వామి వార్ల ప్రతిష్ట వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిధిగా వైసీపీ పార్టమెంటు పరిశీలకుడు దాడి రత్నాకర్ పంచముఖ ఆంజనేయస్వామి,సుబ్రమణ్యస్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భక్తులకు ఇక్కడ ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని రత్నాకర్ ప్రారంభించారు.అనంతరం రత్నాకర్‌ను నిర్వాహకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.తీర్ధ ప్రసాదాలు అందజేసారు.ఈ కార్యక్రమంలో దాసరి బాబు,మరిసా నాగేశ్వరరావు,మరిసా మాణిక్యం, వేగి పవన్‌కుమాం,కోయిలాడ నాగు తదితరులు పాల్గొన్నారు.

## మాసయ్యపేట సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి అమర్‌నాథ్

కశింకోట,నవంబరు 25, ప్రభాతవార్త



మండలంలోని మాసయ్యపేట సర్పంచ్ మిస్కా రమణకుటుంబాని న్ని శనివారం రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పరామర్శించారు. సర్పంచ్ మిస్కా రమణ కుమారుడు గణేష్ శుక్రవారం మరణించాడు. అమర్ నాథ్ శనివారం మాసయ్యపేట వెళ్ళి గణేష్ మృత దేహం వద్ద నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యలకు అండగా ఉంటానని ఓదార్చారు.భగవంతుడు గణేష్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాధించాలని ఆకాక్షించారు.

## నేడు విశాఖలో 8 గంటలపాటు సినీ గీతాలాపన

### -యం.టి.ఆర్ సినీ సాంగ్స్ ఆర్గనైజర్ ఎం.త్రినాధరావు

-జగదాంబ, నవంబర్ 25, ప్రభాతవార్త

విశాఖలో ప్రఖ్యాతి గాంచిన సూపర్‌స్టార్ గాయకులచే సినీ సంగీత విభావరి ఈనెల 26వ తేదీ మధ్యా హ్నం రెండు గంటల నుండి డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రంలో యం టి.ఆర్ సినీ సాంగ్స్ ఆర్గనై జేషన్ ఆధ్వర్యంలో 8 గంలపాటు 60 సినిమా పాటలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు త్రినాధ రావు తెలిపారు.విశాఖలో ప్లే బ్యాక్ సింగర్స్ ,పాడుతా తీయగా ఫైనల్స్ విన్నర్లను అందర్నీ కలిపి మ్యూజిక్ ప్రోగ్రాం నిర్వహిస్తు, ప్రముఖ మెజీషియన్స్‌తో కామెడీ జోక్స్‌తో సంగీతాభిమానులను కడుపుబ్బ నవ్విం చే జోక్స్‌తో కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలంతా ఆహ్వానితు లేనని అందరూ వచ్చి కార్యక్రమాన్ని ఆనందించాలని సంస్థ అధ్యక్షులు ఎం.త్రినాధరావు తెలిపారు. కార్యక్రమానికి ప్రవే శం ఉచితమన్నారు. 500 భాషల్లో పాటలు పాడే ప్రపంచ గాయకులు ఎం. త్రినాధ రావు అందరికి ఆహ్వానం పలికారు.

## ప్రయాణ నిబందనలను పాటించండి : ఎస్ఐ వెంకయ్య



రాజవొమ్మంగి, నవంబరు 25, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజుజిల్లా రాజవొమ్మంగిలో శనివారం ఎస్ఐ వెంకయ్య ఆద్వర్యంలో ఆటో యూనియన్ వారికి ప్రయాణ నిబందనలుపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆటోల్లో పరిమితికి మించి ప్రయా ణికులను ఎక్కించరాదని అన్నారు. వేగనియంత్రణ పాటించాలన్నారు. ప్రతీ ఆటో డ్రైవరు ప్రయాణ సమయంలో రికార్డులు వెంట ఉండాలన్నారు. డ్రస్ కోడ్‌ను పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ వెంకయ్య, అడిషినల్ ఎస్ఐ జాన్‌కుమార్, సిబ్బంది, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

## డౌనూరు ఆశ్రమపాఠశాల ఉపాధ్యాయుల ఉధారత

### విద్యార్థి వైద్యఖర్చులకై రూ.5వేలు అందజేత



కొయ్యూరు, నవంబర్25, ప్రభాతవార్త

రోడ్డుప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న విద్యార్థి వైద్యఖర్చుల నిమిత్తం డౌనూరు గి.సం. ఆశ్రమపాఠశాల యాజ మాన్యం రూ.5వేలు ఆర్ధిక సాయ మందించి తమ ఉధారతను చాటుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. ఇటీవల పాఠశాలకు చెందిన విద్యార్థి పొటుకూరి సాయిసంతోష్ ఇంటి కివెళ్ళి తిరిగివస్తూ తురబాలగెడ్డవద్ద ఆటోనుండి జారిపడి గాయపడటంతో విశాఖపట్నంలోని ఒక ప్రైవేట్‌ఆసు పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతున్న విషయం విధితమే. అయితే వెటనే వార్డెన్ హరిదేవ్ ఆసుపత్రికివెళ్లి విద్యార్థివిషయమై ఉన్నతాధికారులకు సమాచారమందించారు. కాగా ఆసుపత్రిలో విద్యార్థి పరిస్తితిని చూసి, ఒదార్చిన హెచ్ఎం శెట్టిప్రభుదాస్ అటుపై ఉపాధ్యాయులు జలుమూరి వెంకటగి రిబాబు, డి. రాజుబాబు, ఆర్.శంకర్రావు, రాధాకృష్ణ, జె,బెనర్జీ, కె.అప్పారావు, కె.సింహాచలం, ఎస్.పోతురాజు సంయుక్తంగా ఉధారతతో ఇచ్చిన రూ.5వేలు సొమ్మును విద్యార్థి తల్లిదండ్రులకు అందజేసారు. విద్యార్థి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## జిమ్‌సర్ ఆసుపత్రిలో ఆధునాతన సిటి స్కాన్ ఏర్పాటు

### -రోగులపై తక్కువ రేడియేషన్ ప్రభావం ప్రత్యేకత



విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయానికి అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి వైద్య కళాశాల ఆసుపత్రిలో రోగుల వైద్య పరీక్షలకు ఆధునాతన సిటీ స్కాన్ పరికరాన్ని (సోమాటమ్ గో) శనివారం గీతం వైస్ ఛాన్ స్లర్ ప్రొఫెసర్ దయానంద సిద్దవట్టం ప్రారంభించారు. జిమ్ సర్ ఆసుపత్రి లోని రేడియేషన్ విభాగంలో ఏర్పాటైన ఈ పరికరం సిటి స్కాన్ వైద్య పరీక్షల సమయంలో రోగుల పై రేడియేషన్ ప్రభావాన్ని తగ్గించడంతో పాటు రోగ నిర్ధారణలో ఖచ్చితమైన సమాయారం నమోదు చేయగలదని విభాగం అధిపతి ప్రముఖ రేడియాలజీ నిపుణులు డాక్టర దుర్గా ప్రసాద్ తెలిపారు రేడియేషన్ పరీక్షలలో వేగంతో పాటు వైద్యులకు ఖచ్చితమైన వివరాలను అందించగలగటం తాము ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ ప్రత్యేకత అన్నారు. వైద్య రంగంలో ఈ సిటీ స్కాన్ సరికొత్త ఆవిష్కరణ గా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందని ఆయన తెలిపారు ఈపరికరం హృద్రోగ పరీఓలలో రోగ నిర్ధారణ వైద్యులు తదుపరి నిర్ణయాలు తీసుకోవడంలో ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని తెలిపారు. జిమ్‌సర్ ఆసుపత్రి ద్వారా నగర ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలను అందించడానికి ఈ సరికొత్త సిటీ స్కాన్ దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో గీతం ప్రొవైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు, జిమ్‌సర్ ప్రొవైస్ ఛాన్స్‌లర్ డాక్టర బి గీతాంజలి గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి గుణశేఖరన్ జిమ్‌సర్ డీన్ డాక్టర్ ఎస్ పి రావు సూపరెండెంట్ డాక్టర్ వివి ఎల్ నరసింహరావు , జిమ్‌సర్ ఆపరేషన్ హెడ్ డాక్టర్ బి కార్తీక్ తదితరులుపాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఆరుగురికి గాయాలు

**ఆరుగురు మృతి, ఏడుగురికి తీవ్ర గాయాలు... సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు సహాయక చర్యలు చేసిన ఒడిస్సా పోలీసులు... క్షతగాత్రులను చిత్రకొండ ఆసుపత్రికి తరలించి ప్రధమ చికిత్స అనంతరం సీలేరు ఆసుపత్రికి తరలింపు... ఘటన సమాచారం తెలిసిన వెంటనే చిత్రకొండ ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించిన నవరంగపూర్ ఎంపి రమేష్ చంద్ర మజ్జి.... ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఒడిస్సా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్... ఒక్కో మృతుల కుటుంబాలకు మూడు లక్షల పరిహారం ప్రకటించిన ఒడిస్సా ప్రభుత్వం... చిత్రకొండ నుంచి సిమెంటు ఐరన్ లోడ్‌తో వెళ్తూ హంతలు కూడా ఘాట్ వద్ద అదుపు తప్పి లోయలో పడ్డ టిప్పర్ లారీ**

ముంచంగిపుట్టు/గూడెంకొత్తవీధి, నవంబర్ 25, ప్రభాతవార్త

ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంమైన మల్కన్ గిరి జిల్లా చిత్రకొండ సమితి జొడంటో పంచాయితీ హంతల్ గూడా ఘాట్లో శనివారం మధ్యాహ్నం 2.30 గం. సమయంలో టిప్పర్ లారీ బోల్తా పడిన ఘటనలో ఐదుగురు మృతి చెందగా ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అందుకు సంబంధించి విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శనివారం చిత్రకొండ నుంచి హంతల్ గూడ ఘాట్ మీదుగా ఒడిస్సా వైపు సిమెంటు ఐరన్ లోడుతో వెళుతున్న టిప్పర్ లారీ ఘాట్ వద్ద అదుపు తప్పి లోయలో పడిన ఘటనలో లారీలో ఉన్న ఐదుగురు కూలీలు సిమెంట్ ఐరన్ బస్తాల మధ్య ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందగా మరో ఏడుగురు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఒడిస్సా పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించేందుకు సహాయక చర్యలు చేపట్టి తీవ్ర గాయాలపాలైన ఏడుగురు కూలీలను చిత్రకొండ ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రధమ చికిత్స అనంతరం సీలేరు ఆసుపత్రికి తరలించారు. ఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే నవరంగపూర్ ఎంపీ రమేష్ చంద్ర మజ్జి చిత్రకొండ ఆసుపత్రికి వెళ్లి తీవ్ర గాయాలపాలైన క్షతగాత్రులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని అక్కడి ఆసుపత్రి వైద్యులను సూచించారు. ఈ ఘటనపైఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. క్షతగాత్రలుకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు మృతుల కుటుంబాలకు పరిహారం అందించి ఆదుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం ఒక్కో మృతుల కుటుంబానికి మూడు లక్షల రూపాయల పరిహారాన్ని ఒడిస్సా ప్రభుత్వం ప్రకటించింది. మృతులు అంతా నవంగపూర్ జిల్లా కొనసాగుమాడా గ్రామ వాసులుగా తెలిసింది.

## రోడ్లనిర్మాణానికి ఫారెస్టుక్లియరెన్సు ఇప్పించండి!

### డిఎఫ్ఓ సూర్యనారాయణకు యు.చీడిపాలెంసర్పంచ్ వినతి

కొయ్యూరు, నవంబర్25, ప్రభాతవార్త



మండలంలోని అతిమారుమూలగల తమ యు.చీడిపాలెంపంచాయితీ పరిధి గ్రామాలకు రోడ్ల నిర్మాణా లకు అవసరమైన ఫారెన్సు క్లియరెన్సు ఇప్పించాలని చింతపల్లి డిఎఫ్ఒ సూర్యనారాయణకు యు. చీడిపాలెం సర్పంచ్ దడాలరమేష్ విన్నవించారు. ఈమేరకు శనివారం చింతపల్లిలో డిఎఫ్ఒ సూర్యనారా యణను మర్యాదపూర్వకంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ-యు.చీడిపాలెంలోని వివిధ గ్రామాలకు జిల్లాకలెక్టర్, పాడేరుఎమ్మెల్యే కొట్టగుళ్లిభాగ్యలక్ష్మి మంజూరుచేసిన రోడ్లనిర్మాణాలకు త్వరితగతిన ఫారెస్టు అనుమతులు ఇచ్చిన డిఎఫ్ఒ సూర్యనారాయణకు ధన్యవాదాలు తెలియజేసారు. అయితే జిల్లాకలెక్టర్ మరలా నూతనంగా మంజూరుచేసిన రోడ్లనిర్మాణాలకు కూడా అవసరమైన ఫారెస్టుక్లియరెన్సును ఇప్పించాలని ఈ సంధర్భంగా సర్పంచ్ దడాలరమేష్ విన్నవించారు.

## ఆచితూచి..వేచిచూసి..సస్పెండ్ చేసి..!

### ఎఫ్ఎస్ఒ,బీట్‌ఆఫీసర్ సస్పెండ్..బేస్‌క్యాంపుసిబ్బంది తొలగింపు 'కంపుమామిడి'వద్ద పట్టుబడ్డ టేకుకలప ఎక్కడిదో..?

కొయ్యూరు, నవంబర్25, ప్రభాతవార్త



మండలంలోని మర్రిపాకలు అటవీరేంజ్ పరిధిలోని టేకుచెట్లు మాయమై రోజులు గడిచాక ఎట్టకేలకు, విచారణ నివేదికల ఆధా రంగా ఆచితూచి, వేచిచూసి, ఎట్టకేల కు ఎఫ్ఎస్ఒ, బీట్‌అధికారులను సస్పెండ్‌చేసిన అటవీ శాఖ ఉన్నతాధి కారులు, ఇద్దరు బేస్‌క్యాంపు సిబ్బం దిని విధుల నుండి తొలగిం చారు. మర్రిపాకలు రేంజ్‌పరిధి లోని టేకుప్లాంటేషన్ నుండి టేకుచెట్లు మాయమై, అడ్డతీగలలో పట్టుబడటంతో ఈ అక్రమరవాణా విషయం గుట్టురట్టయింది. అయితే ఈ టేకుకలప రవాణా వెనక సూత్రధారులెవరో? తొలుత స్పష్టంకాలేదు. అప్పట్లో 'టేకుకలపకు కాళ్లొచ్చాయా?లేక కంచెచేనుమేసిందా? శీర్షికన వార్తలో ప్రచురితం అయిన విషయం తెలిసిందే. అయితే ఈ సంఘటనపై చింతపల్లి డిఎఫ్ఒ సూర్యనారాయణ, మర్రిపాకలు రేంజర్ వర్మ, సబ్‌డిఎఫ్ఒ రాజు తదితరులు ఈనెల3న సంఘటనాస్థలానికి వెళ్లి స్వయంగా విచారణ నిర్వహించారు. నిందితులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయితే ఫారెస్టుశాఖలో సిబ్బంది కొరత కారణంగా నిందితులపై వేటువేయడానికి అధికారులు వేచిచూసినట్టు తెలుస్తోంది. అయితే ఎట్టకేలకు సిసిఎఫ్ ఆదేశాలమేరకు మర్రిపాకలు ఎఫ్ఎస్ఒ చంద్రశేఖర్, బీట్‌అధికారి బివిరమణలను సస్పెండ్‌చేస్తూ డిఎఫ్ఒ ఉత్తర్వులు జారీచేసినట్టు తెలుస్తోంది. అయితే అంతకు మూడురోజులముందే బేస్‌క్యాంపు సిబ్బంది సురేష్, ప్రశాంత్‌లను విధులనుండి తొలగించినట్టు తెలిసిందే. అయితే అడ్డతీగలలో టేకుకలప పట్టుబడిన తరువాత కూడా యు.చీడిపాలెం దగ్గరలోని కంపుమామిడి జీడిమామిడితోటలో 24టేకుకలప దుంగలు ఫారెస్టుఅధికారులకు పట్టుబడటం విస్మయానికి గురిచేస్తోంది. మరి ఈ టేకుకలపకూడా మర్రిపాకలు రేంజ్‌లోని టేకుప్లాంటేషన్‌లోనిదా?లేక మరోచోటదా? స్పష్టంకాక పారెస్టుఅధికారులు మల్లగుల్లాలు పడుతున్నట్టు తెలుస్తోంది. ఏదిఏమైనా ఒకవైపు కలప అక్రమరవాణాకు అడ్డుకట్టవేసేం దుకు ఫారెస్టు శాఖ ఉన్నతాధికారులు ఎన్నోచర్యలు చేపడుతున్నప్పటికీ, కొంతమంది అక్రమార్కుల కారణంగా ఉన్న తాధికారుల కృషి బూడిదలోపోసిన పన్నీరులా మిగులుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## మేక్ మైత్రిప్ సహకారంతో 'ప్రాజెక్ట్ మైత్రి' ఆరంభం

జగదాంబ,నవంబర్ 25, ప్రభాతవార్త

మహిళా ఔత్సాహికత స్వావలంబనను మద్దతు చేసే లక్ష్యం కలిగిన చొరవలో భాగంగా నీతి ఆయోగ్ కింద ప్రోత్సహించబడిన విమెన్ ఎంట్రిప్రెన్యుర్‌షిప్ ప్లాట్‌పాం (డబ్ల్యుఇపి) మేక్ మైత్రిప్ సహకారంతో 'ప్రాజెక్ట్ మైత్రి' ఆరంభాన్ని ప్రకటించింది. ఔత్సాహికత, ఆర్థిక సాధికారత , స్వాతంత్ర్యాలకు ఒక మార్గంగా వినియోగించబడని హోమ్‌పస్టేష్ సామర్థ్యాన్ని వెలికితీసే ఈ విలక్షణమైన ప్రయత్నం దేశంలోని ఈశాన్య ప్రాంతంలో మహిళలుపై దృష్టికేంద్రీకరించింది. ఇటానగర్‌ఓ దోర్జిఖండు రాష్ట్రకన్వెన్స న్ సెంటర్‌లో 'ఎనేబ్లింగ్‌విమెన్-లెడ్ డెవలప్‌మెంట్ ఇన్ అరుణాచల్ (అరుణాచల్ మహిలల నేతృత్వంలోని అభివృద్ధిని సాధించడం) శీర్షికతో ప్రారంభించబడిన ఈ కార్యక్రమానికి అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిపిమఖండు హాజరై లింగ సమతుల్యత ప్రగతికి రాష్ట్ర నిబద్దతను తెలియచేసారు.

# నగరంలో గ్రీన్ బెల్ట్ ప్రదేశాలను పరిశుభ్రపరచి సంరక్షించండి

## జివియంసి కమిషనర్ సిఎం. సాయికాంత్‌వర్మ




ఆరిలోవ, నవంబర్ 25, ప్రభాతవార్త

నగరంలో గల హైవే రోడ్లకు ఇరువైపులా, బి ఆర్ టి ఎస్ రోడ్ల నందు గల గ్రీన్ ప్రదేశాలలో ఆక్రమణలను తొలగించి, పరిశుభ్రపరచి సంరక్షణ కల్పించాలని జివిఎంసి కమిషనర్ సిఎం. సాయికాంత్ వర్మ జివియంసి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మద్దిలపాలెం నుండి ఎన్ఎడి కొత్త రోడ్ జంక్షన్, హానుమంతవాక జంక్షన్ నుండి అడవివరం ప్రాంతాలలో గ్రీన్ బెల్ట్ ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో గల హైవేలోని, బి ఆర్ టి ఎస్ రోడ్ల నందు గ్రీన్ బెల్ట్ ప్రదేశాలను నిత్యం పరిశుభ్రపరచాలని, తోపుడు బండ్లు, బడ్డీలు ఆక్రమణరే గురికాకుండా సంరక్షణ కల్పించాలని అధికారులను ప్రధాన పట్టణ ప్రణాళిక అధికారిని, ప్రధాన ప్రజారోగ్య వైద్యధికారిని కమిషనర్ ఆదేశించారు. మద్దిలపాలెం నుండి ఎన్ ఎ డి వరకు ఉన్న గ్రీన్ బెల్ట్ ఏరియాలో ప్రస్తుతం ఉన్న బార్ బేరడ్ వైర్లను పూర్తిగా తొలగించి చైన్ లింక్ మెస్‌ను ఏర్పాటు చేయాలని పర్యవేక్షక ఇంజనీర్ వేణు గోపాల్‌ను ఆదేశించారు. గ్రీన్ బెల్ట్ ఏరియాలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేదని వ్యర్థాలు అధికంగా ఉన్నాయని ప్రతి రోజు గ్రీన్ బెల్ట్ ఏరియాలను శుభ్రపరచాలని అన్నారు. విశాఖ పోర్టు ట్రస్ట్ హాస్పటల్ ఎదురుగా ఉన్న ఆధునికరించిన బస్టాపుల యందు వాల్ పోస్టర్స్ అతికించి ఉండడం గమనించి, ఆ బోర్డులు అంటించిన వారిపై చర్యలు చేపట్టి జరిమానా విధించాలని ప్రధాన పట్టణ ప్రణాళిక అధికారి సురేష్‌ను ఆదేశించారు. హానుమంతవాక నుండి అడవివరం జంక్షన్ వరకు ఉన్న గ్రీన్ బెల్ట్‌ను అందమైన పూల మొక్కలు, పెద్ద చెట్లను వేయాలని డిడిహెచ్ దామోదరరావును ఆదేశించారు. సింహచలం ఘాట్ రోడ్డు ముందు రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో పట్టణ ప్రణాళిక అధికారి సురేష్ కుమార్, జివియంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్‌కుమార్, పర్యవేక్షక ఇంజనీరు శ్యాంసన్ రాజు, వేణుగోపాల్, అసిస్టింట్ సిటీ ప్లానర్ శాస్త్రి, రఘునాధరావు, జోనల్ కమిషనర్ ఆర్ వి జి కృష్ణ, కార్య నిర్వహణ ఇంజనీర్ సుధాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సమయపాలన ముఖ్యం..సక్రమ'సర్వీసు' లక్ష్యం..!

## కార్యదర్శులు,డిఎల అత్యవసరసమావేశంలో ఎంపిడిఒ లాలంసీతయ్య



కొయ్యూరు, నవంబర్25, ప్రభాతవార్త

సమయపాలన పాటిస్తూ, ప్రజలకు సచివాలయాల ద్వారా సక్రమంగా సర్వీసులు అందించడమే లక్ష్యంగా పనిచేయాలని పంచాయితీకార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లను ఉద్దేశించి ఎంపిడిఒ లాలం సీతయ్య కోరారు.జిల్లాకలెక్టర్ ఆదేశాలమేరకు శనివారం మండలపరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్నిగ్రామసచివాలయాల పరిధిలోని పంచాయితీ కార్యదర్శులకు, డిజిటల్‌అసిస్టెంట్లకు ఎంపిడిఒ లాలంసీతయ్య అత్యవసరసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయితీ కార్యదర్శులు, సచివాలయసిబ్బంది ఎఫ్ఆర్ఎస్ మరియు నోట్‌కామ్ అటెండెన్స్‌పైనా, సచివాలయ సిబ్బంది జీతముల విషయంలో ఎంపిడిఒ కౌంటర్‌సైన్ మరియు టూర్‌డైరీ,అలాగే విఆర్వో, సర్వేయర్, ఎనర్జీఅసిస్టెంట్లు హాజరు మరియు జీతాలు, అలాగే జిల్లా, డివిజన్‌స్థాయి అధికారుల సచివాలయ ఆకస్మికతనిఖీలు, ముఖ్యంగా తాగునీరు, బోర్‌వెల్స్, మోటార్ మరమ్మతులు, అలాగే ఎల్‌బిడిఆర్ ప్రోగ్రెస్, పెండింగ్స్‌పైనా, ఆధార్, ఈ-సర్వీసులు, పల్లెకుపోదాం, ఆడుదాం ఆంధ్రాపైనా సచివాలయ సిబ్బంది, గ్రామవాలంటీర్ల శిక్షణాకార్యక్రమాలపైనా , ఆయుష్మాన్ భారత్ ఇకెవైసి, జెకెసి(స్పందన), వాలంటీర్లు అటెండెన్స్ తదితర అంశాలపై రివ్యూ నిర్వహించడం జరిగింది, ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యుఎస్ జెయి విశ్వతేజ.అన్నిపంచాయితీల కార్యదర్శులు, డిజిటల్‌అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా అయ్యప్ప మహాసంగమం

## -వైభవంగా విలక్కుపూజ




జగదాంబ, నవంబర్ 25, ప్రభాతవార్త

పెద్ద సంఖ్యలో హాజరైన అయ్యప్ప భక్తు లు అయ్యప్ప మహాసంగమం శరణుఘో షతో ఎయు ప్రతిధ్వనించింది. శ్రీపూర్ణ పుష్కల అయ్యప్ప ధర్మప్రచారసభ పర్యవేక్షణలో ఎయు మైదానంలో జరుగుతున్న అయ్యప్ప మహా సంగ మంలో భాగంగా రెండో రోజు శనివారం అహోరాత్ర విలక్కుపూజ వైభవంగా నిర్వహిం చారు. ఉదయం అష్టద్రవ్య శ్రీమహిగణపతి హోమం జరిగింది. ప్రత్యేక పూజలు నిర్వహిం చడానికి విచ్చేసిన మేల్‌శాంతులు హోమం, పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. అనంతరం విద్యా రాజగోపాల సహిత సరస్వతీ హోమం జరిగింది. సాయంత్రం 5 గంటలకు స్వయం వర పార్వతీ, ఆ మహేశ్వర మాంగళ్యపూజ, మహా హోమం నిర్వహించారు. అనంతరం అహోరాత్ర విలక్కుపూజను వైభవంగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజాము వరకు కేరళ నుండి వచ్చి మేల్ శాంతులు పూజలు నిర్వహిస్తారు. కన్నులపండుగ్గా జరిగిన ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర నుండి పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు హాజరయ్యారు. శ్రీపూర్ణ పుష్కల ట్రస్ట్‌చైర్మన్ డా.శైలా అడిమో హన్‌రెడ్డి, అఖిల భారతీయ అయ్యప్ప ప్రచార సభ అధ్యక్షులు అయ్యప్ప దాస్‌రాష్ట్ర అధ్యక్షుడు బెల్లపు హరిప్రసాద్, అయ్యప్ప మహాసంగమం పూజా కోర్ కమిటి చైర్మన్ ఎం.కృష్ణయ్య, స్ ప్రెసిడెంట్‌ధర్మాల శ్రీనివాసరెడ్డి, ఊజాకమిటీ ఖర్జున్ ఆదిమూలపు నాగరాజు(ఆక్టస్) అధ్యక్షులు నాగేశ్వ రరావు, వైస్‌ప్రెసి డెంట్ ఎం.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.26వ తేదీ ఎల్లవారుజామున గణపతి హోమంతో పూజలు ప్రారంభమవుతాయి. ప్రత్యేక పూజలు, పడిపూజ, య్యప్ప భక్తి గీతాల ఆలాపన. హరివరాసనం, భక్తిశ్రద్దలతో ఆలపిస్తారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసారు.

# సాహిత్య పెంపుదలకు విశాలాంధ్ర కృషి అమోఘం

## -ది విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు



జగదాంబ, నవంబర్ 25,ప్రభాతవార్త

50వ దశకం నుంచి విశాలాంధ్ర సంస్థ సాహిత్యం ద్వారా సమాజంలో చైతన్యం పెంపొందించేందుకు విశేష కృషిచేస్తుందని ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్‌చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు అన్నారు. విశాలాంధ్ర విశాఖ 22వ పుస్తక ప్రదర్శన మహోత్స వాన్ని స్థానిక టర్నర్ సత్రంలో శనివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాహిత్య సభలో ఆయన మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో నూతన ఒరవడిని తీసుకురావడంలో విశాలాంధ్ర ఎంతో కృషి చేసిందని పేర్కొన్నారు. శ్రీశ్రీ, ప్రేమ్‌చంద్ తదితర ప్రముఖుల సాహిత్యాన్ని తెలుగు పాఠకులకు విశాలాంధ్ర ప్రచురణలు పరిచయం చేసారన్నారు. ప్రస్తుత సమాజంలో తగ్గుతున్న పుస్తక పఠనపట్ల పాఠకుల్లో పఠనాశక్తిని పెంపొందించేందుకు ఇలాంటి ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. సభకు అధ్యక్షతవహించిన సివిల ప్రజా సహాయ కార్యదర్శి జిల్లా సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ విశాఖ బుక్ ఫెస్టివల్ పేరుతో నగరంలో ప్రదర్శన నిర్వహించాలని ప్రయత్నాలు చేసినప్పటికీ కొన్ని అనివార్య కారణాల వల్ల అది సాధ్యం కాలేదని పేర్కొంటు దాన్ని భర్తీచేయడంలో విశాలాంధ్ర ప్రదర్శన ముందువరుసలో నిల్చుంద న్నారు. విశాలాంధ్ర సంస్థ ప్రతి ఏటా ఈ మహోత్సవం నిర్వహిస్తు పాఠకులు, సాహిత్యప్రియులు, రచయితలు మన్ననలను పొందగలుగుతున్నారు. నేటి సమాజంలో పుస్తకానికి ప్రాముఖ్యత పెరిగిందని, ఇంటర్నెట్ యుగంలో కూడా ఇలాంటి ప్రదర్శనలు నిరూపితం చేశాయన్నారు. భిన్న సంస్కృతి సంప్రదాయాలకు నిలయం విశాఖ నగరమని పేర్కొన్నారు. విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్ మేనేజర్ టి.మనోహర్ నాయుడు మాట్లాడుతూ విశాలాంధ్ర విశాఖ 22వ పుస్తక ప్రదర్శన మహోత్సవం ఉదయం 10.30 నుంచి రాత్రి 8.30 గంటలకు ఉంటుందన్నారు. సాహిత్య అభిమానులు, రచయితలు, విద్యార్థులంతా మహోత్సవాన్ని సందర్శించి జయప్రదం చేయాలన్నారు. అరసం జిల్లా ప్రధానకార్యదర్శి ఉప్పల అప్పలరాజు మాట్లాడుతూ సాహిత్యాన్ని ప్రజలకు చేరువచేయడంలో విశాలాంధ్ర పుస్తక మహోత్సవ ప్రాంగణంలో పలురకాల సాహిత్య కార్యక్రమాల నిర్వహణకు సన్నద్ధం అవుతున్నామని వివరించారు. హిమాంశు బుక్‌షాప్ హిమాంశు ప్రసాద్ మాట్లాడుతూ విశాలాంధ్రతో తనకు చాలా అనుబంధం ఉందని, ప్రపంచసాహిత్యాన్ని సాహిత్య రూపంలో అందరికి చేరువ చేసిన ఘనత విశాలాంధ్రకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బుక్‌హౌస్ మేనేజర్ పి.వి రాజు, సిబ్బంది మూర్తి, అనీల్, రచయితలు తదితరులు పాల్గొన్నారుహౌస్ మేనేజర్ పి.వి.రాజు, సిబ్బంది మూర్తి, అనీల్,రచయితలు తదితరులు పాల్గొన్నారు.

# అఖండ భారతదేశంలో ఎక్కడా లేని విధంగా గాయిత్రి తపస్వి

## -తపస్సు చేస్తున్న ప్రాంగణంలో ఆకాశదీప ఏర్పాట్లు రెడీ

విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త

అఖండ భారతదేశంలో ఎక్కడా లేని విధంగా గాయిత్రి తపస్వి చేస్తున్న ప్రాంగణంలో ఈనెల 27న కార్తీక పౌర్ణమి సోమవారం నాడు 40అడుగులు ఎత్తున 300కేజీల గోవు నెయ్యి 300మీటర్లు వత్తితో 9కేజీల కర్పూరంతో 15రోజులు నిరాటంకంగా వెలిగేవిధంగా ఆకాశదీప ఏర్పాట్లు రెడీ చేశారు.ఆకాశ దీపం వెలిగించే ముందు 45మంది పెళ్ళికాని యువత చేతుల మీద నెయ్యి దీప ప్రమిదలతో గాయిత్రి మందిరం ప్రదక్షిణలు అనంతరం తపస్వి వారికి అనుసంధానమైన భారతీయ హైందవ సనాతన వేదాంత గాయిత్రి తపస్విలు చైతన్యం లోకానికి సమాజానికి అందజేయటం వలన, సమాజంలో ఉన్న సామర్థం అహం ఉనికి తగ్గలనీ ప్రతి ఒక్కరూ తపన ధర్మం త్యాగంతో వారి వారి ధర్మాలను నెరవేర్చుకోవాలనేది ముఖ్య ఉద్దేశం లక్షా ఎనబై వేలమందికి క్రియా యోగాలో సంపూర్ణ శిక్షణ ఇచ్చి 40రోజుల ఒక్లీ మంచినీరుతో 160రోజులు . 48సార్లు హిమాలయాలలో ప్రతిసారి కనీసం 40రోజులు తేనె మంచినీరు మాత్రమే తీసుకుంటూ ఉపవాసం వీరు 6నెలల 6రోజులు ఒట్టి నీరుతేనె తో ఉండటం పీక దశ సుమారు 2లక్షల పేజీలు ఆధ్మాత్యిక అనుభూతులువ్రాశారు. గత 15సంవత్సరాలుగా మౌనం 5సంవత్సరాల నుంచి అజ్ఞాతంగా ఉంటూ రోజుకు మూడు లీటర్ల కషాయంతో సమస్త విశ్వాన్ని దుర్శిస్తూ ఆ చైతన్యాన్ని గాయిత్రి మాత విగ్రమంలో నింపుతున్నారు. రోజుకు 1మంది తాకినా ఒ తపస్సు చైతన్యం తరగదు. ఈప్రాగణంలో 9అడుగులు ఎత్తు 1800కేజీల గ్రైనేట్ శివలింగం నాలుగు కిమీ వరకు శబ్ధం వినిపించే 333కేజీల గంట మనిషి వెన్నుముఖలో గల నాడి వ్యవస్థల చక్రాలు కు అనుసంధానింపబడే విధంగా 7జీవనదుల నుంచి తెచ్చిన సాలగ్రామ శిలలతో ఏర్పాటు చేసిన శక్తి పీఠం సృష్టిస్థితి లయకు అనుగుణంగా వినాయకులు సరస్వతి దేవి, విష్ణువు లక్ష్మీ శివుడు పార్వతి దైవాల విగ్రహాలు తులసి వెంకటేశ్వరరావు, పద్మవతి అమ్మవార్లు రాముడు కృష్ణుడు తపస్వి కుటీరాలు లో గల విగ్రహాల చేతులు అభయహస్తాలలో కాకుండా కృతయుగంలో దైవ విగ్రహాలు ఆర చేతులు ఆకాశం చూస్తూ ఉంటే సందర్శకుల చేతులను ఆయా విగ్రహాలు చేతులపై ఉంచి చైతన్యన్ని స్వీకరించే విధంగా ఉంచారు. బ్రహ్మకడిగిన విష్ణుపాదాలు ను అభీషేకించే వీలు ఓ ప్రత్యేకం గోవులకు అక్కడే ఏర్పాటు చేయబడ్డ ఆకుకపచ్చ గడ్డిని తినిపించి గోవులను నిమిరి కొంతసేపు గడిపి లోపలకు రమ్మంటారు ఋషి చైతన్యం తో ఉండటం వలన అక్కడ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంలో మమైకమవుతారనటంలో సందేహంలేదు సందర్శకుల కొబ్బరికాయలు పూలు, పళ్ళు దీపాలు దూపాలు ధనకానుకల హుండీలు నిషేధించారు. వట్టి చేతులతో రండి దైవశక్తితో వెళ్ళండి మౌనంగా ఉండి తపస్సు చైతనా య్నిని అనుభూతి చెందండి అనే వీరి సూక్తికి నూరు శాతం పరిపూర్ణంగా ఉంది ఇక్కడ అన్ని విగ్రహాలు ను ఎంత సేపయినా తాకి ఉండవచ్చు రోజూ వచ్చిన వారికి ఋషి సంప్రోక్షణ ఎక్కడా లేనటువంటిది ఇక్కడ ప్రత్యేకంగా నిర్వహించుతున్నారు.

# బీసీలకు నమ్మకద్రోహం చేస్తుంది జగన్.....

## -బీసీల రౌండ్ టేబుల్ సమావేశంలో బండారు, జగదీష్‌లు

అగనంపూడి, నవంబర్ 25, ప్రభాతవార్త

బీసీలకు నమ్మకద్రోహం చేసిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందని మాజీ మంత్రి బండారు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు జగదీష్ అన్నారు. శనివారం అనకాపల్లి జిల్లాలో బీసీల రౌండ్ టేబుల్ సమావేశం లో మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి బీసీలకు న్యాయం చేస్తున్నారని చెప్పడం తప్ప చేయడంలో శ్రద్ధ చూపడం లేదన్నారు. గతంలో బీసీలకు విదేశీ విద్య ఉద్యోగ భరోసా ఉండేదని వృత్తి బీసీలకు అనేక పనిముట్లు అందజేసిన ఘనత టీడీపీ ప్రభుత్వం అన్నారు. 56బీసీ కులాలు ఏర్పాటు చేశారు. తప్ప నిధులు కేటాయించడంలో జగన్ విఫలం చెందారని దియచెట్టారు క్షేత్రస్ధాయిలో బీసీలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటికే 76మంది బీసీలను హతమార్చారని అవి ప్రభుత్వ హత్యలు గా పరిగణించాలని కోరారు. చట్టబద్ధతలేని కులగన ఎందుకని ఆవేదన వ్యక్తం చేశారు. చట్టబద్దత కులగలను నిర్వహించాలని అన్నారు. రానున్న రోజుల్లో బీసీలందరూ ఐకమతంతో హక్కుల సాధనకు కృషి చేయాలి అన్నారు. ఈసమావేశంలో ప్రధాన కార్యదర్శి గరుమూర్తి ద్వారంపూడి జగదీష్ వేపాడ చిరంజీవి రావు దువ్వారపు రామారావు గంజాం రాఘవేంద్ర పూతి కోటేశ్వరరావు, పివిజి కుమార్, బత్తుల తాతయ్య బాబు, గిరజాల లక్ష్మణరావు ఈసారపు రమణ, బీశెట్టి బాబ్జి ఆడారి కిషోర్ మల్ల సురేంద్ర , విల్లూరి పైడారావ్ గోకివాడ కోటేశ్వరరావు వైఎన్ భద్రం ఓనం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మూడు మండలాల పరిధిలో ఆర్టీఓ వాహన తనిఖీలు

## 6 వాహన కేసులు నమోదు



రాజవొమ్మంగి, నవంబరు 25, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి, అడ్డతీగల, గంగవరం మండలాల్లో శనివారం రంపచోడవరం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాజేష్‌కుమార్ ఆకస్మిక తనిఖీలను చేసారు. ఆరువాహనాలపై కేసులను నమోదు చేసి రూ.42,500లు అపరాధరుసుం వేయడం జరిగిం దన్నారు. రాజవొమ్మంగి నుండి కూరగాయలను వేసుకుని వెళ్తున్న కొయ్యూరుకి చెందిన అశోక్‌లేలాండ్ వాహన పన్ను, ఇన్సూరెన్స్ లేనందుకు రూ.16,500లు, ముగ్గురు మోటార్‌బైక్‌వారికి లైసెన్స్‌లు లేనందున రూ.12వేలు, అడ్డతీగల, గంగవరం మండలాల్లో గేదెలను తీసుకుని వెళ్తున్న టాటా ఏసి వ్యాన్ పన్ను కట్టనందుకు రూ.7వేలు, ట్రాక్టరుకి ఇన్సూరెన్స్, డ్రైవర్‌కు లైసెన్స్ లేనందున రూ. 7వేలు జరిమానాను వేయడం జరిగిందని ప్రభాతవార్తకు తెలిపారు. ప్రతీ వాహనదారుడు లైసెన్స్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిపికెట్లుతో బాటు పూర్తిగా రికార్డులు ప్రయాణ సమయంలో వెంట ఉండాలన్నారు.

# సమస్త జనుల శ్రేయస్సుకై హిందూ సమ్మేళనం

## - సూర్య బాస్కరరేంద్ర సరస్వతి స్వామీజీ



రాజవొమ్మంగి, నవంబరు 25, ప్రభాతవార్త

సమస్త జనుల శ్రేయస్సు కోరేందుకే చేపట్టిన కార్యక్రమమే హిందూ సమ్మేళనమని సూర్య బాస్కరరేంద్ర సరస్వతి స్వామీజీ అన్నారు. అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ ఆవరణలో శనివారం ప్రభుత్వ సహాకారంతో టిటిడి, సమరసత పౌండేషన్ సంయుక్తంగా సమరసత డివిజన్ ధర్మప్రచారక్ చలుమర్తి విశ్వనాధ్‌రెడ్డి పర్యవేక్షణలో హిందూ సమ్మేళన కార్యక్రమం జరిగింది. ముందుగా రాజవొమ్మంగిలో శోభాయాత్రను నిర్వహించారు. భారత్ మాతాకీజై, హిందువుల ఐక్యత దేశానికి శ్రీరామరక్ష, అంటూ నినాదాలుతో కార్యక్రమాన్ని చేపట్టిన శోభాయాత్ర తిరిగి గెస్ట్‌హౌస్ ప్రాంతానికి చేరుకున్నారు. స్ధానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఉన్న శివునికి స్వామీజీ పూజలను చేసారు. తదుపరి జరిగిన సమ్మేళన కార్యక్రమంలో స్వామీజీ మాట్లాడుతూ ప్రకృతి, సమస్త జీవకోటిని పరిరక్షించుకోవాలన్నారు. ద్వేషభావాలను విడిచి ఆనందంగా జీవనం సాగిస్తూ అదే పద్ధతిని భావితరాలను నేర్పాలన్నారు. మనకు ఉన్నదానిలో ఇతరులకు సహాయం చేయాలని సూచించారు. అహంకారం, క్రామక్రోదాలను విడిచి భగవంతుని సేవ చేసుకోవాలని అన్నారు. సనాతన ధర్మాన్ని పాటిం చాల న్నారు. ప్రతీ ఒక్కరు శ్రేయస్సుకోసం వైద్యులు, పోలీసులు, ఉద్యోగులు ఎందరో పనిచేస్తున్నారని, వారందరూ ఆనందంగా ఉండాలని కోరుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సమరసత పౌండేషన్ మహిళా కన్వీనర్ పద్మశ్రీ, డివిజన్ ధర్మప్రచారక్ చలుమర్తి విశ్వనాద్‌రెడ్డి, కాకర్లపూడి కృష్ణవేణి, బి.వి.వి.యస్.గుప్త, సమసరత మండల ప్రచారక్ చోడి శివకృష్ణ, రంపచోడవరం మండల ప్రచారక్ కారం చెల్లన్నదొర, వైరామవరం మండల ప్రచారక్ ముర్ల సూరిబాబు, అడ్డతీగల మండల ప్రచారక్ కోలికెల పోవరాగం, గంగవరం ఆలయ అర్చకులు పల్లాల ఈశ్వరరెడ్డి, మండలంలో అన్ని ప్రాంతాలు నుండి 1,000 మంది భక్తులు సాంప్రదాయ దుస్తులను ధరించి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరిలో భక్తిభావంతో సనాతన ధర్మాన్ని పాటించాలి

## సూర్య బాస్కరరేంద్ర స్వామీజీ



రాజవొమ్మంగి, నవంబరు 25, ప్రభాతవార్త

ప్రతీ ఒక్కరూ అహంకారాన్ని విడిచి భక్తిబావంతో దేవుని పూజిస్తూ సనాతన ధర్మాన్ని పాటించాలని హిమాలయ ఉత్తరకాశీ నుండి వచ్చిన సూర్యబా స్కరరేంద్ర స్వామీజీ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలకేం ద్రంలో గల ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ ఆవరణలో శనివారం ప్రభుత్వ సహాకారంతో టిటిడి, సమరసత పౌండేషన్ సంయుక్తంగా డివిజన్ ధర్మప్రచారక్ చలుమర్తి విశ్వనాద్‌రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన హిందూ సమ్మేళన కార్యక్రమానికి స్వామీజీ వచ్చారు. ఈసందర్భంగా రాజవొమ్మంగి వెంకటేశ్వరస్వామి ఆలయంలో గల శివుని ఆలయంలో పూజలను స్వామిజీ చేసారు. ఈసందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరి పట్ల ఆప్యాయతగా వ్యవహరిస్తూ ఆనందంగా జీవనం సాగించాలని అన్నారు. అదే ఆనంద జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి కావాలన్నారు. దేవుడు ఇచ్చిన ఈప్రకృతి, సమస్త జీవకోటిని పరిరక్షించుకోవాలని అన్నారు. మనకు ఉన్నదానిలో ఇతరులకు కొంత సహాయాన్ని చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సమరసత మహిళా కన్వీనర్ పద్మశ్రీ, రంపచోడవరం డివిజన్ ధర్మప్రచారక్ చలుమర్తి విశ్వనాద్‌రెడ్డి , మండల ప్రచారక్ చోడి శివకృష్ణ, కాకర్లపూడి కృష్ణవేణి, బి.వి.వి.యస్.గుప్త, సమసరసత అడ్డతీగల మండల ప్రచారక్ కొలికెల పోరాగం, వైరామవరం మండల ప్రచారక్ ముర్ల సూరిబాబు, రంపచోడవరం మండల ప్రచారక్ కారం చెల్లన్నదొర, గంగవరం మండల అర్చకస్వామి పల్లాల ఈశ్వరరెడ్డి, మండలంలో అన్ని ప్రాంతాలు నుండి 1,000 మంది భక్తులు సాంప్రదాయ దుస్తులను ధరించి శోభాయాత్ర, సమ్మేళన కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలు ఎల్లో మీడియా చేస్తున్న దుష్ప్రచారాలను తిప్ప కొట్టండి

## రాబోయే ఎన్నికలల్లో విజయమే లక్ష్యంగా అంకితభావంతో పనిచేయండి

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్లు కో- కన్వీనర్లకు వైవి.సుబ్బారెడ్డి దిశాదశ నిర్దేశం



విశాఖసిటీ,నవంబర్ 25, ప్రభాతవార్త

రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అంకితభావంతో పనిచేయాలని ప్రతిపక్ష పార్టీలు, ఎల్లో మీడియా చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పి కొట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం ఎండాడ లా కాలేజీ రోడ్‌లో వైఎస్ఆర్ సీపీ పార్టీ కార్యాలయంలో వైసీపీ సోషల్ మీడియా విభాగం సమావేశం నిర్వహించార. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడియా విభాగం సమావేశంలో జిల్లా కన్వీనర్ కో కన్వీనర్లు నియోజకవర్గ కన్వీనర్లు సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిఆ పాల్గొని మాట్లాడారు. వారి దిశ నిర్ధేశ్యం చెప్పారు ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల ముందునుండే పనిచేయాలని ఆయన సూచించారు. జిల్లా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కో కన్వీన ర్లు, నియోజకవర్గ కన్వీనర్లు, జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, పార్టీ కార్యాలయ పర్యవేక్షకులు,జ.రవిరెడ్డి పాల్గొన్నారు.

# పర్యాటక పోటీలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాఖసిటీ,నవంబర్ 25, ప్రభాతవార్త

జాతీయ పర్యాటక పోటీలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పర్యాటక అధికారి, దాసు గరికిన తెలిపారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసారు. భారత పర్యాటక మంత్రిత్వ శాఖ గ్రామీణ పర్యాటకం, గ్రామీణ ప్రాంతాలలో బస విభాగం నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని ఆయన చెప్పారు, సంబంధిత రంగాల్లో అనుభవం , ఆసక్తిగల సంస్థలు వెబ్‌సైట్‌లో వివరాలకు సంప్రదించవచ్చు అని ఆయన తెలిపారు. ఉత్తమ గ్రామీణ హోమ్‌పోటీ 2023గా పోటీలను నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. సామాజిక,మౌలిక సదుపాయాల అభివృద్ధిని పెంపొందించడానికి పర్యాటక లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్ళుటపై దృష్టి పెట్టిందని అన్నారు. ఈపోటీ దశ భారతదేశ గ్రామాల మధ్య పోటీతత్వం, గర్వాన్ని మరింతగా పెంచడానికి ప్రయత్నిస్తుందని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పెంపొందించడానికి , పర్యాటకం ద్వారా సంస్కృతిక , సహజ వారసత్వాన్ని కాపాడటానికి నిబద్ధతతో గ్రామాలను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. గ్రామాల గుర్తింపు ఇతర గ్రామాల మధ్య ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి ఒక ఆదర్శప్రాయమైన నమూనాగా ఉపయోగపడు తుందని ఆయన పేర్కొన్నారు. ఏప రంగాల్లో ఉత్తమ పర్యాటక గ్రామాలు వ్యవసాయ పర్యాటకం, ఉత్తమ పర్యాటక గ్రామాలు, బాధ్యతాయుతమైన పర్యాటకం, ఉత్తమ పర్యాటక గ్రామాలు, చైతన్యవంతమైన గ్రామాలు ఉత్తమ పర్యాటక గ్రామాలు, అడ్వెంచర్‌టూరిజం ఉత్తమ పర్యాటక గ్రామాలు ,క్రాఫ్ట్, ఉత్తమ పర్యాటకగ్రామాలు,కమ్యూనిటీ ఆధారిత పర్యాటకం, ఉత్తమ పర్యాటక గ్రామాలు వెల్నెస్ పోటీ ప్రధాన లక్ష్యాలు గ్రామీణ పర్యాటక ప్రాంతాల అభివృద్ధి గ్రామీణ జనాభా సాధికారతలో పురోగతి, ఆకర్షణ సామార్థ్యాన్ని పెంపొంది. పోటీలలో మూల్యాంకనం అంశాలు ఉంటాయి అన్నారు.

# ఓట్ల స్కామ్ లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన సూత్రధారుడు


## జగన్‌మోహన్‌రెడ్డి పై సెక్షన్ 124 ఎ,409 ప్రకారం కేసులు నమోదు చేయాలి

## జిల్లా ఎలక్ట్రోరల్ అధికారులు, బిఎల్వోలు, వాలంటీర్లు స్కామ్ లో భాగస్వాములు

## రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం - జనసేన కూటమి అఖండ విజయం

## జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ తో తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ భేటి

విశాఖసిటీ,నవంబర్ 25, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన రాబోయే జన్మదినం అంటే డిసెంబర్ 21 తేదీన జైలులో జరుపు కుంటారని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. శనివారం మధ్యాహ్నం హోటల్ నోవటల్ లో బివిరామ్ కలిసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైతే పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారో వారిని వాలంటీర్ల సాయంతో గుర్తించి వారి ఓట్లను తొలగించాలన్నారు. ఈ దుస్థితి ఒక్క విశాఖపట్నం లోనే లేదని రాష్ట్రంలోని అన్ని జిల్లాలో జరగాయని రామ్ తెలిపారు. జిల్లా ఎలక్ట్రోల్ అధికారులు, బూత్ లెవెల్ అధికారులు కూడా ఓట్ల తొలగింపు స్కామ్‌లో భాగస్వాములేనని ఆరోపించారు. ఈ పరిస్థితులలో రాష్ట్రంలో మొత్తం ఓట్లు అన్నింటిని రద్దు చేసి నూతనంగా ఓటర్లుజాబితా ను తయారు చేయాలని తెలిపారు. కాగా ఓట్ల తొలగింపు అక్రమాలకు సంబంధించి తన వద్ద సాక్షాధారాలు ఉన్నాయని వాటిని రాష్ట్రపతికి మాత్రమే అందజేస్తానన్నారు. ప్రజలను మోసానికి ద్రోహానికి గురిచేసిన ముఖ్యమంత్రిపై సెక్షన్ 124ఎ, సెక్షన్409 , సెక్షన్ 409 ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపించాల్సిన పరిస్థి తి ఏర్పడిందన్నారు. వైఎస్ జగన్ ప్రభుత్వానికి రాజ్యాంగం న్యాయస్థానాల పై గౌరవం లేదుఅని ఆయ న ఆరోపించారు. ఒకవైపు విశాఖలో రాజధాని తరలింపు కార్యకలాపాలు చేపట్టవద్దని న్యాయ స్ధానం స్పషం చేసినా వైఎస్ జగన్ భేఖాతరు చేశారన్నారు. ఈ క్రమంలోనే ఉత్తంధ్రను అభివృద్ధి చేస్తామంటూ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ అధికారులు విశాఖ చేరుకునే విధంగా ప్రత్యేక జీవో విడుదల చేశార న్నారు. ఇన్నాళ్లు విశాఖ పై లేని ప్రేమ మరో నాలుగు నెలల్లో ఎన్నికల్లో వస్తున్న నేప థ్యంలో ఇప్పుడే పుట్టుకొచ్చిందా అని రామ్ ప్రశ్నించారు. ఇది ఏమైనాప్పటికీ రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం జనసేన కూటమి అఖండ విజయంసాధిస్తుందని తద్వారా వైయస్ జగన్ దుర్మార్గ పాలనకు తెరపడుతుందన్నారు.

# నేడు జెడ్డంగి శివాలయంలో కార్తీక పౌర్ణమి పూజలు

రాజవొమ్మంగి, నవంబరు 25, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జెడ్డంగి మడేరు వాగు ఒడ్డున ఏకరాతి గృహాలో స్వయంభూ వెలసిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి ఆలయంలో ఆదివారం కార్తీకపౌర్ణమి సందర్భంగా అభిషేకాలను నిర్వహిస్తు న్నట్లు ఆలయ కమిటీవారు తెలిపారు. పండితులు పుల్లాబట్ల ఆంజనేయశర్మ (అంజిబాబు) ఈపూజా కార్యక్రమాలను చేయడం జరుగుతుందని అన్నారు. దీపదానం, స్వయంపాకదాన స్వీకరణ, పంచామృతాభిషేకాలను చేస్తారన్నారు. సాయంత్రం ఆకాశదీపం, దీపాలంకరణ పూజలు జరుగుతాయని కమిటీ సభ్యులు అన్నారు.



# రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.నాగార్జున బాధ్యతలు స్వీకరణ

రాజవొమ్మంగి, నవంబరు 25, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారిగా డా.మేడా నాగార్జున విధుల్లోకి చేరారు. సర్సారావుపేట ఏరియా హాస్పటల్‌లో ఇప్పటివరకూ పనిచేయడం జరిగిందన్నారు. రాజవొమ్మంగి పిహెచ్‌సి వైద్యాధికారిగా ప్రజలకు అందుబాటులో ఉండి సకాలంలో వైద్యసేవలను అందిస్తానని అన్నారు.

# 27 నుండి భవానీల మండల దీక్షలు ప్రారంభం

## - గురుభవాని తోట సూరిబాబు



రాజవొమ్మంగి, నవంబరు 25, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో ఈనెల 27 తేదీ నుండి భవానీల మండల దీక్షలు ప్రారంభమవుతాయని జెడ్డంగి గురుభవాని తోట సూరిబాబు తెలిపారు. జెడ్డంగి దుర్గాదేవి ఆలయంలో పూజలు అనంతరం దీక్షలను చేపట్టేవారికి మాలదారణ చేయడం జరుగుతుందని వివరించారు. జనవరి ఏడో తేదీన భవానీల దీక్ష విరమణ విజయవాడలో జరుగుతుందని వెల్లడించారు .దీక్షా సమయంలో పూర్తిగా బ్రహ్మచర్యం పాటించాల న్నారు. మద్యం, మాంసం, దూమపానం, అసత్యం మాట్లాడరాదని అన్నారు. రెండుపూటలా చన్నీటి స్నానం ఆచరించి పూజలను చేయాలన్నారు. ఒక పూట ఉల్లి, మసాలా వస్తువులు లేని బోజనాన్ని స్వీకరించాలన్నారు. రెండో పూట అల్పాహారం తీసుకోవాలని గురుభవాని సూరిబాబు సూచిస్తున్నారు, దీక్ష ముగిసే వరకూ ప్రతీ ఒక్కరినీ భవాని అని సంబోదించాలని తెలిపారు. భవానీ దీక్షలను చేపట్టే భక్తులు ముందుగా సంప్రదించాలని అన్నారు.

# గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం





విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త

పద్మనాభం మండలం రేవిడి పంచాయితీ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ప్రతి గడపకు వెళ్తున్న సమయంలో వైస్ఆర్‌సిపి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను, స్థానిక ఎమ్మెల్యే అవంతి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి చూసి రేవిడి పంచాయతీ పరిధిలో గల రవుతులుపాలెంలో టీడీపీకి చెందిన కెల్ల రాము, రెడ్డి రామకృష్ణ, జనసేనకు చెందిన మోపాడ ఆదినారాయణ, కాంగ్రెస్‌కు చెందిన పాండ్రంగి నాగరాజుతో సహా 200 మంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# శ్రీ ప్రకాష్‌లో ఘనంగా ఎన్సిసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## అలరించిన ఎన్సిసి క్యాడెట్ల విన్యాసాలు





పాయకరావుపేట, నవంబర్ 25, ప్రభాతవార్త

స్థానిక శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాలలో 75వ ఎన్.సిసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక డిప్యూటీ తహశీల్దార్ కె.నూకరాజు ఎన్.సిసి విద్యార్థుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ నూకరాజు మాట్లాడుతూ ఎన్.సిసి విద్యార్థులు క్రమశిక్షణకు మారు పేరుగా ఉండాలని, దేశానికి సేవ చేయాలనే తపన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు చేసే నిరంతర సాధనే తమను ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. నాయకత్వ లక్షణాలు పెంపొందించుకొనేందుకు ఎన్.సిసి సరియైన మార్గమన్న విషయాన్ని ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ నూకరాజు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పిరమిడ్ ఆకృతిలో ప్రదర్శించిన వివిధ రకాల విన్యాసాలు ఆకట్టుకొన్నాయి. ఎన్.సిసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు.కళాశాల ఆవరణలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల, స్పేసెస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్.సిసి క్యాడెట్‌లు, ఏఎన్‌ఓలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా ఓటరు నమోదు అవగాహన ర్యాలీ

పాయకరావుపేట, నవంబర్ 25, ప్రభాతవార్త



ఓటరు నమోదు అవగాహన ర్యాలీ కార్యక్రమంలో భాగంగా స్థానిక రెవెన్యూ,మండల ఎన్నికల విభాగం,మండల పరిషత్ అధికారులు శనివారం పేట పట్టణంలో ఓటర్ల నమోదు అవగాహన ర్యాలీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా స్థానిక ఇంచార్జ్ తహశీల్దార్, మండల సహాయ ఓటర్ల నమోదు అధికారి కాకర నూకరాజు ఆధ్వర్యంలో ఇక్కడ గల బైపాస్ నుంచి పట్టణంలోని గౌతమ్ జంక్షన్ వరకు ఓటరు నమోదు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఓటరు నమోదు సహాయ అధికారి కాకర నూకరాజు మాట్లాడుతూ డిసెంబర్ మొదటి వారం వరకు ఓటర్ నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. ఇంకా ఇంత వరకు నమోదుకాని కొత్త ఓటర్లు ఉంటే వచ్చే నెల మొదటి వారంలోగా ఓటును నమోదు చేయించుకోవాలని మండల సహాయ ఓటరు నమోదు అధికారి నూకరాజు విజ్ఞప్తి చేశారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పి.అప్పల రాజు, మండల ఎన్నికల విభాగం అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బంగారయ్యపాలెంలో ఐఏఓబి నిర్వాసితులకు పూర్తిస్థాయి ప్యాకేజీ ఇవ్వాలి

## రాష్ట్ర బిజెపి చీఫ్ పురందేశ్వరికి రాష్ట్ర బిజెపి నేత తోట నగేష్ వినతి



పాయకరావుపేట నవంబర్ 25, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలంలోని బంగారమ్మ పాలెం సముద్ర తీర గ్రామంలో ఐఏఓబి నిర్వాసితులకు పూర్తిస్థాయి ప్యాకేజీ మంజూరీకి కృషి చేయాలని రాష్ట్ర బిజెపి నాయకులు తోట నగేష్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎస్.రాయవరం మండలంలోని బంగారయ్య పాలెం నెలకొల్పిన ఐఏఓబి నిర్వాసిత మత్స్యకారులకు ప్రభుత్వం ప్రకటించిన పునరావాస ప్యాకేజీ పూర్తిస్థాయిలో అందనందున బిజెపి తరపున మంజూరీకి కృషి చేయాలని బిజెపి అధిష్టానాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. ఇందులో నిర్వాసిత మత్స్యకారులకు పునరావాసంతో పాటు జెట్టి నిర్మాణం సహా ఇతరత్రా మత్స్యకార సంక్షేమ, అభివృద్ధి పనులు చేపట్టేందుకు వీలుగా పూర్తిస్థాయిలో ప్యాకేజీ మంజూరీకి పార్టీ పరంగా కృషి చేయాలని బిజెపి అధిష్టానాన్ని కోరినట్లు రాష్ట్ర బిజెపి నాయకులు తోట నగేష్ తెలిపారు.

# స్కూల్ ఆటోలపై ప్రత్యేక తనిఖీలు

## 24 కేసుల నమోదు-13, ఆటోలు సీజు-2 స్కూలు బస్సులపై కేసులు నమోదు -నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



మాధవధార, నవంబర్ 25, ప్రభాతవార్త

స్కూలు విద్యార్థులను తీసుకుపోతున్న ఆటోలు తప్పని సరిగా నిబంధనలను పాటించాలని డి.టి.సి రాజ రత్నం తెలియజేశారు. నేడు జిల్లాలో ప్రత్యేక బృందా లను ఏర్పాటు చేసి ఎన్.ఏ.డి, మద్దిలపాలెం, సింహా చలం, గాజువాక ప్రాంతాలలో స్కూలు ఆటోలపై ప్రత్యేక తనిఖీలు చేప్పటి, నిబంధనలను పాటించని 24 ఆటోలపై కేసులను నమోదు చేసి, 13 వాహనాల ను సీజు చేయడం జరిగింది. 2 స్కూలు బస్సులపై కేసులు నమోదు చేయడం జరిగింది. నవంబర్ 1 నుండి నేటి వరకు ప్రత్యేక తనిఖీలు చేపట్టి నిబంధనలను పాటించకుండా, అధికంగా స్కూలు విద్యార్థు లను తీసుకుపోతున్న 97 ఆటోల పై కేసులు నమోదు చేయడం జరిగింది. అలాగే ఎవ్వరైనా ఆటోలలో అధిక ప్యాసింజర్లను ఎక్కించిన, పరిమితికి మించి స్కూలు విద్యార్థులను తీసుకుపోయిన, ప్రమాద కరమైన రీతిలో ప్రయాణీకులను ఎక్కించిన, నడిపిన వారి వాహనాలను సీజు చేస్తామని తెలియ జేయడమైనది. కనుక అందరూ ఇది గమనించి నిబంధనలను పాటించాలని తెలియజేయడమైనది. అంతే కాకుండా ఎన్.ఏడి. నుండి పెందుర్తి, మధురవాడ ప్రాంతాలలో ఆటో డ్రైవర్లకు రోడ్డు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. మోటారు వాహన తనిఖీ అధికార్లు, రాం కుమార్, బాలాజీ రావు, హరి ప్రసాద్ రావు ప్రవీణ్ కుమార్, రాజారావు, మాధవి, సుమన్ కుమార్ లలితా, పాల్గొన్నారు. స్కూలు ఆటోలు,బస్సులపై ఈ తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

# గిరిజన వారపు సంతలో ధర్మకాట ఏర్పాటు

ముంచంగిపుట్టు, నవంబర్ 25, ప్రభాతవార్త

ముంచింగిపుట్ మండలంలోని గిరిజన వారపు సంతలో తనిఖీలు చేపట్టి ప్రామాణికం కానీ, ముద్రకాబడని కాటాలను వినియోగిస్తున్న కమీషన్ ఏజెంట్లు, వ్యాపారస్తుల పైన 5 కేసులు నమోదు చేయడం జరిగింది. అలాగే వినియోగదారులు తాము కొనుగోలు చేసిన వస్తువుల బరువును సరిచూచుకోవ దానికి చేసుకోవడానికి ధర్మకాట కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే బాలుల గిరిజన ఆశ్రమ పాఠశాల, ముంచింగిపుట్టులో తూనికలు కొలతల మోసాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడమైంది. ఈ తనిఖీల్లో విశాఖ జిల్లా సహాయ నియంత్రకులు పిడివి అప్పలరాజు, ఇన్స్పెక్టర్ భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు




మాధవధార, నవంబర్ 25, ప్రభాతవార్త

స్థానిక తాటిచెట్లపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో తేదీ 25న ఫ్రెషర్స్ డేను సీనియర్ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయనగరం జిల్లా అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అడ్మినిస్ట్రేషన్ ఆస్మా ఫర్హీన్, కళాశాల సంచాలకులు డా.ఎం.శశిభూషణ రావు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో మొదటిగా జ్యోతి ప్రజ్వలనతో మొదలుపెట్టడం జరిగింది. తరువాత సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులు తమ కళాశాల అనుభవాలను, కళాశాలలో వారు పొందిన ప్రయోజనాలను తెలియజేశారు. తరువాత కళాశాల ప్రిన్సిపల్ డా.ఎంవి సాయిదేవ మణి కళాశాలలో అందిస్తున్న సౌకర్యాల గురించి, విద్యార్థులు ఈ మూడు సంవత్సరాలలో ఏ విధంగా తమ కెరీర్ ను అభివృద్ధి చేసుకోవాలో వివరించారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డా.డీవీ.రామమూర్తి విద్యార్థులు బాగా చదివి జ్ఞానవంతులు గాను విలువలతో కూడిన విద్య నేర్చుకొని దేశోపయోగంగా తయారు కావాలని విద్యార్థులకు తెలియజేశారు. తరువాత కళాశాల సంచాలకులు డా.ఎం.శశి భూషణ రావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ మూడు సంవత్సరాలలో ఎంత నేర్చుకొని బయటకు వెళ్తే అంత వారి కెరీర్ బాగుంటుందని, ఇప్పటినుంచే ఒక గోల్ సెట్ చేసుకుని దానికి అనుగుణంగా ప్రిపేర్ అవ్వాలని కోరారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ విద్యార్థులు ఏటువంటి ఇతరమైన అలవాట్లకు లోనూ కాకుండా వారి కెరీర్ పైన దృష్టి నిలపాలని, మొబైల్ ద్వారా ప్రయోజనం పొందాలి గాని దాని వలన నష్టం లేకుండా చూసుకోవాలని, చాలా యాప్స్ వుంటున్నాయి వాటితో జాగ్రత్తగా వుండాలని, చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుకోవాలని, ఏ పని చేసినా అంకిత భావంతో చేసినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. తదనంతరం గేమ్స్, స్పోర్ట్స్‌లో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. అతిథులకు సత్కరించారు. శశి భూషణ రావుకి ఇటీవల జేఎన్టీయూ విజయనగరంకు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా నియమితులు అయినందుకు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. తదనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

# ఘనంగా అయ్యప్ప స్వామి అంబలం పూజ



మాధవధార, నవంబర్ 25, ప్రభాతవార్త

స్థానిక మాధవధార తేనేటి నగర్‌లో అయ్యప్ప స్వామికి శనివారం అంబలం పూజా మహోత్సవాన్ని వెంకటేష్ గురు స్వామి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. రమణ గురుస్వామి 18వ మండల దీక్ష సందర్భంగా రమణ గురు స్వామి ఆధ్వర్యంలో ఆయన శనివారం సాయం త్రం వైభవంగా అంబలం పూజా నిర్వహించారు. రమణ గురు స్వామి ఆధ్వర్యంలో రంగురంగుల విద్యుద్దీపాలతో, పుష్పాలతో, అరటి మండపంతో స్వామివారి మండ పాన్ని అలంకరించారు. అర్చకులు రాపాక వెంకట రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో వారి చేతుల మీదుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు, పడిపూజ, పల్లకిసేవ, 18 కలశాలతో పడునెట్టంబడి పూజ, పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూల అలంకరణ, భక్తి రంజని వారి ఆధ్వర్యంలో అయ్యప్ప భజన గీతాల సంకీర్తన కార్యక్రమాలు నిర్వహించారు. అంబలం పూజకు భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ముందుగా అయ్యప్ప భక్తి పాటలతో పూజ మొదలైంది. అనంతరం ఏర్పాటు చేసి 18 మెట్లకు పూజలు నిర్వహించారు. అంబలం పూజ కార్యక్రమానికి భక్తులు తరలివచ్చి స్వామి వారి పూజలో పాల్గొన్నారు. పూజలు అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములతో పాటు వివిధ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చే పథకాలతో ప్రజలు సంతృప్తిగా లేరు

## విక్షిత్ భారత్ కార్యక్రమంలో సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి



ముంచంగిపుట్టు, నవంబర్ 25, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్ మండలం, దారెల గ్రామ పంచాయతీ కేంద్రంలో శనివారం జరిగిన విక్షిత్ భారత్ సంకల్ప యాత్రలో జరిగింది. ఈ కార్యక్రమానికి చైర్మన్ సర్పంచ్ పాండు రంగ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలతో ప్రజలు సంతృప్తిగా లేరని ఒక ఇల్లు నిర్మాణం చేయాలంటే రూపాయలు 5 లక్షలు ఖర్చు అవుతుందని అలాంటిది రూ.1.80 వేలతో స్లాబ్ ఇల్లు ఎలా నిర్మించుకొంటారని, కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తున్న స్ప్రేయింగ్ డ్రోన్స్ 6 లక్షలు పెట్టి రైతులు ఎలా కొనుక్కోగలరని కేంద్ర ప్రభుత్వం ఆలోచించి 90 పర్సంటేజ్ సబ్సిడీతో ఇవ్వాలని, విద్యార్థులకు పీజ్ రీయాంబర్స్ మెంట్ నేరుగా కాలేజీల ఖాతలకు జమ చెయ్యాలని, పిఎం కిసాన్ రూ.6వేల కాకుండా సంవత్సరానికి 10000 ఇవ్వాలని, మెడికల్ క్యాంపులు నిర్వహిస్తే ప్రజలకు ఉపయోగ పడేటట్లు ఉండాలని స్పెషల్ క్యాంపులో కూడా ఆశా వర్కర్లు ఇదే మాత్రలు మాత్రమే ఇస్తున్నారని ప్రభుత్వ ఆటలు కోసం కార్యక్రమాలు నిర్వహించ కూడదని ప్రజలకు ఉపయోగపడాలని సర్పంచ్ పాండు రంగ స్వామి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పంచాయితీ కార్యదర్శి వి.చిన్నారావు, అర్దయ్య, డాక్టర్ మోహన్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గిరీష్ దొర, సచివాలయ సిబ్బంది, వార్డు మెంబర్లు, వాలంటీర్లు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఉన్నత చదువుల నిమిత్తం విశాఖ వెళుతున్న వైద్యాధికారిణి ఎ.మౌనికకు ఘనంగా వీడ్కోలు

ముంచంగిపుట్టు, నవంబర్ 25 ప్రభాతవార్త



ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రంలో గడిచిన నాలుగేళ్ల పాటు వైద్యాధికారిణిగా విధులు నిర్వహిస్తూ ఇటీవల విశాఖ గల గాయత్రి ఆసుపత్రిలో జనరల్ సర్జన్ పీజీ సీటు రావడంతో వైద్యాధికారిణి మౌనిక శనివారం విశాఖ వెళ్లిపోతుండడంతో ఆమెను స్థానిక వైద్యులు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అంతా శనివారం ఆసుపత్రి ఆవరణలో ఆమెకు దుస్సాలు వాళ్ళు కప్పి పూలమాలలు వేసి నాలుగేళ్ల పాటు ఆమె ముంచంగిపుట్టు మండలంలో గిరిజనులకు అందించిన వైద్య సేవలపై కొనియాడుతూ ఘనంగా వీడ్కోలు పలికారు.

# శిశు సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో మహిళా సభ్యులకు శిక్షణ కార్యక్రమం



గూడెంకొత్తవీధి, నవంబర్ 24 ప్రభాతవార్త

మండలంలో శిశు సంక్షేమ శాఖ మండలాధికారి లక్ష్మీదేవి అధ్యక్షతన మహిళా సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నోడల్ ఆఫీసర్ పి విజయ్ కుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమం జీకేవీధి ఏపీఎం సమావేశ మందిరం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ జీకేవీధి పరిధిలో 203 కేంద్రాలకు గాను 58 కేంద్రాలకు సొంత భవనాలు. నాడు నేడు ఫేజ్-2బి క్రింద సొంత భవనాల్లో మైనర్ రిపేర్స్ కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరిగింది. 58 కేంద్రాలకు నాడు నేడు పథకం క్రింద పనులను తల్లుల కమిటీ ద్వారా చేపట్టేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందుకనే తల్లుల కమిటీకి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందని ఐసిడిఎస్ సిడిపిఓ లక్ష్మీదేవి తెలిపారు. నాడు నేడు ఫేజ్-2 బి ద్వారా చేపట్టబడే పనులు గురించి వివరించారు. ఇందులో నాలుగు కాంపోనెంట్స్ గురించి, తల్లుల కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశం గురించి, తల్లుల కమిటీ యొక్క ఆవశ్యకతల గురించి నోడల్ ఆఫీసర్ పి.విజయ్ కుమారి తల్లుల కమిటీలోని సభ్యులకు గురించి, బ్యాంకు అకౌంట్లు గురించి, నాణ్యత ప్రమాణాలు గురించి, రిజిస్టర్ మైంటైన్ గురించి వివరించారు. హౌసింగ్ ఏఈ వినయ్ కాంపోనెంట్ ఫైల్ అనగా మరుగుదొడ్ల నిర్మాణం, మంచినీటి సరఫరా, విద్యుత్ సౌకర్యం గురించి, పెయింటింగ్ గురించి వాటికి కేటాయించిన బడ్జెట్ గురించి వివులంగా వివరించారు. అంగన్వాడీ కార్యకర్తలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సమీపంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తల్లుల కమిటీ సభ్యులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు మోహిని, వలసమ్మ, రామలక్ష్మి, కృష్ణకుమారి పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలి

ములగాడ నవంబర్ 24,ప్రభాతవార్త



రాజ్యాంగాన్ని గురించి చిన్న వయసు నుండి తెలుసుకోవాలని, అంతా దానిని గౌరవించాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం,రాజనీతి శాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించబడినది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ- ప్రజల హక్కులు, ప్రభుత్వ అధికారాల సమన్వయమే రాజ్యాంగం అనిబీ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఎటువంటి సంబంధం ఉండాలో ఇది చెబుతుందని అన్నారు. దేశంలోని ప్రాథమిక హక్కులను గురించి, ఆదేశ సూత్రాలను గురించి, ప్రాథమిక విధులను గురించి ఆమె వివరంగా చర్చించారు. సదస్సులో గౌరవ అతిథిగా పాల్గొన్న సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి భారత న్యాయవ్యవస్థ గురించి, పార్లమెంట్ ప్రజాస్వామ్యం గురించి చర్చించారు. జాతీయ సేవా పథకం యూనిట్-3 ప్రోగ్రాం అధికారి వి.అంజలీదేవి ఎన్నికల వ్యవస్థ గురించి, రాజ్యాంగ ప్రవేశిక గురించి వివరించారు. అనంతరం విద్యార్థినులు అందరూ ప్రవేశికను పఠించారు. రాజ్యాంగ ఆదర్శాలను అమలు చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఇందులో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీలోని విజేతలకు అంజలీదేవి బహుమతులను అందజేశారు.

# ఘాటీ రోడ్డులో కారు బోల్తా



గూడెంకొత్తవీధి, నవంబర్ 25 ప్రభాతవార్త

మండలంలో దారకొండ పంచాయితీ ధర్మాపురం ఘాటీరోడ్డులో కారు అదుపు తప్పి లోయలో పడిపోయింది. గాలికొండ పంచాయితీలో సెల్ టవర్లు నిర్మిస్తున్న కార్మికులు శనివారం పని పూర్తి చేసుకొని దారకొండ కారులో వస్తుండగా అదుపు తప్పి ధర్మాపురం ఘాటీలో కారు పల్టీలు కొట్టి లోయలో పడిపోయింది. ఆ సమయంలో కారులో ఏడుగురు గురు ప్రయాణిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశానికి దగ్గర్లో కొండలో కాఫీ పండ్లు సేకరిస్తున్న రైతులు ప్రమాదాన్ని చూసి అక్కడకు చేరుకొని వారిని వెంటనే రోడ్డు మీదకు తీసుకువచ్చి దారకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తెలియపర్చారు. డాక్టర్ హిమబిందు అంబులెన్స్ పంపించి క్షతగాత్రులను దారకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చారు.డ్రైవర్ సాల్మాన్,పూరాఖాన్‌లకు లోపలి భాగంలో గాయాలయ్యాని వారికి ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్య సేవల కోసం చింతపల్లి కమ్యూనిటీ ఆసుపత్రికి తరలిస్తున్నామని ఎవరికీ ప్రాణాపాయం లేదని డాక్టర్ హిమబిందు విలేకరులకు తెలిపారు.

# మద్యానికి డబ్బులివ్వలేదని నెపంతో గిరిజనుడు ఆత్మహత్య

గూడెంకొత్తవీధి నవంబర్ 25 ప్రభాతవార్త



మండలంలో సీలేరు పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యానికి డబ్బులు ఇవ్వలేదని విషం తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది. దీనికి సంబంధించి సీనియర్ ఎస్ఐ రామకృష్ణ మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సీలేరు పంచాయితీ టిఆర్సి క్యాంపుకు చెందిన కిల్లో మంగ్లా చిన్ననాటి నుండి మద్యానికి బానిసై తిరుగుతున్నాడు. మంగ్లాకు భార్య చిన్నారి ఉన్నారు. గురువారం రాత్రి ఇంట్లో వారికి మద్యానికి డబ్బులు ఇవ్వమని అడిగాడు. దీనికి కుటుంబ సభ్యులు తిరస్కరించటంతో మనస్థాపానికి గురై గుర్తు తెలియని విషం సేవించాడు. అతన్ని కుటుంబ సభ్యులు హుటా హుటిన సీలేరు పిహెచ్సికి తరలించారు. అయితే మంగ్లా పరిస్థితి విషమంగా ఉండటంతో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలిస్తూ ఉండగా మార్గమధ్యలో మరణించాడు. దీనిపై కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చింతపల్లి తరలించినట్లు తెలిపారు.

# బిఎల్ఓలతో డిప్యూటీ తహశీల్దార్ కుమారస్వామి సమావేశం

గూడెంకొత్తవీధి నవంబర్ 25, ప్రభాతవార్త



మండలంలో రెవెన్యూ కార్యాలయంలో ఓటర్ లిస్టులలో పేర్లు తొలగింపు, నూతన ఓటర్లను చేర్చుకోవడం వంటి అంశాలపై డిప్యూటీ తహశీల్దార్ కుమారస్వామి బిఎల్ఓ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన బిఎల్ఓ లతో మాట్లాడుతూ 1/1/2024 నాటికి 18 ఏళ్లు నిండిన వారికి ఓటర్ లిస్టులో పేర్లు నమోదు అయ్యేలా కృషి చేయాలని తెలిపారు.అలాగే మరణించిన వారి పేర్లను ఓటర్ జాబితా నుండి తొలగించాలని, వివాహమై వేరే గ్రామాలకు వెళ్లిపోయిన వారి పేర్లను ఓటర్ జాబితాలో సరిచేయాలని వివరించారు.బిఎల్ఓ లందరూ ఓటర్ జాబితా మార్పులు చేర్పుల యందు దృష్టి పెట్టి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా కృషి చేయాలని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహాదేవ్ 56 మంది బిఎల్వోలు పాల్గొన్నారు.

# జలజీవన్ మిషన్ బోర్లకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ ఎంపిటీసీలు

గూడెంకొత్తవీధి నవంబర్ 25 ప్రభాతవార్త



మండలంలో జీకేవీది పంచాయితీలో జలిజీవన్ మిషన్ ద్వారా మంజూరైన బోరు పనులకు స్థానిక సర్పంచ్ ఎంపిటీసీలు కోఆప్షన్ సభ్యులు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.జీకే వీధి అద్దెర వీధిలో సర్పంచ్ కొర్ర సుభద్ర, ఎంపిటీసీ సభ్యులు నాగమణి, గాలికొండ ఎంపిటీసీ బుజ్జిబాబు, కో ఆప్షన్ సభ్యులు దావూద్ కొబ్బరికాయ కొట్టి పన్నులను ప్రారంభించారు. అలాగే గూడెం కాలనీలో స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర సారాధ్యంలో ఎంపిటీసీ పసుపులేటి నాగమణి, వైసిపి నాయకులు అరుణ్ కుమార్, గ్రామస్తులు కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ బోర్ల ఏర్పాటు వల్ల గ్రామంలో మంచినీటి సమస్య తీరుతుందని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కృప,కన్వీనర్ నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్టియుసి నాయకునికి సత్కారం

గాజువాక నవంబర్ 25,ప్రభాతవార్త



విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో 32 సంవత్సరాలుగా సర్వీస్ చేసిన మొల్లి అప్పలనాయుడు ని ఘనంగా స్టీల్ టియన్‌టియుసి ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి నమ్మి సింహాద్రి పులి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ 30 సం లుగా టియన్‌టియు సి యూనియన్‌లో పని చేసిన ప్రతి ఒక్కరికి యూనియన్ తరపున ధన్యవాదాలు తెలిపారు. అలాగే పరిశ్రమలో ఎన్నో ఒడుదుడుకు లు వచ్చిన పరిశ్రమను కాపాడడంలో టి యన్ టి యు సి పాత్ర ఎంతో ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో స్టీల్ టియన్‌టియుసి అధ్యక్షుడు గుమ్మడి నరేంద్ర కుమార్, నాయకులు వేగుంట శ్రీనివాసరావు, పాశి చిన్నా, మండవ రఘు, ప్రసాద్ కొల్లి నాగేశ్వరరావు, వియ్యపు కొండబాబు, దువ్వి శ్రీనివాస్, యలమంచిలి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి సన్నిధిలో అన్న సమారాధన



గాజువాక నవంబర్ 25,ప్రభాతవార్త

జీవీఎంసీ 65 వ వార్డు వాంబే కాలనీ కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్, 76వ వార్డ్ వైసీపీ ఇన్చార్జి, శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ దొడ్డి రమణ నేతృతంలో వాంబే కాలనీ వాస్తవ్యులు యు ఈశ్వరరావు అనుషల కుమారుడు యక్షిత్ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహాయంతో ఈరోజు అన్నసమారాధన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల పాల్గొని వారి చేతుల మీదుగా అన్న సమారాధన కార్యక్రమం జరిపించారు. ముఖ్య అతిథులుగా మాట్లాడుతూ శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని స్వామి వారిని వేడుకుందాం అన్నారు. అభివృద్ధి కోసం విరాళాలు ఇవ్వాలనుకున్న దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసి నదిగా కోరడమైనది. పెంటకోట పైడి రాజు, పందురి రామారావు, పండూరి సత్యవతి, గౌరుసు రామలక్ష్మి, పప్పల పుష్ప, పప్పల ఆదిలక్ష్మి,అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీనివాస కళ్యాణంలో తరించిన మింది గ్రామం

## -గుడివాడ కుటుంబీకుల సమక్షంలో సాగిన కళ్యాణ వేడుక -కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి అమర్నాథ్ దంపతులు

గాజువాక నవంబర్ 25,ప్రభాతవార్త



తిరుమల శ్రీనివాసుని కళ్యాణోత్సవంలో మింది గ్రామం తరించింది. స్వామి వారు దేవేరులతో కలిసి ఏడుకొండలు దిగి మింది గ్రామానికి వచ్చి కళ్యాణం జరిపించుకుని భక్తజనులను అనుగ్రహించాడు. శ్రీశ్రీశ్రీ వినాయక వెంకటేశ్వర సాయినాథ ఆలయ కమిటీ చైర్మన్ గుడివాడ నాగమణి గురునాథరావు సంకల్పంతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ దంపతులు, కుటుంబ సభ్యుల చేతులు మీదుగా తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకుల వేదమంత్రోచ్ఛరణలతో అత్యంత వైభవంగా శ్రీవారి కల్యాణం మింది గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్‌లో పలు రకాల పుష్పాలతో అలంకరించిన వేదికపై శనివారం జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వామివారి కల్యాణాన్ని జరిపించారు. చిరునవ్వులు చిందిస్తూ, భక్తులను అనుగ్రహిస్తూ ఆసీనులైన శ్రీవారు దేవేరులకు జరిగిన ఈ కళ్యాణ వేడుకకు అనేకమంది పుర ప్రముఖులు మింది గ్రామస్తులు హాజరయ్యారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ గావించారు.

# కాంగ్రెస్ పార్టీ పూర్వం వైభవానికి అంతా కృషి చేయాలి

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్

పాయకరావుపేట నవంబర్ 25, ప్రభాతవార్త

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్వం వైభవానికి అంతా కృషి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మండల కేంద్రం పాయకరావుపేటలో శనివారం జరిగిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో అయినా అధ్యక్షోపన్యాసం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ పేరు ప్రతిష్టలు ఇనుమడింప చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాసరావు మాట్లాడుతూ పార్టీని ప్రజలలోకి తీసుకెళ్లడానికి ప్రతీ ఒక్క కార్యకర్త కీలక భూమిక పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొంప గోవిందరావు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామారావు,ఆ పార్టీ నాయకులు కొండలరావు, మో సింహాచలం,పడాల చక్రి, నడింపల్లి నూకరాజు, గంగరాజు జగన్నాథం, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 1, 2 తేదీల్లో మెగా జాబ్ ఫెయిర్

7వ పేజీ తరువాయి..

ఇన్సూరెన్స్ ఐటి, బిపిఓ, ఎడ్యుకేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇలా వివిధ రంగాలకు సంబంధించిన 50 కంపెనీలు ఈ జాబ్‌మేళాకు సంబంధించి ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. అదేవిధంగా వచ్చిన నిరుద్యోగ యువతీ, యువకులకు మధ్యాహ్నం భోజన సదుపాయం కూడా కల్పించడం జరిగిందన్నారు. మరిన్ని వివరాలను మీతో ఆనంద్ యాప్ ద్వారా ఈ కింద ఫోన్ నెంబర్లను ఫోన్ 9000818467, 9000938467 సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని పశ్చిమ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులు సదావకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## అయ్యా జగన్ .. విశాఖ ఎందుకొస్తున్నారు?

7వ పేజీ తరువాయి..

కోర్టు ధిక్కారం కాదా...?మీరు అధికారంలోకి వచ్చాక ఇప్పటికే విశాఖకు జరగాల్సిన నష్టం అంతా జరిగిపోయింది. వేల కోట్ల ఆదాయం తెచ్చిపెట్టే ఐటీ కంపెనీలను తరిమేసి అక్కడ ప్రభుత్వం కార్యాలయాలు పెడుతున్నారు. జయ్ టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు హయాంలో మిలీనియం టవర్‌లో నాలుగంతస్థుల్లో అంతర్జాతీయ కంపెనీ కాండ్యుయేంట్ ను 2400 మంది సిబ్బందితో ప్రారంభించారు. ప్రభుత్వ కార్యాలయాలు కోసం మిలీనియం టవర్స్ నుంచి కండ్యూయెంట్ కంపెనీ కాళీ చెయ్యాలని ఈ ప్రభుత్వం నోటీసులు ఇచ్చి బలవంతంగా తరిమేశారు. ఇంటీరియర్ కోసం ఆ కంపెనీ సుమారు రూ. 21 కోట్ల తరలింపునకు రూ. 3కోట్లు ఖర్చు పెట్టమని ఆ సంస్థ వాపోయింది. మీ ఈ 4సంవత్సరాల 8నెలల పాలనలో ఉత్తరాంధ్ర అభివృద్ధి ని గాలికొదిలేశారు. భోగాపురం ఎయిర్పోర్ట్ రైల్వే జోన్ మెట్రో, స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ ఉత్తరాంధ్ర ప్రజలు ఎదుర్కొంటున్న సాగునీరు తాగునీరు కష్టాలను తీర్చగలిగే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు గురించి ఏ రోజు మాట్లాడలేదు. రుషికొండను బోడిగుండు చేశారు. కైలాసగిరిని నాశనం చేశారు. ఇప్పుడు చివరిలో విశాఖ వచ్చి ఏమి సాధించాలనుకుంటున్నారు. రుషికొండ పై కట్టుకుంటున్న రాజభవనం ముఖ్యమంత్రినివాసం అని చెప్పుకునే ధైర్యం మీలో ఏ ఒక్కరికి లేదు..రుషికొండపై టూరిజం ప్రాజెక్టు నిర్మిస్తున్నామని చెప్పి రూ. 140కోట్లు బ్యాంకుల నుంచి రుణం తెచ్చారు. కోర్టులు బ్యాంకులను తప్పుదోవ పట్టించి రూ. 451.67కోట్లు సీఎం కార్యాలయానికి వెచ్చించారు. కేవలం జగన్మోహన్‌రెడ్డి ఇంటి చుట్టూ పచ్చదనం గడ్డి పెంచడానికి రూ. 21కోట్లు నిధులా..?ఒబెరాయ్ గ్రూపు గండికోటలో 7స్టార్ హోటల్ నిర్మించడానికి రూ. 350కోట్లు ఖర్చు అంటూ డీపీఆర్ ఇస్తే ఒక్క సీఎం క్యాంపు ఆఫీస్ కు మాత్రమే రూ. 451.67కోట్ల ఖర్చు ఈ మూడు నెలల ముచ్చట కోసం వేల కోట్ల ప్రజాధనాన్ని తగలేస్తున్నారు. జగన్మోహన్‌రెడ్డి అన్నీ వర్గాల ప్రజలు మీ పాలనతో విసిగిపోయి ఉన్నారు. మీ పాలనకు ఇక 3నెలలు ఎక్స్పైరీ డేట్ మాత్రమే మిగిలి ఉందని గుర్తుంచుకోండి అని హెచ్చరించారు.

## పవన్‌ను కలిసిన మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖసిటీ,నవంబర్ 25, ప్రభాతవార్త

ఫిషింగ్ హార్బర్ బాధితులకు ఆర్థిక సహాయం అందించేందుకు శుక్రవారం నగరానికి వచ్చిన జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌ను టీడీపీ నాయకులతో కలసి మాజీమంత్రి, శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు శనివారం నోవటల్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఉత్తరాంధ్రలోని పరిస్థితులు ,రుషికొండతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను , స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణ, మరి కొన్ని విషయాలపై గురించి చర్చించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, విశాఖ తూర్పు నియోజవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, విశాఖ పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, దక్షిణ నియోజకవర్గ ఇచ్చార్జి గండి బాజ్జి, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఇన్చార్జి విజయబాబు, పాశర్ల ప్రసాద్‌తో పాటు ఇతర నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పురంధేశ్వరి భ్రమలో ఉన్నారు : ఎంపి విజయసాయిరెడ్డి

7వ పేజీ తరువాయి..

నడిపించారని కేబినెట్ భేటీ ముగిసాక గుట్టుగా చీకటి జిఓలు జారీచేసారని చెప్పారు. ఈ మేరు టిడిపి సర్కారు తీరును ప్రిన్సిపల్ అకౌంట్ జనరల్ తప్పు పట్టారని తెలిపారు. చంద్రబాబుకు ఏమీ తెలియదని బుకాయించిన ఎల్లో గ్యాంగ్ ఇప్పుడు ఏమిచెబుతుందని ప్రశ్నించారు.

**-పచ్చకళ్లద్దాలు ధరించిన పురంధేశ్వరి**

బిజెపి ఎపి అధ్యక్షురాలు పచ్చకళ్ళదాలు ధరించడం వల్ల ఆమెకు పచ్చ పార్టీ చేస్తున్న అ క్రమాలు, కుంభకోణాలు కనిపించడం లేదని, మద్యం ప్రివిలేజ్ ఫీజు తొలగించడం ద్వారాకొల్లురవీంద్ర రూ.1300 కోట్లుకొల్లగొట్టాడని ఫలితంగా ప్రభుత్వ ఆదాయానికి రూ.1500 కోట్లు గండిపడిందన్నారు. చంద్రబాబు ప్రబుత్వంచేసిన కుంభకోణం ఇప్పటి ప్రభుత్వానికి అంటగట్టడానికి పురందేశ్వరి ప్రయత్నంచేస్తున్నారని, ఇది ఆమెకు అన్యాయం అనిపించడం లేదా అని ప్రశ్నించారు.

**-బిజెపిలోకి చంద్రబాబు పంపిన కోవర్ట్ పురందేశ్వరి**

చంద్రబాబు బిజెపిలోకి పంపిన కోవర్టులంతా ఆ పార్టీని గాలికొదిలేసి టిడిపి భజన చేస్తున్నారని విజయసాయిరెడ్డి అన్నారు. క్రిమినల కేసుల్లో అరెస్టుఅయి కడప జైల్లో ఉన్న టిడిపి నాయకులను పురంధేశ్వరి సలమామేరకు రాష్ట్ర బిజెపి నాయకులు పరామర్శించిసానుభూతి ఒలకపోయడం ఢిల్లీ పెద్దల వరకు వెళ్ళిందన్నారు.'బావ'సారూప్యం అంటే ఇదేనేమో అని అన్నారు.

**-విశాఖ మత్స్యకారుల కష్టాలు పురందేశ్వరికి కనిపించలేదా?**

విశాఖలో మత్స్యకారుల బోట్లు ఆహుతైన ఘటన పురందేశ్వరి దృష్టికి రాలేదా అని విజయ సాయిరెడ్డి ప్రశ్నించారు. గతంలో విశాఖ నుండే ఎంపీగా గెలిచారని, వాళ్ళంతా ఆమెకు ఓట్లేసినవారేనన్నారు. వ్యక్తిగతంగానైనా, పార్టీపరంగానైనా వారిని ఆదుకోవాల్సిన ఆలోచన రాకపోవడం బాధాకరమన్నారు.

**-తండ్రిని వేధించిన పార్టీతో అంటకాగిన పురందేశ్వరి**

కేంద్రం నిధులతోనే రాష్ట్ర అభివృద్ధి చెందుతోందని చెబుతున్న పురందేశ్వరి కేంద్రానికి నిధులురాష్ట్రాల నుండే వస్తాయని, ఆకాశం నుంచి ఊడిపడవని గ్రహించాలని విజయసాయిరెడ్డి అన్నారు.

- ఎల్లో స్టెరాయిడ్స్ ఎక్కించే ప్రయత్నంచేస్తున్న రామోజీ గ్రూపులో పలువార్తలు ఈనాడు పేపర్‌ను ఉచితంగా ఇంటింటికీ వేస్తున్నారని తెలిసిందని, ఎల్లో స్టెరాయిడ్స్ ఎక్కించే ప్రయత్నం రామోజీ చేస్తున్నారని అర్థమవుతోందన్నారు. 8అనుకూల మీడియా ఏదిరాసినా, చూపినా నమ్మడంప్రజలు ఎప్పుడో మానేశారని రామయ్య తెల్సుకోవాలన్నారు.

## సచివాలయ నిర్మాణానికి (అదనపు అంతస్తు) మేయర్, ఎంపీ శంకుస్థాపన

విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త

ప్రజలకు మెరుగైన పరిపాలనతో పాటు సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వము సచివాలయ వ్యవస్థను స్థాపించిందని మేయర్ గొలగాని హరివెంకటకుమారి, ఎంపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ తెలిపారు. శనివారం జివిఎంసి నాలుగవ జోన్ 28వ వార్డు పరిధిలో బంగారమ్మ మెట్ట కుమ్మరి వీధి నందు అదనముగా సచివాలయ నిర్మాణానికి వార్డు కార్పొరేటర్ పల్లి అప్పలకొండ తో కలిసి శంకుస్థాపన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల వద్దకే పాలన అందించాలన్న ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థను ప్రతిష్ఠాత్మకంగా స్థాపించారన్నారు. ప్రతి వేయి నుండి 1500ఇళ్లకు ఒకే సచివాలయాన్ని స్థాపించారని అదేవిధంగా వారికి ప్రభుత్వ భవనాలను సమకూర్చడం జరుగుతుందని అందులో భాగంగా 28వ వార్డు బంగారమ్మమెట్టలో సుమారు రూ. 17.50లక్షల రూపాయల వ్యయంతో నూతన భవనానికి నిర్మాణానికి శంకుస్థాపన చేపట్టడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా సచివాలయ కార్యదర్శులు సోదర భావంతో తమ వద్దకు వచ్చే వారి సమస్యలను త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా ఇటు సచివాలయ వ్యవస్థకు అటు ప్రభుత్వానికి ప్రజల్లో మంచి పేరు వస్తుందని వెల్లడించారు. అదేవిధంగా ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శివప్రసాద్, వార్డు వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు పల్లా దుర్గారావు గొలగాని శ్రీనివాసరావు జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీర్ సంతోష్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు వైసీపీ నాయకులు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస కళ్యాణంలో తరించిన మింది

విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త :

తిరుమల శ్రీనివాసుని కళ్యాణోత్సవంలో మింది గ్రామం తరించింది. స్వామి వారు దేవేరులతో కలిసి ఏడుకొండలు దిగి మింది గ్రామానికి వచ్చి కళ్యాణం జరిపించుకుని భక్తజనులను అనుగ్రహించాడు. శ్రీ వినాయక వెంకటేశ్వర సాయినాథ ఆలయ కమిటీ చైర్మన్ గుడివాడ నాగమణి గురునాథరావు సంకల్పంతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ దంపతులు కుటుంబ సభ్యుల చేతుల మీదుగా తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకుల వేదమంత్రోచ్ఛారణలతో అత్యంత వైభవంగా శ్రీవారి కళ్యాణం మింది గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్‌లో పలు రకాల పుష్పాలతో అలంకరించిన వేదికపై శనివారం జరిగింది తిరుమల తిరుపతి దేవస్థానం అర్చకులు సంప్రదాయబద్ధంగా స్వామి వారి కళ్యాణాన్ని జరిపించారు. చిరునవ్వులు చిందిస్తూ భక్తులను అనుగ్రహిస్తూ ఆసీనులైన శ్రీవారు దేవేరులకు జరిగిన ఈ కళ్యాణవేడుకను అనేకమంది పురప్రముఖులు మింది గ్రామస్తులు హాజరయ్యారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ గావించారు.

## వైసిపి ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది

అనకాపల్లి,నవంబర్ 25, ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం నాలుగున్నర ఏళ్లగా అవినీతిలో కూరుకుపోయిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆరోపించారు. పురందేశ్వరి మీడియాతో మాట్లాడుతూ 'రాష్ట్రంలో 400 మండలాల్లో కరువు పరిస్థితులు ఉంటే..రాష్ట్ర ప్రభుత్వం 100 మండలాలనే కరువు ప్రాంతాలుగా గుర్తించడం అన్యాయం. ప్రజావేదిక కూల్చడంతో ప్రారంభించి, గుళ్లు, గోపురాలు, మూల విగ్రహాలు కూలదీసే పరిపాలన సాగిస్తున్నారు. విశాఖ రైల్వేజోన్ కేంద్రప్రభుత్వం మంజూరుచేస్తే రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఇప్పటి వరకు స్థలాన్ని కేటాయించకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలోని నిరుపేదల కోసం 25 లక్షల గృహాలను కేంద్ర ప్రభుత్వం కేటాయిస్తే ఇప్పటివరకు 20శాతం పూర్తిచేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు ప్రజలను సతమతం చేస్తున్నాయి. ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తే వాటికి సమాధానం చెప్పడం మానేసి నాపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారు. వైసిపి నాయకుల ఆరోపణలు సమాధానం చెప్పాల్సిన అవసరం నాకు లేదు అని పురందేశ్వరి పేర్కొన్నారు.

## కాల్చిపడేసిన సిగరెట్ కారణం

విశాఖ క్రైం - ప్రభాతవార్త

గంటకో కోణం... రోజుకో మలుపు తిరిగిన విశాఖ ఫిషింగ్ హార్బర్ బోట్ల అగ్నిప్రమాదం కేసు మిస్టరీ ఎట్టకేలకు వీడింది. కారణం చిన్నదైనా జరిగిన నష్టం కోట్లలో తేలింది. సిగరెట్ తాగి నిర్లక్ష్యంగా పక్క బోటులో పడేయడమే అగ్నిప్రమాదానికి కారణమని పోలీసులు తేల్చారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శనివారం మధ్యాహ్నం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ డీసీపీ -2 ఆనందరెడ్డి, అధికారులతో కలిసి వివరాలను తెలిపారు.

**చిన్నపాటి నిర్లక్ష్యమే కొంప ముంచింది....**

చెంగలరావుపేట బజార్, ఉప్పాడకి చెందిన వాసుపల్లి నాని అలియాస్ దొంగకోళ్ల అలియాస్ బంటి ఆరేళ్లుగా బోటులో వాచ్‌మెన్ గా పనిచేస్తున్నాడు. ఈ మేరకు ఈ నెల 19న సాయంత్రం 6..30గం. అతడి మామ అల్లిపల్లి సత్యంతో కలిసి మద్యం తాగడానికి హార్బర్‌కు వచ్చారు. అల్లిపల్లి వెంకటేష్ అనే వ్యక్తికి చెందిన 887 నంబర్ బోటులో మద్యం తాగి చేపల ఫ్రై చేసుకుని పార్టీ చేసుకున్నారు. ఆ తర్వాత సిగరెట్ తాగి పక్కన ఉన్న 815 బోట్లపై పడేశారు. దీంతో సిగరెట్ నిప్పు రవ్వలు నైలాన్ తాడుతో చేసిన వలకు అంటుకుని, ఆ తర్వాత ఆ బోటు ఇంజన్ కు విస్తరించాయి. దీంతో అగ్ని కీలలు మిగిలిన బోట్లకు వ్యాపించాయి. అది గమనించిన మామ అల్లుడు మెల్లగా షిపింగ్ హార్బర్ నుంచి జారుకున్నారు. ఈ ప్రమాదంలో 30 బోట్లు పూర్తిగా కాలిపోగా, 19 బోట్లు పాక్షికంగా కలిపోయాయి.

**సిసి ఫుటేజ్ ద్వారా నిందితుల గుర్తింపు... ఒకరు అరెస్ట్....**

ఫిషింగ్ హార్బర్ బోట్ల అగ్నిప్రమాదం కేసులో సీసీ ఫుటేజ్ ద్వారా పోలీసులు నిందితులను గుర్తించారు... సుమారు 50కు పైగా సీసీ కెమేరాలు పరిశీలించారు. ఈ మేరకు సీసీ ఫుటేజ్‌లో ఇద్దరు హార్బర్ నుంచి బయటకు వచ్చినట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఆరా తీస్తే నాని పాత్ర బయటపడింది. నిందితుడు సిగరెట్ విసిరివెయ్యడంతో వలలకు నిప్పు అంటుకున్న తర్వాత మొదట పొగలు మాత్రమే వచ్చాయి. ఆ సమయంలో గాలులు బలంగా వీయడంతో మంటలు త్వరగా వ్యాపించాయి. నిందితులు ఉదయం నుంచి మద్యం తాగుతూ ఉండడంతో నిర్లక్ష్యంగా వ్యవహరించి అగ్నిప్రమాదానికి కారకులయ్యారని, విచారణలో నిందితులు నేరం అంగీకరించారని సీపీ చెప్పారు. ఈమేరకు నిందితులు వాసుపల్లి నాని అలియాస్ దొంగ కోళ్ల అలియాస్ బంటిపై ఐపీసీసెక్షన్ 437,438,285 ప్రకారం కేసు నమోదు చేశారు.

**పలు అనుమానితులను విచారించిన పోలీసులు...**

విశాఖ ఫిషింగ్ హార్బర్ అగ్నిప్రమాద కేసులో పలువురు అనుమానితులను పోలీసులు విచారించినట్లు సీపీ రవిశంకర్ అన్నారు. ముందుగా విమర్శలు ఎదుర్కొన్న యూట్యూబర్ నానితో పాటు మరికొంత మందిని అదుపులోకి తీసుకుని విచారించామని సీపీ రవిశంకర్ చెప్పారు. అయితే ప్రాథమిక సమాచారం మేరకు కేవలం విచారణలో భాగంగానే యూట్యూబర్ నానిని తీసుకువచ్చామని, విచారణలో అతడి ప్రమేయం లేదని తేలడంతో జరగకుండా అన్ని శాఖ సహకారంతో చర్యలు చేపడుతున్నామని, కమాండ్ కంట్రోల్ ద్వారా హార్బర్‌ను మానిటర్ చేస్తామని సీపీ తెలిపారు.

## ఉత్తరాంధ్రపై ఏరోజైనా జగన్ సమీక్ష చేశారా?

7వ పేజీ తరువాయి..

దోచుకున్న అంశాలు సమీక్ష జరపడానికి వస్తున్నావా నాలుగున్నరేళ్ళగా ఉత్తరాంధ్ర మీద సమీక్ష జరపలేదు రిజర్వాయర్ మీద ఏ సమీక్ష జరపలేదు వంశధార, గొట్టా బ్యారేజీ మీద కనీసం చెల్లింపు లేదు ఉత్తరాంధ్ర మీద ఒక్కరోజు మాట్లాడలేదు కానీ ఈ వెనుకబడిన ప్రాంతాలు మీద ఏ సమీక్ష జరపలేదు ప్యాలస్ కు కోట్లు పెట్టారు ఉత్తరాంధ్ర మీద ఒక్కరోజు మాట్లాడలేదు కానీ ఈ వెనుకబడిన ప్రాంతాలు మీద ఏ సమీక్ష జరపలేదు అని అన్నారు. నవంబర్ 29కేస్ న విచారణ ఉందని ఎందుకు సీఎం ఫాక్ట్ చెక్‌లో పెట్టలేదు కొత్తగా కైలాస గిరి కూడా తవ్వుతున్నారుట విశాఖ చుట్టు నవకొండలు తవ్వేశారు. ఉత్తరాంధ్ర లో వైసీపీ ఒక్క సీటు రాదు అని సీఎం జగన్ నిలబడిన కూడా సీటు రాదు ఉత్తరాంధ్ర కు నువ్వు చేసిన ద్రోహం ఎవ్వరు మర్చిపోరు. ఇక్కడ రైతు, యువత, మీద ఆలోచించని సీఎం దేనికి సమీక్ష జరుపుతారు. ఉత్తరాంధ్ర మీద ఒక్కరోజు మాట్లాడలేదు కానీ ఈ వెనుకబడిన ప్రాంతాలు మీద ఏ సమీక్ష జరపలేదు మొదటి దశ రేట్ 150కోట్లు పెంచారు. రుషికొండలోకం బోర్డుకు కోట్లు పెంచారు. మొన్న ఒక టూరిజం కోసం టీడీపీ ప్రశ్నిస్తే ఒక ఫాక్ట్ చెక్ చూపించారు ముందు సీఎం కార్యాలయం కాదు ముసుగు తీసి ఇది సీఎం కార్యాలయం అని చెప్తున్నారు. మినిస్టర్ ఆఫ్ ఇన్ఫోరాన్మెంట్ నుంచి టూరిజం కోసం క్లీయరేన్స్ తెచ్చి ఇప్పుడు సీఎం ఆఫీస్ అంటున్నారు. 2.15లక్షలు చదరపు అడుగులో నూతన భవనం అందించారు. ప్రతి అడుగు 2300రూపాయలు ఆదాయం వస్తోందని రేట్ పెంచామని చెప్తున్నారు. సంవత్సరానికి 50కోట్లు ఆదాయం వస్తోందని చెప్తున్నారు. హైకోర్టు నియమించిన ఎక్స్ పెర్ట్ కమిటీ ఒక కమిటీ నియమించింది. ఈ పనికిమాలిన ప్రాజెక్ట్ వల్ల 50కోట్లు నష్టం చేశారు అని చెప్పారు.

## నకిలీ లీజ్ పత్రాలతో స్థలం కబ్జా

విశాఖ క్రైం /గాజువాక -ప్రభాతవార్త

ఆమె ప్రజలు ఎన్నుకోబడిన ఓ ప్రజా ప్రతినిధి భార్య... కానీ ప్రజల అండగా నిలబడాల్సిన ఆమె ప్రజల స్థలాలనే కబ్జా చేయడం చర్చనీయాంశంగా మారింది. నకిలీ పత్రాలు సృష్టించి ఏకంగా రూ.7 కోట్ల విలువజేసే స్థలాన్ని కబ్జా చేసి అందులో బార్ అండ్ రెస్టారెంట్‌కు అనుమతులు తీసుకొచ్చారు. ఈ కబ్జా వ్యవహారాన్ని ఆలస్యంగా గుర్తించిన స్థల యజమాని పోలీసులను ఆశ్రయించాడు. దీంతో ఆమెపై పలు సెక్షన్ల కింద పోలీసులు ఫోర్జరీ కేసు నమోదు చేశారు.ఆమె ఎవరో కాదు 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు భార్య పద్మజ... ప్రతిపక్ష పార్టీ టీడీపీ నుంచి సస్పెండ్ కాబడిన 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావుపై పలు కబ్జా ఆరోపణలు లేకపోలేదు... తాజాగా అతని భార్య పద్మజ చేసిన ఫోర్జరీ వ్యవహారంలో కూడా ఇతని పాత్రే ఉందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.. ఇంతకీ 86 వ వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు భార్య చేసిన ఫోర్జరీ ఏంటో తెలుసుకుందాం... వివరాలు ఇలా ఉన్నాయి. వడ్లపూడి గ్రామం గ్రీన్సిటీ విల్లా నెం.28లో నివాసం ఉంటున్న వైజాగ్ ప్రొఫైల్ ప్రతినిధి బండి సురేష్ కుమార్‌కు దువ్వాడ పోలీస్ స్టేషన్‌కు ఎదురుగా ప్రధాన రహదారికి దగ్గరలో సుమారు రూ.కోట్లు విలువ జేసి 500 గజాల స్థలం ఉంది. ఈ స్థలంలో 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు భార్య పద్మజ నకిలీ పత్రాలను సృష్టించి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ నుంచి బార్ అండ్ రెస్టారెంట్‌కు అనుమతులు పొంది నిర్వహిస్తున్నారు. కబ్జా విషయాన్ని ఆలస్యంగా గుర్తించిన స్థల యజమాని బండి సురేష్ కుమార్ తన స్థలాన్ని ఖాళీ చేయమని కోరగా తిరస్కరించారు. దీంతో బాధితుడు వైజాగ్ ప్రొఫైల్ ప్రతినిధి బండి సురేష్ కుమార్ ఈ ఏడాది ఏప్రిల్ 13న దువ్వాడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు మీనవేషాలు లెక్కించడంతో బాధితుడు ఆ తర్వాత సెప్టెంబర్ 23న పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో పాటు ఎక్సైజ్ శాఖను ఆశ్రయించారు. ఇదిలా ఉండగా లేళ్ల కోటేశ్వరరావు భార్య పద్మజ నకిలీ పత్రాలతో కోర్టెక్కింది. ఈ మేరకు స్థల యజమాని ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదు చేయగా విసుధీర్ అనే అధికారి తన సిబ్బందితో సెప్టెంబర్ 1న దర్యాప్తు చేపట్టి ఫోర్జరీ సంతకంతో బార్‌కు లైసెన్స్‌ను పొందినట్టు గుర్తించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు ఎక్సైజ్ తెలిపారు. నివేదిక ఆధారంగా విశాఖ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ డి.ఎస్పీ కాంత్ రెడ్డి, 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు భార్య పద్మజ నిర్వహిస్తున్న శ్రీ దుర్గా రెస్టారెంట్ అండ్ బార్ లైసెన్సు రద్దు చేసి సీజ్ చేశారు. అయితే తిరిగి బార్ నిర్వాహణకు పద్మజ కోర్టు నుంచి స్టే తీసుకురాగా అందులో సమర్పించిన పత్రాలు నకిలీవని తెలపడంతో ఫిర్యాదు దారుడు న్యాయంకోసం దువ్వాడ పోలీసులకు ఆశ్రయించారు. స్థల యజమాని బండి సురేష్ కుమార్ ఫిర్యాదు మేరకు ఐపిసి 420, 464, 468, 471, తదితర సెక్షన్ల కింద దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నామని దువ్వాడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరావు తెలిపారు.

## ఏం.. సాధించారని రాష్ట్రానికి జగన్ కావాలి.. మాజీ మంత్రి అయ్యన్న.

నక్కపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త



ఆంధ్ర రాష్ట్రానికి ఏం సాధించాడని మళ్లీ జగన్ కావాలని ఆ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రచారం చేస్తున్నారు. సిగ్గుగా లేదా అంటూ రాష్ట్ర మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు విమర్శించారు. నక్కపల్లిలో శనివారం టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే అనిత నూతన గృహప్రవేశానికి వచ్చిన సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడారు. వైకాపా పాలకులు జగనే ఎందుకు కావాలని జనాల్లో తిరుగుతున్నారని. అసలా ఆయన ఎందుకు కావాలో చెప్పాలని ప్రశ్నించారు. అధికారంలోకి రాకముందు సిపిఎస్, మద్యం రద్దు, ప్రత్యేక హోదా, రైల్వే జోన్ ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని నమ్మబలికారని కావాలా అవి చేయకుండా జగన్ కావాలని ఇప్పుడు ఎలా ప్రజల్లోకి వెళ్తున్నారని అన్నారు. అవన్నీ ఎందుకు చేయలేకపోయారని నిలదీశారు. పెన్షన్ 3000 ఇస్తానని దాన్ని కూడా ఇవ్వలేకపోయారన్నారు. మెట్రోలైన్‌కి రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూపాయి కూడా కేటాయించకపోవడం సిగ్గుగా లేదా అని వైకాపా నాయకులను ప్రశ్నించారు. ఇవన్నీ చేయలేకపోయినందుకు ప్రజల్లోకి వెళ్ళాక ఇళ్లలో ఉండిపోవాల్సింది పోయి ప్రజల్లోకి ఎందుకు ఎందుకు వెళ్తున్నారు ఆయన మళ్లీ ఎందుకు కావాలి అని అయ్యన్న దుయ్యబట్టారు. ఋషికొండలో 431 కోట్ల రూపాయలతో క్యాంపు కార్యాలయం నిర్మించడం ఆయన విలాసాలకి ప్రజల పట్ల ఉన్న నిర్లక్ష్యానికి ప్రతీక అన్నారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా రాజ్యాంగబద్ధమైన సర్పంచులు అధికారాలను నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వస్తే వాలంటీర్ వ్యవస్థను ఏ స్థాయి వరకు ఉపయోగించాలో దానికే పరిమితం చేస్తామన్నారు. ప్రజాప్రతినిధుల హక్కులను కాపాడతామన్నారు చాలామంది వాలంటీర్లు అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ గాడి తప్పిందని ఐఏఎస్ ఐపీఎస్‌లో పనితీరు చూస్తుంటే బాధ కలుగుతుందన్నారు. ఫిబ్రవరిలో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని సీఎం జగన్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని దుయ్యబట్టారు. మద్యంపై 25 సంవత్సరాలకు 8400కోట్లు, 9.08శాతం వడ్డీకి అప్పు తెచ్చారని అన్నారు. 25లక్షల ఇళ్లకు గాను 7లక్షలు కట్టారని, ఈ సొమ్ము మొత్తం కేంద్రానిదే ఒక పైసా కూడా ఈయన పెట్టలేదని అన్నారు అటువంటిది.జగన్ పేరు పెట్టుకోవడం సిగ్గుగా లేదని అన్నారు. వైకాపా పాలన పట్ల ఆ పార్టీ ప్రజాప్రతినిధులే ఆవేదన చెందుతున్నారని పేర్కొన్నారు. సీఎం జగన్ 11లక్షల కోట్లు అప్పు చేశారని బీజేపీ పాలకులు రాష్ట్ర ప్రభుత్వంపై ఇప్పుడు చేస్తున్న విమర్శలు మొదట్లో చేసి ఉంటే రాష్ట్రానికి ఈ పరిస్థితి వచ్చి ఉండేది కాదని అన్నారు. కేంద్రం నిధులను సీఎం దారి మళ్ళించే పరిస్తితి ఉండేది కాదన్నారు. స్కిల్ కేసులో 53రోజులు జైల్‌లో పెట్టికనీసం 53రూపాయల అవినీతి చూపలేకపోయారని అయిన పాత్రుడు అన్నారు. ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, గోసల చిన్నతాతరావు, అల్లాడ తాతారావు తదితరులు ఉన్నారు.

## 27న మునగపాక శ్రీసాంబమూర్తి శూలాల మహోత్సవం

### అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు



మునగపాక, నవంబర్ 25, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఉత్సవాల్లో మునగపాక శ్రీ సాంబమూర్తి శూలాల ఉత్సవం ఈనెల 27న నిర్వహించాలని ఉత్సవ కమిటీ నిర్ణయించింది. ప్రతి సంవత్సరం కార్తీక మాసం రెండో సోమవారం ఈ ఉత్సవాన్ని పూర్వీకుల కాలం నుంచి నిర్వహిస్తున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది శ్రీ సాంబమూర్తి శూలాల ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేం దుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కూడా స్టేజ్ ప్రోగ్రామ్స్ నేలవేషాలు యధావిధిగా ఉంటాయని ఉత్సవ కమిటీ చెబుతుంది. వాటితోపాటు ఈ సంబరం యొక్క ప్రత్యేక ఆకర్షణగా నిలిచే శులాలు ధరించి శివునికి రక్తతర్పణంతో మొక్కులు చెల్లించేందుకు శూలాధారణ భక్తులు సిద్ధంగా ఉన్నారు. ఉత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే రెండంతస్తుల నూలు గుమ్మటం భక్తులకు ఆధ్యాత్మిక కనువిందుగా నిలిచేందుకు సిద్ధం చేశారు. సోమవారం రాత్రి సుమారు 10గంటల నుంచి మంగళవారం ఉదయం తెల్లవారుజాము వరకు గ్రామ పురవీధుల్లో శూలాల సంబరం కొనసాగుతుంది.ఉత్సవ కమిటీ చైర్మన్ బూడిద శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఏడాది ఉత్సవం 27వ తేదీన గ్రామస్తులు సహాయ సహకారాలు అందించి ఎప్పటిలాగే ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ పిలుపునిచ్చింది.

## రాహుల్ ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్..

### సంతోషించిన కుటుంబ సభ్యులు.. వైద్యులకు అభినందనలు..



నక్కపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త

కాకినాడ జిల్లా తుని రాహుల్ లాప్రోస్కోపీ ఆసుపత్రి లో అరుదైన ఆపరేషన్ వైద్యులు నిర్వహించి ఆ కుటుంబ సభ్యుల నుంచి ప్రశంసలు అందుకున్న సంఘటన.! నక్కపల్లి మండలం ఉపమాక ప్రాంతా నికి చెందిన వీసం లక్ష్మి (55) ఎడమ భాగంలో ఉన్న కిడ్నీకి క్యాన్సర్ సోకడంతో రాహుల్ ఆస్పత్రిలో చేరారు. రాహుల్ ఆస్పత్రి వైద్యులు ఏ.వి.రమణ పలు పరీక్షలు నిర్వహించిన అనంతరం ఏ విధంగానైనా రక్షించాలనే ఉద్దేశంతో పలువురు వైద్యులతో చర్చించారు. ప్రముఖ వైద్యులు ఏ.వి. రమణ తోటి వైద్యులు దొర, రాజు, జానకి దేవి, శ్రావణిలతో చర్చించి లాప్రోస్కోపీ ద్వారా ఆపరేషన్ చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి మూడున్నర గంటలు సమయం తీసుకుని మొట్టమొదటిసారిగా లాప్రోస్కోపీ ద్వారా ఎడమ కిడ్నీ పూర్తిస్థాయిలో తొలగించి క్యాన్సర్ నుంచి లక్ష్మిని సురక్షితంగా రక్షించారు. ఇటువంటి అరుదైన లాప్రోస్కోపీ ఆపరేషన్ మొట్టమొదటిసారిగా చేయడం సక్సెస్ అవ్వడం ఎంతో సంతోషంగా ఉం దని ప్రముఖ వైద్యులు ఏ.వి.రమణ తెలిపారు. వైద్యులు ధైర్య సాహసాలతో ఇటువంటి ఆపరేషన్ చేసి మరో జన్మని కల్పించినందుకు వైద్యుల రుణం తీర్చుకునే అంటూ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

## ఉపమాక వెంకన్నను దర్శించుకున్న కొయ్య ప్రసాద్ రెడ్డి..



నక్కపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త

రాష్ట్ర మాజీ టెక్నాలజీ చైర్మన్ సీనియర్ రాజకీయ నాయకులు కొయ్య ప్రసాద్ రెడ్డి శనివారం ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ప్రధానార్చకులు గొట్టుముక్కల ప్రసాద్ ఆచార్యులు గోత్రనామాలతో పూజ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా స్వామి వారి చుట్టు ప్రదక్షిణ చేసి మొక్కుబడులు చెల్లించారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో భక్తులు తాకిడి జరిగింది గోవింద నామస్మరణతో మారుమరోగింది. ప్రసాద్ రెడ్డితో పాటు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## జిల్లాలో ఘనంగా భారత్ వికాస్ సంకల్పయాత్ర

అనకాపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త

శనివారం జిల్లాలో మూడు మండలాలలో భారత్ వికాస్ సంకల్పయాత్ర అనకాపల్లి యలమంచిలి మాడుగుల మండలాల్లో ఆరు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో కేంద్ర ప్రభుత్వ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ పథకాల గూర్చి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. ఆయుష్మాన్ భారత్ కార్డ్స్ పంపిణీ, ప్రధానమంత్రి వారి ప్రసంగం వినిపించడమైనది. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేశారు. అనకాపల్లి మండలం శంకరం, బట్లపూడి గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా ఎంపీపీ గొర్లి సూరిబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేస్తున్నారని అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు. ప్రజలందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చేతుల మీదుగా లబ్ధిదారులకు ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు, వ్యవసాయ డ్రోన్ లను ప్రారంభించారు. గ్రామంలో ఉన్న పారిశుద్ధ్య కార్మికులను సాలువతో సత్కరించి వారి సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో శంకరం గ్రామ సర్పంచ్ పసుపులేటి లక్ష్మీ రామకృష్ణ,వార్డు మెంబర్లు, జిల్లా, మండల అధికారులు డిఎల్‌డి వో, డిఎం అండ్ హెచ్వో, ఎంపీడీవో లబ్ధిదారులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. మాడుగుల మండలం గొట్టివాడ అగ్రహారం చింతలూరు గ్రామా వికసిత భారత సంకల్ప యాత్ర కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ పథకాల అవగాహన ఆయుష్మాన్ భారత్ కార్డ్స్ పంపిణీ జరిగింది. ప్రధానమంత్రి ప్రసంగం వినిపించారు. వివిధ ప్రభుత్వ శాఖల స్టాల్స్ ఏర్పాటు చేసి అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పి ఎస్ వి ఎల్. మీనా కుమారి, సర్పంచ్ నందరపు మంగమ్మ, ఎంపీటీసీ ఆర్లి మాధవి, ఎం ఉదయశ్రీ, తాసిల్దార్ పీవీ. రత్నం, డిఈ (హౌసింగ్) డివివిఎస్ఎన్ రాజు శాఖల అధికారులు, డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు. యలమంచిలి మండలంలో ఏటికొప్పాక బయ్యవరంలలో జరిగిన వికసిత భారత సంకల్పయాత్ర కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకాలను గూర్చి వివరించారు.మండల ప్రత్యేక అధికారి చాముండేశ్వరరావు, డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ ఏ.హేమంత్, జిల్లా పంచాయితీ అధికారి వారు శిరీష రాణి, జడ్పిటిసి సంధ్యారామ్, ఎంపీడీవో కే అప్పలనాయుడు, స్థానిక సర్పంచులు నాయకులు వివిధ శాఖల అధికారులు డాక్టర్లు ఏఎన్ఎం ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## జనసేన అధినేత పవన్‌ను సత్కరించిన మీగడ

నక్కపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త



జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు నాయకత్వంలో మెగా యూత్ ఉత్తరాంధ్ర లీడర్ మీగడ సత్యనారాయణమూర్తి శనివారం విశాఖలోని మర్యాదపూర్వకంగా ఆయన కలిశారు. ఆ సందర్భంలో పవన్ కళ్యాణ్ సత్కరించారు. ఆరడుగుల సత్తిబాబును చూసి పవన్ కళ్యాణ్ ఆశ్చర్యపోయి ఎప్పుడూ కార్యక్రమాల్లో కనిపిస్తుంటావు ఏం చేస్తున్నావ్ అంటూ మాట్లాడగా మెగా, గంటా ఫ్యామిలీ అంటే ఎనలేని అభిమానం అని వారికోసం పనిచేయడమే నా ప్రధాన లక్ష్యం అని చెప్పడంతో పవన్ సంతోషం వ్యక్తం చేశారు.

## అమలాపురంలో వైకాపా ప్రచారం..



నక్కపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త

పాయకరావుపేట నియోజకవర్గం, నక్కపల్లి మండలం అమలాపురం సచివాలయం నందు ఆంధ్రప్రదేశ్ కు మరల జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలి అన్న కార్యక్రమంపై మండల పార్టీ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఇంటింటికి శనివారం ప్రచారం నిర్వహించారు. శుక్రవారం రాత్రి అమలాపురం సచివాలయంలో మండల పార్టీ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సూరకాసులు గోవిందు, కృష్ణ, జోగులుతాత, ఈశ్వరరావు బాబురావు, లోవరాజు, శివ, సత్తిబాబు, జిల్లా జేసీఎస్ కో-ఆర్డినేటర్, సూరకాసుల గోవిందు, నెల్లిపూడి నాని, గోడిచర్ల సర్పంచ్ రమణ పాల్గొన్నారు.

## ఓటు నమోదుపై అవగాహన ర్యాలీ..



నక్కపల్లి, నవంబర్ 25, ప్రభాతవార్త

భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సారథ్యంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో ఓటు విలువ తెలుసుకోండి అర్హత కలిగిన వారు ఓటరుగా చేరండి అని పిలుపునిస్తూ శనివారం సాయంత్రం నక్కపల్లిలో ర్యాలీ నిర్వహించారు. జనవరి ఒకటి 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన నిండబోతున్న అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని ఈ ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు. తహశీల్దార్ అంబేద్కర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ తాసిల్దార్ కార్యాలయం నుంచి నక్కపల్లి జాతీయ రహదారి మీదుగా పిఎసిఎస్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిటి తాతాచార్యులు, డిప్యూటీ తహశీల్దార్ నీరజ విఆర్ఓ కామరాజుతోపాటు పలువురు వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శి పివిపి రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ బంగారు పాప, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు గిట్టుబాటు ధరలేక నష్టాన్ని ఎదుర్కొంటున్నారు : ధర్మన్న పడాల్



పెదబయలు, నవంబర్ 25, ప్రభాతవార్త

మాట్లాడుతున్న గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్, స్థానిక ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయంలో శనివారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ధర్మన్న పడాల్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్ పరిధిలో సుమారు లక్ష ఎకరాలకు 70 వేలమంది రైతులు కాఫీ మిర్యాలు ఆదాయం మీద జీవిస్తున్నారని ప్రఖ్యాత గాంచిన పాడేరు ఐటిడిఎ పరిధిలో అరకు కాఫీ పండించే రైతులకు గిట్టుబాటు ధరలేక తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి కాఫీ మిర్యాలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఈసందర్భంగా ప్రభుత్వనికి డిమాండ్ చేశారు. మిర్యాల గిట్టుబాటు ధర కాఫీ పార్చ్మెంట్ రూ.500 చెర్రీ కాపీకి రూ.250 కాఫీ పండుకు రూ.100 గిట్టుబాటు ధర కల్పించి కాఫీ రైతులకు ప్రోత్సాహక నిధులు బకాయిలు తక్షణమే చెల్లించి కాపీ రైతులకు పల్పర్ యంత్రాలు నిచ్చేనలు, కట్టర్లు ఉచితంగా పంపిణి చెయ్యాలని కాపీ రైతులకు రుణాలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఆదివాసీ గిరిజన సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బి.గంగాధరం కె.శరబన్న నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్ బంక్ పెట్టాలన్న సహకార శాఖ అధికారులు ప్రతిపాదనను విరమించాలని హైకోర్టు ఆదేశం

### పూర్వ ఉపాధ్యక్షుడు ఎం.పైడిరాజు వెల్లడి



పీఎం పాలెం, నవంబర్ 25, ప్రభాతవార్త

శనివారం సంఘం ఆవరణలో సభ్యులు సియ్యాద్రి పైడితల్లి, పోతిన ఎల్లమనాయుడులతో కలిసి నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో పైడిరాజు మాట్లాడుతూ మధురవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పి.ఎ.సి.ఎస్)కి సర్వే నెం.159/5 బిపిలో ఉన్న 0.48 సెంట్ల స్వంత స్థలంలో ఉన్న భవన సముదాయం కూల్చివేసి పెట్రోల్, డీజిల్ బంక్ పెడతామని సెప్టెంబరు 21న సభ్యులకు తెలియకుండా అధికారులు కొలతలు కొలవడం వెంటనే స్థానిక శాసనసభ్యులు ఎం శ్రీనివాసరావు దృష్టికి సంఘం సభ్యులు, అఖిలపక్ష నాయకులు తీసుకొని వెళ్లడం వెంటనే ఎంఎల్ఎ డిప్యూటీ రిజిస్ట్రార్ని పిలిచినా నియోజకవర్గంలో నాకు తెలియకుండా ఇటువంటి అనాలోచిత నిర్ణయాలు చెయ్యవద్దని చెప్పి కవరింగ్ లెటర్ రాసి ఇచ్చినా వినకుండా బంక్ కోసం డిపాజిట్ కట్టడం భయభ్రాంతులకు గురై తప్పనిసరి పరిస్థితిలలో సంఘం సభ్యులమైన మేము నలుగురం కలిసి హై కోర్టులో రిట్ నెం 29045/2023 తేదీ 4న ఆశ్రయించడం జరిగిందని పూర్వ పరాలు పరిశీలించిన మీదట హైకోర్టు సంఘం సభ్యులకు ఇష్టం లేకుండా ఇటువంటి ప్రయత్నాలు చెయ్యడం సహకారం శాఖ నిబంధనలులకు వ్యతిరేకమని హైకోర్టు న్యాయమూర్తి వి.సుజాత సహకార శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ, జిల్లా సహకార అధికారి, డిప్యూటీ రిజిస్ట్రార్, పర్సన్ ఇంచార్జిలను ఆదేశిస్తూ ఈ తీర్పు నిచ్చారని తెలిపారు. సంఘం ఆస్తిని కాపాడడానికి మాతో పాటు వెన్నంటి ఉండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన స్థానిక శాసనసభ్యులు ఎం.శ్రీనివాసరావుకి, వైసీపీ, టీడీపీ, జనసేన, సిపిఐ, సిపిఎం తదితర అఖిలపక్ష పార్టీల నాయకులకు సంఘం సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని సంఘం సభ్యులకు ఇష్టం లేని పనులకు ఎట్టి పరిస్థితిల్లోను సహకార శాఖ అధికారులు చెయ్యకూడదని కోర్టు ఆదేశించిందని పైడిరాజు తెలిపారు.

## దివ్యాంగులకు ఉచిత ఉపకరణముల పంపిణీ కొరకు గుర్తింపు శిబిరం

పీఎం పాలెం, నవంబర్ 25, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అలీమ్ కో-సహకారంతో దివ్యాంగులకు ఉపకరణములు (కృత్రిమ అవయవములు) విల్ చైర్లు, మోటరైజడ్ ట్రై సైకిలు, క్లచ్చస్, బ్లైండ్ స్టిక్స్, వినికిడి యంత్రాలు, మానసిక వికలాంగులకు కావల్సిన కిట్స్ ఇవ్వడానికి పంపిణీ గుర్తింపు శిబిరం మధురవాడ బస్టాప్ ఎదురుగా చంద్రంపాలెం జెడ్పి హైస్కూల్లో ఏర్పాటు చేయడం జరిగిందని సమయం ఉదయం 10గం.ల నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు నిర్వహించడం జరుగుతుంది. దివ్యాంగులందరు వయో భేదం లేకుండా ఈ శిబిరంలో పాల్గొని రిజిస్ట్రేషన్ చేయించుకుని వైద్యులు సూచించిన ఉపకరణములను పొందగలరని సదరన్ సర్టిఫికేట్ (జిరాక్స్), ఆధార్ (జిరాక్స్), తెల్ల రేషన్ కార్డు (జిరాక్స్), పాస్ ఫోటో సైజు ఫోటోలు 2 తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమం కో-ఆర్డినేటర్ రూపాకుల రవికుమార్, కో-కన్వినర్ తాతపూడి ప్రదీప్ కుమార్ని సంప్రదించగలరని తెలిపారు.

## పార్టీలకు అతీతంగా సంక్షేమం...

### సిహెచ్ నాగవరంలో మళ్లీ జగనన్న కావాలి

గొలుగొండ, నవంబర్ 25, ప్రభాతవార్త



పార్టీలకతీతంగా ప్రజా సంక్షేమాన్ని అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ అన్నారు. సిహెచ్ నాగపురంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ మళ్లీ ముఖ్యమంత్రిగా జగనే ఎందుకు కావాలో ఇంటింటా తెలియజేయాలన్నారు. పంచాయతీలో గడిచిన నాలుగు నెలలు జరిగిన అభివృద్ధి ప్రజా సంక్షేమంపై ప్రతి ఇంటికి గ్రామ వాలంటీర్లు గృహసారధులు వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటివరకు పంచాయితీలో ఎనిమిది కోట్ల మేర సంక్షేమ పథకాలు ద్వారా అర్హులకు లబ్ధి చేకూరిందని అన్నారు. అలాగే మరో నాలుగు కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా అర్హత ఒకటే కొలమానంగా పథకాలను నేరుగా లబ్ధిదారులకే చేరేలా కార్యక్రమాల రూపొందించారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యలమంచిలి రఘురామచంద్రరావు, ముఖ్య నాయకులు, గ్రామ వాలంటీర్లు గృహ సారధులు పాల్గొన్నారు.

## పుత్తడైర్యం పేటను సందర్శించిన టిటిడి వాస్తు శ్రీ జ్యోతిర్మయి

గొలుగొండ, నవంబర్ 25, ప్రభాతవార్త



కార్తీకమాసం పౌర్ణానికి ముందు రోజు తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన వాస్తు శ్రీ జ్యోతిర్మయి శనివారం పుత్తడైర్యంపేట గ్రామం విచ్చేశారు. ఈ సందర్భంగా గ్రామ ఆలయంలో వినాయకుడి పూజలు నిర్వహించి, అనంతరం గ్రామ దేవత తలుపులమ్మ గుడి, రామాలయాన్ని సందర్శించారు. రామాలయంలో అమ్మవారి ప్రవచనాలు పలుకారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పత్తి రమణ, గ్రామ ప్రజలు కార్తీక మాసం ఆచరించే భక్తులు శ్రీ జ్యోతిర్మయి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. అక్కడ నుండి బయలుదేరి పాకలపాడు పంతులు బాబు ఆశ్రమాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాకలపాడు సర్పంచ్ రాజాన పద్మావతి భర్త అప్పలనాయుడు, భక్తులు పాల్గొన్నారు.

## ఏటికొప్పాకలో క్రికెట్ పోటీలు ప్రారంభం



యలమంచిలి, నవంబర్ 25, ప్రభాతవార్త

యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామంలో శ్రీ శ్రీ బండిమాంబ అమ్మవారి జాతర మహోత్సవ సందర్భంగా క్రికెట్ పోటీలను భజంత్రీలు శ్రీను ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ పోటీలను సీనియర్ నాయకులు అన్నం వెంకటా వు యలమంచిలి జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి గ్రామ సర్పంచ్ భజంత్రీలు లక్ష్మి ప్రారంభించారు. నియోజకవర్గంలో గల ప్రతి గ్రామంలోనూ ఉన్న యువత క్రీడలను పెంపొందించాలని అన్నం వెంకట్రావు సూచించారు. ప్రతి గ్రామంలో ఉన్న యువతకు క్రీడాకారులకు సంబంధించిన నా వంతు సహాయకారాలు నేను అందిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు నియోజకవర్గంలో ఉన్న క్రీడాకారులు పాల్గొన్నారు.

## మతసామరస్య వారోత్సవం

యలమంచిలి, నవంబర్ 25, ప్రభాతవార్త



మతసామరస్యాన్ని కాపాడడానికి, వివిధ మతాల ప్రజల మధ్య సుహృద్భావాన్ని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం నవంబర్ 19 నుండి 25 వరకు మతసామరస్య వారోత్సవాలను నిర్వహిస్తుందని ఈ కార్యక్రమాల అర్థాన్ని విద్యార్థులు గ్రహించి నడుచుకోవాలని స్థానిక శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.చంద్రశేఖర్ అన్నారు. జాతీయ మతసామరస్య వారోత్సవాల సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాలు నిర్వహించిన ర్యాలీని ఉద్దేశించి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉగ్రవాదం దాడుల వలన, మతకల్లోలాల వలన మరణించిన కుటుంబాలలోని పిల్లల విద్యా వికాసాల కోసం కేంద్ర ప్రభుత్వం 1992లో నేషనల్ ఫౌండేషన్ ఫర్ కమ్యూనల్ హార్మోని అనే సంస్థను స్థాపించిందని దానిలో భాగంగా దేశంలోని కళాశాలలలో ఎన్ఎస్ఎస్ విభాగాల వారు ప్రతి సంవత్సరం నవంబర్ 25న ఫ్లాగ్ డే నిర్వహిస్తారని దానిలో భాగంగా విద్యార్థుల నిధులను సేకరించి ఈ నేషనల్ ఫౌండేషన్ ఫర్ కమ్యూనల్ హార్మోనీ వారికి అందిస్తారని దేశవ్యాప్తంగా సేకరించిన ఈ నిధులను ఉగ్రవాద మతకల్లోలాల బాధితులైన బాల విద్యావికాసాలకు ఖర్చు చేస్తారని దానిలోభాగంగా వివిధ మతాల మధ్య సామరస్యం కుదిరేలా వివిధ కార్యక్రమాలు చేపడతారని కాబట్టి విద్యార్థులు ఈ కార్యక్రమాల ఉద్దేశాన్ని గ్రహించాలని కోరారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఒకటి పిఒ చిట్టిబాబు ఎన్ఎస్ఎస్ రెండు పిఒ ఏ అర్జున ఆధ్వర్యంలో విద్యార్థులు సుమారు ఇరవై వేల రూపాయల విరాళాలు సేకరించారు. వీటిని నేషనల్ ఫౌండేషన్ ఫర్ కమ్యూనల్ హార్మోనీ సంస్థకు పంపుతామని ఎన్ఎస్ఎస్ పిఓలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రేఖ రామారావు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## సామాజిక అవగాహన సదస్సు



హుకుంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త

హుకుంపేట మండలం సంతారి గ్రామంలో శనివారం గిరి జాగృతి అసోసియేషన్ ఆధ్వర్యంలో సామాజిక అవగాహన సదస్సు నిర్వహించామని గిరిజాగృతి అధ్యక్షులు మోర సింహాచలం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. మద్యానికి జూదానికి దూరంగా ఉండి ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలు ప్రజలకు నేరుగా అందుతుందా లేదా అనే విషయాన్ని గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు. మారుమూల ప్రాంతంలో ప్రతి గిరిజన విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత చదువుల అభ్యసించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏసు మహేష్, సత్యనారాయణ, నాగేశ్వరరావు, కార్తీక్ రాజు, భూదేవి, లక్ష్మీ, అమ్మి, గిరిజాగృతి ప్రతినిధులు టి శ్యాంసుందర్, కే.భూషణం, ఎం నూకరాజు, బి.ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి నాయకులు కృషి చేయాలి

### వైసిపి సీనియర్ నాయకుడు రఘునాథ్



హుకుంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త

వైకాపా పార్టీ రానున్న ఎన్నికల్లో ఘన విజయం సాధించే లక్ష్యంతో నాయకులు పని చేయాలని అరకు నియోజకవర్గ సీనియర్ నాయకుడు రఘునాథ్ పేర్కొన్నారు. మండలంలో స్థానిక వైకాపా కార్యాలయం వద్ద మండలంలో సీనియర్ నాయకులుతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలు 2024 సంవత్సరంలో వైకాపా పార్టీ విజయం సాధించి జగన్ మోహన్ రెడ్డి రెండో సారి ముఖ్యమంత్రి అవాలని ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలపై గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన చేయాలని పిలుపు ఇచ్చారు. నాయకులు వైసిపి గెలుపు కొరకు తీవ్ర స్థాయిలో కృషి చేయలని పిలుపునిచ్చారు. మండల నాయకులు జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి నైని సత్తిబాబు, వెంకటరావు, పాత్రుడు, సత్యానందం పాల్గొన్నారు.

## పర్యాటక పోటీలకు దరఖాస్తులు ఆహ్వానం : పర్యాటక అధికారి దాసు

పాడేరు,నవంబర్25, ప్రభాతవార్త

జాతీయ పర్యాటక పోటీలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా పర్యాటక అధికారి దాసు గరికిన తెలిపారు. భారత పర్యాటక మంత్రిత్వ శాఖ గ్రామీణ పర్యాటకం, గ్రామీణ ప్రాంతాలలో బన విభాగం నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని ఆయన చెప్పారు. సంబంధిత రంగాల్లో అనుభవం, ఆసక్తిగల సంస్థలు పూర్తి వివరాలకు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టూరిజం.జివోవి.ఇన్ అనే వెబ్సైట్ను సంప్రదించవచ్చని తెలిపారు. ఉత్తమ గ్రామీణ హెూమ్ పోటీ 2023గా పోటీలను నిర్వహిస్తుందని ఆయన పేర్కొన్నారు. సామాజిక, మౌళిక సదుపాయాల అభివృద్ధిని పెంపొందించడానికి, పర్యాటక లక్ష్యాలను ముందుకు తీసుకువెళ్ళటంపై దృష్టి పెట్టిందని అన్నారు. ఈ పోటీ దశ భారతదేశ గ్రామాల మధ్య పోటీతత్వం, గర్వాన్ని మరింతగా పెంచడానికి ప్రయత్నిస్తుందని వివరించారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పెంపొందించడానికి, పర్యాటకం ద్వారా సాంస్కృతిక, సహజ వారసత్వాన్ని కాపాడటానికి నిబద్ధతతో గ్రామాలను గుర్తించడం లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. గ్రామాల గుర్తింపు ఇతర గ్రామాల మధ్య ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి ఒక ఆదర్శప్రాయమైన నమూనాగా ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఉత్తమ పర్యాటక గ్రామాలు-వారసత్వం, ఉత్తమ పర్యాటక గ్రామాలు-వ్యవ సాయ పర్యాటకం, ఉత్తమ పర్యాటక గ్రామాలు-బాధ్యతాయుతమైన పర్యాటకం,ఉత్తమ పర్యాటక గ్రామాలు-చైతన్యవంతమైన వైబ్రెంట్) గ్రామాలు ఉత్తమ పర్యాటక గ్రామాలు-అడ్వెంచర్ టూరిజం, ఉత్తమ పర్యాటక గ్రామాలు క్రాఫ్ట్, ఉత్తమ పర్యాటక గ్రామాలు-కమ్యూనిటీ ఆధారిత పర్యాటకం, ఉత్తమ పర్యాటక గ్రామాలు వెల్నెస్ మొదలైన అంశాలపై పోటీలు జరుగుతాయన్నారు. పోటీ ప్రధాన లక్ష్యాలు గ్రామీణ పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, గ్రామీణ జనాభా సాధికారతలో పురోగతి, ఆకర్షణ సామర్థ్యాన్ని పెంపొందించడం, గ్రామీణ మార్పును ప్రోత్సహించడం, బహుళ-స్థాయి పాలన, సహకారాలు, కమ్యూ నిటీ భాగస్వామ్యం బలోపేతం చేయడం, అనుసంధానం, మౌలిక సదుపాయాలు, ఆర్థిక వనరులు అందు బాటు, పెట్టుబడిని పెంచడం, అభివృద్ధి, డిజిటలైజేషన్, కొత్త ఉత్పత్తులను అభివృద్ధి చేయడం, విలువ ఆధారిత పెంపు, స్థిరమైన ఆహార వ్యవస్థలు పర్యాటకం మధ్య సంబంధాన్ని ప్రోత్సహించడం. సహజ, సాంస్కృతిక వనరుల పరిరక్షణను పెంచడం. వనరులను బాగా ఉపయోగించుకోవడానికి, ఉద్గారాలను, వ్యర్థాలను తగ్గించడానికి స్థిరమైన పద్ధతులను ప్రోత్సహించడం, జ్ఞానం, సామర్థ్యాలను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యాలు అన్నారు.

### మూల్యాంకన అంశాలు....

పోటీలలో మూల్యాంకనం ప్రధానంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు ఆధారంగా సాంస్కృతిక, సహజ వనరులు, ఆర్థిక స్థిరత్వం, పర్యావరణ సుస్థిరత, పర్యాటకం ప్రాధాన్యత, ఆరోగ్యం, భద్రత, సాంస్కృతిక వనరుల ప్రచారం -పరిరక్షణ, సామాజిక స్థిరత్వం, టూరిజం అభివృద్ధి ఆధారంగా ఇతర రంగాల అనుసంధానం, మౌలిక సదుపాయాలు - అనుసంధానం తదితర అంశాలు ఉంటాయని చెప్పారు. అర్హతా ప్రమాణాలు తక్కువ జనాభా సాంద్రత, 25,000 నివాసులకు మించకూడదు. ప్రసిద్ధ ప్రదేశాలు, పర్యాటక ప్రదేశాలు లేదా ప్రకృతి దృశ్యాలకు నిలయంగా ఉండాలి. వ్యవసాయం, క్రాఫ్ట్, వంటకాలు మొదలైన వాటితో సహాసాంప్రదాయ కార్యకలాపాలను కలిగి ఉండాలి. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టూరిజం.జివోవి.ఇన్ ఆన్లైన్లో పూరించి సమర్పించిన దరఖాస్తులు మాత్రమే మూల్యాంకనం కోసం పరిగణించబడతాయని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తులు ఆంగ్ల భాషలో మాత్రమే ఆమోదించడం జరుగుతుందని అన్నారు.

## కలెక్టరేట్లో కాఫీ స్టాల్ ప్రారంభించిన కలెక్టర్



పాడేరు, నవంబర్25, ప్రభాతవార్త

కలెక్టరేట్ సిబ్బందికి అందుబాటులో కాఫీ, జిసిసి ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చినందున ఈ అవకాశాన్ని కలెక్టరేట్ సిబ్బంది సద్వినియోగం చేసుకొని సమయం ఆదా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సూచించారు. శనివారం కలెక్టరేట్ మేడపై జిసిసి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాఫీ స్టాల్ ను ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ, పని ఒత్తిడితో సతమతమయ్యే సిబ్బందికి కాఫీ మంచి రిలీఫ్ ఇస్తుందని, ఆ సమయంలో బయటకు దూరంగా వెళ్ళకుండా అందుబాటులోనే కాఫీ లభించటం వల్ల వారికి సమయం ఆదా అవటంతో పాటు వ్యయ ప్రయాసల నుండి విముక్తి లభిస్తుందని అన్నారు. అదేవిధంగా జిసిసి ఉత్పత్తులు కూడా అందుబాటు ధరలో ఈ స్టాల్లో లభిస్తున్నందున ప్రత్యేకంగా మార్కెట్కు వెళ్ళాల్సిన అవసరం లేకుండా కార్యాలయం నుండి ఇంటికి వెళ్ళే సమయంలో తీసుకోవటం వల్ల సమయాన్ని సద్వినియోగం చేసుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా జిసిసి ఉత్పత్తులపై ఆరా తీసిన కలెక్టర్... రైతులు తమ కాఫీ పంటను జిసిసికి అమ్మటం ద్వారా లబ్ధి పొందాలని విజ్ఞప్తి చేశారు. మధ్య దళారులను నమ్మి మోస పోవద్దని, ఐటిడిఎ ఆధ్వర్యంలో జిసిసి మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, కాఫీ లైజన్ వర్కర్లు రైతులకు అందుబాటులో సేవలు అందిస్తారని, అనుమానాలను కాఫీ లైజన్ వర్కర్లతో జిసిసి సిబ్బందితో చర్చించి రైతులు లాభపడాలని సూచించారు. కాఫీ కొనుగోలుకు రైతులకు అవసరమైన ఫోన్ నంబర్లను విస్తృత ప్రచారం గావించాలని జిసిసి ఎండి సింహాచలంను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.అంబేద్కర్, కేఆర్ఆర్సి ప్రత్యేక ఉప కలెక్టర్ పి.మురళీకృష్ణ, రెవెన్యూ అసోషియేసన్ ప్రతినిధి తహసిల్దార్ చిన్ని కృష్ణ, ఎపిఎంఐపి పిడి రహీం, జిల్లా పౌరసరఫరాల అధికారి శ్యాం కుమార్. జిసిసి ఎండి సింహాచలం, ఆదివాసి జేఎసి ప్రతినిధి రామారావు దొర, తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వ పథకాలు ద్వారా మారుమూల ప్రాంతాల

## అభివృద్ధే ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వ లక్ష్యం

### వికసిత సంకల్ప యాత్రలో బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక

పాడేరు,నవంబర్ 25,ప్రభాతవార్త



మారుమూల ప్రాంతాల అభివృద్దే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తలపెట్టిన వికసిత సంకల్ప యాత్ర శనివారం పాడేరు మండలం డి.గొందురు సచివాలయంలో వద్ద కార్యక్రమంలో బీజేపీ పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కుడాకృష్ణారావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామ కృష్ణ, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ డ్రోన్ తీరు తెన్నులు దానివల్ల తోటలులో డ్రోన్ ద్వారా పిచికారీ చేసే విధానంపై డ్రోన్ ఎగురవేసి చూపారు డ్రోన్ ద్వారా త్వరితగతిన పురుగుమందు, తోటలో డ్రోన్ ద్వారా పిచికారీ ఎకరానికి 5నిముషాలలో పిచికారీ చేసుకోవచ్చు అని డ్రోన్ ప్రతినిధులు తెలిపారు. అనంతరం సంకల్ప యాత్ర ర్యాలీలో పాల్గొన్నారు. బిర్సాముండా, అల్లూరి సీతారామరాజు జోహార్ జోహార్లు అంటూ వారి ఆశయాలు అందరూ కృషి చేయాలని నినాదాలు చేశారు. జిల్లాలో జరుగుతున్న వికసిత సంకల్పయాత్ర విజవంతంగా జరుగుతోందని సంతృప్తి వ్యక్తం చేశారు. మారు మూల ప్రాంతాల ప్రజలు అధికారుల వద్దకు రాలేక పోయినప్పటికి అధికార యంత్రాంగమే వారి వద్దకు వెళ్లి ప్రజలకు అవసరమైన సేవలు అందించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. గొందురు గ్రామంలో ఏర్పాటు చేసిన వికసిత సంకల్ప యాత్ర సమావేశంలో ఆయన ఈ సందర్భంగా ఆయన బీజేపీ నేతలు మాట్లాడుతూ మాట్లాడుతూ 2047 నాటికి దేశం సంపూర్ణ అభివృద్ధి చేయడానికి ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కేంద్ర ప్రభుత్వం కృ షి చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో వికసిత సంకల్ప యాత్ర జరుగుతోందన్నారు. ప్రభుత్వ పథకాలు పేదలకు అందాలన్నారు. ఉజ్వల పథకం, వైద్య సేవలు ప్రజలకు అందాలన్నారు. అరోగ్యశ్రీ, సామాజిక పింఛన్లు, పథకాలు అందని వారు వికసిత సంకల్ప యాత్రలో అర్హులైన లబ్దిదారులు పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గిరిజన తెగలు కు కనీస సౌకర్యాలు వసతుల కల్పన హర్ ఘర్ నల్-సే-జల్ పథకం కింద1.25 కోట్ల మందికి పైగా గిరిజనులకు లబ్ధి, స్వచ్ భారత్ మిషన్ కింద గిరిజనులు కోసం సుమారు 1.5 కోట్ల మరుగుదొడ్ల నిర్మాణం, ప్రధానమంత్రి అవాస్ యోజన కింద 50 లక్షల మందికి పైగా గిరిజనులు ప్రయోజనం, పిఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద సుమారు 1 కోటికి పైగా గిరిజన కుటుంబాలకు లబ్ధి చేకూరిందని వారు తెలిపారు. అదేవిధంగా మారుమూల ప్రాంతాల్లో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన రోడ్లు నిర్మాణం బీజేపీ ప్రభుత్వంలో జరిగాయని పాడేరు మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతుందని వచ్చే ఏడాదికి క్లాసులు ప్రారంభం కానున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొందురు పంచాయతీ ప్రజలు సచివాలయం సిబ్బంది వైద్యులు నర్సులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అండర్-14 ఫుట్బాల్ విభాగంలో హెూసన్నా పాఠశాల విద్యార్థిని ఎంపిక



అడ్డతీగల, నవంబర్ 25,ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్-14 ఫుట్బాల్ విభాగంలో రంపచోడవరం డివిజన్ అడ్డతీగల మండలం వేటమామిడి హెూసన్నా హైస్కూల్ విద్యార్థిని చెదల విజయ రాష్ట్ర స్థాయిలో స్థానం సంపాదించిందని పాఠశాల ప్రిన్సిపాల్ ధన సందీప్ తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తరపున భీమిలి విశాఖపట్నంలలో ఈనెల 21 నుండి 24 వరకు జరిగిన ఫుట్ బాల్ క్రీడలో పాల్గొన్నదని తెలిపారు. హెూసన్నా హైస్కూల్లో చెదల విజయ 8వ తరగతి చదువుతుందని తెలిపారు. విద్యార్థినిని పాఠశాల ప్రిన్సిపాల్ ధన సందీప్, డైరెక్టర్ డేనియల్ సందీప్, పిఈటి సుందరం, ఉపాధ్యాయులు అభినందించారు.

## చల్లతోగులో గిరిజనుల ఇళ్ళు దగ్ధం చేసిన వారిపై విచారణ జరపాలి

చింతూరు, నవంబరు 25, ప్రభాతవార్త



చింతూరు మండలంలోని చల్లతోగు గిరిజన గ్రామంలో పోడు భూములు సాగు చేసుకున్న గిరిజనుల ఇళ్లను కాల్చివేసి వారిపై దాడులు చేసిన ఫారెస్ట్ అధికారులపై సమగ్ర విచారణ జరిపి అధికారులపై చర్యలు తీసుకోవాలని చింతూరులో బిజెపి ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య మాట్లాడుతూ గత 25 ఏళ్లుగా సాగు చేస్తున్న చల్లచోగు గ్రామంలో 27 కుటుంబాల ఇళ్లను కూల్చి కాల్చివేసిన ఫారెస్ట్ అధికారులను సస్పెండ్ చేయాలని, అలాగే ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ చట్టం ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై జిల్లా అధికారులు చొరవ తీసుకొని గిరిజనులకు పట్టాలివ్వాలని కోరారు. ఆర్వోఎఫ్ ఆర్ సర్వే రిపోర్ట్ను బయటపెట్టి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో జామాయిల్ స్థానికులు పంట వేయగా ఆ బొమ్మలను అటవీ శాఖ వారు స్వాధీనం చేసుకున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో పోడు భూములపై పట్టాల కోసం ఉధృతంగా ఉద్యమాలు చేస్తామని పేర్కొన్నారు. పట్టాల గురించి బిజెపి కేంద్ర రాష్ట్ర కమిటీలకు తెలియజేశామన్నారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి నోముల రామారావు చింతూరు మండల కన్వీనర్ రమణారెడ్డి (చిట్టిబాబు) సవలం ముత్తయ్య సొడి వెంకటరమణ వెట్టి చంద్రయ్య, సవలం దుర్గ మీడియం జోగ్గయ్య రాయ వెంకమ్మ పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన మధుచందన



మోతుగూడెం, నవంబర్ 25, ప్రభాతవార్త

జాతీయ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన మధుచందన నవంబర్ 23 నుంచి 25 వరకు కర్నూల్లో జరిగినటువంటి 67వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్లో చింతూరు కస్తూర్బా గాంధీ విద్య కళాశాలలో చదువుతున్న గుత్తుల మధు చందన, యు-17, విభాగం-81 కేటగిరిలో గోల్డ్ మెడల్ సాధించడమే కాకుండా డిసెంబర్ నెలకారు బీహార్లో జరిగేటటువంటి 67వ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు తోటి విద్యార్దులు ప్రజా ప్రతినిధులు తదితరులు చందనకు అభినందనలు తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగపరుచుకోండి

మాడుగుల, నవంబర్ 25, ప్రభాతవార్త



దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు అన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగపరుచుకోవాలని ఎండిఓ పిఎస్ఎల్వీ మీనా కుమారి విజ్ఞప్తి చేశారు. జన జాతీయ గౌరవ దివాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం నుంచి మాడుగుల మండలంలో వికసిత భారత సంకల్ప యాత్ర కార్యక్రమాలను ప్రారంభించారు. సందర్భంగా మాములు మండలంలో మాడుగుల మండలం గోటివాడ అగ్రహారం, చింతలూరు గ్రామ పంచాయతీలలో నిర్వహించిన వికసిత భారత సంకల్ప యాత్ర కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అన్ని శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ పథకంల గురించి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించారు. అలాగే ఆయుష్మాన్ భారత్ కార్డ్స్ పంపిణీ చేశారు. ప్రధానమంత్రి ప్రసంగం ప్రజలకు వినిపించారు. అలాగే అన్ని శాఖల స్టాల్స్ ఏర్పాటు చేశారు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు టివి రాజారాం, గ్రామ సర్పంచ్ నందరపు మంగమ్మ, ఎంపీటీసీ ఆర్లి మాధవి, డిఎల్డిఓ ముప్పల ఉదయ్శ్రీ, తహశీల్దార్ పివీ రత్నం, హౌసింగ్ దిగి డివి డిఎస్ఎన్ రాజు, ఏఈ ఎం.సూరిబాబు, అగ్రికల్చర్ ఆఫీసర్ ఎం.వాసుదేవ రావు, సిడిపిఓ సిహెచ్ శ్రీదేవి ఏబీఎన్ సిహెచ్ అప్పల నర్సమ్మ, మెడికల్ ఆఫసర్ ఆర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.


## డిగ్రీ కళాశాలలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



చోడవరం, నవంబర్ 25, ప్రభాతవార్త

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సినియర్ లెక్చరర్ సత్యవతి, ఎన్ఎస్ఎస్ పిఓలు డా.రత్న భారతి, డి.మాల్యాద్రి, డిపార్ట్మెంట్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ హెూమానిటీసి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగం ప్రాముఖ్యతని దాని ప్రాధాన్యతను రాజ్యాంగ ముసాయిదా కమిటీనాయకులు చేసిన సేవలను స్మరించుకొని 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆవిష్కరించుకుని పారి పాలన సాగించడం జరిగినది అని ప్రముఖులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ ప్రవేశికను విద్యార్థులు అధ్యాపక బృందంచేత పలికించి ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో తెలుగు హెచ్వోడి సిహెచ్ జ్యోతి, హిందీ హెచ్వోడి సూర్యవతి, రామలక్ష్మి, సరస్వతి, ఎస్ఎం రఫుద్దీన్, జి.వెంకటేష్, నారాయణ మూర్తి, ఏ కృష్ణారావు, లక్ష్మీ మంగమ్మ పాల్గొన్నారు.

## నాదేండ్లను కలిసిన పివీఎస్ఎన్



చోడవరం, నవంబర్ 25, ప్రభాతవార్త

విశాఖ మత్స్యకారుల సభకు విచ్చేసిన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ని శనివారంచోడవరం జనసేన పార్టీ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఈ సమా వేశంలో నియోజకవర్గంలో క్రమం తప్పకుండా జరుగుతున్న పార్టీ కార్యక్రమాల గుర్చి వారికి తెలియచేయుట జరిగిందని, ముఖ్యంగా రైతుల సమస్యలు, రోడ్ల అధ్వాన్న స్థితిపై ప్రజా పక్షాన జనసేన చేస్తున్న పోరాటాలపై వివరించడం జరిగిందని, ఎన్నికలు సమీపిస్తున్న ఈ తరుణంలో జనసేన తెలుగుదేశం విజయం సాధించే దిశగా మరింత దృఢంగా కష్టబడి పనిచెయ్యాలని ఆయన సూచించారని, అధికారంలోకి వచ్చాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చెయ్యడానికి అవసరమగు కార్యాచరణ రూపొందించి ప్రజలకు తెలియచేసి వారి మద్దతు పొందాలని ఆయన సూచించినట్లు తెలిపారు.

## రాష్ట్రంలో రాజారెడ్డి పాలన పోవాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

### యలమంచిలి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త ప్రగడ నాగేశ్వరరావు

మునగపాక, నవంబర్ 25, ప్రభాతవార్త



మండలంలో వెంకటాపురం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మినీమహానాడులో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు మరింత లబ్ధి చేకూరుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తారని అన్నారు. నిరుద్యోగులకు నెలకు నిరుద్యోగ భృతి కింద రూ.3వేలు ఆర్థిక సాయం అందిస్తారని అన్నారు.బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పిస్తారని అన్నారు. జిల్లా పరిధిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారని, దీపం పథకం కింద ప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తారని అన్నారు.రాబోవు ఎన్నికల్లో ప్రజలు తెలుగుదేశం పార్టీకి మరి చంద్రబాబునాయుడు పట్టం కట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి కడియం అనురాధ, క్లస్టర్ ఇంఛార్జి మొల్లెటి సత్యనారయణ, రేబాక మాలతి, చిన్ని దేవి, కడియం నరేష్, కడియం సతీష్, బలిరెడ్డి రమేశ్, మండల ఐటీడీపి ఇంఛార్జి శరగడం యోగి నాగేశ్వరరావు, పూసల సత్యానారాయణ, యూనిట్ ఇంచార్జ్ బొడ్డేడ మహేష్, పొలమరశెట్టి మురళి, కర్రి అప్పారావు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం



నర్సీపట్నం నవంబర్ 25, ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం డిపార్టుమెంట్స్ ఆఫ్ ఆర్ట్స్ సంయుక్తంగా భారత రాజ్యాంగ దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ ఎన్.ఎస్.కృష్ణ మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగం అవశ్యతను వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన డిజిటల్ క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్. సురేష్ బాబు, ఎం. కొండలరావు, జి.చెంచుబాబు, డా.కె.నారాయణరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్యవంతమైన ఆధ్యాత్మికత్వాన్ని లోకానికి అందించే చోటు 'శంబలనగరి'




శ్రీకాకుళం, నవంబర్ 25 ప్రభాతవార్త

అఖండ భారతదేశంలో ఎక్కడా లేని విధంగా గాయత్రి తపస్వి, తపస్సు చేస్తున్న ప్రాంగణంలో ఈ నెల 27 నుంచి కార్తీక పౌర్ణమి సోమవారం నాడు 40 అడుగుల ఎత్తున 300 కేజీల గోవు నెయ్యి, 300 మీటర్ల వత్తితో 9 కేజీల కర్పూరంతో 15 రోజులు నిరాటంకంగా వెలిగే విధంగా ఆకాశ దీప ఏర్పాట్లుకు సిద్ధం చేశారు. ఆకాశదీపం వెలిగించే ముందు 45 మంది పెళ్లికాని యువతుల చేతుల మీదుగా నెయ్యి దీప ప్రమిదలతో గాయత్రి మందిర ప్రదక్షిణలు అనంతరం ఇక్కడ ఉన్న తపస్వి వారికి అనుంధానమైన భారతీయ హైందవ సనాతన వేదాంత గాయత్రి తపస్విలు 8,23,543 రి తపస్సు (ఋషులు) చైతన్యం లోకానికి, సమాజానికి అందజేయడం వలన సమాజంలో ఉన్న స్వార్థం, అహం, ఉనికి తగ్గాలని ప్రతి ఒక్కరూ తపన, ధర్మం, త్యాగంతో వారి వారి ధర్మాలను నెరవేర్చుకోవాలనేదే ముఖ్య ఉద్దేశ్యం. ఆ రోజు మధ్యాహ్నం 10 వేల మందికి భోజన ప్రసాదాలు, సాయంత్రం దీప దర్శనానికి విచ్చేసిన వారికి ప్రసాద వితరణ ఏర్పాట్లు పూర్తయ్యాయని నిర్వాహకులు తెలిపారు. పూర్వాపరాల్లో వెళితే ధ్యానం నాన్న గారు లక్షా ఎనభై వేల మందికి క్రియా యోగాలో సంపూర్ణ శిక్షణ ఇచ్చి 40రోజులు మంచినీరుతో 160 రోజులు కాకరకాయ జ్యూస్‌తో 120 రోజులు పంచాగ్ని జీవన ఔషదంతో అనేక కఠిన ప్రయోగాలు చేస్తూ 48 సార్లు హిమాలయాల్లో ప్రతి సారి కనీసం 40 రోజులు తేనె, మంచినీరు మాత్రమే తీసుకుంటూ ఉపవాసం, ఉపాసనతో తపస్సు చేశారు. వీరు 6 నెలల 6 రోజులు ఒట్టి నీరు తేనెతో ఉండడం పీక్ దశ. సుమారు 2 లక్షల పేజీల ఆధ్యాత్మిక అనుభూతులు రాసారు. 20వేల ఆధ్యాత్మిక చిత్రాలు, 10వేల ఆధ్యాత్మిక ఆణిముత్యాలు రాసారు. 6 నెలల 6 రోజులు తపస్సులో నిరంతరం గాయత్రి (రెండు శ్వాసలు నాభి నుంచి ముక్కు వరకూ సమానమవ్వడం) జరిగిన తపస్వి ఉండటం తెలుగు రాష్ట్రాల వారి అందరి అదృష్టం. గత 15 సంవత్సరాలుగా మౌనం, 5 సంవత్సరాలు నుంచి అజ్ఞాతంగా ఉంటూ

## కార్తీక పౌర్ణమి ఆకాశదీపం విశేషం

రోజుకు మూడు లీటర్ల కషాయంతో సమస్త విశ్వాన్ని దర్శిస్తూ, ఆ చైతన్యాన్ని గాయత్రి మాత విగ్రహంలో నింపుతున్నారు. రోజుకు లక్ష మంఇ తాకినా తపస్సు చైతన్యం తరగదు. ఇక్కడ ఉన్న తపస్వీలందరూ నిరంతరం దైవం (ఆ పరమాత్మ సత్యం)తో మమైకమై ఉండి ఇక్కడకు వచ్చిన వారందరినీ బిడ్డలుగా స్వీకరిస్తారు. అందుకే ఇక్కడ ఆధ్యాత్మిక తండ్రి, ఆధ్యాత్మిక బిడ్డల బంధంతో అనుసంధానమై బిడ్డల కష్టాలు, నష్టాలకు తపస్సు చింతనతో ఒరడిల్లిన వారు అనేక మంది ఉన్నారు. ఈ ప్రాంగణంలో 9 అడుగులు ఎత్తు, 1800 కేజీల పంచలోహ గాయత్రిమాత మందిరం, 999 కేజీల గ్రానైట్ శివలింగం (ఊర్ధ్వ ఉధాన పశుపతి నాథ్ ఆలయం), నాలుగు కిలోమీటర్ల వరకు శబ్దం వినిపించే 333 కేజీల గంట, మనిషి వెన్నెముకలో గల నాడీ వ్యవస్థల చక్రాలుకు అనుసంధానింపబడే విధంగా ఏడు జీవనదుల నుంచి తెచ్చిన సాలగ్రామ శిలలతో ఏర్పాటు చేసిన శక్తిపీఠం, సృష్టి, స్థితి, లయకు అనుగుణంగా వినాయకులు, సరస్వతిదేవి, విష్ణువు-లక్ష్మి, శివుడు-పార్వతీ దైవాల విగ్రహాలు, తులసి, వేంకటేశ్వరస్వామి-పద్మావతి అమ్మవార్లు, రాముడు-కృష్ణుడు, తపస్వి కుటీరాలులో గల విగ్రహాల చేతులు అభయహస్తాలతో కాకుండా కృతయుగంలో దైవ విగ్రహాలు అరచేతులు ఆకాశం చూస్తుంటే సందర్శకుల చేతులను ఆయా విగ్రహాలు చేతులపై ఉంచి చైతన్యాన్ని స్వీకరించే విధంగా ఉంచారు. బ్రహ్మ కడిగిన విష్ణు పాదాలను అభిషేకించే వీలు ఓ ప్రత్యేకం. ప్రతి ఒక్కరూ ప్రవేశంలోనే ఉంచిన గోవులకు అక్కడే ఏర్పాటు చేయబడ్డ ఆకుపచ్చ గడ్డిని తినిపించి, గోవులను నిమిరి కొంత సేపు గడిపి లోపలకు రమ్మంటారు. ఋషి చైతన్యం సంపూర్ణంగా గోవులలో ఉంది. ఓ చైతన్యంతో ఉండడం వలన అక్కడ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంలో మమైకమవుతారనడంలో సందేహం లేదు. సందర్శకులు కొబ్బరికాయలు, పూలు, పళ్లు దీపాలు, దూపాలు, ధనకానుకలు హుండీలు నిషేదించారు. వట్టి చేతులతో రండి దైవశక్తితో వెళ్లండి. మౌనంగా ఉండి తపస్సు చైతన్యాన్ని అనుభూతి చెందండి అనే వీరి సూక్తికి నూరు శాతం పరిపూర్ణంగా ఉంది. ఇక్కడ అన్ని విగ్రహాలు ఎంత సేపు అయినా తాకి ఉండవచ్చు. రోజూ వచ్చిన వారికి ఋషి సంప్రోక్షణ (జల, వాయు, అగ్నితో భూమి, ఆకాశం సాక్ష్యంగా) ఎక్కడా లేనటువంటిది ఇక్కడ ప్రత్యేకంగా నిర్వహించుతున్నారు.

# భట్రాజుల గుప్పెట్లో బంగ్లా..!

## బొంకుల దిబ్బ బాతా ఖానీ

(విజయనగరం-ప్రభాతవార్త ప్రతినిధి)

విజయనగరం తెలుగుదేశం పార్టీకి తెగులు సోకింది. ఈ తెగులుతో తెలుగు తమ్ముళ్లు క్రమశిక్షణ తప్పుతున్నారు. తెలుగు అన్నయ్యలు తప్పటడుగు వేస్తున్నారు. ఏం జరుగుతోందో, ఎందుకు జరుగుతోందో అడిగే వాడు లేడు..చెప్పేవాడు అంతకంటే లేడు...దీంతో ఈ జాడ్యం మరింత పెరిగిపోయింది. డిసిప్లిన్‌కి మారుపేరుగా చెప్పుకునే అశోకుడి బంగ్లా ఇప్పుడు ఇన్ డిసిప్లిన్‌కి కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది. పర్యవేక్షణా లోపం, నాయకత్వ లేమితో బంగ్లాలో పరిస్థితి గాడి తప్పింది...తదనుగుణంగానే నియోజకవర్గంలో పార్టీ బలంతో పాటు అశోకుడి ప్రాభవం కూడా తగ్గుతోంది. సాక్షాత్తూ బంగ్లాలోనే గ్రూపు రాజకీయాలు "మూడు పువ్వులు-ఆరు కాయలు"గా విరాజిల్లుతున్నాయి. తెలుగు అన్నయ్యలు తమకి తాము సామంత రాజుల్లా ఫీలయిపోతూ ఒకరి మీద ఒకరు ఆధిపత్యం సాధించేందుకు "కడుపులో కత్తులు పెట్టుకుని కౌగలించుకుంటున్న" చందంగా వ్యవహరిస్తున్నారు. ఒకడైతే అపరిచితుడు టైపులో డ్యూయల్ రోల్ పోషిస్తూ బంగ్లాని షేక్ ఆడించేస్తున్నాడు..అసలు సిసలైన వాళ్ళకి చెప్పాల్సినవి చెప్పకుండా మింగేస్తూ జోరీగలా చెవిన ఇల్లుగట్టుకుని పోరుతూ ఏవేవో నూరిపోస్తున్నాడు..ఓ పక్క భట్రాజు వేషం వేస్తూనే...మళ్ళీ అంతలోనే..అంతకు మించి అనే టైపులో తనను తాను చక్రవర్తిలా ఊహించుకుంటూ అంతా నా ఇష్టం అంటూ బంగ్లాని శాసిస్తున్నాడు..టౌన్ కమిటీ అయినా మండల కమిటీ అయినా పేరుకి మాత్రమే..నగరాధ్యక్షుడైనా, మండలాధీశుడైనా ఈయన ఆజ్ఞ లేనిదే అడుగు తీసి అడుగు వెయ్యరు...ఆఖరికి మీడియాకు పంపించే ప్రెస్ నోట్ అయినా, ఫొటోలైనా, ప్రెస్ నోట్‌లో పేర్లయినా ఆయన కనుసైగతో జరగాల్సిందే...అంతెందుకు ?..బంగ్లాలో చెట్ల కింద ఎవరు కూర్చుంటున్నారు, ఎవరు ఎవరితో మాట్లాడుతున్నారు, ఏం మాట్లాడుతున్నారనేది తెలుసుకోవడం కోసం ఈయన ప్రత్యేకంగా ఓ నిఘా వ్యవస్థని కూడా ఏర్పాటు చేసుకున్నాడని సాక్షాత్తూ బంగ్లాలోనే తెలుగు తమ్ముళ్ళ మధ్య రగులుతున్న టాక్...ఇంతా చేస్తే ఈయన మండల స్థాయి నాయకుడూ కాదు..పట్టణ స్థాయి నాయకుడూ కాదు..నియోజకవర్గ స్థాయి నాయకుడు అంతకంటే కాదు..కానప్పుడు ఆయనకింత అవసరం ఏమొచ్చింది, ఎందుకొచ్చిందనేదే తమ్ముళ్ళ మధ్య బర్నింగ్ టాపిక్..ఇంతా చేసి అతగాడు సాధించేది, శోధించేది ఏంటనేది క్వశ్చన్...

### తమ్ముళ్ళ కీచులాటలు...

ఆ మధ్య కంది మురళీ నాయుడు-భరత్ సాక్షాత్తూ చెట్ల కిందే అందరి సమక్షంలోనే పెద్ద పెద్ద అరుపులు, కేకలతో వాదులాడుకున్నారు...ఈ మధ్య ప్రసాదుల ప్రసాద్- కంది మురళీ నాయుడు అందరి ఎదుటే ఏకంగా రోడ్ల మీదే అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్‌తో ఒకరినొకరు తిట్టుకున్నారు..ఈ రెంటికీ మధ్య ఓ పత్రికా ప్రతినిధి మీద గంటా రవి-భరత్ తదితర వంది మాగధులు దురుసుగా ప్రవర్తించారు. ఇది పోలీసుల వరకూ కూడా వెళ్ళింది. తాజాగా మాడుగుల భానుపకాష్ పెట్టిన ఓ పోస్టింగ్ పార్టీ గ్రూపులో ప్రకాష్-వేచలపు శ్రీను మధ్య పెద్ద యుద్ధానికే దారితీసింది...నిన్నటికి నిన్న ప్రసాదుల ప్రసాద్ 31వ వార్డు అధ్యక్ష, కార్యదర్శులతో జరిపిన సంవాదం తమ్ముళ్ళు, అన్నయ్యల మధ్య వివాదాలకు మరింత ఆజ్యం పోసింది...ఇంత జరుగుతుంటే..నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అదితి గజపతి రాజు ఆ హోదాలో ఏం చేస్తున్నట్టు ?...ఇక్కడ కాకుండా ఇంకెక్కడో ఉంటున్న ఆమె సంగతి కాసేపు పక్కన పెడితే..అక్కడో, ఎక్కడో, ఇంకెక్కడో కాకుండా ఇక్కడే ఉంటున్న ఆమె తండ్రి, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, పార్టీకి పెద్ద దిక్కు



అశోకుడు ఏం చేస్తున్నట్టనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగిలిపోయింది..

### ఇంతకీ ఆమె పోస్టింగ్‌లో ఉన్నట్టా..లేనట్టా ?

నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా అదితి గజపతి రాజు కొనసాగుతున్నారా లేదా అనే సందేహంతో తెలుగు తమ్ముళ్ళ మాడు పగిలిపోతోంది..నిరాడంబరంగా ఉండాలని తన తండ్రి పాఠం నేర్పారంటూ చిలక పలుకులు పలుకుతున్న అదితి గజపతి రాజు...ఆయన చాతుర్యాన్ని, రాజకీయ వారసత్వాన్ని, పూసపాటి వంశీయుల ఆచార వ్యవహారాల్ని, పార్టీ పరంగా ఇన్‌ఛార్జ్ హోదాలో పాటించాల్సిన పద్ధతుల్ని, బాధ్యతల్ని ఎందుకు అనుసరించడం లేదో తెలియక తమ్ముళ్ళు, అన్నయ్యలు జుత్తు పీక్కుంటున్నారు..ఎందుకూ అంటే ఇందుకూ అని కూడా అనేకానేక సంఘటనలు ఉటంకిస్తున్నారు..తండ్రి అశోకుడి పుట్టిన రోజుకీ ఆమె రాలేదు...తల్లి లాంటి పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు జైలు పాలై కష్టాల్లో ఉన్నప్పుడు కూడా ఇక్కడికొచ్చి ఒక్కటంటే ఒక్క కార్యక్రమంలో కూడా పాల్గొనలేదు..కనీసం రాజమండ్రి వెళ్ళి భువనేశ్వరిని గానీ ప్రస్తుతం హైదరాబాద్‌లోనే ఉన్న చంద్రబాబుని పరామర్శించలేదు.. ఇంటి ఇలవేల్పు పైడితల్లి అమ్మవారి సిరిమాను సంబరం నాడు కూడా కనిపించలేదు...తమ భవిష్యత్తుకి ష్యూరిటీ ఇచ్చి నడిపించేది నాయికా లేక నాయకుడో తెలియక చెట్లూ పుట్లూ పట్టుకుతిరుగుతున్నా పట్టించుకోవడం లేదు...అయితే, యాధృచ్ఛికమో లేక ఇంకోటో తప్పు అని కాదు గానీ తన పుట్టిన రోజు మాత్రం ఇక్కడే జరుపుకొన్నారు..ఇదంతా ఏంటో దేనికి సంకేతమో ఎలా అర్థం చేసుకోవాలో తెలియక తమ్ముళ్ళు, అన్నయ్యలు తెగ నలిగిపోతున్నారు..బంగ్లాలో, పార్టీలో కనిపిస్తూ ఇంత జరుగుతుంటే కనిపించకుండా ఇంకెన్ని జరిగిపోతున్నాయోనని కుత కుతలాడిపోతున్నారు..ఈ తతంగాన్నంతా కళ్ళారా చూస్తూ, చెవులారా వింటూ అసలు సిసలైన రాజకీయం నెరపుతున్న వీరభద్రుడు వచ్చే ఎలక్షన్లలో ఇంకెన్ని విన్యాసాలు చేస్తాడోనని అంతర్మథనానికి గురవుతున్నారు..

### చిద్విలాసంగా అశోకుడు...

కొసమెరుపు ఏంటంటే....జరుగుతున్న భాగోతమంతా అశోకుడికి కూడా బాగా తెలుసట. జరుగుతున్న భాగోతాన్ని చిద్విలాసంగా చూస్తున్న ఆయన సరైన స్ట్రోక్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారట...బంగ్లాతో పాటు జిల్లా రాజకీయాన్ని అవపోసన పట్టిన ఆయన సరైన టైమ్ కోసం వేచి చూస్తున్నారని ఆయన అనుంగు అనుయాయులు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు.. బంగ్లాలో, పార్టీలో సదరు భట్రాజుల ఓవర్ యాక్షన్ శృతి మించి పాకాన పడుతోందని చెబుతున్న తమ్ముళ్ళు ఏదో ఒక రోజు బ్రహ్మాండం బద్దలైనట్టు తాము కూడా బరస్ట్ అవడం ఖాయమని బల్ల గుద్ది మరీ చెబుతున్నారు. అయితే, కేవలం అశోకుడి కోసం ఇదంతా భరిస్తున్నామని అంటున్న తమ్ముళ్ళు ఆయన నిర్ణయం కోసం కళ్ళల్లో వత్తులు వేసుకుని మరీ నిరీక్షిస్తున్నారు..

# పార్వతీపురం మన్యం విజయనగరం వార్త

## తోటపల్లిలో ప్రత్యేక పూజలు



గరుగుబిల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త

కార్తీకమాసం రెండవ శనివారం శ్రీ స్వామి వారి దేవస్థానం నందు విశేష పూజలు ఆలయ అర్చకులు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి వి.వి.సూర్యనారాయణ అన్ని ఏర్పాట్లు చేశారు. తదుపరి దర్మ ప్రచార కార్యక్రమంలో భాగంగా కోలాటం భక్త బృందంచే నిర్వహించబడిన అమరనాద్, కల్పన దంపతులచే నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ మర్రాపు సత్యనారాయణ, దర్మకర్తల మండలి సభ్యులు గంటెడ సింహచలంనాయుడు, కుసుమూరు సాగర్, గౌరీశంకర్ పాత్ర పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ఎందుకు కావాలంటే కార్యక్రమం



బిలిజిపేట, నవంబర్ 25 ప్రభాతవార్త

ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ఎందుకు కావాలంటే కార్యక్రమంలో మండలంలోని రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్ పర్యటనలో భాగంగా అరసాడ, పదయవలస, నారాయణపురం గ్రామాల్లో పర్యటన జయప్రదమైంది. పర్యటనకు ప్రసన్నకుమార్‌ను గ్రామాల్లో స్వాగతిస్తూ అందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ సంక్షేమ అభివృద్ధి రెండు కళ్లలాగే చేస్తూ రాష్ట్రంలో విద్యార్థుల చదువు బాధ్యతను తీసుకుంటూ అమ్మఒడి ఫీజు రీయాంబర్స్‌మెంటు లాంటి కార్యక్రమాలు రైతులకు రైతుభరోసా లాంటి కార్యక్రమాలతో పాటు మహిళలకు ఆసరా, చేయూత లాంటి ఎన్నో సంక్షేమ కార్యక్మాలు అందిస్తున్న ప్రభుత్వం వై.ఎస్‌జగన్ ప్రభుత్వం మాత్రమేనని తలుపుతూ ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్‌లో కూడా కొనసాగాలని అందుకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మళ్ళీ కొనసాగాలని గ్రామాల్లో పాదయాత్ర చేస్తూ అందరికీ వివరించమైందన్నారు. అరసాడ ఎంపిటిసి గ్ల ప్రభావతిరాజు, మాజీ సర్పంచ్‌లు పాపినాయుడు, జగదీష్, నారాయణపురం మాజీ సర్పంచ్ ప్రసాద్, పదమయవలస వైస్ సర్పంచ్ అప్పలనాయుడు, వెంకటరమణ, బలిజిపేట వర్తక సంఘ ప్రముఖులు పట్నాల శ్రీనివాస్ పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాపర్టీ ఎక్స్‌ప్రో షో



విజయనగరం అర్బన్, నవంబర్ 25 ప్రభాతవార్త

భవన నిర్మాణ ప్రక్రియలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తెచ్చే ప్రయత్నంలో క్రెడాయి సంస్థ మరో అడుగు ముందుకు వేసింది. ప్రాపర్టీ ఎక్స్‌ప్రో పేరిట మూడు రోజుల పాటు పట్టణంలో భారీ ప్రదర్శనను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. ఈ మేరకు శనివారం ఎస్.వి.ఎన్.లేక్‌ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కార్యక్రమాలను క్రెడాయి సంస్థ చైర్మన్ సుభాష్‌చంద్రబోస్ వెల్లడించారు. ప్రతీ సంవత్సరం ప్రాపర్టీ ఎక్స్‌పో పేరిట ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామని, అయితే కరోనా నేపథ్యంలో రెండేళ్ళ పాటు వాయిదా వేయడం జరిగిందన్నారు. మళ్ళీ ఈ సంవత్సరం స్థానిక లీ ప్యారడేజ్‌లో ఈ నెల 26 నుంచి మూడు రోజుల పాటు ప్రదర్శనను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటిలో సుమారు 250 వరకు స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. 75 మందికి భవన నిర్మాణ సంస్థలకు చెందిన ప్రతినిధులు, బ్యాంకర్లు పాల్గొంటారని చెప్పారు. కొత్తగా ఇళ్లు నిర్మించుకునే వారు తాము ఏర్పాటు చేస్తున్న ప్రదర్శనకు వచ్చినట్లయితే భవన నిర్మాణాలపై సంపూర్ణ అవగాహన కలుగుతుందన్నారు. నూతన విధానంలో భవన నిర్మాణాలు, సామాగ్రి కొనుగోలుకు అవకాశం ఉంటుందన్నారు. నగర ప్రజలందరూ ప్రాపర్టీ ఎక్స్‌కో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్రెడాయి ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుల సమస్యలను పరిష్కరించాలి




విజయనగరం అర్బన్, నవంబర్ 25 ప్రభాతవార్త

మాజీ సైనికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని నేతాజీ మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు పి.గుణాకరరావు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక కె.ఎల్.పురంలో ఉన్న యూత్ హాస్టల్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజులరేగలో మాజీ సైనికులకు సంబంధించి 15 ఎకరాల్లో నిర్మించాల్సిన ఇళ్ల స్థలాలు నేటికీ కొలిక్కి రాలేదన్నారు. ఫ్యామిలీ పింఛన్, వీరనారీ పింఛన్లకు సంబంధించి కరస్పాండెంట్ సకాలంలో జరగని కారణంగా తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయంలో ఉండటం వల్ల మా మాజీ సైనికుల పనుల విషయంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారన్నారు. తమిళనాడు తరహాలో సైనిక బోర్డులు ఎక్కువగా మాజీ సైనికుల్ని ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. తమ సైనిక సంఘ సభ్యులకు ఇతర సంఘ సభ్యులతో ఎటువంటి బేదాభిప్రాయం లేవని మాజీ సైనికుల సంక్షేమమే ముఖ్యమన్నారు. సంక్షేమ అధికారిపై గాని తాము ఎటువంటి అనుచిత వ్యాఖ్యానాలు చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిదులు అడపా శంకరరావు, పూర్ణచంద్రరావు, శివకుమార్, ప్రకాశరావు, హరినాద్, మన్మధరావు, యేసుదాసు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలకు విజయనగరం జిల్లా పుట్టినిల్లు



విజయనరం అర్బన్, నవంబర్ 25 ప్రభాతవార్త

క్రీడలకు విజయనగరం జిల్లా పుట్టినిల్లు అని స్థానిక కస్పాహైస్కూల్‌లో పని చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు గోపాల్ పేర్కొన్నారు. శనివారం ఈ నెల 26 నుంచి 28 వరకు గుంటూరు జిల్లా నరసారావుపేటలో జరగబోయే రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ బాలబాలికల ఖోఖో పోటీలకు క్రీడాకారులను సన్నద్ధం చేశారు. ఈ రోజు క్రీడాకారులు నరసారావుపేట పంపించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని తెలిపారు. క్రీడాకారుల ప్రతిభ నిరూపించి జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



మక్కువ, నవంబర్ 25 ప్రభాతవార్త

రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అద్యక్షుడు కింజరాపు అచ్చంనాయుడును శనివారం విజయవాడలో మండల తెలుగుదేశం పార్టీ మాజీ అద్యక్షుడు పెంట తిరుపతిరావు కలిశారు. సాలూరు నియోకజవర్గంలో పార్టీ బలోపేతానికి అన్ని విధాల కృషి చేస్తామని ఆయన రాష్ట్ర అధ్యక్షునితో తెలిపామని పెంట తిరుపతిరావు అన్నారు.

## వెలుగు సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ



పాచిపెంట, నవంబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రమైన పాచిపెంట తెలుగు వెలుగు కార్యాలయం నుంచి శనివారం వెలుగు కార్యాలయంలో పని చేసిన సిబ్బందితో పాటు మహిళ సంఘాలు సభ్యులతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ వెలుగు ఏపిఎం ఈదిబిల్లి కిశోర్ ఆధ్వర్యంలో సిబ్బంది గ్రామైక్య సంఘ సభ్యులు ర్యాలీ చేస్తూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీ సీఈఓ ఆదేశాలు మేరకు నిర్వహించినట్లు సిబ్బంది తెలిపారు. జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా వెలుగు సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం ఈ జయకుమార్ మాట్లాడుతూ సమాజంలో ఆడ, మగ అనే తేడా లేకుండా చూడాలని మహిళలపై దాడులు జరిగినప్పుడు ఉమ్మడిగి ప్రతిఘటించాలని, బాల్య వివాహాలు అరికట్టాలన్నారు. మండలంలో 36 గ్రామ సంఘాలలో సోమవారం నుంచి నెల రోజులు పాటు సమావేశాలు నిర్వహించి పై అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డిసి లక్ష్మణరావు, సీసీలు అప్పలనాయుడు, పి.రామకృష్ణ, బాస్కరరావు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమం జగన్‌కు రెండు కళ్లు : ఎమ్మెల్సీ రఘురాజు



శృంగవరపుకోట, నవంబర్ 25 ప్రభాతవార్త

అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌కు రెండు కళ్లు లాంటివని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. సీఎం జగన్ మరోకసారి ముఖ్యమంత్రి కావాలని సంకల్పంతో ఎమ్మెల్సీ రఘురాజు మండలంలోని బొడ్డవరంలోని తమ స్వగ్రామం నుంచి తిరుమల వరకు ఈ నెల 8వ తేదీన ప్రారంభించిన పాదయాత్ర కార్యక్రమం శనివారంతో ఏలూరు జిల్లా చందులూరుకు చేరుకుంది. ఈ మేరకు చెందులూరులో నిర్వహించిన గ్రామ సచివాలయం 2 ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి దర్మాన ప్రసాదరావు, ఏలూరు ఎంపి కోటగిరి శ్రీదర్, అబ్బాయిచౌదరితో పాటు ఎమ్మెల్సీ రఘురాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్సీ రఘురాజు నిర్వహిస్తున్న పాదయాత్రకు రెవెన్యూ మంత్రి దర్మాన, ఎంపి శ్రీధర్, స్థానిక ఎమ్మెల్యే అబ్బాయిచౌదరిలు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రఘురాజుతో పాటు ఎస్.కోట నియోజకవర్గంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనతాపార్టీ బూత్‌కమిటీ మండలస్థాయి సమావేశం

మెంటాడ, నవంబర్ 25 ప్రభాతవార్త



మండలంలోని శనివారం పార్వతీపురం జిల్లా భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు మెంటాడ మండలంలో బూత్ కమిటీ మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ కన్వీనర్ గొర్లె భానోజీరావు పాల్గొని ప్రసంగించారు. మండలంలోని ప్రతి గ్రామంలో బూత్ కమిటీలు వేయాలని మోడీ ప్రవేశపెట్టిన ప్రథకాలను ప్రజలలోకి తీసుకెళ్లే బాధ్యత మనందరిపైన ఉందన్నారు. జనరల్ సెక్రటరీ పారిశర్ల అప్పారావు మాట్లాడుతూ మోడీ మనకు మూడు ఆయుధాలను ఇచ్చారు. వాటిని ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్ళి ప్రజాభిమానం చూరగొనెలా కృషి చేయాలని అన్నారు. బోని చంద్రినాయుడు మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతను తుచా తప్పకుండా పాటిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు పైల సింహచలం, కె.శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు నాలం రాంప్రసాద్, సూర్యనారాయణ, ఎస్.సి మోర్చ అధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీస్‌స్టేషన్ ప్రారంభం



సాలూరు, నవంబర్ 25 ప్రభాతవార్త

సాలూరు పట్టణ గుమడాం రోడ్డు సమీపంలో నూతనంగా నిర్మించిన రూరల్ పోలీస్‌స్టేషన్ భవనాన్ని ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర చేతుల మీదుగా శనివారం ఉదయం ప్రారంభించారు. దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, ఎస్.పి విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ శాంత భద్రతల రక్షణకు పోలీసుశాఖ నిరంతరం పని చేస్తున్నదని, వారు పనిచేసేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించుటకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సుమారు రెండు కోట్ల యాభై లక్షలతో రూరల్ పోలీస్టేషన్‌ను నిర్మించి అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. అలాగే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుటకు రోడ్డు నిర్మాణం చాలా అవసరమని దానికి రోడ్లు భవనాలశాఖతో పాటు పోలీసుశాఖ వారి సహకారం కూడా చాలా అవసరమని తెలిపారు. ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ, డిజిఎం ఎస్.హరికృష్ణ, దిశ డిఎస్పీ హరిత, డిఎస్పీ శేషారది, పోలీసు హౌసింగ్ కొర్పొరేషన్ ఇఇ కె.తమ్మిరెడ్డి, డీఈ వి.వెంకటరెడ్డి, సిఐ ఎస్.ధనుంజయరావు, స్టేషన్ ఇన్‌చార్జి మురళి, ఎస్.ఐ ప్రయోగరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## బస్సుయాత్ర స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

కురుపాం, నవంబర్ 25 ప్రభాతవార్త



ఈ నెల 29న కురుపాంలో జరగనున్న సామాజిక సాధికార బస్సుయాత్ర సభా స్థలాన్ని శనివారం పరిశీలించారు. పరిశీలించిన వారిలో సాధికార బస్సు యాత్ర ఉత్తరాంధ్ర ఇన్‌చార్జి లేల్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్సీ పెనుమతస సురేష్‌బాబు, నవరత్నాలు వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి, కురుపాం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి, పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్సార్‌సిపి అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షత్‌రాజు ఉన్నారు. ప్రజలకు, అత్యవసర వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా సభస్థలాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి అన్నారు. ఎల్విన్‌పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, కురుపాం ఎస్.ఐ, ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లె సుజాత, సర్పంచ్ గార సుజాత, జిల్లా ప్రతినిధి శెట్టి నాగేశ్వరరావు, జిల్లా కోఆప్షన్ సభ్యుడు షేక్ నిషార్, ఎంపిటిసిలు బంగారునాయుడు, స్వామి, మాజీ జడ్పీటీసీ అంధవరపు కోటేశ్వరరావు, వైస్ సర్పంచ్ షేక్ ఆదిల్, మండల కోఅప్షన్ సభ్యుడు జిలాని, గుమ్మలక్ష్మీపురం, జియ్యమ్మవలస, కురుపాం మండలాల వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తవలసలో మహిళలు ర్యాలీ

కొత్తవలస, నవంబర్ 25 ప్రభాతవార్త



హింస అనేది మహిళా సమస్య మాత్రమే కాదు ఇడిఐ సామాజిక బాద్యత అని ఎంపిపిడి వై.పద్మజ అన్నారు. శనివారం జెండదర్ ఆదారత హింసకు వ్యతిరేకంగా పేదరిక నిర్మూలన -వెలుగు కొత్తవలస మండల సమైక్య ఆధ్వర్యంలో కొత్తవలసలో మహిళలతో ర్యాలీ జరిగింది. అనంతరం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని, స్త్రీలకు తగిన గౌరవం ఇవ్వాలని, కూతురైన కొడుకైన ఇద్దరినీ సమానంగా చూడాలన్నారు. ఈ ర్యాలీ కొత్తవలస జంక్షన్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ హేమంత్‌కుమార్, వెలుగు ఎపిఎం జి.శ్రీనివాస్, సి.సిలు అప్పలస్వామి, సన్యాసి, విఎఒలు మహిళలు పాల్గొన్నారు.

## గృహ హింస చట్టంపై అవగాహన

పార్వతీపురం, నవంబర్ 25 ప్రభాతవార్త



మహిళలపై గృహ హింస చట్టంపై అవగాహన కల్పిస్తూ పట్టణంలో మహిళా సంక్షేమ శాఖ, డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో ఆర్.సి.ఎం జిల్లా కార్యాలయ సముదాయం నుంచి ర్యాలీ నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు మాట్లాడుతూ సమాజంలో లింగవివక్ష ఉండకూడదని, నేడు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో విజయం సాధిస్తున్నారని, చట్టం పురుషులతో సమానంగా మహిళలకు హక్కులు కల్పించిందని వాటి సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ఇంటిలోను పని ప్రదేశాలలోను మహిళలను గౌరవించాలని, వారి హక్కులను కాపాడాలని తెలిపారు. మహిళల హక్కులను కాపాడేందుకు రూపొదించిన గృహ హింస చట్టాలపై ప్రతి ఒక్క మహిళ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్‌కుమార్, జిల్లా శిశు సంక్షేమ అధికారి కె.విజయగౌరి, మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడు, మహిళా సంఘాల సభ్యులు, మహిళలు హాజరయ్యారు.

emtpy file:Layout 1 1/2/02 5:44 AM Page 1



# కీర్తిసురేష్, రాధికా ఆప్టే థ్రిల్లర్ 'అక్క'

ఇండియన్ సినీ ఇండస్ట్రీలోభారీ సినిమాలను రూపొందిస్తూ తనదైన గుర్తింపును సంపాదించుకున్న ప్రొడక్షన్ హౌస్ యష్‌రాజ్ ఫిల్మ్స్, మరో ఆసక్తికరమైన ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. సీట్‌ఎడ్జ్ రివేంజ్‌థ్రిల్లర్ జోనర్‌లో పీరియాడిక్ థ్రిల్లర్‌గా వెబ్‌సిరీస్‌ను తెరకెక్కించనుంది.. చిత్ర పరిశ్రమలో విలక్షణమైన పాత్రలతో మెప్పిస్తున్న వెర్సటైల్ యాక్టర్స్ కీర్తి సురేష్, రాధికా ఆప్టే ఇందులో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వారి సహజ సిద్ధమైన నటనతో మెప్పిస్తారు. వారి అద్భుతమైన నటనతో ప్రశంసలను పొంది తద్వారా తమదైన క్రేజ్‌ను వారు సంపాదించుకున్న





సంగతి తెలిసిందే.. పోటాపోటీగా నటించే వీరిద్దరూ కలిసి 'అక్క' అనే స్ట్రీమింగ్ ప్రాజెక్టుతో అలరించబోతున్నారు. ఇదే ఇపుడు ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.. ఆదిత్య చోప్రా నిర్మాతగా ధర్మరాజ్ శెట్టి అనే డెబ్యూ డైరెక్టర్ ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్నారు. అక్కప్రాజెక్టుపై డైరెక్టర్ విజన్‌ను గుర్తించిన ఆదిత్య చోప్రా భారీ బడ్జెట్‌తో ఈసిరీస్‌ను వైఆర్‌ఎఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.దీనికి సంబంధించిన వివరాలను సీక్రెట్‌గా ఉంచుతున్నారంటూ సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి.

# 'ఈగల్' షూటింగ్ కంప్లీట్

మాస్ మహారాజా రవితేజ యాక్షన్‌థ్రిల్లర్ మూవీ ఈగల్ థియేట్రికల్ రాకకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది.. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించారు. టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై తెరకెక్కింది.. ఈచిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 13న విడుదలకు సిద్ధమవుతోంది.. తాజాగా మేకర్స్ ఈగల్ నుంచి రవితేజ కొత్తపోస్టర్‌ను విడుదల చేశారు. 50 డేస్ కౌంట్‌డౌన్ పోస్టర్‌లో రవితేజ డెస్క్‌పై చాలా ఆయుధాలతో కన్పించారు. స్టైలిష్



డ్రెస్సింగ్‌లో చాలా ఇంటెన్స్ లుక్‌లో ఆకట్టుకున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ పూర్తయింది.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కావ్యథాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది.. అనుపమ పరమేశ్వరన్ మరో హీరోయిన్‌గా నటిస్తోంది. నవదీప్, మధుబాల ఇతర ముఖ్య పాత్రల్లో కన్పించనున్నారు. టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. వివేక్ కూచిబొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# ఇలాంటి సినిమా తీయాలంటే గట్స్ ఉన్న నిర్మాతలు కావాలి: శ్రీకాంత్

శ్రీకాంత్, వరలక్ష్మిశరత్‌కుమార్, ఆరహుల్ విజయ్, శివాని ముఖ్యతారాగణంగా తేజ మార్ని తెరకెక్కించిన చిత్రం కోటబొమ్మాళి పిఎస్.. గీతా ఆర్ట్స్ 2 పతాకంపై బన్నీవాస్, విద్యా కొప్పినీడి నిర్మించారు. శుక్రవారం విడుదలై బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది..ఈ సందర్భంగా యూనిట్ థాంక్స్ మీట్ నిర్వహించింది.. బన్నీవాస్ మాట్లాడుతూ, ప్రేక్షకుల ఆదరణ బాగుందన్నారు.ఇదే మా




సక్సెస్‌కు నిదర్శనం అన్నారు. హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ, ఈ మధ్యకాలంలో నాకు ఏ చిత్రానికి ఇన్ని ప్రశంసలు రాలేదన్నారు. ఇలాంటి సినిమా తీయాలంటే గట్స్ ఉన్న నిర్మాతలు కావాలన్నారు. ఆ గట్‌స నాకు వాసు, విద్యలో కన్పించాయన్నారు.. ధైర్యంగా చాలెంజింగ్‌గా తీసుకుని చేశానన్నారు. నా కెరీర్‌ను మలుపుతిప్పిన గీతా ఆర్ట్స్ సంస్థలో మళ్లీ నాయకు మరోమంచి సక్సెస్ రావటం సంతోషంగా ఉందన్నారు. ఈచిత్ర దర్శకుడు తేజ గొప్ప దర్శకుడిగా ఎదుగుతాడని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు తేజ మార్ని, హీరో రాహుల్ విజయ్ తదితరులు మాట్లాడారు.

# 'అధర్వ' నుంచి కేసీపీడి వీడియో సాంగ్...



క్రైమ్‌థ్రిల్లర్ మూవీగా 'అధర్వ' చిత్రం రాబోతోంది. అన్ని రకాల ఎమోషన్స్ కలిపి తీసిన చిత్రమిది. నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో పెగ్గో ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్‌పై రూపొం దింది.. ఈ సినిమాలో కార్తీక్‌రాజు. సిమ్రాన్ చౌదరి, ఐరా హీరోహీరోయిన్లుగా నటిస్తు న్నారు. ఈమూవీకి మహేష్‌రెడ్డి దర్శకత్వం వహించారు.. సుభాష్ నూతలపాటి నిర్మించారు. విజయ,ఝాన్సీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఈచిత్రం నుంచి వీడియో పాటను విడుదల చేశారు. కేసీపీడి అంటూ సాగే సాంగ్ కు మంచి స్పందన వస్తోందని మేకర్స్ తెలిపారు. డిసెంబర్ 1న ప్రేక్షకుల ముందు కు ఈచిత్రం రాబోతోంది.




# 'ప్రేక్షకుల హృదయాల్లో చంద్రమోహన్ చిరస్థాయిగా నిలిచిపోతారు'

దివికేగిన దిగ్గజ కథానాయకుడు, ప్రేక్షకుల హృదయాల్లో ముద్ర వేసుకున్న చంద్రమోహన్ సంస్మరణ సభను హైదరాబాద్ ఎఫ్‌ఎన్‌సిసిలో నిర్వహించారు. పలువురు సినిమా, మీడియా ప్రముఖులు హాజరయ్యారు. ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. నిర్మాత, దివంగత సూపర్‌స్టార్ కృష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావు మాట్లాడుతూ, ప్రజలు అందరికీ చంద్రమోహన్ ఎంత గొప్ప నటుడో తెలుసు అని, వారికుటుంబ సభ్యులకుతమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని అన్నార. కార్యక్రమంలో దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, చంద్రమోహన్




పెద్దకుమార్తె మధుర, రెండో కుమార్తె మాధవి, చంద్రమోహన్ మేనల్లుడు, ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్, ఎస్పీచరణ్, ఎంపీ రఘురామకృష్ణరాజు, చంద్రమోహన్ మనుమరాండ్రు చిన్మయి, శ్రీకర తదితరులుమాట్లాడారు. కార్యక్రమంలో దర్శకుడు రేలంగి నరసింహారావు, మాదవ పెద్ది సురేష్, నిర్మాత ప్రసన్నకుమార్, మాదాల రవి, నిర్మాతలు వివేక్ కూచిభొట్ల, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, కొమ్మినేని వెంకటేశ్వరావు, ఆచంట గోపీనాథ్, జూబ్లీహిల్స్ కార్పొరేటర్ కాజ సూర్యనారాయణ, నవత అచ్చిబాబు, దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ, సతీష్ వేగేశ్న, హరీ, గౌతంరాజు, రమ్యశ్రీ, వంశీ రామరాజు, జ్యోతి వలబోజు, ఆకేళ్ల రాఘవేంద్ర, జర్నలిస్టులు ప్రభు, నాగేంద్రకుమార్,రెంటాల జయదేవ, ఇందిర పరిమి తదితరులు పాల్గొన్నారు.

# 'వధువు' వెబ్‌సిరీస్



సరికొత్త కంటెంట్‌తో డిస్నీప్లస్‌హాట్ స్టార్ అందిస్తున్న మరో ఇంట్రెస్టింగ్ వెబ్‌సిరీస్ 'వధువు'.. అందులో అవికాగోర్, నందు, ఆలీ రెజా కీలక పాత్రల్లో కన్పించనున్నారు. ఎస్వీఎఫ్ బ్యానర్‌లో శ్రీకాంత్ మొహ్తా, మహేంద్ర సోని నిర్మిస్తున్నారు. పోలూరి కృష్ణ దర్శకత్వం వహించారు.. డిసెంబర్ 8 నుంచి వధువు వెబ్‌సిరీస్ స్ట్రీమింగ్‌కాబోతోంది.. తాజాగా శనివారం ట్రైలర్‌ను విడుదల చేశారు..

రణ్‌బీర్ కపూర్ హీరోగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రాబోతున్నచిత్రం యానిమల్.. విడుదలైన ట్రైలర్ సినిమాపై మరింతగా అంచనాలు పెంచింది.. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తోంది.. అనిల్‌కపూర్, బాబీడియోల్ ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. డిసెంబర్ 1న ఈచిత్రం తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోవిడుదలకానుంది.. ఈనేపథ్యంలో దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా మీడియాతో మాట్లాడారు.

# తండ్రీ కొడుకుల కథ



**యానిమల్ ట్రైలర్ .. తండ్రీకొడుకుల ప్రేమకథ అన్పిస్తుంది?**

అవునండి, ఒక విధంగా దీన్ని తండ్రీ కొడుకుల ప్రేమకథగా అనుకోవచ్చు.. ప్రైమరీ స్టోరీ అదే.. ఒక వ్యక్తి కుటుంబం కోసం ఎంత దూరం వెళ్తాడనేది కథ యొక్క సారాంశం..

**అర్జున్‌రెడ్డికి , యానిమల్‌కు సిమిలారిటీస్ ఉన్నాయా?**

ఇద్దరూ చాలా నిజాయితీగా ఉన్న వ్యక్తులు (నవ్వుతూ). అదొక్కటే కామన్ ఫ్యాక్టర్. అర్జున్‌రెడ్డికి కోపం వస్తే కంట్రోల్ చేయలేని పాత్ర. యానిమల్ పాత్రకు మాత్రం సామాన్యంగా అందరి వ్యక్తులకు ఉండే కోపమే ఉంటుంది.. అర్జున్‌రెడ్డి, యానిమల్ ఈ రెండూకూడ క్యారెక్టర్ బేస్డ్ సినిమాలే.. అదొక సిమిలారిటీగా చెప్పొచ్చు.. ఇది తప్పించి కథ, పాత్ర కంప్లీట్ డిఫరెంట్‌గా ఉంటుంది.

**మీ చిత్రాల్లో హీరో పాత్రని తీవ్రమైన ఎమోషన్, ఇంటెన్స్‌లో డిజైన్ చేయటానికి కారణం?**

అర్జున్‌రెడ్డి విషయానికొస్తే.. ప్రేమ విషయంలో చాలా నిజాయితీగా ఉండే పాత్ర ఇది.. అలాంటిది ప్రేమ దూరమైనపుడు సహజంగానే ఇంటెన్స్ ఎమోషన్ ఉంటుంది... యానిమల్‌లో తండ్రికోసం ఏదైనా చేయగలిగే కో కొడుకు పాత్రను రాసుకున్నపుడు . అతని ఎమోషనల్ కోషెంట్ సహజంగానే హై ఉంటుంది... ఎమోషనల్‌గా హై ఉన్న వాళ్లే అలా చేయగలుగుతారు.. అంతేకాగానీ, కావాలని చేసింది కాదు.

**'నా తర్వాత సినిమాలో వైలెన్స్ ఎలా ఉంటుందో చూపిస్తా...' అంటూ ఓ సందర్భంలో మీరు చెప్పటం చాలా వైరల్ అయ్యింది?**

దాని గుఇరంచి మీకు చెప్పాలి... అర్జున్‌రెడ్డి మన తెలుగులో యునానిమస్‌గా అందరికీ నచ్చింది. దాదాపుఅందరూ విమర్శకులు కూడ ప్రశంసించారు.. అదే సినిమా హిందీలో చేసినపుడు అందరికీ నచ్చింది.. కానీ , అక్కడ కొంతమంది విమర్శకులు అందులో వైలెన్స్ ఎక్కువ ఉందని అన్నారు. మన సెన్సిబిలిటీస్‌కు వాళ్లకి తేడా ఉందని అనుకున్నా.

**యానిమల్‌లో రష్మిక పాత్రకు కథలో ఎలాంటి ప్రాముఖ్యత ఉంటుంది?**

రష్మికగారిది చాలా ముఖ్యమైన పాత్ర.. సినిమా ఆద్యంతం ఉంటుంది.. రెగ్యులర్‌గా కాకుండా చాలా డిఫరెంట్‌గా ఉంటుంది..

**మీరు చేయబోయే నెక్స్ సినిమా ప్రభాస్‌తోనేనా?**

అవును..జూన్ నుంచి ప్రీప్రొడటన్ వర్క్ స్టార్ట్ అవుతుంది. ఈ గ్యాప్‌లో ట్రీట్‌మెంట్‌డైలాగులుపై వర్క్ చేయాలి.

# ఆ ఊపిరి మీద ఒట్టేసి చెబుతున్నా: నాని

నాచురల్ స్టార్ నాని మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న'.. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈ చిత్రం ద్వారా శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రేక్షకులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్న ఈచిత్రం థియేట్రికల్‌ట్రైలర్‌ను గ్రాండ్‌గా లాంచ్ చేశారు. నాని ఒక రాజు కథను చెప్పటంతో ట్రైలర్ స్టార్ట్ అవుతుంది. అందులో తల్లిపాత్ర లేనపుడు . పాప తన తల్లి కథను చెప్పమని కోరుతుంది. అతను



ప్రతిదీ వివరిస్తాడు. కానీ ఆమె తల్లి గురించి ఏదో దాడిపెడతాడు.. కథతో చాలా ఎమోషన్ ఉంది.. నాని మాట్లాడుతూ, ఇప్పటి వరకు నేను చాలా సినిమాల్లో నన్ను నేను తెరపై చూసుకున్నపుడు వీడెవడో బావున్నాడు... అని అన్పించిందన్నారు. హాయ్ నాన్న సినిమాకే (నవ్వుతూ).. శౌర్యువ్ రాసుకున్న కథలో పాన్ జాన్ చూపించిన విజువల్స్ చాలా బావుంటాయన్నారు. మీరంతా ఈ సినిమాతో ప్రేమలో పడిపోవటం ఖాయం అన్నారు.సినిమా అనేది నాకు ఆక్సిజన్‌తో సమాన మని, సినిమా అనేది నిజంగా నా ఊపిరి అని అన్నారు. ఆ ఊపిరి మీద ఒట్టేసి చెబుతున్నానని, డిసెంబర్ 7కి మీరంతా ప్రేమలో పడిపోయే సినిమా వస్తుందనాననరు. ఆ బాధ్యత నాది అన్నారు.. కార్యక్రమంలో రైటర్ కాశీ తదితరులు మాట్లాడారు.. మోహన్ చెరుకూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల ఈచిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మించారు. హాయ్ నాన్న చిత్రం డిసెంబర్ 7న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# '1920 భీమునిపట్నం' చిత్రానికి ఇళయరాజా సంగీతం

చక్కటి భావోద్వేగాల మధ్య నడిచే కథతో రాబోతోంది '1920 భీమునిపట్నం'..కంచర్ల ఉపేంద్ర హీరోగా నటించనున్న ఈచిత్రాన్ని ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం6గా



కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తున్నారు. పలు అవార్డుల చిత్రాలను తెరకెక్కించిన నరసింహ నంది దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చేనెల్లో షూటింగ్ ప్రారంభం కానుంది. నిర్మాత మాట్లాడుతూ, తెలుగు సినిమాను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లగలిగేకథ అన్నారు. మన స్వతంత్ర పోరాటంలో మనకు తెలియని కథలు చాలా ఉన్నాయని, ఆస్కార్‌కు తగ్గట్టుగా తెరకెక్కించ బోతున్నామని తెలిపారు. అందుకే మేం ఇళయరాజాగారిని కలవటం , కథ చెప్పటం, వారికి నచ్చటం జరిగిందన్నారు. ఆయన సంగీతం ఈ చిత్రానికి హైలెట్‌గా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో హీరో కంచర్ల ఉపేంద్ర, దర్శకుడు నరసింహ నంది మాట్లాడారు.

# నరేష్‌కు ఏఎంబి లెఫ్టినెంట్ కల్నల్ 'సర్' డాక్టరేట్

నేషనల్ అకాడమీ ఆఫ్ సెక్యూరిటీ అండ్ డిఫెన్స్ ప్లానింగ్ , ఇంటర్నేషనల్ స్పెషల్‌కోర్ట్ ఆఫ్ అర్బిట్రేషన్ అండ్ హ్యూమన్ రైట్స్ , యుఎన్ఓ ముఖ్యమైన విభాగం 'నాటో'లో రిజిస్టర్ చేయబడిన యూరోపియన్ యూనియన్, యుఎస్ఏ అనేక ఇతర దేశాలతో ఈ నెల 24న పిలిప్పైన్స్ (మనీలా)లోని క్యూజోన్ నగరంలోని లక్సెంట్ హోటల్‌లోని ఆటం హాల్‌లో 5వ ప్రపంచ కాంగ్రెస్ నిర్వహించింది.. ఈ సమావేశానికి జనరల్‌సర్ చంద్ర సర్కార్ అధ్యక్షత వహించారు. పిలిప్పీన్స్ దేశ పాలసీ అడ్వయిజర్ చీఫ్ మిస్ క్లారిటా ఆర్ కార్లోస్, ఆరోగ్య మంత్రి నేవీ, ఎయిర్ వింగ్ గ్రౌండ్ ఫోర్స్‌కు చెందిన 12 మంది మిలిటరీ జనరల్స్, అనేక మంది బ్రిగేడ్ జనరల్స్, ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు, కల్నల్స్, దేశాల డిప్యూటీ మంత్రులతోపాటు ఇండియా నుంచి డాక్టర్ నరేష్ విజయనిర్మల సన్మానాలు స్వీకరించేందుకు హాజరయ్యారు.. ఉగ్రవాదంపై డాక్టర్ నరేస్ చేసిన ఉపన్యాసాలు ప్రశసంలు






అందుకున్నాయి. ఈసందర్భంగా డాక్టర్ నరేష్ విజయనిర్మలకు నైట్‌హుడ్ ..అత్యున్నత బిరుదు 'సర్'ను ప్రదానం చేశారు. గౌరవ డాక్టరేట్,పిహెచ్‌డిలతో సత్కరించారు. ఆర్బిట్రేషన్, శాంతి మధ్యవర్తిత్వానికి సహచరుడిగా గుర్తించారు. పౌరహక్కుల సంరక్షణకుడు బిరుదుతో గౌరవించారు. అంతర్జాతీయంగా పూర్తి దౌత్య నిరోధక శక్తితో ఎస్ఎఎస్‌డిపి ఇంటర్నేషనల్ కౌంటర్ టెర్రరిజం సెంటర్‌లో మిలిటరీ ఆర్ట్స్ గుడ్‌విల్ అంబాసిడర్, లెఫ్టినెంట్ కల్నల్ సూపరింటెండెంట్ ఆఫ్ ఇండియన్ కమాండ్‌గా డాక్టర్ నరేష్ విజయనిర్మల నియమితులయ్యారు.

# 'సోదరా' మూవీ నుంచి సాంగ్

సోదరా.. సాంగ్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంచు మనోజ్ విచ్చేసి సాంగ్‌నులాంచ్ చేశారు. మూవీ సభ్యులు హీరోలు సంపూర్ణేష్‌బాబు, సంజోష్, దర్శకుడు మన్‌మోహన్ మేనంపల్లి, నిర్మాత చంద్ర చగంలా, ఆదిత్యమ్యూజిక్ నిరంజన్, మాధవ్, నిర్మాత శివన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. మంచు మనోజ్ మాట్లాడుతూ, ఈ సోదరా సాంగ్ లాంచ్ ఈవెంట్‌కు పిలిచినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈచిత్రం మంచివిజయం సాధించాలని కోరకుంటున్నానని అన్నారు. సంపూర్ణేష్ బాబు మాట్లాడుతూ, ఈవెంట్‌కు వచ్చి మమ్మల్ని ఆశీర్వదించిన మంచు మనోజ్ గారికి ధన్యవాదాలు అని తెలిపారు. కార్యక్రమంలో సంజోష్, నిర్మాత చంద్ర, దర్శకుడు మహన్‌మోహన్ తదితరులు మాట్లాడారు.



# సత్యవంతమైన ఆధ్యాత్మికతత్వాన్ని లోకానికి అందించే చోటు శంబలనగరి




## కార్తీక పౌర్ణమి ఆకాశదీపం విశేషం

శ్రీకాకుళం, నవంబర్ 25, ప్రభాతవార్త

అఖండ భారతదేశంలో ఎక్కడా లేని విధంగా గాయత్రి తపస్వి, తపస్సు చేస్తున్న ప్రాంగణంలో ఈ నెల 27 నుంచి కార్తీక పౌర్ణమి సోమవారం నాడు 40 అడుగుల ఎత్తున 300 కేజీల గోవు నెయ్యి, 300 మీటర్ల వత్తితో 9 కేజీల కర్పూరంతో 15 రోజులు నిరాటంకంగా వెలిగే విధంగా ఆకాశ దీప ఏర్పాట్లుకు సిద్ధం చేశారు. ఆకాశదీపం వెలిగించే ముందు 45 మంది పెళ్లికాని యువతుల చేతుల మీదుగా నెయ్యి దీప ప్రమిదలతో గాయత్రి మందిర ప్రదక్షిణలు అనంతరం ఇక్కడ ఉన్న తపస్వి వారికి అనుంధానమైన భారతీయ హైందవ సనాతన వేదాంత గాయత్రి తపస్విలు 8,23,543 రి తపస్సు (ఋషులు) చైతన్యం లోకానికి, సమాజానికి అందజేయడం వలన సమాజంలో ఉన్న స్వార్థం, అహం, ఉనికి తగ్గాలని ప్రతి ఒక్కరూ తపన, ధర్మం, త్యాగంతో వారి వారి ధర్మాలను నెరవేర్చుకోవాలనేదే ముఖ్య ఉద్దేశ్యం. ఆ రోజు మధ్యాహ్నం 10 వేల మందికి భోజన ప్రసాదాలు, సాయంత్రం దీప దర్శనానికి విచ్చేసిన వారికి ప్రసాద వితరణ ఏర్పాట్లు పూర్తయ్యాయని నిర్వాహకులు తెలిపారు. పూర్వాపరాల్లో వెళితే ధ్యానం నాన్న గారు లక్షా ఎనభై వేల మందికి క్రియా యోగాలో సంపూర్ణ శిక్షణ ఇచ్చి 40రోజులు మంచినీరుతో 160 రోజులు కాకరకాయ జ్యూస్‌తో 120 రోజులు పంచాగ్ని జీవన ఔషదంతో అనేక కఠిన ప్రయోగాలు చేస్తూ 48 సార్లు హిమాలయాల్లో ప్రతి సారి కనీసం 40 రోజులు తేనె, మంచినీరు మాత్రమే తీసుకుంటూ ఉపవాసం, ఉపాసనతో తపస్సు చేశారు. వీరు 6 నెలల 6 రోజులు ఒట్టి నీరు తేనెతో ఉండడం పీక్ దశ. సుమారు 2 లక్షల పేజీల ఆధ్యాత్మిక అనుభూతులు రాసారు. 20వేల ఆధ్యాత్మిక చిత్రాలు, 10వేల ఆధ్యాత్మిక ఆణిముత్యాలు రాసారు. 6 నెలల 6 రోజులు తపస్సులో నిరంతరం గాయత్రి (రెండు శ్వాసలు నాభి నుంచి ముక్కు వరకూ సమానమవ్వడం) జరిగిన తపస్వి ఉండటం తెలుగు రాష్ట్రాల వారి అందరి అదృష్టం. గత 15 సంవత్సరాలుగా మౌనం, 5 సంవత్సరాలు నుంచి అజ్ఞాతంగా ఉంటూ రోజుకు మూడు లీటర్ల కషాయంతో సమస్త విశ్వాన్ని దర్శిస్తూ, ఆ చైతన్యాన్ని గాయత్రి మాత విగ్రహంలో నింపుతున్నారు. రోజుకు లక్ష మంఇ తాకినా తపస్సు చైతన్యం తరగదు. ఇక్కడ ఉన్న తపస్వీలందరూ నిరంతరం దైవం (ఆ పరమాత్మ సత్యం)తో మమైకమై ఉండి ఇక్కడకు వచ్చిన వారందరినీ బిడ్డలుగా స్వీకరిస్తారు. అందుకే ఇక్కడ ఆధ్యాత్మిక తండ్రి, ఆధ్యాత్మిక బిడ్డల బంధంతో అనుసంధానమై బిడ్డల కష్టాలు, నష్టాలకు తపస్సు చింతనతో ఓరడిల్లిన వారు అనేక మంది ఉన్నారు. ఈ ప్రాంగణంలో 9 అడుగులు ఎత్తు, 1800 కేజీల పంచలోహ గాయత్రిమాత మందిరం, 999 కేజీల గ్రానైట్ శివలింగం (ఊర్ధ్వ ఉధాన పశుపతి నాథ్ ఆలయం), నాలుగు కిలోమీటర్ల వరకు శబ్దం వినిపించే 333 కేజీల గంట, మనిషి వెన్నెముకలో గల నాడీ వ్యవస్థల చక్రాలుకు అనుసంధానింపబడే విధంగా ఏడు జీవనదుల నుంచి తెచ్చిన సాలగ్రామ శిలలతో ఏర్పాటు చేసిన శక్తిపీఠం, సృష్టి, స్థితి, లయకు అనుగుణంగా వినాయకులు, సరస్వతిదేవి, విష్ణువు-లక్ష్మి, శివుడు-పార్వతీ దైవాల విగ్రహాలు, తులసి, వేంకటేశ్వరస్వామి-పద్మావతి అమ్మవార్లు, రాముడు-కృష్ణుడు, తపస్వి కుటీరాలులో గల విగ్రహాల చేతులు అభయహస్తాలతో కాకుండా కృతయుగంలో దైవ విగ్రహాలు అరచేతులు ఆకాశం చూస్తుంటే సందర్శకుల చేతులను ఆయా విగ్రహాలు చేతులపై ఉంచి చైతన్యాన్ని స్వీకరించే విధంగా ఉంచారు. బ్రహ్మ కడిగిన విష్ణు పాదాలను అభిషేకించే వీలు ఓ ప్రత్యేకం. ప్రతి ఒక్కరూ ప్రవేశంలోనే ఉంచిన గోవులకు అక్కడే ఏర్పాటు చేయబడ్డ ఆకుపచ్చ గడ్డిని తినిపించి, గోవులను నిమిరి కొంత సేపు గడిపి లోపలకు రమ్మంటారు. ఋషి చైతన్యం సంపూర్ణంగా గోవులలో ఉంది. ఓ చైతన్యంతో ఉండడం వలన అక్కడ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికంలో మమైకమవుతారనడంలో సందేహం లేదు. సందర్శకులు కొబ్బరికాయలు, పూలు, పళ్ల దీపాలు, దూపాలు, ధనకానుకలు హుండీలు నిషేదించారు. వట్టి చేతులతో రండి దైవశక్తితో వెళ్లండి. మౌనంగా ఉండి తపస్సు చైతన్యాన్ని అనుభూతి చెందండి అనే వీరి సూక్తికి నూరు శాతం పరిపూర్ణంగా ఉంది. ఇక్కడ అన్ని విగ్రహాలు ఎంత సేపు అయినా తాకి ఉండవచ్చు. రోజూ వచ్చిన వారికి ఋషి సంప్రోక్షణ (జల, వాయు, అగ్నితో భూమి, ఆకాశం సాక్ష్యంగా) ఎక్కడా లేనటువంటిది ఇక్కడ ప్రత్యేకంగా నిర్వహించుతున్నారు.

# శ్రీకాకుళం నుంచి శబరిమలైకు ప్రత్యేక రైలు

## జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ రామ్మోహన్ నాయుడు - జిల్లాకు చెందిన భక్తులకు తొలిసారిగా అవకాశం





శ్రీకాకుళం, నవంబర్ 25, ప్రభాతవార్త

జిల్లాలో అయ్యప్ప దీక్షలు చేపట్టే భక్తులు ఇకపై నేరుగా శబరిమలై చేరుకోవచ్చని ఎంపీ కంజరావు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఈస్ట్‌కోస్ట్ రైల్వే జిఎం మనోజ్‌శర్మ ఇటీవల మంజూరు చేసిన ప్రత్యేక రైలును ఆయన శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్ (ఆమదాలవలస)లో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా నుంచి తొలిసారిగా కొలా ంకు ప్రత్యేక రైలు కేటాయించడం ఆనందంగా ఉందన్నారు. భక్తులు ఇకపై తమ ఇరుముడిని పవిత్రంగా స్వామివారికి సమర్పించవచ్చని తెలిపారు. భక్తుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని కోరిన వెంటనే రైలును కేటాయించిన రైల్వే జిఎం, ఖుర్దారోడ్డు, వాల్తేరు డిఆర్‌ఎంలక ు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు.

## చొక్కారవానిపేటలో గాయత్రీ యజ్ఞం



కోటబొమ్మాళి, నవంబర్ 25, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం మురువాడ పంచాయతీ చొక్కారవానిపేట రాధా సమేత వేణుగోపాలస్వామి దేవాలయంలో శని త్రయోదశి సందర్భంగా ఉత్తరాంధ్ర ఆర్య సమాజం అధ్యక్షులు మాగం కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గాయత్రీ యజ్ఞం జరిగింది. అనంతరం సత్సంగ్ మహాసభ జరిగింది. ఆయన మాట్లాడుతూ యజ్ఞ యాగాదులందు నియమబద్ధంగా చేసినప్పుడు సనాతన ధర్మం నిలబడుతుందని తద్వారా ప్రజలందరూ సుఖశాంతులతో ఉంటారని ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి స్వామి తేజారావు బాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా చొక్కర ఆనందరావు, గీతా నామంతో విష్ణు సహస్రనామాలు ప్రారంభించారు. ఇందులో ఉత్తరాల త్రినాధ, ఎంపీటీసీ సూరాడ రాజారావు, మాజీ సర్పంచ్ రెడ్డి పరిమళ, ఆలయ ధర్మకర్తలు చొక్కర గణపతిరావు, యజ్ఞకర్తలుగా ఎంపళ్ల ప్రసాదరావు దంపతులు పాల్గొన్నారు. తిప్పనప్పయ్య, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నదానం హరినామ సంకీర్తన జరిగింది.

## గడపగడపలోనూ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

### అర్హతే ప్రమాణికంగా పథకాలు వర్తింపు : శాసనసభాపతి తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, నవంబర్ 25, ప్రభాతవార్త

అర్హులైన లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారని నిరుపేదల గౌరవాన్ని పెంచేలా జగన్ ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం ఆమదాలవలస మండలం శ్రీనివాసా చార్యులపేట గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల లబ్ధి ఏ మేరకు చేకూరుతుందో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జగన్మోహన్‌రెడ్డి ఆలోచన, ఆశయానికి ప్రతిరూపంగా ఉన్న గడపగడపకు మన ప్రభుత్వ లక్ష్యం ఉద్దేశాన్ని ఆయన ప్రజలకు వివరించారు. స్థానిక నాయకులు గురుగుబెల్లి నీలారావు, కుటికుప్పల సన్యాసిరావు తదితర వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సమాజంలో మహిళలను గౌరవిద్దాం



బూర్జ, నవంబర్ 25, ప్రభాతవార్త

సమాజంలో మహిళను గౌరవించి మన సంస్కారాన్ని నిరూపించి సంప్రదాయాలను కాపాడుకోవాలని జెడ్పీటీసీ బెజ్జిపురం రామారావు, రాష్ట్ర టిడ్కో డైరెక్టర్ ఖండాపు గోవిందరావుఅన్నారు. శనివారం అంతర్జా తీయ స్త్రీహింస వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన బూర్జలో మహిళలు, పురుషులు, అధికారులు, ప్రజాప్రతినిదులు, ఉద్యోగులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి మానవహారం చేశారు. మహిళలను గౌరవించి అన్ని విధాల ఆదుకుంటామని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు లేనిదే మనిషి జీవితం లేదని ప్రతి మహిళ ఒక ఆదిశక్తి అని ఆమెను నిరంతరం పూజించాలన్నారు. బూర్జ పిహెచ్‌సి వైద్యులు రమ్య మాట్లాడుతూ సమాజంలో ప్రజలకు అండగా నిలుస్తూ సురక్షిత వాతావరణాన్ని కల్పించాలన్నారు. ప్రతి ఇంటిలో ఉన్న ఒక తల్లి, చెల్లి, అక్క, భార్య అందరూ మహిళలేనని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఎస్సై అశోక్‌బాబు మాట్లాడుతూ స్త్రీని హింసించిన, అవమానించినా వారికి అనుకూలంగా అనేక చట్టాలు ఉన్నాయని ఆ చట్టాలను ఉల్లంఘించిన వారికి శిక్ష తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ గుమ్మడి రాంబాబు, ఎంపీడీఓ రవీంద్రబాబు, తహశీల్దార్ ఎస్‌పరమణారావు, వెలుగు ఎపిఎం రాంబాబు, డాక్టర్ రమ్య, డాక్టర్ రాజశేఖర్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సురపు ఉదయ్‌కుమార్, వైఎస్సార్ సీపీ నాయకులు రాజారావు, కొత్తకోట వెంకటరమణ, వివిధ శాఖల అధికారులు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, డ్వాక్రా సంఘం మహిళలు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశ వర్కర్లు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలతో అనర్థాలు



బూర్జ, నవంబర్ 25, ప్రభాతవార్త

బాల్య వివాహాల వలన అనేక అనర్థాలకు గురవుతారని చైల్డ్‌లైన్ మండల కోఆర్డినేటర్ ఎన్.రాంబాబు అన్నారు. శనివారం లక్కుపురం, నీలంపేట గ్రామాల్లో బాల్య వివాహాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 సంవత్సరాలు లోపు వయసు గల ఆడపిల్లలకు వివాహం చేయరాదని అలా చేసిన ఎడల పిల్లలకు అవగాహన లేక అనారోగ్యానికి గురవుతారన్నారు. చదువు, సంస్కారాన్ని నేర్పించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు. మహిళా కానిస్టేబుల్ కొరికాన వైజయంతి మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, చిన్న వయస్సులో వివాహం చేసిన వారికి, ప్రోత్సహించిన పెద్దలకు చట్టరీత్యా చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. అభం శుభం తెలియని చిన్నారులకు వివాహాలు చేసి వారి బాల్యాన్ని బలి తీసుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వియ్యపు విజయలక్ష్మి, గ్రామైక్య సంఘ అధ్యక్షురాలు పి.రమణమ్మ, అంగన్వాడీ టీచర్ ఎస్.వినయ్‌కుమార్, మహిళలు పాల్గొన్నారు.

## నీలకంఠేశ్వర ఆలయంలో సహస్ర లింగార్చన



ఇచ్ఛాపురం, నవంబర్ 25, ప్రభాతవార్త

స్థానిక నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో గృహశాంతి, సహస్ర లింగార్చన, మహామృత్యుం జయ హోమం నిర్వహించారు. తెన్నేటి తేజేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. 101 దంపతులతో చేపట్టిన కార్యక్రమానికి బరంపురం నేదూరి రామ్మూర్తి పూరి విక్రమ కేశరిశర్మ, భీష్మసాయి, శతపతిరామకృష్ణ, డి.గణేష్, తదితరులు సహకారమందించారు.

## వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతులు



ఇచ్ఛాపురం, నవంబర్ 25, ప్రభాతవార్త

డొంకూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఇటీవల నిర్వహించిన గ్రంథాలయ వారోత్స వాల్లో భాగంగా వ్యాసరచనపోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. భారత రాజ్యాంగ ఆమోదిత దినం ఆదివారం కావడంతో ముందురోజు విద్యార్థులతో ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కమలాకర్, శంకర్‌రెడ్డి, వెంకటరమణ, శ్రీహరి, వజీర్, సువర్ణ, నూకయ్య, లోకేష్, తదితరులు పాల్గొన్నారు. పురుషోత్తపురం మున్సిపల్ ఉన్నతపాఠశాలలో కూడా రాజ్యాంగ దినోత్సవంలో భాగంగా హెచ్ఎం వై.లత ఆధ్వర్యంలో 3 నుంచి 10 తరగతుల విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియపై మాక్ పోలింగ్ నిర్వహించారు. దేవరాజు, ప్రసాద్, ఆదిలక్ష్మి, రాజ్యలక్ష్మి, సుధ, జయంతి తదితరులు పాల్గొన్నారు.

## వార్షిక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి



ఇచ్ఛాపురం, నవంబర్ 25, ప్రభాతవార్త

రానున్న రెండేళ్లకు గాను అన్ని పాఠశాలలో వార్షిక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని ఎంఈఓ కె.అప్పారావు కోరారు. స్థానిక ఎంఈఓ కార్యాలయంలో హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. పాఠశాలకు అవసరమయ్యే వసతులు, సదుపాయాలు, పాఠశాల అభివృద్ధి ప్రణాళిక తయారు చేసి స్కూల్ కాంప్లెక్స్‌కు అందజేయాలని, స్కూల్ కాంప్లెక్స్‌స్థాయిలో కూడా ప్రణాళిక తయారు చేసి కార్యాలయానికి అందిస్తే డీఈఓ కార్యాలయానికి అందజేస్తామని చెప్పారు. రిసోర్సు పర్సన్ సాయిరాం ప్రణాళిక వివరాలు వివరించారు. ఈకార్యక్రమంలో అన్ని పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

## అలరించిన వేషధారణ



ఇచ్ఛాపురం, నవంబర్ 25, ప్రభాతవార్త

బెల్లుపడ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు ఆంగ్ల పాఠ్యాంశం వండర్స్ ఉమెన్ బోధనలో భాగంగా వేషధారణలను వేయించారు. ఎస్.దేవి ఆధ్వర్యంలో ఝాన్సీ లక్ష్మిభాయి, కల్పనా చావ్లా, యామిని కృష్ణమూర్తి, ఎం.ఎస్.సుబ్బలక్ష్మి, మేరికోం, శకుంతల దేవి వేషధారణలు వేసి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నీలాచలం, ఉపాధ్యాయులు ప్రత్యూష, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్ పోస్టులకు దరఖాస్తులాహ్వానం

ఇచ్ఛాపురం, నవంబర్ 25, ప్రభాతవార్త

మండలంలో ఖాళీగా ఉన్న వలంటీర్‌పోస్టులకు ఈ నెల 28లోగా ధరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ ఈశ్వర రావు కోరారు. లొద్దపుట్టి, కేశపురం, తులసిగాం, భిర్లంగిలో నాలుగు పోస్టులు ఖాళీగా ఉన్నట్లు చెప్పారు.

## జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికైన పాలవలస విద్యార్థులు




బూర్జ, నవంబర్ 25, ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలవలస నుంచి జిల్లాస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు స్థానిక ప్రధానోపాధ్యాయుడు ప్రతాపరుద్రుడు, పిఈటి గౌరమ్మ, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి ప్రశంస పత్రాలను అందించారు. మండల కేంద్రమైన బూర్జ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఇటీవల నిర్వహించిన మండలస్థాయి క్రీడా పోటీల్లో అండర్ 17 కబడ్డీ బాలుర విభాగంలో పాలవలస హైస్కూల్ నుంచి విజేతలుగా నిలిచి తొలుత నియోజకవర్గ స్థాయి ఆమదాలవలస మండలం తొగరాంలో నిరవ్రహించిన నియోజకవర్గస్థాయి నుంచి జిల్లాస్థాయికి వీరు ఎంపికయ్యారు.

శ్రీకాకుళం 25 వార్త

## లింగ వివక్ష వద్దు - బాలికలందరికీ చదువే ముద్దు

### శాసనసభాపతి తమ్మినేని సీతారం



ఆముదాలవలస, నవంబర్ 25, ప్రభాతవార్త

సమాజంలో కుల, మత, జాతి, వ్యత్యాసాలతో పాటు ఏ కుటుంబంలో కూడా స్త్రీ, పురుషుల మధ్య లింగ వివక్ష వద్దు అని సమ సమాజ స్థాపనకు బాల బాలికలందరికీ చదువు ముద్దు అని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం శ్రీనివాసాచార్యులపేటలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాటు చేసిన లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జరిపిన జాతీయస్థాయి ర్యాలీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. రేపటి తరాలలో ప్రతి కుటుంబం భవిష్యత్తు కూడా తమ పిల్లల చదువు, ఆరోగ్యంపైనే ఆధారపడి ఉంటుందని, దానిని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి విద్య, వైద్యం, సేద్యం, త్రాగునీరు, సాగునీరుకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ ప్రతి బడుగు, బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలు అందరికీ వివిధ సంక్షేమ పథకాలు ద్వారా లబ్ధి చేకూరుస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపి నాయకులు గురుగుబెల్లి ప్రభాకరరావు, ఎంపీడీఓ వాసుదేవరావు, మండల సర్వేయర్ బొడ్డేపల్లి గోపి, ఎపిఎం పైడి కూర్మారావు, క్లస్టర్ కోఆర్డినేటర్ సుభద్ర, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మి, గ్రామ సంఘ ప్రతినిధులు సుశీల, లక్ష్మి, మహిళా సంఘాల నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## జెండర్ అధారిత హింసకు వ్యతిరేకపోరాటం



సోంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త

జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా జాతీయ కార్యక్రమం ప్రచారం కోసం కార్యాచరణ ప్రణాళిక ఈనెల 25 నుంచి డిసెంబర్ 22 వరకు నిర్వహణలో భాగంగా మొదటి రోజు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలో సర్పంచ్ ప్రభావతి, ఈఓపిఆర్‌డి వి.వెంకటేశ్వర్లు, ఎపిఎం రమణమ్మ, ఎపిఓ ప్రమీల, ఐసిడిసి నాగలక్ష్మి, ఎఎన్ఎంలు, సీసీలు, విఓఏలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీలు, సోంపేట మహిళ పోలీసులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కోసం స్పెషల్ క్యాంపెయిన్‌డే

సోంపేట, నవంబర్ 25, ప్రభాతవార్త

మండలంకు సంబంధించిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను అక్టోర్ 27న అన్ని బూత్ స్థాయిలో ఓటర్ల సౌకర్యార్థం ఓటర్ల జాబితాలో పేరు లేని యెడల 2024 జనవరి 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు కొత్తగా ఓటరు నమోదు కొరకు ఫారం 6, మరణించిన వారి వివరాలు, గ్రామం నుంచి శాశ్వంతంగా వెళ్లిన వారి వివరాలు, వ్యక్తి యొక్క వివరాలు తెలియని వారు ఉన్న యెడల తొలగించుటకు గాను ఫారం 7, పేర్లు గాని బంధుత్వం వివరాలు గాని, ఇంటి నెంబరు, చిరునామా వివరాలను ఇతర తప్పిదములు ఉన్న యెడల సవరణ కొరకు ఫారం 8లతో సంబంధిత బిఎల్ఓను సంప్రదించుటకు గాను జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ ఆధేశాల మేరకు ఈ నెల 26 నుంచి డిసెంబర్ 2, 3 తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్ డే ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించబడునని ఆ సమయంలో బిఎల్ఓలు, సంబంధిత పోలింగ్ కేంద్రం వద్ద అందుబాటులో ఉంటారని కావున ఈ అవకాశంను అర్హులైన అందరూ వినియోగించుకోవాలని తహశీల్దార్ బి.శివశంకర్ సత్యన్నారాయణ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## ఆపు బాబు నీ నాటకం జగనన్నే మా నమ్మకం

### ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే...!



కాశీబుగ్గ, నవంబర్ 25, ప్రభాతవార్త

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ 7 వార్డు చినబడాం మోడల్ స్ట్రీట్‌లో మంత్రి సీదిరి అప్పలరాజు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం సాధించిన విజయాలను చెప్పి గత 52 నెలల పాలనలో వైఎస్సార్ సీపీ చేసిన మంచిని ప్రజలకు రాత పూర్వకంగా వివరించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన నాయకత్వంలో 98శాతం హామీలు అమలు చేయడం, చంద్రబాబు 2014 ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సిఎం అయ్యాక ఇచ్చిన హామీలు గాలికొదిలేసి ఒక్క హామీ కూడా అమలు చేయకపోవడం, ఇప్పుడు అమలు కానీ హామీలు ఇస్తూ చంద్రబాబు ప్రజలను మళ్లీ మోసం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజలకు వివరించి చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే 2014లో ముఖ్యమంత్రి అయిన తర్వాత మేనిఫెస్టోలో ఎన్ని హామీలు అమలు చేశారో చెప్పి ప్రజల వద్దకు రావాలని అన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సనపల సింహాచలం, జెసిఎస్ కన్వీనర్ బల్ల శ్రీనివాసరావు, ఏడో వార్డు కౌన్సిలర్ ప్రతినిధి దువ్వాడ రమణారావు, అట్టాడ ప్రసన్నకుమార్, కూర్మాపు ధర్మారావు, జద్యాడ చంద్రశేఖర్, కూర్మాపు సుందరరావు, డిక్కల లక్ష్మణరావు, నాగలి పాపారావు, జద్యాడ దేవానంద్, సనపల రవికిరణ్, గున్న కృష్ణప్రసాద్, మామిడి మాధవరావు, బంకుపల్లి సుధాకర్, పాలవలస విష్ణుపాల్గొన్నారు.

## అర్ధరాత్రి దాటేవేళ పలాసలో దొంగలు భీభత్సం

కాశీబుగ్గ, నవంబర్ 25, ప్రభాతవార్త

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి కాశీబుగ్గ బస్టాండ్ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి దాటిన వేళ దొంగలు భీభత్సం సృష్టించారు. సుమారు పది షాపుల్లో తాళాలు పగులగొట్టి చోరీకి ప్రయత్నించారు. పలు షాపుల్లో ఉన్న నగదు తీసుకెళ్లినట్లుగా బాధితులు కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



కాశీబుగ్గ, నవంబర్ 25, ప్రభాతవార్త

రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని పలాస మండలంలోని బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా పాఠశాల ఆవరణలో ఉన్న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన ఛాయాచిత్రాలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వైకుంఠరావు అధ్యక్షతన జరగగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎస్.జ్యోతమ్మ, ఎం.కృష్ణారావు మరియు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## యుటిఎఫ్ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం



రేగిడి, నవంబర్ 25, ప్రభాతవార్త

ఏపీ యుటిఎఫ్ రేగిడి మండల శాఖ నూతన కార్యవర్గం రాష్ట్ర కార్యదర్శి రెడ్డి మోహనరావు, జిల్లా కార్యదర్శి బి.రామినాయుడుల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ బూరాడ ఎంపీయుపి పాఠశాలలో జరిగిన ఈ నూతన కార్యవర్గంలో రేగిడి మండల యుటిఎఫ్ గౌరవ అధ్యక్షుడుగా మురపాక గణేష్, అధ్యక్షులుగా గురవాన విష్ణుమూర్తి, సహ అధ్యక్షులుగా బి. విజయమ్మ, బి. వి.గణేశ్వర రావు, ప్రధాన కార్య దర్శిగా వారాడ సత్యం నాయుడు, కోశా ధికారిగా వార ణాశి ప్రవీణ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా చుక్క వైకుం ఠరావు, గార రాంబాబు, వై. కిషోర్, జి. రాంకుమార్, డి. రామారావు, కె. చంద్రశేఖర్, ఆర్. సంగం నాయుడు, కిమిడి గౌరీను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


**పత్రికా ప్రకటన**

వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకొండ, కార్యాలయంలో ఖాళీగా ఉన్న డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్ భర్తీ చేయు నిమిత్తం అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఈ దిగువ తెలిపిన విద్యార్హతలు ఉన్న అభ్యర్థులు నుండి దరఖాస్తులను (Biodata) కోరడమైనది. అర్హత గల అభ్యర్థులు పూర్తి వివరాలతో మీ యొక్క ఫోటోను జతచేసిన దరఖాస్తులను కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, పాలకొండ వారికి తేదీ.02.12.2023 లోగా సమర్పించవలెను.

**విద్యార్హతలు :** ఏదైన గుర్తింపు పొందిన విశ్వ విద్యాలయం నుండి డిగ్రీ మరియు ఏదైన కంప్యూటరు కోర్సు ఉత్తీర్ణులై ఉండవలెను.

ఆసక్తి గల అభ్యర్థులు కార్యాలయము పనిచేయు వేళలలో సంప్రదించవలసిన చరవాణి నెంబర్ : 9182361374

పాలకొండ
తేది : 25.11.2023

కార్యదర్శి
వ్యవసాయ మార్కెట్ కమిటీ, పాలకొండ

# మళ్లీ ఐపిఎల్ సందడి మొదలు



## ప్లేయర్ల వేలానికి రెడీ

## ఆటగాళ్ల రిటెన్షన్‌కు నేడే డెడ్‌లైన్

## డిసెంబరు 19న ప్లేయర్ల వేలం

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** క్రికెట్ ప్రియులను ఉర్రూతలూగించిన వన్డే వరల్డ్ కప్ ముగిసిన నేపథ్యంలో త్వరలో మరో సీజన్‌కు సన్నాహాలు ఇప్పుడే మొదలయ్యాయి. వన్డే వరల్డ్ కప్ టోర్నీ పూర్తి కావడంతో అందరి దృష్టి ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంపై నెలకొంది. దీంతో మళ్లీ క్రికెట్ సందడి ప్రారభం కానుంది. ఇందులో భాగంగా భారత్‌లో జరిగే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్-2024) వచ్చే సీజన్‌కు సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటి వరకూ 16 ఐపీఎల్ సీజన్లు జరగ్గా, వచ్చే ఏడాది 17వ సీజన్ కోసం భారత్ క్రికెట్ బోర్డు కసరత్తు ప్రారంభించింది. గత ఏడాది కొచ్చి వేదికగా ఐపీఎల్ వేలం నిర్వహించిన భారత్ క్రికెట్ బోర్డు వచ్చే ఏడాదికి సంబంధించిన లీగ్ కోసం డిసెంబరు 190న దుబాయ్ వేదికగా వేలం నిర్వహించనుంది. దీంతో ఐపీఎల్ 2024 టోర్నీకి సంబంధించి ఆటగాళ్ల రిటెన్షన్, మెగా వేలానికి సమయం ఆసన్నమైంది. ప్రాంఛైజీలు ఈ నెల 26వ తేదీ నాటికి తమ ఆటగాళ్ల రిటెన్షన్ (రిలీజ్) జాబితాను డెడ్‌లైన్‌లోగా సమర్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రాంఛైజీలు ప్లేయర్లను తమ వద్దే అట్టిపెట్టుకోవడం లేదా వదిలివేయడం అనేది తేల్చుకునేందుకు మరో ఒక రోజు సమయం మాత్రమే ఉంది. ఈ నెల 26వ తేదీ నాటికి ఆటగాళ్ల జాబితాను ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్వహాకులకు ఆయా ప్రాంఛైజీలు సమర్పించాల్సి ఉంటుంది. డిసెంబరు 19వ తేదీన ఆటగాళ్ల వేళ్లం జరగనుంది. ఈ క్రమంలో ఇప్పటికే కొన్ని జట్టు స్టార్ ప్లేయర్లనే వదిలేయడం విశేషం. కాగా గతంలో ఇతర జట్లతో పోటీ పడి మరీ భారీ ధర వెచ్చించి కొనుగోలు చేసిన పలువురు ఆటగాళ్లను సైతం కొన్ని ప్రాంఛైజీలు వదులుకునేందుకు సిద్ధమయ్యాయి. ఇందులో హైదరాబాద్‌కు చెందిన సన్ రైజర్స్ కూడా ఉంది. ఐపీఎల్ 2023లో తెలుగు జట్టు సన్ రైజర్స్ హైదరాబాద్ దారుణంగా ప్రదర్శన చేసింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో తేలిపోయిన సన్ రైజర్స్ పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. లీగ్ దశలో 14 మ్యాచ్‌లు ఆడి కేవలం 4 విజయాలను మాత్రమే అందుకుంది. ఐపీఎల్ చరిత్రలోనే సన్ రైజర్స్ జట్టుకు ఇది అత్యంత చెత్త ప్రదర్శన. ఐపీఎల్ 2023కి కొత్త కెప్టెన్, మంచి ప్లేయర్స్, సూపర్ స్టాఫ్ ఉన్నా, సన్ రైజర్స్ రాత మాత్రం మారలేదు. దాంతో మరోసారి ప్రక్షాళన చేసేందుకు నడుంకట్టింది.

ఇందులో భాగంగా గత ఏడాది జరిగిన ఐపీఎల్ వేలంలో ఇంగ్లండ్ ప్లేయర్ హ్యారీను 13.25 కోట్ల రూపాయలు పెట్టి మరీ సన్ రైజర్స్ సొంతం చేసుకుంది. అయితే ఐపీఎల్ ప్రదర్శన పేలంగా చేశాడు. 11 మ్యాచ్‌ల్లో కేవలం 190 పరుగులు మాత్రమే చేయగా, ఇందులో ఒక మ్యాచ్‌లో 100 పరుగులు చేస్తే మిగిలని 10 మ్యాచ్‌ల్లో కేవలం 90 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో బ్రూక్‌కు ఉద్వాసన పలకాలని సన్ రైజర్స్ నిర్ణయించినట్లు సమాచారం. అంతేకాకుండా గత ఏడాది జరిగిన మినీ వేలంలో మయాంక్ అగర్వాల్‌ను 8.25 కోట్ల రూపాయలకు కొనుగోలుచేసినా ఐపీఎల్ 2023లో 10 మ్యాచ్‌ల్లో 270 పరుగులు చేయడంతో ఈ సారి అతడిని వదులుకోనుంది. ఇక 8.75 కోట్ల రూపాయలు పెట్టి వేలం పాడుకున్న వా షింగ్టన్ సుందర్ రాణించ లేకపోవడంతో అతన్ని కూడా వదలించుకునేందుకు సన్ రైజ్ సిద్ధమైంది. కాగా చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్కార్) స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్‌తో పాటు మరో ముగ్గురిని కూడా వదిలేయాలని నిర్ణయించుకున్నట్లు తెలియవచ్చింది. బైన్ స్టోక్స్ ధర 16.25 కోట్ల రూపాయలు గా ఉంది. ఈ నేపథ్యంలో చెన్నై కింగ్స్ మెగా వేలానికి కనీసం 30 కోట్ల రూపాయల మేర నిధులు సమకూర్చుకునే పనిలో పడింది. అలాగే ఇప్పటికే ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన అంబటి రాయుడు (6.75 కోట్ల రూపాయలు) తోపాటు, ప్రిటోరియస్, సినంద మగల, కేల్ జేమిసన్ కూడా వదిలేయాలని నిర్ణయించుకుంది.

ఈ సారి వేలంలో కొత్త ఆటగాడు రచిన రవీంద్ర, మిచెల్ స్టార్క్, ప్యాట్ కమిన్స్, డారిల్ మిచెల్ అందుబాటులోకి రానున్నారు. ఈ విధంగా అన్ని ప్రాంఛైజీలు కలిపి 50 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా లఖ్‌నపూ సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జి) అనే ప్రాంఛైజీ యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్‌ను తీసుకుంది.

దానికి బదులుగా రాజస్థాన్ ర్యాల్స్‌కు చెందిన ఫాస్ట్ బౌలరన అవేశ్ ఖాన్‌ను కొనుగోలు చేయనుంది. అలాగే ఎల్ఎస్‌జీ ప్రాచైజీ గౌతమ్ గంభీర్‌ను మెంటార్‌గా ఇప్పటికే వదిలేసింది. ఈ సందర్భంగా దేవదత్ ప్రత్యేకంగా మాట్లాడిన వీడియోను లఖ్‌నపూ షేర్ చేయడం గమనార్హం.



## ప్రొ కబడ్డీ మెగా లీగ్‌కు జట్ల ఎంపిక

### తొలి రోజు గుజరాత్, తెలుగు టైటాన్స్ మధ్య మ్యాచ్

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త :** ప్రొ కబడ్డీ మెగా లీగ్‌కు సంబంధించి జట్లు ఎంపిక పూర్తి అయింది. డిసెంబరు 2 నుండి ప్రొ కబడ్డీ లీగ్ 10వ సీజన్ ప్రారంభం కానుంది. దీనికి సంబంధించి ఇప్పటికే వేలం కూడా పూర్తి కాగా, ఈ సీజనులో దాదాపు అన్ని జట్ల ఆటగాళ్లు తారుమారయ్యారు. ముఖ్యంగా యువ సంచలనంగా పేరుగాంచిన పవన్ శెరావత్‌ను తెలుగు టైటాన్స్ జట్టు కైవసం చేసుకుంది. డిసెంబరు నుండి ప్రారంభం కానున్న పూర్తి షెడ్యూల్ ప్రొ కబడ్డీ లీగ్‌ను శనివారం అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విడుదల చేసింది. దాదాపు మూడు నెలల పాటు జరగనున్న ఈ లాంగ్ సీజన్ మొదటి మ్యాచ్ డిసెంబరు 2వ తేదీన గుజరాత్, తెలుగు టైటాన్స్ మధ్య జరిగే మ్యాచ్‌తో ప్రారంభం కానుంది. మొత్తం 12 జట్లు లీగ్ స్టేజిలో 132 మ్యాచ్‌లు ఆడనున్నాయి. అలాగే సీజన్ 10లో బెంగాల్ వారియర్స్, బెంగుళూరు బుల్స్, దబాంగ్ ఢిల్లీ, గుజరాత్ జెయింట్స్, హర్యానా స్టీలర్స్, జైపూర్ పింక్ పాంథర్స్, పాట్నా పైరెట్స్, తెలుగు టైటాన్స్, యూపీ యోదా, యూ ముంబా, తమిళ్ తలైవాస్ జట్లు పోటీ పడుతున్నాయి. డిసెంబరు 2న అహ్మదాబాద్‌లోని ఎరీనా బై ట్రాన్స్‌స్టాడియాలో గుజరాత్ జెయింట్స్‌కు తెలుగు టైటాన్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. 6వ తేదీన తెలుగు టైటాన్స్‌కు, పాట్నా పైరెట్స్‌కు మధ్య అహ్మదాబాద్‌లోని ఇదే స్టేడియంలోను, 9వ తేదీన బెంగుళూరులోని కంఠీరవ ఇండోర్ స్టేడియంలో యుపి యోధాస్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య, 13వ తేదీన తమిళ్ తలైవాస్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య బెంగుళూరులో అదే స్లేడియంలోను, 16న తెలుగు టైటాన్స్‌కు దబాంగ్ ఢిల్లీకి మధ్య పూణేలో, 22న హార్యానా స్టీలర్స్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య చెన్నైలో, 24న బెంగుళూరు బుల్స్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య చెన్నైలో, 30న తెలుగు టైటాన్స్‌కు పుణెరి పల్టాన్‌కు మధ్య నోయిడాలోను, జనవరి 1న తెలుగు టైటాన్స్‌కు పుణెర పల్టాన్‌కు మధ్య నోయిడాలోను, 6వ తేదీన తెలుగు టైటాన్స్‌కు గుజరాత్ జెయింట్స్‌కు మధ్య ముంబైలో, 9న తెలుగు టైటాన్స్‌కు బెంగాల్ వారియర్స్‌కు మధ్య ముంబైలో, 12న జైపూర్ పింక్ పాంథర్స్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య జైపూర్‌లో, 19న తెలుగు టైటాన్స్‌కు బెంగుళూరు బుల్స్‌కు మధ్య హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో, 20న తెలుగు టైటాన్స్‌కు యుపి యోధాన్‌కు మధ్య హైదరాబాద్ లోను, 22న తెలుగు టైటాన్స్‌కు, హర్యానా స్టీలర్స్‌కు మధ్య హైదరాబాద్‌లో, 24న తెలుగు టైటాన్స్‌కు తమిళ తలైవాస్‌కు మధ్య హైదరాబాద్‌లోను, 30న పుణెరి పల్టన్‌కు తెలుగు టైటాన్‌సకు మధ్య పాట్నాలో, ఫిబ్రవరి 3న దబాంగ్ ఢిల్లీకి తెలుగు టైటాన్స్‌కు మధ్య ఢిల్లీలో, 10న బెంగాల్ వారియర్స్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య కోల్‌కతాలో, 13న పాట్నా పైరేట్స్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య కోల్‌కతాలో, 16న తెలుగు టైటాన్స్‌కు జైపూర్ పింక్ పాంథర్‌సకు మధ్య పంచకులలోను, ఫిబ్రవరి 20వ తేదీన ముంబాకు తెలుగు టైటాన్స్‌కు మధ్య పంచకులలోని దేవీలాల్ ఇండోర్ స్లేడియంలో మ్యాచ్‌లు జరగనున్నాయి.

## ఐపిఎల్‌లోకి ద్రవిడ్

### జట్టుకు మెంటార్‌గా కీలక బాధ్యతలు

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** టీమిండియాను వీడి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోకి (ఐపీఎల్) రాహుల్ ద్రవిడ్ రాబోతున్నాడు. ఆ జట్టుకు మెంటార్‌గా కీలక బాధ్యతలు చేపట్టబోతున్నట్లు సమాచారం. టీమిండియాతో రాహుల్ ద్రవిడ్ కాంట్రాక్ట్ వన్డే వరల్డ్ కప్ టోర్నీతో ముగిసింది. దీని తర్వాత రాహుల్ భారత్ జట్టుకు కోచ్‌గా కొనసాగుతారా లేదా అనేదానిపై ఇంకా ఎలాంటి స్పష్టతా రాలేదు. అయితే ద్రావిడ్ టీమ్ ఇండియాతో కొనసాగకపోతే, కొన్ని ఐపీఎల్ ప్రాంఛైజ్‌లు అతనిని చేర్చుకోవాలని భావిస్తున్నాయి. ద్రవిడ్ గతంలో కూడా ప్రీమియర్ లీగ్‌కు కోచ్‌గా పనిచేశాడు. రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ డేర్‌డెవిల్స్ (ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్)లకు మెంటార్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. ఇప్పుడు లక్నో సూపర్ జెయింట్స్ అనే ప్రాంఛైజీ ద్రవిడ్‌ను తమ జట్టులోకి చేర్చుకోవాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. లక్నో 2022 నుండి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోకి అడుగు పెట్టింది. ఈ ప్రాంఛైజీ రెండు సంవత్సరాలుగా ఉంది. ఈ ప్రాంఛైజీ రెండు సీజన్లలో ప్లే ఆఫ్‌లకు చేరుకుంది. ఈ సమయంలో గౌతమ్ గంభీర్ జట్టుకు మెంటార్‌గా వ్యవహరిస్తున్నాడు. అయితే ఇటీవల గంభీర్ లక్నోను వదలి తన పాత జట్టు కోల్‌కతా నైట్ రైడర్స్‌కు వెళ్లిపోయాడు. ఈ నేపథ్యంలో ద్రవిడ్ పదవీ కాలాన్ని పొడిగించడం లేదా కోచ్ పదవికి మళ్లీ దరఖాస్తు చేసుకోవడంపై భారత్ క్రికెట్ బోర్డు ఏమీ చెప్పలేదు. ఈ విషయమై ఇరు వర్గాల నుండి ఏమీ తేల లేదు. ద్రవిడ్ 2021 నుండి టీమ్ ఇండియా కోచ్‌గా కొనసాగుతున్నాడు. అతను ఈ పదవిని స్వీకరించాలని అనుకోవడం లేదని తెలుస్తోంది. అయితే అప్పటి భారత్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ అతనిని ఒప్పించాడు. మరి ఈ సారి ద్రవిడ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడో అనేది సందిగ్ధంగా ఉంది. టీమ్ ఇండియాతో కలిసి ఉన్నప్పుడు ద్రవిడ్ బిజీ బిజీగా ఉన్నాడు.



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు వస్తే మాత్రం రెండు మూడు నెలలుమాత్రమే పనిచేయాల్సి ఉంటుంది. రాజస్థాన్ రాయల్స్‌కూడా ద్రవిడ్‌ను మెంటార్‌గా మార్చుదానికి ఆఫర్ ఇచ్చినట్లు వెల్లడవుతోంది.

## నేటి రెండో టీ20కి వర్షం ఎఫెక్ట్!

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** కేరళలోని తిరువనంతపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా రెండో టీ20 మ్యాచ్ జరగనుంది. ఆదివారం జరుగుతున్న ఈ మ్యాచ్‌లో భారత్, ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ రెండు జట్లు తిరవనంతపురం చేరుకున్నాయి. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తిరువనంతపురంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం ఈ నెల 26వ తేదీన తిరువనంతపురంలో 25 శాతం మేర వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. దీనికి తగినట్లుగా గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో వికెట్ చాలా నెమ్మదిగా ఉంటుంది. గతంలో ఇక్కడ జరిగిన నాలుగు టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌ల్లోనూ తక్కువ స్కోరే నమోదయ్యాయి. పిచ్ బౌలర్లకు, ముఖ్యంగా స్పిన్ బౌలర్లకు అనుకూలంగా ఉంటుంది.సాధారణంగా బౌలర్లకు అనుకూలంగా ఉండే ఈ పిచ్‌లోని గణాంకాలను పరిశీలిస్తే టాస్ గెలిచిన జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంటుంది.

## ఉద్యోగులకు ఎల్అండ్‌టి ఉద్వాసన

**న్యూఢిల్లీ, నవంబరు 25:** ప్రపంచవ్యాప్తంగా కొన్ని కంపెనీలు మరోసారి లేఆఫ్‌లను ప్రకటిస్తుండగా, ఈ సారి భారతీయ కంపెనీల వంతు వచ్చేసింది. ఈ క్రమంలో దేశీయ ప్రముఖ టెక్ కంపెనీ ఉద్యోగుల తొలగింపు గురించి సడెన్ ప్రకటన విడుదల చేసింది. దేశంలోని ప్రముఖ ఇంజినీరింగ్, నిర్మాణసంస్థ ఎల్అండ్‌టి గ్రూప్‌లోని ఎల్అండ్‌టి టెక్నాలజీ దాదాపు 200 మంది ఉద్యోగులను తొలగించింది. తొలగించబడిన 200 మంది ఉద్యోగుల మధ్య, సీనియర్ స్థానాల్లో ఉన్న వారేనని వెల్లడైంది. కంపెనీ ఇటీవల ఉద్యోగుల పనితీరుపై సమీక్ష నిర్వహించింది. రోల్ ఓవర్‌లాప్‌ల సమస్యను పరిష్కరించే క్రమంలో తాజా చర్య వచ్చినట్లు తేలింది. వాస్తవానికి ఎల్అండ్‌టి గ్రూప్‌లో రెండు టెక్ విభాగాలు ఉన్నాయి. మొదటిది ఇంజినీరింగ్ విభాగానికి సాంకేతిక సేవలను అందించే ఎల్అండ్‌టి టెక్నాలజీ కంపెనీ. ఇది ఇంజినీరింగ్, తయారీ, లాజిస్టిక్స్ వంటి వివిధ రంగాలకు డిజైన్, సాంకేతిక సేవలను అందిస్తుంది. అలాగే కంపెనీలోని రెండవ భాగం ఎల్అండ్‌టి ఇన్ఫర్మేషన్ టెక్. కంపెనీ 2019లో మైండ్‌ట్రీ నిర్వహణను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించింది. ఆ తర్వాత 2022లో మొత్తంగా ఎల్‌టి మైండ్‌ట్రీగా మారింది. ఇందులో ఎల్అండ్‌టి




టెక్నాలజీ లేఆఫ్ ప్రకటించింది. ఇప్పటికే ఐటి సర్వీసుల రంగం కుదేలవుతున్న తరుణంలో ఏ కంపెనీ ఎప్పుడే లేఆఫ్ ప్రకటిస్తుందో తాజా తరుణంలో ఎల్అండ్‌టి టెక్నాలజీ ప్రకటన భూకంపంలా వచ్చింది. ఎల్అండ్‌టి టెక్నాలజీ దాదాపు 24 వేల మంది ఉద్యోగులతో దాదాపు ఒకశాతం ఉద్యోగులను తొలగించింది. కస్టమర్లకు మెరుగైన నాణ్యమైన సేవలను అందించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ ప్రతినిధి తెలిపారు. జనవరిలో మరో రౌండ్ తొలగింపులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా కంపెనీ ప్లాంట్ ఇంజినీరింగ్, డిజిటల్ అండ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, ఏఐ, సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ వెహికల్స్ విభాగాల్లో దాదాపు 2500 మంది ఉద్యోగులను నియమించు కోనున్నట్లు వెల్లడైంది.

## వాణిజ్యం

**న్యూఢిల్లీ, నవంబరు 25:** దేశీయంగా విమాన ప్రయాణాలు చేసే వారి సంఖ్య సరికొత్త గరిష్టానికి చేరింది. గతంలో ఎన్నడూ లేనంతగా గురువారం రోజున దేశీయంగా 4,63,417 మంది విమానంలో ప్రయాణించారు. ఈ విషయాన్ని

### సరికొత్త గరిష్టాలకు విమాన ప్రయాణాలు



కేంద్ర విమానయాన శాఖ తన 'ఎక్స్' ఖాతా ద్వారా పంచుకుంది. ఈ యేడాది నవంబరులో వీరి సంఖ్య నాలుగు రెట్లు పెరిగిందని పేర్కొంది. 'కొవిడ్ తర్వాత దేశీయ విమాన రంగం తిరిగి పుంజు కోవడం స్ఫూర్తిదాయకంగా నిలిచింది. సానుకూల వైఖరి, ప్రగతిశీల విధానాలు, ప్రయాణికుల్లో పెరిగి విశ్వాసం వంటివి దేశీయవిమాన సర్వీసులను ఇలా రికార్డు స్థాయి చేరేందుకు సహకరించాయి' అని విమానయానశాఖ ట్వీట్ చేసింది. ఈ విషయంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా 'ఎక్స్' వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఇదిలాఉండగా, ఈయేడాది నవంబరులో ఇప్పటివరకు 5,998 విమాన సర్వీసుల ద్వారా 4,63,417 వంది ప్రయాణించారు. అయితే ముఖ్యంగా నవంబరు 18, 19, 20వ తేదీల్లో ఎక్కువ సంఖ్యలో ప్రయాణిం చారని విమాన యాన శాఖ వెల్లడించింది.

## అప్పుల్లో అగ్రగామి రిలయన్స్!

**న్యూఢిల్లీ, నవంబరు 25:** భారతదేశంలో అత్యంత సంపన్నుడు ఎవరంటే ముఖేష్ అంబానీ అని చెబుతారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ నడుపుతూ లక్షల కోట్లు ఆర్జిస్తున్న ఈయన, అప్పుల్లో కూడా అగ్రగామిగా ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఏస్ ఈక్విటీ డేటా ప్రకారం, ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఏకంగా రూ.3.13 లక్షల కోట్లు అప్పు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎక్కువ అప్పుచేసిన కంపెనీల జాబితాలో రిలయన్స్ ప్రథమ స్థానంలో ఉన్నట్లు తెలిసింది.



దేశంలోని పెద్ద విద్యుత్ రంగ కంపెనీలలో ఒకటైన 'నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్' రూ.2.20 లక్షల కోట్ల అప్పుతో ఈ జాబితాలో రెండవ స్థానంలో చేరింది. వొడాఫోన్ ఐడియా అప్పుల గురించి గత కొంతకాలంగా చర్చలు జరుగుతున్నాయి. అయితే ఇది అప్పుడు రిలయన్స్ కంటే తక్కువని తెలుస్తోంది. ఈ కంపెనీ ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నప్పటికీ అప్పు మానరతం రూ.2.01 లక్షల కోట్లని తెలిసింది. భారతీ ఎయిర్‌టెల్ కూడా దేశంలో ఎక్కువ అప్పు తీసుకున్న కంపెనీలలో ఒకటిగా ఉంది. ఈ సంస్థ మొత్తం అప్పు రూ.1.65 లక్షల కోట్లని తెలుస్తోంది. దేశంలోని అతిపెద్ద చమురు సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రూ.1.40 లక్షల కోట్ల అప్పులను, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ రూ.1.29 లక్షల కోట్ల అప్పుతో ఈ జాబితాలో చేరారు. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ అప్పు రూ.1.26 లక్షల కోట్లు కాగా, దేశీయ దిగ్గజం టాటా మోటార్స్ అప్పుడు రూ.1.25 లక్షల కోట్ల వరకు ఉందని స్పష్టమవుతోంది. చంద్రయాన్ మిషన్‌లో కీలక పాత్ర పోషించిన లార్సెన్ అండ్ టూబ్రో సంస్థ మొత్తం అప్పు రూ.1.18లక్షల కోట్లు. లక్ష కోట్ల కంటే ఎక్కువ అప్పు చేసిన కంపెనీల జాబితాలో గ్రాసిమ్ఇండస్ట్రీస్ కూడా ఉంది. ఈ కంపెనీ ప్రస్తుత అప్పు రూ.1.01 లక్షల కోట్లు. అయితే ఎక్కువ అప్పుచేసిన కంపెనీల జాబితాలో అదానీ గ్రూప్ లేకపోవడం విశేషం.

## ఐపిఒతో మూడు రోజుల్లో 2.5 లక్షల కోట్లు

**ముంబై, నవంబరు 25:** ఈ వారం మొత్తం కూడా స్టాక్ మార్కెట్లో ఇనిషియల్‌పబ్లిక్ ఆఫరింగ్ సందడి కనిపించింది. ఏకంగా అయిదు ఐపిఒలు ఒకే తేదీన మార్కెట్‌లో ఎంట్రీ ఇచ్చాయి. లక్షల కోట్ల రూపాయలను కొట్టగొట్టాయి. ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఐపిఒను కూడా




పరిగణనలోకి తీసుకుంటే ఈ సంఖ్య ఆరుకు చేరుకుంది. టాటా టెక్నాలజీస్, గాంధార్ ఆయిల్ రిఫైనరీ, ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీ, ఫెడ్ బ్యాంకు ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎస్ఎంఇ సెగ్మెంట్‌లో రాకింగ్ డీల్స్ సర్క్యులర్ ఎకానమీ లిమిటెడ్, తమ పబ్లిక్ ఇష్యూలను జారీచేశాయి. అవన్నీ కూడా ఈ నెల 22వ తేదీన ఓపెన్ అయినవే. ఈ మూడు రోజుల వ్యవధిలో ఈ అయిదు ఐపిఒలు రాబట్టుకున్న ఇన్వెస్ట్‌మెంట్ విలువ, 2.5 లక్షల కోట్ల రూపాయలకు పైమాటే. ఇదో రికార్డు. పబ్లిక్ ఇష్యూలను జారీచేయడం ద్వారా ఇంత భారీ మొత్తంలో పెట్టుబడులను సమీకరించిన మరో ఐపిఒలు ఈ మధ్యకాలంలో లేవు. రాకింగ్ డీల్స్ సర్క్యులర్‌ను పక్కనపెడితే మిగిలిన మూడు రెగ్యులర్ పబ్లిక్ ఇష్యూల్లో టాటా టెక్నాలజీస్ టాప్‌లో నిలిచింది. ఇష్యూ చేసిన వెల్యూ కంటే 69.43 రెట్లు ఎక్కువగా సబ్‌స్క్రిప్షన్‌ను సాధించిందీ సంస్థ. దీని విలువ 1.56 లక్షల కోట్ల రూపాయలు. 4.5 కోట్ల పబ్లిక్ ఇష్యూలను జారీ చేయగా 312 కోట్ల షేర్లకు బిడ్స్ దాఖలయ్యాయి. టాటా టెక్‌పై ప్రజల్లో ఉన్న బలమైన విశ్వాసం, 19 సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఐపిఒను జారీచేయడం ద్వారా కారణాలుగా మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. టాటా టెక్నాలజీస్‌తో పోటీపడిందీ గాంధార్ ఆయిల్ రిఫైనరీ ఐపిఒ. ఇష్యూ చేసిన మొత్తం కంటే 64.07 రెట్లు అధికంగా సబ్‌స్క్రైబ్‌ను రికార్డు చేసింది. 2.12 కోట్ల షేర్లను జారీచేయగా, 136.1 కోట్లకు బిడ్డింగులు దాఖలయ్యాయి. వీటి విలువ 23వేల కోట్ల రూపా యలు. ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్ మూడో స్థానంలో నిలిచింది. 1.44 కోట్ల షేర్లను ఈ సంస్థ జారీచేయగా, 67.28 కోట్ల షేర్లు బుక్ అయ్యాయి. వీటి విలువ 20,400 కోట్ల రూపాయలు. ఫెడ్ బ్యాంకు ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థ 1,720 కోట్ల రూపాయల విలువ చేసే సబ్‌స్క్రిప్షన్‌ను అందుకుంది.

## డిసెంబరులో బ్యాంకు హాలీడేస్ ఇవే..

**ముంబై, నవంబరు 25:** ప్రజల రోజువారీ కార్యకలాపాల్లో బ్యాంకులు ఓ భాగం అయ్యాయి. బ్యాంకులు, ఎటిఎంలను సందర్శించని వారు బహుశా ఎవరూ ఉండకపోవచ్చు. 95శాతం మంది ప్రజలు ఏదో ఒక సందర్భంలో బ్యాంకులు, ఎటిఎం సేవలను వినియోగించుకుని ఉంటారంటూ కొన్ని సర్వేలు స్పష్టం చేస్తోన్నాయి. డిసెంబరు నెల మొత్తానికీ దేశవ్యాప్తంగా బ్యాంకుల సెలవు రోజులను పొందు పరిచిన కంప్లీట్ లిస్ట్‌ను విడుదల చేసింది. సాధారణంగా మూడు కేటగిరీల్లో బ్యాంకుల హాలీడేలను ప్రకటిస్తుంటుంది రిజర్వ్ బ్యాంకు. నెగోషియేబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్, రెండు నెగోషియేబుల్ ఇన్‌స్ట్రు మెంట్స్ యాక్ట్ అండ్ రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ హాలీడే, మూడు బ్యాంకులు క్లోసింగ్ ఆఫ్ అకౌంట్స్. ఈ మూడింట్లో మొదటి కేటగిరీ కిందసాధారణ సెలవులు వర్తింపచేస్తుంటుంది. నెగోషియేబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ కింద డిసెంబర్ నెల మొత్తంగా ఏడు సెవలు ఉంటాయి బ్యాంకులకు. ఇవి పోను ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో అక్కడి నరపజల సంప్రదాయాలు, పండుగలు, తిథులను అనుసరించి జారీచేసే సెలవులు అదనం. రెండు, నాలుగో శనివారాలు, ఆదివారాల్లో బ్యాంకులకు యధాతథంగా సెలవులు అమల్లో ఉంటాయి. ఆదివారం కూడా పనిచేసే శాఖా కార్యాలయాలకు మినహాయింపు ఉంటుంది. రాష్ట్రాలు, పండుగలు, తిథుల వారీగా రిజర్వ్ బ్యాంకు విడుదల చేసిన జాబితా ప్రకారం, డిసెంబర్‌లో మొత్తంగా 18 రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. డిసెంబరు 1వ తేదీన రాష్ట్రావతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్‌లల్లో బ్యాంకులకు సెలవు ఉంటుంది. 3వ తేదీన ఆదివారం, 4వ తేదీన ఫీస్ట్ ఆఫ్ సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ వేడుకల సందర్భంగా గోవాలో బ్యాంకులకుహాలిడే, 9.10 తేదీల్లో శని, ఆదివారాలు సెలవు ఉంటుంది. డిసెంబరు 12న మేఘాలయాలు, 13, 14 తేదీల్లో లోసంగ్/నమ్సు ంగ్ పురస్కరించుకుని సిక్కింలో బ్యాంకులు పనిచేయవు. 17వ తేదీన ఆదివారం సెలవు ఉంటుంది. 18వ తేదీన యు సోసో థమ్ వర్థంతి సందర్భంగా మేఘాలయాలో బ్యాంకులకు సెలవు ప్రకటించారు. లిబరేషన్‌డే సందర్భంగా 19న గోవాలో బ్యాంకులకు సెలవు ఉంటుంది. డిసెంబరు 23వ తేదీన నాలుగో శనివారం, 24వ తేదీన ఆదివారం, 25వ తేదీన క్రిస్మస్‌వల్ల దేశవాప్తంగా బ్యాంకులు మూతపడతాయి. క్రిస్మస్ వేడుకల కొనసాగింపుగా 26న మిజోరం, నాగాలాండ్, మేఘాలయాల్లో బ్యాంకులకు సెలవు ఉంటుంది. 27వ తేదీన నాగాలాండ్‌లో బ్యాంకులకు హాలీడే. 30న మేఘాలయాల్లో బ్యాంకులు మూతపడతాయి. 31వతేదీన ఆదివారం సెలవు.

## పేటీఎంను దెబ్బకొట్టిన వారెన్ బఫెట్

**ముంబై, నవంబరు 25:** ప్రముఖ డిజిటల్ పేమెంట్, ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ వన్97 కమ్యూనికేషన్స్‌కు చెందిన పేటిఎం షేర్ల ధరలు ఢమాల్ అయ్యాయి. ఒక్కరోజే గరిష్టంగా రూ.43లను కోల్పోయింది. దీనికి కారణం లేకపోలేదు. ప్రఖ్యాత పారిశ్రామికవేత్త వారెన్ బఫెటన ఈ కంపెనీలో ఉన్న తన షేర్లను అమ్ముకోవడమే. నేషనల్ స్టాక్ ఎక్ఛేంజ్‌లో బల్క్ డీల్ కింద 1.56 కోట్ల షేర్లను అమ్ముకున్నారాయన. దీని విలువ 1,370 కోట్ల రూపాయలు. ఎన్ఎస్ఇలో పేటిఎం షేర్ ధర రూ.877 వద్ద ఉన్నపునడు వాటిని విక్రయించారు. దీని ఫలితం- పేటిఎం షేర్ల ట్రేడింగ్‌ను ప్రభావితం చేసింది. వాటి మార్కెట్ విలువను దెబ్బ కొట్టింది. పేటిఎం పబ్లిక్ ఇష్యూ వచ్చిన సమయంలో వారెన్ బఫెట్‌కు చెందిన కంపెనీ బెర్క్ షైర్ హాథ్‌వే ఈ షేర్లను కొనుగోలు చేసింది. అప్పట్లో ఒక్కో షేర్ విలువ కటాఫ్ ప్రైస్ 2.150 రూపాయలు. స్టాక్ ఎక్చేంజీలో లిస్టింగ్ సమయంలో భారీగా నష్టాలను పంచింది పేటిఎం. ఒక్కరోజు కూడా కటాఫ్ మార్క్‌ను అందుకోలేదు. ఒకదశలో కనిష్టంగా రూ.438.35 పైసలకు దిగజారింది. ఆ తర్వాత క్రమంగా పెరుగుతూ గరిష్టంగా రూ.998.30 పైసలకు చేరింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.